# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, మార్చి 31, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- VI నంబరు -- 1

శక సంవత్సరము - 1927, చైత్రం - 10

**THURSDAY, THE 31st MARCH, 2005**

**12 L.A. III S. VOL-- VI No. - 1**

**10 - Chaitra , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు ః ముప్పై ఒకటవ రోజు )

గురువారము, మార్చి **31, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**31-3-05**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)
5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
6. ప్రకటనలు
7. ప్రభుత్వ బిల్లులు
   1. 2005, ఆంధ్రప్రదేశ్ భవనాలు (లీజు, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ (సవరణ) బిల్లు
   2. 2005, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంత) లఘు వ్యాజ్య న్యాయస్థానముల (సవరణ) బిల్లు
   3. 2005, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) బిల్లు
   4. 2005, ఆంధ్రప్రదేశ్ శ్రీ వెంకటేశ్వర పశుసంవర్ధక విశ్వవిద్యాలయ బిల్లు

( ఆమోదించబడినవి)

8. జీరో అవర్
9. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
10 సభా సమక్షంలో పెట్టిన పత్రములు
11. జీరో అవర్
12. పన్నెండవ శాసనసభ మూడవ సమావేశపు గణాంక వివరములు

------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have also been received today.

1. Adjournment Motion given notice of by Dr.N.Janardhan Reddy and others regarding burning of agriculture pumpsets and transformers due to severe power cuts and low voltage resulting in hardship to the farmers and students is disallowed.

2. The other Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding the need to congratulate the Chief Minister for accepting the examination of irrigation project tenders by the experts of all parties and the need to condemn the attitude of the main opposition party in this regard is also disallowed.

We will take up the Question Hour. We have many questions today. Today is the day of mid benches and back benches. Let us not take away their time.

శ్రీ పి.కేశవ్ ః సర్, ఇర్రెగ్యులర్ పవర్ సప్లయ్ వుంది. దాని మీద మంత్రి గారిని కనీసం రెస్పాండ్ అవమనండి. రోశయ్యగారు అసలు వినడమే లేదు.

MR.SPEAKER: Yes the Adjournment Motion has been disallowed. We will get on to the Question Hour.

శ్రీ పి.కేశవ్ ః సర్, తమరు నిన్న ఇక్కడే వున్నారు. పవర్ సప్లయ్ ఎట్లా వుందో తమరే చూసారు. రాష్ట్రంలో ఎగ్జామినేషన్స్‌కు హాజరయ్యే విద్యార్థులందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

MR.SPEAKER: Today anyway, we have Special Mention. In that, we can take it up.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### తూనికలు, కొలతలలో వినియోగదారులు మోసపోవుట

ప్రశ్న నెం.221(2375)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి, డా. దగ్గుబాటి వెంకటేశ్వర రావు – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) తూనికలు, కొలతల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల వినియోగదారులు ప్రతిరోజూ మోసానికి గురవుతున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి ?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రోలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి ( డా. జి.విజయరామారావు ):**

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : నమస్కారం సార్. First question on the last day. Thank you Sir. సర్, నా ఫస్ట్ క్వశ్చన్ '' తూనికలు, కొలతల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల వినియోగదారులు ప్రతిరోజూ మోసానికి గురవుతున్న విషయం వాస్తవమేనా ? '' అని అడిగితే మంత్రిగారు ' లేదండీ ' అన్నారు. అది వాస్తవం. దానిని ఒప్పుకోకుండా మంత్రిగారు ' లేదండీ ' అన్నారు. అంటే ప్రతి రోజూ కాకుండా, ప్రతి గంటా, ప్రతి క్షణమూ వినియోగదారులు మోసానికి గురవుతున్నారు. అది అందరికీ తెలిసిన నగ్న సత్యం. మంత్రి గారు కనీసం వాస్తవాన్ని ఒప్పుకుని వుంటే బాగుండేది. దొంగలు దొంగతనం చేస్తే, పోలీసులది తప్పవుతుందా ?

ఈ కల్తీని సమర్ధవంతంగా అరికట్టవలసిన బాధ్యత, ధర్మం, ప్రభుత్వం పైన వుంది. ఈ విధంగా చేయడం వల్ల మనం మన విధులను సక్రమంగా నిర్వహించినట్లవుతుందా ? నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అధికారుల నిర్లక్ష్యం + వ్యాపారుల స్వార్ధం = వినియోగదారుల దోపిడీ. వినినియోగదారులు ఎక్కడ మోసపోతున్నారంటే shops, weights and measures and also excess prices on MRP rates. ఎం.ఆర్.పి. అంటే అందరికీ తెలుసు. మ్యాగ్జిమమ్ రిటెయిల్ ప్రైస్. మ్యాగ్జిమమ్ అంటే అంత కంటే ఒక్క పైసా కూడా ఎక్కువ తీసుకో కూడదు. That is the maximum retail price.

తమరు అనుమతిస్తే రెండే రెండు విషయాలను స్పెసిఫిక్‌గా వినియోగదారులు ఎక్కడ మోసపోతున్నారో మీకు చదివి వినిపిస్తాను. అది విన్న తరువాత గౌరవ మంత్రి గారిని సమాధానం ఇవ్వమనండి.

1. Short weighment in iron and hardware shops.
2. Short delivery of 50 Kgs. rice bags by MLS Points to Fair Price Shop dealers.
3. Short delivery of kerosene by wholesale dealers to Fair Price Shop dealers.
4. Short delivery of public distribution system rice and kerosene by the Fair Price Shop dealers to the card holders to the extent of ½ a kg to 1 kg rice and upto 200 ml of kerosene.
5. Short delivery of diesel and petrol by the retail pump dealers to the consumers 20 ml to 70 ml on each 5 litres delivery.
6. Possibility in short weighment of gold and silver in Jewelry shops.
7. Excess price more than the MRP rate on declared and packaged commodities especially at Bus Stations and Railway Stations.

8. Excess price more than the MRP declared on actual drinking bottles especially in cinema theatres.
9. Weighing of excess weights of paddy and other agricultural produces by the Commission Agents from the farmers upto 1 Kg to 3 Kg per bag.

ఇవన్నీ వినియోగదారులు మోసపోతున్న స్పెసిఫిక్ పాయింట్స్ చెప్పాను. ఇవన్నీ విన్న తరువాత వీటికి మంత్రిగారు సరిగ్గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. జి.విజయ రామారావు : స్పీకర్ సర్, గౌరవ సభ్యులు రోజూ మోసాలు జరుగుతున్నాయి, వ్యాపారస్తుల వల్ల వినియోగదారులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నాకు ఈ సమాచారం మొదటి సారి తెలిసినపుడు నిజమే అనుకుని నాకై నేను మా శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులను వెంటబెట్టుకుని హైదరాబాదులో అమీర్‌పేట, సనత్‌నగర్ ప్రాంతాలలో 2, 3 పెట్రోల్ బంకులు చూసాను. సమాచారం ఎవరికీ లీక్ కాకుండా వుండేందుకు గాను నేను సర్‌ప్రయిజ్ విజిట్స్ చేసాను. పత్రికల వారిని కూడా పిలిచాము, వారు కూడా మమ్మల్ని ఫాలో అయ్యారు, అది వార్తాపత్రికలలో కూడా కవర్ అయింది. అయితే మేము ఎక్కడకు వెళ్లినా కూడా నియమావళికి అనుకూలంగా, కొలతలకు, పరిమాణాలకు అనుకూలంగా మాకన్నీ కనిపించాయి. హైదరాబాదులో చేసిన సర్‌ప్రయిజ్ విజిట్స్ సందర్భంగా ఎక్కడా మోసం చేస్తున్నట్లు కాని, దగా చేస్తున్నట్లు కాని నాకు కనిపించలేదు.

ఉ.8.40

హైదరాబాదే కాకుండా, ఇతర జిల్లాలకు టూర్స్‌కి వెళ్లిన సందర్భంగా, విజయవాడలో రెండు పెట్రోలు బంక్‌లలో చూశాను. గోదావరి ఖని, కరీంనగర్ రెండు బంక్‌లలో చూశాను. ఎక్కడా ఆ విధంగా కనబడలేదు. అయినా మా శాఖకి సంబంధించిన అధికారులు నిరంతరంగా నిర్విరామంగా నిఘా వేయవలసిన అవసరంఉంది. గౌరవసభ్యులు అడిగినట్లు మాకు వినియోగదారుల నుండి కంప్లయింట్స్ ఉన్నా లేకున్నా శాఖాపరంగా నిరంతర నిఘా వేస్తూ, సర్‌ప్రైజ్ విజిట్స్ చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు పెట్రోల్‌బంక్స్‌లో చాలా సందర్భాలు వినియోగదారులు మోసపోతున్నారని అన్నారు. ఈ సంవత్సరం 5,345 సార్లు రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్‌బంక్‌లలో తనిఖీలు జరిగాయి. తక్కువ కొలతల పరిమాణం నేరం క్రింద నమోదు చేసిన కేసులు 378 ఇతర కారణాల వల్ల 165 కేసులు మొత్తం, కేసులు 652 నమోదు చేశాము. ఈ ప్యాకేజ్‌కి సంబంధించి ప్యాకేజ్‌పైన ముద్రించిన ధరకన్నా ఎక్కువ మొత్తం వసూలు చేసే సందర్భంలో కేసులు బుక్ చేయడం జరిగింది. ఎసెన్షియల్ కమాడిటీస్ మీద 918 తనిఖీలు అయ్యాయి. 18 కేసులు బుక్ అయ్యాయి. ఇతర కారణాలవల్ల 6, మొత్తం ఎసెన్షియల్ కమాడిటీస్ మీద ఫెయిర్ ప్రైస్ షాప్స్ మీద 24 కేసులు బుక్ చేయ డం జరిగింది. తనిఖీల మీద పౌర సరఫరాల శాఖాధికారులు నిరంతరంగా జిల్లా వ్యాప్తంగా మండలాలలో ఈ తనిఖీలు చేయడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 20,975 తనిఖీలు ఈ సంవత్సరం చేయడం జరిగింది. తక్కువ కొలత పరిమాణం నేరం క్రింద నమోదు చేసిన కేసుల సంఖ్య 703. ఇతర కారణాల వల్ల చేసిన కేసులు 1,018. మొత్తం కేసులు 1,746. ప్యాకేజీలకు సంబంధించిన వాటి మీద కేసులు బుక్ చేయడం జరిగింది. కిరోసిన్ డీలర్స్ మీద తనిఖీ చేయడం జరిగింది. 7,885 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీ చేస్తే, తక్కువ పరిమాణం క్రింద 195 కేసులు బుక్ అయ్యాయి. వారాంతం జరిగే సంతల్లో, ఈ శాండీస్‌లో సరైన ధరకు అందించడం లేదనీ, వర్తకులు మోసం చేస్తున్నారని వినియోగదారులు చెప్పడం జరిగింది. 11,391 తనిఖీలు చేస్తే, 55 కేసులు పరిమాణం కొలతలు క్రింద బుక్ చేయడం జరిగింది. ఇతర

కారణాల మీద 439 మొత్తం 516 కేసులు బుక్ చేయడం జరిగింది. ఎక్కడయినా రాష్ట్ర వ్యాప్తంగా ఎవరైనా స్పెసిఫిక్‌గా కంప్లయింట్ ఇస్తే, మా టాస్క్ ఫోర్స్ ద్వారా అధికారులు శాఖాపరమైన నిఘా సిబ్బంది అక్కడకి వెళ్లి ఇన్స్‌పెక్షన్ చేసి చట్టపరంగా శాఖాపరంగా తగు చర్యలు తీసుకోవడానికి ఉంది. మా శాఖాధికారులు, యంత్రాంగం నిరంతరం నిఘా వేసి వినియోగదారుల పరిరక్షణకి అప్రమత్తతతో ఉంటారని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డిః గౌరవ మంత్రి తన సమాధానంలో మొదటి ప్రశ్నకి లేదన్నారు. ఇప్పుడు ఓరల్‌గా సమాధానం ఇచ్చేటప్పుడు కొన్ని కేసులు బుక్ చేశామని చాలా మంది దొరికారని అన్నారు. అలా అయితే సమాధానంలో లేదని ఎలా చెప్పారు. మొదట లేదన్నారు. కేసులు బుక్ చేశాము, కొందరిని పట్టుకున్నాము అంటే, ఉన్నట్లే అవుతుంది. జిల్లాలో ఎక్కువ స్టాఫ్ ఉంటారు. మంత్రిగారు ఉంటారు. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో స్టేట్‌వైడ్ అధికారులు ఉండరు. మా వెంట వస్తే చూపిస్తాను. పల్లెటూర్లలో మండల హెడ్‌క్వార్టర్స్‌లో, జిల్లాలో వెళితే, కొన్ని వేల షాప్స్ ఉంటాయి. అక్కడ నలుగురే స్టాఫ్ ఉంటారు. ఒక అటెండర్, ఒక ఇన్స్‌పెక్టర్ ఉంటారు. వినియోగదార్లు అనేక రకాలుగా ఉంటారు. ఉన్నవారు, లేనివారు కూలీనాలీ చేసేవారు ఉంటారు. కూరగాయల వ్యాపారం చేసేవారు ఉంటారు. వారికి వచ్చేది పది, ఇరవై రూపాయలు మాత్రమే. అందులో 10 రూపాయలు పోతే వారింకేమి తింటారు? గ్రామస్థాయిలో తనిఖీలు, ముమ్మరంగా చేయాలని ప్రభుత్వానికి తమద్వారా కొరుతున్నాను. ఎక్కువసార్లు పట్టుపడితే వెయిట్స్ అండ్ మెషర్స్ డిపార్ట్‌మెంట్‌లో ఒకటే ఉంది. డిపార్ట్‌మెంట్‌లో కాంపౌండింగ్ ఫీజు వసూలు చేస్తారు. అది కాకుండా ఒక్కోసారి ఎక్కువగా తప్పులు చేసేవారు దొరికితే వారిపై క్రిమినల్ కేసు పెట్టి దానిని కోర్ట్‌కి ఇచ్చేటట్లు చట్టాన్ని రూపొందించమని అడుగుతున్నాను. అదే విధంగా అధికారుల సంఖ్య కూడా పెంచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావుః రామకృష్ణారెడ్డిగారు ప్రశ్న వేసి అడిగారు. వారు అడిగిన అరగంట ప్రశ్నల తరువాత మిగతా వారికి ఏమైనా అడగడానికి ఉంటుందా? నాది 223వ ప్రశ్న. అది కూడా ఈ మినిస్టర్‌గారిదే. రెండూ కలిపి అడగడానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావుః గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డిగారు మా శాఖలో స్టాఫ్ చాలా తక్కువగా ఉందని కాబట్టి సరైన విధంగా ఇన్స్‌పెక్షన్ జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తపరచారు. శాఖలో అధికారుల సంఖ్య, సిబ్బంది సంఖ్య తక్కువగా ఉన్న మాట వాస్తవం. ప్రభుత్వపరంగా ఈ సిబ్బందిని రిక్రూట్‌చేసే ప్రయత్నాలు జరుగుతాయి. సభ్యులు ఇచ్చిన మిగతా సలహాలు పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.8.50

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః గతంలో దీని మీద ఏదైనా హౌజ్ కమిటి వేశారా, అయితే దాని రిపోర్ట్ ఏమిటి? మంత్రిగారు వెళ్లి ఇన్స్‌పెక్ట్ చేస్తామన్నారు. మేము గతంలో హౌజ్ కమిటిలో మెంబర్‌గా చేశాము. పెట్రోల్ బంక్‌లలో కిరోసిన్ 5 లీటర్స్, 10 లీటర్స్ చెక్ చేసినప్పుడు దొరకలేదు. కొలతలు బాగానే ఉన్నాయి. మేమంతా పెట్రోల్ బంక్స్‌లలో చూశాము. దొరకలేదు. ఏవిధంగా చేస్తారని పెట్రోల్‌బంక్ ఓనర్‌అయిన నా స్నేహితుడిని నేను అడిగితే, మేము బ్యారల్‌కి రెండు, మూడు లీటర్స్ షార్టేజ్ పెడతాము. అంటే, 15, 25, 50 లీటర్స్‌కి డిమాండ్ మీద, వారి సేల్స్ మీద కాబట్టి దొరకడం కష్టంఅని వారు చెప్పారు. ఒక బ్యారల్‌లో రెండు లీటర్స్ ,

మూడు లీటర్స్ పోతుంది. దాని మీద రోజుకు వేల రూపాయలు సంపాదించుకుంటున్నారు. పెట్రోల్‌బంక్స్‌వారు ప్రతి సారి రు.10,000 వరకూ మినిమం మామూలు ఇస్తున్నారు. ఇలా ప్రశ్నించినప్పుడు మంత్రిగారు బయటకు వచ్చి నాతో ఏమి చెప్పారంటే, ఎందుకు ఈ ప్రశ్న వేసావు. దీనివల్ల అధికారులు ఇంకా లంచగొండిగా మారుతారు. వారిలో ఇది పెరిగిపోతుందని ఆనాడు మంత్రిగారు చెప్పారు. ఇప్పటికయినా, సత్యదూరమైన సమాచారాన్ని ప్రక్కనపెట్టి అధికారులను కవర్ చేయడం ప్రక్కన పెట్టి చెప్పమంటున్నాను. ఇది 10 సంవత్సరాల నుండి ఉంది. ముఖ్యంగా ఆ రూరల్ ఏరియాస్‌లో తప్పుడు తూనికలవల్ల సామాన్య ప్రజలు సంతల్లో బాగా మోసానికి గురవుతున్నారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః పెట్రోల్‌బంక్స్ కాకుండా, లూబ్రికెంట్స్ విషయంలో తమ దృష్టికి తెచ్చేదేమంటే, నా నియోజకవర్గంలో 150 డీలర్‌షాప్స్ ఒక అతను ఫిక్స్ చేసి రోజూ, దాదాపు 13, 14 డ్రమ్స్ అమ్ముతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ప్రధానంగా అగ్రికల్చరల్ రూరల్ మండల కేంద్రాలలో రైతుల ఉత్పత్తులను అమ్ముతున్నారు. అక్కడ రైతులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం ఆలోచించి ఈ డిపార్ట్‌మెంట్‌లో అవసరమైతే స్టాఫ్‌ని పెంచి ఈనాడు మండల కేంద్రాలలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది చాలా ప్రధానమైన సమస్య. అందరూ మోసానికి గురవుతున్నారు. అధికారులు లేరని చెప్పారు. అధికారులు రేపు కూడా రారు. అధికారులు మోసాన్ని అడుగుతారనేది కాదు. మండలాలవారీగా వినియోగదార్ల సంఘాలు ఉన్నాయి. అక్కడున్న యం.ఆర్.ఓ.లు కూడా తనిఖీలకు వెళతారు. ఒక కమిటీలాగా ఏర్పాటు చేసి, వీరు మానిటరింగ్ చేయడం వల్ల ఉపయోగం జరుగుతుంది. గుండుపిన్ను నుండి పెద్ద యంత్రాంగం ప్రతీ కొనుగోలులో మోసం ఉంది. వ్యాట్ వచ్చిన తరువాత ఏ.సి.బి.,వారి పని అయింది. తనిఖీలు కొలతల విషయంలో ఇంటివద్ద కూర్చొని లక్షల రూపాయలు దండుకుంటున్నారు.వారికి పని పెట్టాలి. వారు చేసారా లేదా అనేది కూడా చెక్ చేయాలి. దీనివల్ల మోసానికి బ్రేక్ వేసినవారవుతాము. దానికి మంత్రిగారికి ఇబ్బందా?

డా. జి. విజయరామారావుః 5 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసి హౌజ్ కమిటీ వారి రెకమెండేషన్స్ పరిగణనలో తీసుకోవడం జరిగింది. ఇంప్లిమెంటేషన్ చేస్తున్నారు. తరువాత కొద్ది ప్రమాణంలో కల్తీ జరిగిన సందర్భంగా, వారు గుర్తించాక పడిపోవడం, , చాలా సందర్భాలలో క ల్తీ చేసినా కూడా తప్పించుకునిపోయే అవకాశాలు ఉన్నాయి. కల్తీ ప్రధానంగా కిరోసిన్, డీజిల్, పెట్రోల్‌లో మనం గమనిస్తున్నాము. ఇది తనిఖీ చేసి, శాంపిల్ చేసిన సందర్భంగా ఈ ఆయిల్ కంపెనీవారు లేబరేటరీకి అనాలిసిస్‌కి పంపించడం జరుగుతుంది. కిరోసిన్, డీజిల్, డెన్సిటి సాంద్రత ఇంచుమించు దగ్గర ఉండడంవల్ల 200 శాతం వరకూ డీజిల్‌లో కిరోసిన్ కలిపిన పరిస్థితి ఉన్నా సాంప్లింగ్ పద్ధతి ప్రకారంగా కల్తీ జరగనట్లు తేల్చడం, ఈవెన్ ల్యాబరేటరీవారికి ఇది కష్టంగా కూడా ఉంది. ఆధునికమయిన విధానాలవల్ల దానిని కనుగొనే అవకాశం ఉంటుంది.. మన రాష్ట్రంలో ఉన్న ఆయిల్ కంపెనీలలో లభ్యమవుతున్న ఈ పరీక్షల విధానాన్ని, అనాలిసెస్ విధానం ఆధునిక పద్ధతిలో లేదు. ఈ గ్యాస్ క్రొమోటోగ్రఫీ టెస్ట్ చేస్తేతప్ప ఖచ్చితంగా నిర్ధారణ చేయలేము. ఈ టెస్ట్‌ని లేబరేటరీలలో ప్రవేశపెట్టడంవల్ల కేంద్ర ప్రభుత్వంవారినీ, రాష్ట్ర ప్రభుత్వం వారినీ అభ్యర్థించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుండి శాంక్షన్ వస్తే, తక్షణం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రవేశ పెట్టాలని ఆలోచించడం జరుగుతుంది. ఇది వరకు శాంప్లింగ్‌కి కొన్ని పద్ధతుల ద్వారా అనాలిసిస్ నూటికి నూరు శాతం

ఆయిల్ కంపెనీల ల్యాబరేటరీ మీద ఆధారపడి జరిగేది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ మొబైల్ ల్యాబరేటరీస్ నడపాలనే ఆలోచన ఉంది. తద్వారా జిల్లాలలో ఎక్కడ కల్తీ జరగకుండా నిరోధించే అవకాశాలు ఉంటాయి. ప్రభుత్వం ఆలోచన ఏమిటంటే, భవిష్యత్తులో జిల్లాలవారీగా మొబైల్ లైబ్రరీస్‌ని ప్రవేశపెట్టి కల్తీ నిరోధక చర్యలు చేపట్టాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. నర్సింహయ్యగారు చెప్పినట్లు మా స్టాఫ్ సంఖ్య ఎక్కువ పెంచుకునే వరకూ చేతి నిండా పని పెట్టి ఎక్కడయితే కల్తీ జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేసి వినియోగదారుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషను

ప్రశ్న నెం:222(2626)

సర్వశ్రీ జె. రంగారెడ్డి, నోముల నర్సింహయ్య, ఎం.ఎ. గఫూర్, సున్నం రాజయ్య, టి.వీరభద్రం, పి.రామయ్య, ఎం.నరసింహా, కె.లక్ష్మణమూర్తి, కె.వెంకటనర్సయ్య – గౌ.న హోంశాఖామాత్యులు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా:

అ) ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా రాష్ట్రంలో కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

ఆ) నల్గొండజిల్లా మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషను మంజూరు కోసం ప్రభుత్వానికి ఏదేని వినతిపత్రం అందిందా?

ఇ) దానిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

**హోమ్ శాఖామాత్యులు ( శ్రీ కె. జానారెడ్డి):**

అ) అవునండి

ఆ) అవునండి

ఇ) అదనపు నిధులు లభ్యంగా లేనందువల్ల 26.8.2002 తేదీగల ప్రభుత్వ మెమో. నెం:23545/పిఎస్‌సి/ఎ1/2002లో ఈ ప్రతిపాదనను నిలిపి ఉంచడమయింది.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, నేను వేసిన ప్రశ్నకు సమాధానం గౌరవ హోమ్ శాఖామాత్యులు ఏ విషయానికైనా సమాధానం చాలా ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. దీనిలో కూడా ఆయన ప్రత్యేకత చూపే విధంగా చెప్పారు. అవునండి, అవునండీఅని అన్నారు. అదనపు నిధులు లేదన్నారు. అదనపు నిధులు లేకుంటే సమకూర్చుకోవాలి. మిర్యాలగూడ మాకు ఎంత అవసరమో, వారికి అంతే అవసరం. అతి పెద్ద డివిజన్‌కేంద్రం. నల్గొండ జిల్లాలో అత్యంత జనాభా ట్రాఫిక్ సమస్య రద్దీగా ఉన్న డివిజన్ కేంద్రం. వందలాది రైస్ మిల్స్, సిమెంట్ పరిశ్రమలు విద్యా సంస్థలు ఉన్నాయి. అనేక మంది ప్రతి రోజూ వచ్చి పోతూ ఉంటారు. నాలుగైదు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజలు అనేక అవసరాలకు మిర్యాలగూడ వచ్చి వెళుతూ ఉంటారు. ఈ సమస్య పరిష్కారం కాకుండా ఉండడంవల్ల 2002లో 38 యాక్సిడెంట్స్ అయ్యాయి. ఈ ట్రాఫిక్ సమస్య వల్ల ఈ యాక్సిడెంట్స్ అయ్యాయి. ఏడెనిమిది మంది విద్యార్థులు చనిపోయారు. 2003లో 48 యాక్సిడెంట్స్ అయ్యాయి. ఆ సందర్భంగా 9 మంది చనిపోయారు. 2004లో 57 యాక్సిడెంట్స్ అయ్యాయి. ఈ విధంగా విపరీతంగా యాక్సిడెంట్స్ జరుగుతూ ఉన్నాయి. చాలా మంది విద్యార్థులు చనిపోతున్నారు. అమాయక ప్రజలు చనిపోతున్నారు. ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలంటే, ట్రాఫిక్

పోలీస్ స్టేషన్ అవసరమని అనేకసార్లు చెప్పడం జరిగింది. ఈ రోజు చివర రోజు కాబట్టి వెనక బెంచెస్‌వారికి అవకాశం కల్పించమని ఇంకా సమయం మాట్లాడడానికి ఇవ్వమని కోరుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ప్రతిరోజు ఏమి జరుగుతుందోఅనే భయంకర పరిస్థితి అక్కడ నెలకొని ఉంది. అర్థం కాని పరిస్థితి ఉంది. ఆటోవారు, రిక్షా కార్మికులు యాక్సిడెంట్స్‌కి గురవుతున్నారు. విద్యార్థులు బడికి వెళ్లి తిరిగి గ్యారెంటీగా ఇంటికి వచ్చే పరిస్థితి లేకుండా ఉంది. అన్ని విషయాలు తెలుసు. మంత్రిగారు అదనపు నిధులు సమకూర్చుకొని తక్షణం మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయించాలని కోరుతున్నాను. వారు మంత్రిగారు. లా అండ్ ఆర్డర్ కోసం అదనపు నిధులు సమకూర్చుకుంటున్నారు కాబట్టి మనుషుల ప్రాణాలు కాపాడడానికి యాక్సిడెంట్స్ కాకుండా అదనపు నిధులు సమకూర్చుకొని చేయాలి. ప్రభుత్వానికి లెక్క ఏమిటి? మినిస్టర్‌గారికి సమస్య లేదు. వారికి మిర్యాలగూడ కూడా అవసరం. వారి నియోజకవర్గ ప్రజలందరూ ముఖ్యంగా ఎస్.టీలు గ్రామాల నుండి వచ్చి పోతూ ఉంటారు. వారు మంత్రిగా ఉన్నప్పుడు కూడా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మిర్యాలగూడకి శాంక్షన్ చేయలేదని ప్రజలు అంటారు. కాబట్టి వెంటనే మంత్రిగారు అదనపు నిధులు సమకూర్చుకని తక్షణం మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయించాలని కోరుతున్నాను. అదనపు నిధుల సాకుతో మంజూరు చేయించకుండా ఉండడం సరయింది కాదు. ప్రధానంగా శ్రద్ధ తీసుకొని అదనపు నిధులు మంజూరు చేయించి తక్షణం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ని శాంక్షన్ చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. నగేష్: మిర్యాలగూడతోబాటు యాదగిరిగుట్ట విషయం కూడా ఉంది. తమరు వచ్చినప్పుడు చూశారు. రాష్ట్రం నలుమూలల నుండి వస్తూ ఉంటారు. నల్గొండ జనాభా కూడా ఎక్కువ. ప్రజలు వస్తూ ఉంటారు. ఈనాడు ఆఖరు రోజు కాబట్టి తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, యాదగిరిగుట్టకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లేకుంటే, అదనపు బలగాలను వేయమంటున్నాము. క్రిక్కిరిసిన జనాభా. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: మిర్యాలగూడ, యాదగిరిగుట్టతోబాటు, ఆంధ్ర రాష్ట్రంలో చాలా చోట్ల ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉన్న మాట వాస్తవం. ఇది ప్రభుత్వం గమనిస్తోంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోంది. ప్రశ్న వేసిన ఈ సందర్భంలో నిధుల సంగతి తెలియచేయడం జరిగింది, అయినప్పటికీ, పోలీస్ స్టేషన్‌ల సంఖ్యను పెంచి వెంటనే ట్రాఫిక్ సమస్యను నిరోధించడానికి పోలీసుల సంఖ్య కూడా పెంచి సమస్య లేకుండా చేయడానికి టెంపరరీగా ప్రయత్నం చేస్తాము. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను అదనంగా పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

ఉ. 9.00

సాధ్యమైనంత త్వరలో ఈ టర్మ్ లోపల కొన్ని ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ తీసుకునేందుకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రంగారెడ్డి గారు సూచన చేశారు. అదనపు నిధులు అంటున్నారు. మీరు కూడా ఆ డివిజనుకు సంబంధించిన వారే . ప్రజల కంట్రిబ్యూషన్ కోసం అయితే సిమెంట్ ఫ్యాక్టరీలు చాలా ఉన్నాయి. చాలా పెద్ద పెద్ద వాళ్లు ఉన్నారు. మీరు కూడా అక్కడి వారే కాబట్టి దయచేసి అన్నిటితో జత చేసి కాకుండా సెపరేట్‌గా ఇస్తే బాగుంటుంది. మీకూ కీర్తి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : అదనపు నిధులు కాకపోయినా, అదనపు పోలీసును ఇస్తాం అంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్‌ను ఇచ్చేప్పుడు ప్రాధాన్యం ఇచ్చి మంజూరు చేయడం జరుగుతుంది.

## కల్తీ నూనెల సరఫరా

ప్రశ్న నెంః223(2637)

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర రావు –గౌ. ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) జంటనగరాలలో డీజిల్, కిరోసిన్, లూబ్రికెంట్లు మున్నగు వాటిలో కల్తీ జరుగుతున్న విషయం, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కల్తీ చేసిన ఆయిల్స్‌ను సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, వాటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదార్ల వ్యవహారాల శాఖ మంత్రి ( డా. జి. విజయ రామారావు ) :**

అ) అవునండీ .
ఆ)పెట్రోలియం ఉత్పత్తుల కల్తీని తనిఖీ చేయడానికి , రాష్ట్రం అంతటా పెట్రోలియం ఉత్పత్తులు లూజ్ సేల్స్‌ను అరికట్టడానికి గాను జాయింట్ కలెక్టర్ల పర్యవేక్షణ కింద ( 17–8– 2004 తేదీగల ఎమ్ఎస్ నెం . 57 జీఓలో) ప్రభుత్వం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్సులను నియమించింది. ఇందులో ఆహార, పౌర సరఫరాల శాఖ అసిస్టెంటు సరఫరా అధికారి హోదాకు తక్కువ కాని అధికారులు, నిఘా, అమలు శాఖ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు హోదాకు తక్కువ కాని అధికారులు, జిల్లా ఇన్‌స్పెక్టర్ హోదాకు తక్కువ కాని లీగల్ మెట్రాలజీ అధికారులు, సేల్సు ఆఫీసరు హోదాకు తక్కువ కాని ప్రభుత్వ ఆయిల్ కంపెనీ అధికార్లు ఉంటారు.

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆ విధంగా ఏర్పాటు చేయడం అన్నది సమస్య పరిష్కార మార్గంగా కనపడని విధానం . ముఖ్యంగా లూబ్రికేంట్ ఆయిల్ , కిరోసిన్, డీజిల్ ఈ మూడింటిలో కల్తీ విధానం ఏ విధంగా జరుగుతోందంటే లూబ్రికేట్ ఆయిల్‌తో ఇక్కడ హైదరాబాదు పట్టణం నుంచి రాష్ట్రంలోని 23 జిల్లాలకు ఏజెన్సీలను పెట్టుకుని వ్యాపారం చేస్తున్నారు. రాందేవ్ వ్యాస్, రాంపాల్ శర్మ, సత్యనారాయణ అనే వారు వేస్ట్ ఆయిల్‌ను వివిధ పరిశ్రమల నుంచి కొనుగోలు చేస్తున్నారు. దానికి థిన్నర్, రంగులు కలిపి వ్యాపారం

చేస్తున్నారు. వీరికి కోఠీ వద్ద ఒక ఆఫీసు ఉంది. గండిపేటలో ఒక గోడౌన్ ఉంది. రోజుకు 40 వేల లీటర్సును వారు కలెక్టు చేసుకుని వాటిని రసాయనాలతో, రంగులతో మార్పిడి చేసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రాధాన్యం కలిగిన కంపెనీ లేబుల్స్‌తో ట్రాన్స్‌పోర్టు చేస్తున్నారు. బికె ఎంటర్ ప్రై జెస్, శ్రీనివాసా ఎంటర్ ప్రైజెస్ , సాయి కార్పొరేషన్ అనే ` పేర్లతో బిల్సు కూడా ప్రొడ్యూస్ చేస్తున్నారు. ల్యూబ్రికేంట్ ఆయిల్‌ను వివిధ ప్రాంతాలలో పార్సిల్ చేస్తున్న విధానం , కొనసాగుతున్న విధానం కనపడుతున్నది. ఇది ఎందుకండీ?

ఇకపోతే వైట్ కిరోసిన్, కిరోసిన్, డీజిల్‌కు సంబంధించిన విషయంలొ ఇందాక మంత్రి గారు చెప్పినప్పటికీ కూడా , ఉదాహరణకు ఫెయిర్ ప్రైస్‌షాపుల డీలర్ కిరోసిన్‌కు సంబంధించిన డిడిని కట్టవలసి ఉండగా, దానిని కిరోసిన్ డీలర్సు కడుతున్నారు. కిరోసిన్ డీలర్ దాదాపు రూ. 10 వచ్చే దానిని అక్కడ డీలరుకు పది రూపాయలు, తర్వాత పెట్రోలు బంకుకు లేదా ఆయిల్ కంపెనీకి ఇంకో పది రూపాయలు వేసుకుంటే ఒక ఫెయిర్ ప్రైస్ డీలరు వద్ద 5 వేల నుంచి పది వేలు కిరోసిన్ మొత్తం రాష్ట్రంలో ఎఫ్.పి లకు వెళ్లదు. ఈ మొత్తం కిరోసిన్ పెట్రోలు బంకులకు వెళుతున్నది. ఉదాహరణకు, ప్రకాశం జిల్లాలో, నెల్లూరు, ఒంగోలు , చిలకలూరిపేట మధ్యలో ఈ పెట్రోలు బంక్స్ కాకుండా మధ్యమధ్యలో వేరే బంక్స్ ఉంటాయి. అక్కడ డ్రమ్స్ పెట్టుకుని డైరెక్టుగా కిరోసిన్‌ను పెట్టుకుని అమ్ముతారు. అక్కడ పెట్రోలు బంకులో వెహికల్సు వచ్చి ఏ విధంగా ఒక వైపు నుంచి ఒకటి వచ్చి రెండో వైపు నుంచి వెళుతుందో, అలాగే ఇక్కడ ఈ డ్రమ్స్ పెట్టుకుని వారు వెహికిల్సుకు, లారీస్‌కు, బస్సులకు పడుతున్న విధానం ఉంది. మద్దిపాడు గానీ, హైవేలో అనేక చోట్ల ఈ విధానం ఉంది. ఇది వ్యవస్థలో 18 సంవత్సరాలుగా ప్రతి నిత్యం ఏజెన్సీల ద్వారా టాన్సుపోర్టు 23 జిల్లాలలో జరుగుతున్నది. దీనిని నివారించడానికి అధికారులు ఏమిచేస్తున్నారని అడగవచ్చు. అసలు కిరోసిన్ అన్నది వైట్ గానీ, బ్లూ గానీ డైరెక్టుగా వీళ్లే తీసుకుంటున్నారు. వినియోగదారులకు వెళ్లడం లేదు. ఫెయిర్ ప్రైస్ షాపులకు వెళ్లడం లేదు. హై వేలో మధ్య మధ్య డ్రమ్స్ పెట్టుకుని , అనధికార పెట్రోల్ బంకులు పెట్టుకుని వాళ్లు చేస్తున్నారు. అది మన కళ్లముందే సంవత్సరాల తరబడిగా ఇది జరుగుతున్నది.

మంత్రి గారు మేము ఆకస్మిక తనిఖీలు చేస్తాము అంటున్నారు. కానీ మంత్రి గారు తనిఖీకి వెళుతున్నారని గానీ, ఏ ఆఫీసరుగానీ తనిఖీలకు వస్తున్నారన్న సమాచారం అందించే పటిష్టమైన వ్యవస్థ వారికి ఉంది. జాయింట్ కలెక్టరు ఆఫీసులో గానీ, ఆర్‌డిఓ ఆఫీసులో గానీ, లేకపోతే తూనికలు కొలతలు ఆఫీసులో గానీ వారికి పటిష్టమైన వ్యవస్థ ఉంది. ఇది ఊరికే పైపైన లెక్కలను చూపించడానికి ఉంటుంది తప్ప మరొకటి కాదు. అసలు ఈ కిరోసిన్ ఎంత వస్తున్నది? ఎంతమంది డీలర్సు ఉన్నారు వారు ప్రతి నిత్యం చేస్తున్న కార్యక్రమం ఏమిటి? ఈ విషయాలను మనం తెలుసుకోవాలి. నాకు తెలిసినంతవరకూ ఒక సమస్య ఉంది. నిజానికి ఊళ్లలో ఈ కిరోసిన్, బియ్యం అమ్మడం ద్వారా ఫెయిర్ ప్రైస్ షాపుల వారికి వచ్చే ఆదాయం ఏమీ లేదు.

ప్రతి వాడూ ఈ కిరోసిన్ మీద వచ్చే ఆదాయంతో ఒక నాయకుడుగా తయారవుతున్నాడు . ఆషాప్‌ల కోసం రెండు పార్టీలు తయారవుతున్నాయి. అక్కడ కొట్లాటలు అవి ఉంటాయి. దానితో వారు అక్కడ నుండి జాయింట్ కలెక్టరు వద్దకు, ఆర్‌డిఓ వద్దకు , హైకోర్టుకు వెళ్లి షాపుల కోసం వేలకు వేలు రూపాయలను ఖర్చు పెడుతున్నారు. ఒక షాపు తీసి వేయడానికి ఈ కార్యక్రమం ఎందుకు జరుగుతున్నది? ఈ న్యూసెన్సు అంత అవసరమా? ఫెయిర్ ప్రైస్ షాపులు కిరోసిన్ సరఫరా చేయడం అవసరమా? కాబట్టి

ఈ డీలర్సు వ్యవస్థ చేయవలసిన అవసరం ఉందా? ఎన్ని వేల లీటర్సు ప్రతి నెలా ఈ షాపులకు సప్లై అవుతున్నది? దీని వల్ల ఎన్ని కోట్లు దాదాపు రూ. 200 కోట్లు, 300 కోట్లు ప్రతి మాసం కూడా జరుగుతున్నటువంటి అవినీతి ఉంది? దీనిని నిర్మూలించాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ అవినీతిని నిర్మూలించాలంటే ఈ కిరోసిన్ సరఫరాను ఆపివేయడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదు. దీని మీద చర్య తీసుకునేందుకు ఈ వ్యవస్థ సరిపోదు. ఇందాక చెప్పిన టెస్టింగ్ మెజర్స్, ఇంకా ఇంకా కొన్ని మొబైల్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా చేయాలని , అటువంటి వాటిని చేసినా కూడా , ఈ వ్యవస్థ, డీలర్సు ఇస్తున్న కిరోసిన్ ఫెయిర్ ప్రైస్ షాపులకు పోవడం లేదు. ఆ విధంగా వెళ్లని కిరోసిన్ ఎందుకు అని ఒకసారి మంత్రి గారు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

డా. జి. విజయ రామారావు : స్పీకర్ సార్, గౌరవ సభ్యులు రాం దేవ్ వ్యాస్ అనే వ్యక్తి నగరంలో చేస్తున్న కల్తీ వ్యాపారం గురించి లేవనెత్తడం జరిగింది. తేదీ 5.01.05 కుబ్దీగూడా, కాచిగుడా ప్రాంతంలో రాం దేవ్ వ్యాస్ వారి యొక్క ఇంటి ప్రాంతంలో, వారియొక్క దుకాణం ప్రాంతంలో రైడ్ చేయడం జరిగింది. అక్కడ కల్తీ చేసినట్లు చెబుతున్నటువంటి లూబ్రికేంట్స్‌ను కనుగొనడం జరిగింది. వాటి శాంపిల్స్ కలెక్టు చేసి అనాలిసిస్ కోసం ల్యాబొరేటరీస్‌కి పంపించడం జరిగింది. అలాగే వారిపైన కేసులు బుక్ చేయడం జరిగింది. క్రైమ్. నెం 11/2004 ఇన్ సుల్తాన్ బజార్ పోలీసు స్టేషన్‌లో వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే లూబ్రికేట్స్‌కు సంబంధించిన వ్యాపారం అనేక దుకాణాలలో ఈ సంవత్సరం 2,995 తనిఖీలు జరిగాయి. అందులో రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో 251 కేసులను నమోదు చేయడం జరిగింది. మరి కొన్ని కేసులు కోర్టులలో ఉన్నాయి. అలాగే కిరోసిన్‌కు సంబంధించిన అంశాన్ని గౌరవ సభ్యులు ప్రధానంగా లేవనెత్తుతున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి దారిద్ర్య రేఖకు కింద బ్రతుకుతున్న కుటుంబాల వారికి కిరోసిన్ పంపిణీ , పట్టణ, మండల, హెడ్ క్వార్టర్స్‌లో పంపిణీ ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా జరుగుతున్నది. కొన్ని సందర్భాలలో మోసం జరిగిన మాట వాస్తవం .

ఉ.9.10

ఎప్పుడైతే మా దృష్టికి వచ్చిందో అప్పుడు తప్పకుండా వారిని ఇన్‌స్పెక్టు చేయడం వారి పైన కేసు పెట్టడం, నేరస్థులను శిక్షించడం చట్ట పరంగా జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల 22 వేల కిలోలీటర్లు కిరోసిన్ గ్రామాగ్రామానికి పంపిణీ చేయడం జరుగుతుంది. పంపిణీ అనేది జిల్లా హెడ్ క్వార్టర్సు నుంచి మండల హెడ్ క్వార్టర్సుకు ప్రతి గ్రామ స్థాయి డీలరుకు చేరే సందర్భంలో కల్తీకి స్కోప్ ఉన్నటువంటి మాట వాస్తవం . దీనిని నిరంతరంగా నిర్విరామంగా యంత్రాంగం నిఘా వేయడంవల్ల పూర్తిగా కంట్రోల్ అవుతుందని నేను గౌరవ సభ్యులకు చెప్పలేను. అధికార యంత్రాంగం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలంటే స్థానికంగా ఉన్నటువంటి అన్ని పక్షాలు సహకారం కూడా అవసరం, అక్కడ ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతాలలో ఉన్న వాలంటీరీ ఆర్గనైజేషన్సు ప్రజల సహకారం వుంటే తప్ప కల్తీని నిరోధించడం పూర్తి స్థాయిలో వీలు జరగదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎక్కడ సంఘటన జరిగినా ఎక్కడ నుంచి సమాచారం అందినా తక్షణమే అధికారులు ఆ ప్రాంతాలకు వెళ్లి కల్తీ చేస్తున్నటువంటి వ్యాపారస్థులను దొంగ మార్కెట్టుకు తరలిస్తున్నటువంటి వ్యాపారస్థులను చట్ట పరంగా శిక్షించే అవకాశం వున్నది. ప్రభుత్వం పరంగా ఎప్పుడు నిర్లిప్తతతోటి, లీనియన్స్ తోటి, ఎవర్నీ వెనుకవేసుకొచ్చే అవకాశం లేనే లేదు చట్ట పరంగా శిక్షించడమే ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి.జనార్దనరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ఇంతకుముందు ప్రశ్నకు జవాబు చెబుతూ పెట్రోల్ డెన్సిటి, తరువాత కిరోసిన్ డెన్సిటి దగ్గర దగ్గర ఒకటే విధంగా ఉంటాయని చెప్పడం జరిగింది. 20 శాతం కిరోసిన్ కలిపితే గుర్తు పట్టడం కష్టం అని చెప్పడం జరిగింది. అయితే 19 శాతానికి పర్మిషన్ ఇచ్చినట్లే. కావున ఈ హైటక్ యుగంలో ఎన్నో గుర్తు పట్టేటట్లు వస్తున్న సమయాన ఇంకా 20 శాతం కిరోసిన్ కలిపితే ఈ నాడు గుర్తుపట్టే పరిస్థితి లేకుండా వున్నదని చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా వున్నది. వాలంటరీ ఆర్గనైజేషన్ మద్దతు వుంటే బాగుంటుంది. కమిటీలు వేసి ప్రజలను ఎడ్యుకేట్ చేస్తున్నారా? కిరోసిన్ , పెట్రోల్, లూబ్రికెంట్ ఆయిల్ కాని కల్తీ జరుగుతున్నాయి దాని గురించి కమిటీలు వేసి మీరు ఇన్ఫర్మేషన్ ఇవ్వమని ప్రయత్నం చేశారా? ఇప్పటివరకు ఏమైనా కమిటీలు వేసినారా? వేయకపోతే ఎప్పుడు వేయబోతున్నారు? ఇప్పుడు రామ్‌దేవ్‌గారి పేరేచెప్పారు. ఎంతమంది ఉన్నారు? ఎంతెంత క్వాన్‌టిటీ కల్తీ చేశారు? ఎంతమందిని అరెస్టు చేశారు? ఎంతమంది జైల్‌కు పంపినారు? పేర్లు చెప్పమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జి.విజయరామారావు:అధ్యక్షా, గౌరవ సభ్యులు 20 శాతం వరకు కల్తీ జరిగితే 19 శాతం వరకు కల్తీకి మనం పర్మిషన్ ఇవ్వడమే అని వ్యక్తం చేస్తున్నారు. లేబరేటరీస్‌లో అనాలిసిస్ చేయగల్గిన పద్ధతుల ప్రకారం 20 శాతం వారు చేయలేకపోతున్నారు. ల్యాబ్స్ అన్నీ కేంద్ర ప్రభుత్వ ఆయిల్ కంపెనీల అధీనంలో ఉన్నాయి మన రాష్ట్రానికి సంబంధించిన ల్యాబ్స్ కావు. అయితే కొత్తగా ఆధునిక పద్ధతుల్లో Gas Chromatography Test ను నిర్వహిస్తే తప్ప 10, 5, 1శాతం కల్తీ జరిగితే, తప్ప కల్తీని నిరోధించడం సాధ్యం కాదు. పర్టిక్యులర్ విధానం తోటి, టెస్టుతోటి మనం కల్తీని కనుగొనే అవకాశం వున్నది. నిరోధించే అవకాశం వున్నది ఈ పద్ధతి ఇంతవరకు అమలులో లేదు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ల్యాబ్స్‌లో నూతన పద్ధతి ప్రవేశపెట్టాలని అవసరం వున్నది. రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రిగారు, ఆ పద్ధతిని అమలు చేసి కల్తీని నిరోదించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి కూడా కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఈ విధానాన్ని అవలంబించే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. గ్రామీణ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయివరకు ఫుడ్ అడ్వైజరీ కమిటీలు ఉన్నాయి, వినియోగదారుల సంఘాలు ఉన్నాయి ఆ ప్రాంతాలలో ప్రజాప్రతినిధులు ఉన్నారు అనేకమంది సహకారంతోటి ఇలాంటి వాళ్లు ఎక్కడ కల్తీ జరిగినా ఏదైనా పొరపాటు జరిగితే వారు అధికారులకు కంప్లైంట్ చేయవలసిన అవసరం వున్నది. సమాచారం ఇస్తే దానిని అరికట్టే అవకాశాలు ఉంటాయి. ఇదే కాకుండా వినియోగదారుల సంఘాలు మండల, పాఠశాలల స్థాయిలో విద్యార్థులు, వినియోగదారులు అవగాహన పెంపొందించేందుకు ప్రతి స్కూల్లో ఈ మధ్యలో వినియోగదారుల క్లబ్‌లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. విద్యార్థులలో అవగాహన పెంచి ప్రతి గ్రామంలో ఇలాంటి కల్తీ నిరోధిక చర్యలు చేపడుతుంది. విద్యార్థులు ఆ గ్రామాల్లో ఉన్నటువంటి వర్గాల అవగాహన పెంపొందించి మాకు సహకారం, సమాచారం అందించి తోడ్పడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి వున్నది.

جناب سیّد احمد پاشاہ قادری ۔ کروسین تیل کا مسئلہ غریبوں سے تعلق رکھتا ہے۔ کروسین تیل زیادہ تر غریب لوگ استعمال کرتے ہیں ۔ یہ بہت ہی عام مسئلہ ہے ۔ گنڈی پیٹ علاقہ میں کروسین میں ملاوٹ ہو رہی ہے اور شہر حیدرآباد کے کئی علاقوں میں بھی کروسین میں ملاوٹ ہورہی ہے ۔ اس ملاوٹ کے تعلق سے متعلقہ ایم ۔آر۔ او ۔ ' کلکٹر اور ویجلنس سیل کو پوری پوری اطلاع ہے ۔ آخر میں منسٹر صاحب مطالبہ کرتا ہوں کہ اس کے انسداد کیلئے فوری کاروائی کی جائے ۔

శ్రీ పి.జనార్దనరెడ్డి: అధ్యక్షా, చాలా ఇంపార్టెంటు ఇస్యూ కనుక ఆలోచించాలి. ఇప్పుడు 19 శాతం వరకు పెట్రోల్‌లో కిరోసిన్ కలిపితే గుర్తు పెట్టలేమని అంటున్నారు. ఇప్పుడు మాట్లల్లో ఈజీగా అనిపిస్తుంది. చిన్న, చిన్న స్కూటర్లు మోటారు సైకిల్సు, కార్లు వుంటాయి, కిరోసిన్‌తో నడిపేటువంటి బండ్లు కావున దీని మీద ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాశారు, సమాధానం రావాలి అని చెబుతున్నారు. సిటీలో పొల్యూషన్ పెరిగిపోయింది. కల్తీ వలన కార్లలో నుంచి పొగ వెళుతుంది. ట్రాఫిక్ వాళ్లు కేసులు పెడుతున్నారు. ట్రాఫిక్ వాళ్లకి అప్పటి దాకా కేసులు పెట్టవద్దు అని చెప్పండి. లేబరేటరీస్ మేము సొంతగా పెట్టుకుంటామని చెప్పండి. ఎంతమంది మీద కేసులు పెట్టారు, ఎన్ని పెట్రోల్ బంకులు సీజ్ చేశారు. ఇప్ప టి వరకు వారి మీద తీసుకున్న చర్యలు ఏమిటి? వారి పేర్లు బయట పెట్టమని కోరుతున్నాను.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా గత ఏప్రియల్ నుంచి ఫిబ్రవరి వరకు ఎంఎస్, హెచ్ఎస్‌డి, solvent , నాప్తా, ఎస్‌కెఒ హోల్‌సేల్ రిటేల్, ఎల్‌పిజి నీళ్ల అందరి మీద 22,271 తనిఖీలు జరిగాయి 121 శాంపిల్స్ కలక్టు చేయడం జరిగింది. ఇందులో సీజ్ చేసిన క్వాన్‌టిటీ వివరాలు ఉన్నాయి. మోటారు స్పిర్టు సీజ్ చేసిన quantity 73,698 లీటర్లు, హెచ్ఎస్‌డి 86 వేల లీటర్లు , సాల్వెంట్ నాఫ్తా 32 వేల లీటర్లు, కిరోసిన్ 1,27,835 లీటర్లు సీజ్ చేయడం జరిగింది. 538 పైన 6ఎ కేస్‌స్ బుక్ చేయడం జరిగింది. లేటస్టు ల్యాబ్ అనాలిస్ ప్రొసీజర్ మెరుడ్సు కావాలని వెంటనే ఎడాప్టు చేయాలని మేము కోరుతున్నాము. ఇది రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదు. కేంద్ర ప్రభుత్వం అధినంలో ఆయిల్ కంపెనీలు వాళ్ల దగ్గర ల్యాబ్స్ ఉన్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం ఆదీనంలో అవి లేవు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఒక నూతనంగా సైటిఫిక్ పద్దతుల్లో లేబరేటరీస్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ఆలోచన వుంది అతి త్వరలో పైలేట్ బేసెస్ మీద నగరాలలో ప్రవేశ పెట్టి తరువాత జిల్లా స్థాయిలో ఎక్స్‌టెండ్ చేయాలని ఆలోచన వున్నది. ఇది మేము అతి త్వరలో చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఉ. 9.20

అధ్యక్షా, ఇప్పుడే గౌ.సభ్యులు పాషా ఖాద్రి గారు గండిపేటలో లూబ్రికెంట్ ఆయిల్‌ను కల్తీ చేసే కేంద్రం ఒకటుందని ఆ కేంద్రం నుంచి కూడా చాలా మంది ఆయిల్‌నుకొనుగోలు చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఈ విషయంపై సమాచారం సేకరించి సత్వర చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఇక గౌరవ సభ్యులు జనార్ధన రెడ్డి గారు పేర్లు చెప్పాలంటున్నారు. నా దగ్గర ప్రస్తుతం ఆ పేర్లు లేవు. కేవలం సంఖ్య మాత్రమే వుంది. కాబట్టి ఆ పేర్లను గౌరవసభ్యులకు తరువాత అందిస్తానని మనవి చేస్తున్నాను.

## హైదరాబాదు పాతనగరం చుట్టు ప్రక్కల పారిశ్రామిక వాడలు

ప్రశ్న నెం.224(2198)

Sri Akbaruddin Owaisi, Sri Mumtaz Ahmed Khan, Md.Muqtada Khan, Sri Syed Ahmed Pasha Quadri and Sri Mohd. Moazam Khan - Will the Minister for Major Industries be pleased to state:

a) Whether there are any proposals to establish Industrial Estates/Parks in and around the Old City of Hyderabad for the economic growth of the people living in Old City; and
b) If so, the details thereof and their present status?

**MINISTER FOR MAJOR INDUSTRIES (SRI B.SATYANARAYANA):**

a) Yes Sir.

b) (1) IDA - MANKHAL:

252 Acres of land has been identified for the expansion of existing Industrial Development Area, Mankhal.

(2) HARDWARE PARK:

It is proposed to acquire additional land of about 4000 acres of Raviryal, Srinagar Village, Maheswaram Mandal and Nadergul & Turkayamzal in Hayatnagar Mandal for establishment of Hardware Park.

(3) TEXTILE EXPORT PARK:

420 acres of land is proposed to be developed as Textile Export Park near Maheswaram.

The acquisition of land, in all the above cases is in the initial stage.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the question was as to whether there are any proposals to establish Industrial Estates and Parks in and around Old City of Hyderabad for economic growth of the people living in old city. Nor it is in Old City nor around the Old City. It is very far. Very Very far from the Old City. Shamshabad is at least nearer to the old city.

MR.SPEAKER: Even the Old City has grown.

SRI AKBARUDDIN OWAISI: I am not talking only about the old city. My question was as to whether there are any proposals to establish Industrial Estates/Parks in and around the Old City of Hyderabad. Sir, neither it is in old city nor around the old city. Everybody knows about the old city. That is the real city of Hyderabad and there is also availability of land. It is not that there is no Government land available in the old city. If the Government is really serious of establishing some Industrial areas or Industrial Parks in that area, they can identify the land and they can acquire the land,. I am really surprised. If we have Jewelry Park, here it is at Banjara Hills. Pharmaceutical Park, Leather Parks and all Parks are in the new city of Hyderabad. The Old City does not have anything. If there are no proposals with the Government, they should not have said like that. If the Government has the proposals with them, they should look into it. They should call us. We will see as to what best can be done.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓల్డ్ సిటీలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు. ఓల్డ్ సిటీలో ఆల్‌రెడీ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌నాలుగు వరకు వున్నాయి. చందూలాల్ బారాదరి వద్ద 35 ఎకరాల వరకు వుంది. కాటేదాన్ వద్ద 252 ఎకరాల వరకు వుంది. మంఖల్‌లో 107 ఎకరాల వరకు వుంది. హార్డ్ వేర్ పార్క్ 1199 ఎకరాల వరకు ఆల్‌రెడీ ఎస్టాబ్లిష్ అయివుంది. అది కాకుండా హార్డ్‌వేర్ పార్క్ కోసం ఇంకా నాలుగు వేల ఎకరాలు అక్వైర్ చేయడానికి ప్రపోజల్స్ కూడా వున్నాయి. అంతే కాకుండా ఓల్డ్ సిటీలో ఇంకొక ఇండస్ట్రియల్ ఎస్టేట్ పెట్టమని వారు అడుగుతున్నారు. కాని ఆ విధంగా ఓల్డ్ సిటీ దగ్గర పెట్టడానికి మనకు పొల్యూషన్ ప్రాబ్లం వుంటుంది. కాబట్టి ఓల్డ్ సిటీకి దూరంగా అంటే 30, 40 కిలోమీటర్ల

దూరంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఆలోచన వుంది. పైగా ఇన్ అండ్ అరౌండ్ ది సిటీ ఇండస్ట్రీస్ పెట్టడానికి గవర్నమెంట్ ఎంకరేజ్ చేయకూడదనిపొల్యూషన్ కంట్రోల్ బోర్డు యొక్క ఉత్తర్వులు మరియు సుప్రీం కోర్టు యొక్క ఆదేశాలున్నాయి. అందువల్ల ఇన్ అండ్ అరౌండ్ సిటీ కాకుండా సిటీకి 30, 40 కిలోమీటర్ల దూరంలో నెలకొల్పాలన్న ఆలోచన వుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతమున్న వాటినే డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఏదియేమైనా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్నికన్సిడరేషన్‌లో వుంచుకుంటామని మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Once again, the Minister is saying that we will look into it. He is talking about pollution and everything. Whenever the question comes about the development of the Old City, every body talks about the pollution norms. There is nothing of that sort. We can come up with such industries and parks which will not create pollution hazard. Speaker Sir, the answer given for 'b' is that Hardware parks would come up in Ibrahimpatnam Assembly Constituency. You can just imagine how far it is? Again the Textile Export Park, that also comes in Ibrahimpatnam. Nothing is coming in the Old City. For so many years, people of Old City are neglected. Whether it is negligence or purposely it was avoided, we do not know. From so many years, we have been avoided. It is not only in respect of this industrial area, even if we take recreation, there are no recreational facilities in the old city as such. I-MAX and Multiplex theatres, all are located in the new city. You will be surprised to know that in the entire old city, only two to three theatres are there. For the people of old city, even to watch a movie also, they do not have a proper theatre. You can just imagine, every time the Government says that the old city has communal riots or this activities or that activities. Speaker Sir, an idle mind is a den of shaitan. The house of shaitan. That is what is happening. There are no sports facilities. Not a single stadium is there. No industry is there. No park is there. Nothing is there. I mean that the Government should be serious while giving an answer. Neither it is in the old city nor around the old city. They have given such a big note.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, ఓల్డ్ సిటీలో కూడా ఈ మధ్య డెన్సిటీ ఆఫ్ పాపులేషన్ చాలా ఎక్కువ కావడం జరిగింది. అందువల్ల అక్కడ కూడా నిజంగా అనెంప్లాయ్‌మెంట్ ఎక్కువైంది. పొల్యూషన్ బోర్డు వుత్తర్వుల వల్ల కానివ్వండి లేదా సుప్రీం కోర్టు డైరెక్షన్స్ వల్ల కానివ్వండి సిటీ నుండి ఇండస్ట్రీస్ షిఫ్ట్ అవుతున్నాయి. ఈ రోజు కాకపోయినా ఎప్పటికైనా అవి తప్పకుండా షిఫ్ట్ కావలసిందే. ఇప్పుడు షంషాబాద్ వద్ద మనం ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టును ఏర్పాటు చేసుకోబోతున్నాము. దీని వల్ల కూడా కొంతవరకు మనకు ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ వస్తుంది. నేను చెప్పేదేమంటే మనకు ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఇంకా పెరగడానికి అపెరల్ పార్క్స్, టెక్స్‌టైల్ పార్క్స్, ఇండస్ట్రియల్ పార్క్స్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరముంది. గతంలో మేము అపెరల్ పార్క్ డెవలప్ చేయడం జరిగింది. దాని వల్ల దాదాపు పది, ఇరవై వేల మంది వరకు ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతున్నది. ముఖ్యంగా మన దగ్గర ఇలాంటి వాటిని పెట్టడానికి చాలా మంది విదేశస్తులు ముందుకొస్తున్నారు. కాబట్టి విదేశస్తుల సహకారంతో ఇలాంటి అపెరల్ పార్కులు కాని, టెక్స్‌టైల్ పార్కులు కాని ఇండస్ట్రియల్ పార్కులు కాని... ఇలాంటివి ఏర్పాటు చేసినట్లయితే కొంతవరకు అనెంప్లాయ్‌మెంట్‌ను తగ్గించుకోగలుగుతాము. కాబట్టి ఆ విషయం గురించి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

SMT.CHRISTINE LAZARUS: Speaker Sir, in the year 1992, after the riots, there was a proposal to have an industrial setup in the old city. There were 6,000 young

people residing. I request the Hon'ble Minister to please review the proposal for an industrial set up in the old city. Thank you.

శ్రీ బొత్సా సత్యనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఒవైసి గారు ఓల్డ్ సిటీలో ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, ఇండస్ట్రియల్ పార్క్స్ మాత్రమే కాకుండా ఓవరాల్ డెవలప్‌మెంట్ గురించి కూడా అడగడం జరిగింది. అధ్యక్షా, షంషాబాద్ వద్ద ఏర్పాటు చేయబోతున్న ఇంటర్నేషనల్ ఏర్‌పోర్ట్ ఓల్డ్ సిటీకి దగ్గరలోనే వుంది. పైగా మంకల్‌లో 252 ఎకరాలలో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాను ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేయడం జరిగింది. గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు అపెరల్ పార్క్ గురించి చెప్పారు. తప్పకుండా దాని తాలూకు సమాచారాన్ని సేకరించి వారికి సమాధానాన్ని పంపిస్తాను. ఎందుకంటే ఆ విషయం ఈ క్వశ్చన్‌కు అన్‌రిలేటెడ్ కాబట్టి ఆ సమాచారాన్ని సేకరించి తెలియజేయడం జరుగుతుంది. ఇక గౌరవ సభ్యులు ఒవైసి గారు చెప్పినట్లు ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్ తాలూకు చర్యల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సమావేశాన్ని సంబంధిత శాసనసభ్యులతో ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఓల్డ్ సిటీ డెవలప్‌మెంటు విషయంలో వారు చెప్పిన సలహాలూ, సూచనలు తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

ఉ. 9.30

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, the Hon'ble Chief Minister has just come to the House. Through you, I request him to convene a meeting with the Ms.L.A., of Old City so that we can sit and decide as to how many industrial parks could be developed depending upon the availability of the land and what sort of job opportunities could be created for the people of Old City. I once again request the Hon'ble Chief Minister to give an assurance to this House that he would convene a meeting with the M.L.A., of Old City.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్ గురించి, అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఉన్నారని, నిన్న చెప్పడం జరిగింది. ఇండస్ట్రియల్ పార్క్స్ గురించి సభ్యులు అడుగుతున్నారు. తప్పకుండా, నా లెవల్‌లో సిటీ ఎం.ఎల్.ఏలను త్వరలో పిలిచి వారి వారి అభిప్రాయాలను తెలుసుకొని డెవలప్‌మెంట్ చేస్తామని చెబుతున్నాను.

## సామర్లకోటలోని పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు వారిచే పరిశ్రమలకు నీటి సరఫరా

ప్రశ్న నెం.225(1900)

సర్వశ్రీ టి. గోపాలకృష్ణ, బి. కృష్ణార్జున చౌదరి, టి. నరసింహం, టి. రమారెడ్డి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. సామర్లకోటలో నాగార్జున ఫెర్టిలైజర్లు, గోల్డెన్ ఆగ్రో టెక్ వంటి కొని పరిశ్రమలకు ప్రజారోగ్య శాఖ నీటిని సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ పరిశ్రమలు నీటి ఛార్జిలను రెగ్యులరుగా చెల్లిస్తున్నాయా,

ఇ.	లేనట్లయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్ శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు)**

అ.	అవునండీ.

ఆ.	మెసర్స్, ఎన్.ఎఫ్.సి.ఎల్, జి.ఎఫ్.సి.ఎల్‌లు రెగ్యులరుగా ఛార్జీలను చెల్లిస్తున్నాయి. కానీ, బకాయిలు చెల్లించాల్సి ఉంది.	మెసర్స్ గోల్డెన్ ఆగ్రోటెక్ రెగ్యులరుగా చెల్లించడం లేదు.

ఇ.	బకాయిలు చెల్లించవలసిందిగాను, చెల్లించకపోతే సరఫరాను నిలిపి వేయడమవుతుందని పేర్కొంటూ వ్యాపార సంస్థలకు	నోటీసులను జారీచేయడమయింది. నోటీసులు అందిన పిదప 2004, నవంబరు నెలలో ఎన్.ఎఫ్.సి.ఎల్ రు. 40 లక్షలు	చెల్లించింది. నోటీసుపై జిఎఫ్‌సిఎల్, ఆం.ప్ర. హైకోర్టులో డబ్ల్యు.పి.ని దాఖలు చేసింది. ఆం.ప్ర. హైకోర్టు 23.11.2004 తేదీన తాత్కాలిక స్టేను మంజూరు చేసింది. మెసర్స్ గోల్డెన్ ఆగ్రో రు. 55,349/-లను మాత్రమే చెల్లించింది. అందువల్ల,	గోల్డెన్ ఆగ్రోటెక్‌కు నీటి సరఫరాను 28.9..2004 తేదీ నుండి నిలిపి వేయడమయ్యింది.

శ్రీ తోట గోపాలకృష్ణ: అధ్యక్షా, ఒక విషయం మీ ముందు ఉంచాలి. కారణం ఏమిటంటే, నాగార్జున ఫెర్టిలైజర్స్ వాళ్లు నలభై లక్షల రూపాయలు కట్టామని చెబుతున్నారు. కాని, వారు మొత్తం కట్టవలసింది ఎంత అంటే, 4 కోట్ల 59 లక్షల40 వేల 842 రూపాయలు. దాని మీద నలభై లక్షలు కట్టారు. అదే విధంగా గోదావరి ఫెర్టిలైజర్స్ వాళ్లు నాలుగు కోట్ల 94 లక్షల 94 వేల 75 రూపాయలు కట్టాలి. మన గవర్నమెంట్‌కి సంబంధించిన షేర్స్ అన్నీ కూడా మనం వాళ్లకు అమ్మేయడం జరిగింది. అమ్మిన తరువాత కంప్లీట్‌గా అది ప్రైవేట్ పరం అయ్యింది. తరువాత, గవర్నమెంట్ వారు, అక్రూడ్ వాటర్ టారీఫ్ రు.1.20 పైసలకు ఇవ్వాలి మనం. కాని వాళ్లు రూపాయికి ఇచ్చారు. వీరు ఏమి చేస్తున్నారంటే డైరెక్ట్‌గా మన దగ్గర నుండి పట్టుకొని వెళ్లి , సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి పట్టుకొని వెళ్లి 5,6 రూపాయలకు అమ్మేయడం జరుగుతుంది. ఆరోజు నుండి ఈరోజు వరకు కూడా మొత్తం పది కోట్ల రూపాయలు మనకు రావలసి ఉంది. పది కోట్లు రాలేదు, పైపెచ్చు గోదావరి ఫెర్టిలైజర్స్ వాళ్లు కోర్టుకి వెళ్లారని చెబుతున్నారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు కూడా, కోర్టుకి వెళ్తే స్టేని కూడా వెకేట్ చేయించవలసిన బాధ్యత మన మీద ఎంతైనా ఉంది. ఆఫీసర్స్ ఏమి చేస్తున్నారంటే, తిన్నగా అటెండర్స్‌ని పంపిస్తున్నారు. అటెండర్స్‌ని పంపించడం వల్ల వాళ్లు మామూలుగా మాట్లాడి, తాయిలం ఇస్తే తీసుకొని వచ్చేస్తున్నారు. మా తూర్పు గోదావరి జిల్లాలో తాయిలం అంటే, కుర్రాళ్లు ఏడుస్తున్నప్పుడు, వాళ్లను ఊరుకోపెట్టడానికి కొంత తినుపదార్థం ఇస్తారు. అలాగ, ఈ అటెండర్లు వాళ్లకు తాయిలాలిస్తే మామూలుగా వచ్చేస్తున్నారు. ఇన్ని కోట్ల రూపాయలు ఇలా వదిలేసారంటే ఏమి చెయ్యాలో చెప్పండి. మా మున్సిపాలిటీలను ఎలా నడిపించాలో మాకు తెలియడం లేదు. కాబట్టి మీ ద్వారా మంత్రివర్యులను కోరేదేమిటంటే, కరెక్ట్ ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని మాకు తెలియజేస్తే బాగుంటుందని మేము అనుకుంటున్నాము. మరొక విషయం ఏమిటంటే, ఇన్ని కోట్ల రూపాయలు మనం ఇచ్చినప్పుడు.... ఆగ్రో టెక్ ఏదైతే ఉందో -- they have to pay some amount. రు.55 లక్షలు వాళ్లు కట్టారు. కొన్ని కోట్ల రూపాయలు వాళ్లు కట్టాలి. ఈరోజు వాళ్లు ఏమి చేశారంటే, దొంగ చాటుగా కాలువలు త్రవ్వుకొని, బోర్లు వేసుకొని నడుపుకుంటున్నారు. కోట్లు మనకు నష్టం వస్తుంది. మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ తాయిలం బాధ తప్పించి, ఇవన్నీ చేయించకపోతే ఎక్కడ ఉన్న మున్సిపాలిటీలు అక్కడే ఉంటాయి. కాబట్టి స్టే వెకేట్ చేయించి, 4 కోట్ల రూపాయలను వసూలు

చేయించమని కోరుతున్నాము. గోల్డన్ అగ్రో వారి దగ్గర రు.10 పదికోట్లు కూడా వసూలు చేయించి మున్సిపాలిటీలను బ్రతికించమని కోరుతున్నాము.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలలో వాస్తవం ఉంది. బకాయిలు ఉన్నాయి. వాళ్లు మనం నిర్ణయించిన రేట్ల ప్రకారం 4 కోట్ల 63 లక్షల రూపాయలు వాళ్లు చెల్లించవలసి ఉంటుంది. అపరాదపు వడ్డీ కూడా వారి మీద వెయ్యడం జరిగింది. రెండు కోట్ల 37 లక్షల రూపాయలు అపరాధ వడ్డీ వేసాము. మొత్తం ఏడు కోట్ల రూపాయలు వాళ్లు చెల్లించవలసి ఉంది. మనం నోటీసు ఇచ్చిన తరువాత ఇంతవరకూ వాళ్లు చెల్లించిన మొత్తం రు.2.50 కోట్లు. ఇంకా రు.4 కోట్ల 95 లక్షల బకాయి ఉంది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఖచ్చితంగా వసూలు చెయ్యడానికి కావలసినటువంటి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము. వారు కట్టవలసిన బకాయిలు కట్టకపోతే నీటి సరఫరా ఆపు చెయ్యడానికి నోటీసు ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా ఈ రెండు, మూడు కంపెనీల బకాయిలను వసూలు చేస్తాము. ఒక కంపెనీ మాత్రం కోర్టుకి వెళ్లింది, కోర్టులో మనం కూడా కౌంటర్ ఫైల్ చేశాము. గట్టిగా చర్యలు తీసుకోవడానికి ఆలోచన చేస్తున్నాము. మిగతా రెండు కంపెనీలలో ఒక కంపెనీకి మంచి నీళ్లు ఆపు చేశాము. ఇంకొక కంపెనీకి నోటీసు ఇచ్చాము. ప్రభుత్వం గట్టిగా నీటి మీద చర్యలు తీసుకుంటుంది. దొంగ కాలువ ఏర్పాటు చేసి నీటిసరఫరా తీసుకుంటున్నారని సభ్యులు చెప్పారు. దాని మీద ఎంక్వయిరీ చేయించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని, బకాయిలు రావాలి కనుక, గోపాలకృష్ణ గారి ఆవేదనను మేము కూడా అర్థం చేసుకున్నాము. సీరియస్‌గా ఆలోచించి ఈ బకాయిలను వసూలు చెయ్యడానికి త్వరలో చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## తిరుపతి హాథీరాంజీ మఠంలో అవకతవకలు

ప్రశ్న నెం.226(2945)

Sri N. Amaranatha Reddy, A.S. Manohar, D. Ramesh, E.Dayakar Rao and Smt. L. Lalitha Kumari - Will the Minister for Endowments be pleased to state:

(a) Whether it is a fact that the properties of Haathiramji Mutt, worth Rs.100 crores are getting vanished in Tirupathi;
(b) Whether it is a fact that records of the Mutt are going into the hands of brokers;
(c) Whether it is also a fact that brokers are carrying out sales and purchases on those lands with the help of fake documents and with the connivance of the officials; and
(d) If so, the steps taken by the Government on the said scam?

**MINISTER FOR ENDOWMENTS (SRI M. SATYANARAYANA RAO):**

(a), (b), (c) and (d):- It is a fact that a complaint has been received regarding mismanagement of properties of Sri Swamy Hathiramji Mutt, Tirupathi and the Government have obtained a report from the Director General (Vigilance and Enforcement) who has given certain suggestions which are under consideration of the Government.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి: అధ్యక్షా, నేను వేసిన ప్రశ్నలో వెయ్యి కోట్ల ప్రాపరిటీ అని వేస్తే, ఒక సున్న ఎగిరిపోయి వంద కోట్లు ఉంది. హతిరాంజి మఠానికి సంబంధించిన విలువైన భూములన్నీ కూడా అన్యాక్రాంతం అయిపోయాయి, ఇప్పుడు అయిపోతున్నాయి. దాదాపు రెండు వేల 7.65 ఎకరాలకు సంబంధించి 97.34 ఎకరాలు మాత్రమే ఉన్న మాట వాస్తవమా? సర్వే నెం. 266/3లో 38 సెంట్లు , దాని మార్కెట్ వాల్యూ ఈరోజు మూడు కోట్ల రూపాయలుంటే, దాని ని 33 లక్షల 8 వేల 875 రూపాయలకు కొంత మంది ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన మాట వాస్తవమా? ఈ విధంగా పక్కన ఉన్నటువంటి ఇంకా భూములు కూడా ఇవ్వమని చెప్పి ప్రభుత్వానికి అప్లికేషన్లు వచ్చిన మాట వాస్తవమా? అదే విధంగా యం.ఆర్ పల్లిలో సర్వే నెం. 13,15,17లో దాదాపు 175 ఎకరాలు ఉన్నాయి. ఇవి అన్నింటిలో అక్రమ కట్టడాలు వస్తున్నాయి. దళారీలు తయారై ఈ అక్రమ కట్టడాలన్నింటికీ కూడా మీరు డబ్బులు ఇవ్వండి, మేము గవర్నమెంట్‌లో రెగ్యులరైజ్ చేయిస్తామని ముందుకు వస్తున్నారు. దీనిపై మీరు ఏ విధమైన యాక్షన్ తీసుకున్నారు? అంతే కాకుండా, కొంతమంది కస్టోడియన్స్ ప్రైవేట్ వక్తులకు నేరుగా, దాదాపు 245.35 ఎకరాలు విక్రయించారు. ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించకూడదని 1986లో సుప్రీం కోర్టులో తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును పక్కన పెట్టి వాళ్లకి విక్రయాలు జరిగాయి. ఈ కస్టోడియన్స్ పై విజిలెన్స్ ఎంక్వయిరీ కూడా జరిగింది. దాదాపు 42 మంది పై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిగింది. ఆ ఎంక్వయిరీ రిపోర్టులో ఏముంది? దాని ద్వారా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా?

ఉ.9.40

అదే కాకుండా నకిలీ డాక్యుమెంట్సు సృష్టించి కొంతమంది మఠం భూములను అమ్మివేస్తున్నారని చెప్పడం జరుగుతుంది. దీని పైన భవాని నగర్‌కు చెందిన చక్రపాణిరావుగారు టిటిడిలో రెవిన్యూ విభాగంలో సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. ద్వారకానగర్‌లో ఉన్న కుమార్ గంగులప్ప, జయ రామరాజు, సుబ్బారావుల పైన ప్రభుత్వం నుండి కేసులు పెట్టారు. దానికి కొంతమంది పెద్దలు ఆ కేసులు కొట్టించే మాట వాస్తవమా? ఎస్‌వి యూనివర్సిటీలో కాని పద్మావతి కల్యాణమంటపంలో , బైరాగిపట్టడ, ఎల్ఎల్‌నగర్, ఎస్‌విఆర్‌ఆర్ ఏరియా కాని 242 బి, 244, 586, 588 సర్వేనెంబర్సులో వీరు నకిలీ డాక్యుమెంట్సు సృష్టించి భూములు అమ్ముతున్నారనే మాట వాస్తవమా? ఈ మఠానికి సంబంధించిన ప్రభుత్వ ఆధీనంలో ఉందనుకుంటుంటే మద్రాసు నుండి కళావతి అనే మహిళ రాగవదాస్ బావోజి మఠానికి చెందిన పూర్వ పెద్ద కూతురునని , ఆమె వద్ద కస్టోడియన్ అని, ఆమె వద్ద రికార్డ్సున్నాయనే వార్తలు పత్రికలలో చదువుతున్నాము. ఆ మఠం ప్రభుత్వంనకు చెందిందా? ఆమె కస్టోడియాన్ కు చెందింది అవుతుందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు: సభ్యులు అడిగిన విషయాలు మొత్తం అంగీకరిస్తున్నాను. డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియన్ లేదు. నేను చాలా డీటెయిల్డ్‌గా స్టడీ చేశాను. ఇందుగలడందులేడని సందేహము వలదు, ఎందెందు వెతికినా అందందే కలడని భక్త ప్రహ్లాద చెప్పాడు. దీనిపైన సీరియస్ యాక్షన్ తీసుకుంటాము. వాళ్లున్నారు, వీళ్లున్నారు, అని కాదు. నేను దీని గురించి స్వయంగా వెళ్లాను. ఎక్కడెక్కడ దురాక్రమణ అయినవో చూశాను. స్ట్రక్చర్స్ వేశారు. ల్యాండ్స్ తిరుపతిలోనే కాదు, తమిళనాడు, బెంగుళూరు, బోంబేలో కూడా కొన్ని వేల కోట్ల రూపాయల ప్రాపర్టీ ఎంక్రోచ్‌మెంట్‌లో ఉంది. దురదృష్ట వశాత్తు, వాళ్లు కాని, వాళ్ల ప్రభుత్వం కాని తీసుకోలేదు. మా ప్రభుత్వంలో ఉండే ఆఫీసర్సు కొల్యూజన్‌తో జరిగింది. వాళ్ల ప్రమేయం లేకుండా జరగలేదు. దీని గురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నాము. ఆక్షన్ ప్రపోజ్ చేశాము. విజిలెన్స్ డైరెక్టర్ రిపోర్టు సబ్‌మిట్ చేశారు. ఏమేమి యాక్షన్ తీసుకోవాలో చెప్పడం జరిగింది. టోటల్‌గా రికమండేషన్ అగ్రీ

చేస్తున్నాను. దాని కొరకు ఏమి చర్యలు తీసుకోవాలో మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ సూపరింటెండెంటును సస్పెండ్ చేశాము. ఇతర ఆఫీసర్ల మీద యాక్షన్ తీసుకోవాలని ఆలోచిస్తున్నాము. అయామ్ నాట్ గోయింగ్ టు స్పేర్ ఎనీబడీ.

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిః సంతోషం . మంత్రిగారు అన్నీ కూడా అంగీకరించారు. తిరుపతి పవిత్రమైన పుణ్య క్షేత్రం. రాజకీయాలకు అతీతంగా తిరుపతి పరిసరాలలో, దాని చుట్టు ప్రక్కల ఉన్న ఆస్తులను కాపాడవలసిన అవసరముంది. కోట్లాది రూపాయలు హాతీరామ్ మఠంనకు సంబంధించిన వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిపోతుంది. టిటిడి ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. మంత్రిగారు మాట్లాడుతూ మీరు తొమ్మిది ఏళ్లు ఉన్నారంటే, కాంగ్రెసు వాళ్లు, 35 సంవత్సరాలున్నారని అంటాము. కాని నేను ఆ దృష్టికి పోదలచుకోలేదు. దయచేసి ఆ భూములను కాపాడాలంటే మీరు దీనిపైన ఒక హౌస్ కమిటీ కాని జ్యుడిషియల్ ఎంక్వైరీ కాని ఆఫీసర్సుతో సెపరేట్‌గా విచారణ జరిపితే వాస్తవాలు బయటికి వస్తాయని తెలుపుతున్నాను. తిరుపతి పట్టణంలో ముందు నుండి ఫ్యాక్షనిస్టులు లేరు. ఈ భూముల విలువ పెరిగేసరికి ప్రక్క జిల్లాలవారు, కడప జిల్లా నుండి ఫ్యాక్షనిస్టులు అక్కడికి వచ్చి లా అండ్‌ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తున్నారు. వాళ్లు వచ్చి దౌర్జన్యాలు చేస్తున్నారు. కాబట్టిదీనిపైన ఒక హౌస్ కమిటీ కాని జ్యుడిషియల్ ఎంక్వైరీ కాని ఆఫీసర్సుతో సెపరేట్‌గా విచారణ జరిపితే కానీ వాస్తవాలు బయటికి వస్తాయని తెలుపుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు ః దీనిపై హౌస్ కమిటీ అవసరంలేదు. మీరు చెప్పిన విషయాలతో డిఫర్ అయితే హౌస్ కమిటీ కావాలి. నేను మంత్రిగా చెబుతున్నాను. దయాకర్‌రావు నువ్వు కూడా క్వశ్చన్ వేశావు. నేను హెజిటేట్ చేసి మీరు చెప్పిన విషయాలు కరెక్టుగా లేవనే సందర్భంలో , వ్యక్తం చేసినప్పుడు హౌస్ కమిటీ అడగాలి. భక్త ప్రహ్లాద శ్లోకం కూడా చెప్పాను. అయామ్ టేకింగ్ ఆల్ స్టెప్స్. ఇకముందు ఆక్యుపై కాకుండా నేను, మా రెవిన్యూ మినిస్టరుగారు కలిసి వెళ్లి ఒక కమిటీ వేసి వచ్చాము. కలెక్టర్, తిరుపతి టుడా, ఎమ్‌డి, మా ఆఫీసర్సు, పోలీస్ ఎస్‌పి, వాళ్లందరితో ఒక కమిటీ వేసి వచ్చాము. ఫర్‌దర్‌గా మా హయాంలో ఒకటి కూడా ఆక్యుపై కాలేదు. ఇకముందు కాదు. అస్యూరెన్సు ఇస్తున్నాను.

/అంతరాయం/

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డిః నిజంగా వేల కోట్ల రూపాయల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. దానిని రెగ్యులర్‌గా మానిటర్ చేయడానికి ఒక ఆఫీసర్‌ను వేయాలి. మంత్రిగారు ఇక్కడ చెప్పి కూర్చుంటే సరిపోదు. ఇది పుణ్యక్షేత్రం . పాపం తగులుతుంది సర్.

శ్రీ ఎమ్.సత్యనారాయణ రావుః నేను అన్నీ ముందే చెప్పాను. దేవుడు కళ్లు ఉండి చూడలేకపోతున్నాడు, చెవులుండి వినలేకపోతున్నాడు. అంతమాత్రం చేత పైన యముడున్నాడు. ఇవన్నీ రికార్డు చేస్తున్నాడు. మనం ధర్మంగా చేస్తే మంచిది. దేవునికి సంబంధించిన విషయాలలో తప్పు చేయకూడదు. తప్పు చేస్తే ముక్కలు ముక్కలుగా కోసి వేడి నూనెలో వేసి వేయిస్తాడు. యముడు లెక్కలు చూస్తున్నాడు. నేను రెవిన్యూ మినిస్టరుగారు వెళ్లినప్పుడు ఒక కమిటీ వేశాము. కలెక్టరు, ఎస్‌పి, మా డిపార్ట్‌మెంట్ వాళ్లందరితో కమిటీ వేశాము. ఆల్‌రెడీ కమిటీ కాన్‌స్టిట్యూట్ అయింది. అన్ని చర్యలు తీసుకుంటుంది. వాళ్ల మీద ఆధారపడకుండా నేను స్వయంగా మద్రాసు, బొంబాయి, బెంగుళూరు అన్ని

ప్రాంతాలలో ఎక్కడెక్కడ అక్రమాలు ఉన్నాయో అవన్నీ చూసి వస్తాను. దానికి సంబంధించి అన్ని స్టెప్స్ తీసుకుంటాను.

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్: మీరు ఒక ఆఫీసర్‌ను అడిగితే నలుగురు ఆఫీసర్సును వేశారు.

ఉ 9.50

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

(ప్రశ్న నెం. 226కు సంబంధించి మరింత వివరణ కావాలంటూ వత్తిడి చేయసాగారు )

మిస్టర్ స్పీకర్: కలెక్టరు గారు, యస్.పి., గారు and the Minister himself is monitoring .......అని చెప్పారు. మినిష్టరు గారు చెప్పిన తరువాత కూడా మరలా ఏమిటి? I am sorry, if you can't understand, I can't help it. No more on this. దయచేసి కూర్చోండి. A Committee has been constituted. కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో కూడా ఈ విధంగా పట్టు బడితే ఎలా? Government has agreed to that. మీరు అడిగిన దానికి వారు ఒప్పుకున్నారు. కమిటీ కావాలని అన్నారు, వారు ఒప్పుకున్నారు. This is not the way. వారు కమిటీని వేశారు. No more on this . We can't go on like on this. I am sorry.

(Interruptions)

అవునండీ, మీరు ఒక ఆఫీసర్‌ను అడిగితే వారు నలుగురు ఆఫీసర్స్‌ను వేశారు. I am sorry. Please resume your seats.

SRI M. SATYANARAYANA RAO : Sir, a Committee has been constituted with four officers. It will review the entire thing.

(Interruptions from Telugu Desam Party Benches)

మిస్టర్ స్పీకర్ : నలుగురు ఆఫీసర్స్‌ని వేశారని అంటే, వారందరినీ తీసేసి ఒక్క ఆఫీసర్‌ని పెట్టమని అంటారేమిటి? This is not the way. దయచేసి కూర్చోండి. అవునండీ, Group of Officers are there and the Minister himself is monitoring. Nothing more on this. Nothing more from the Government's side. వారు చెప్పేది ఏమీ లేదు. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. Kindly take your seats.

(ఇంటరప్షన్)

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఇది తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు జరిగింది. మంత్రిగారు సమాధానం చెబుతూ .....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : This is not the good practice. మీరు చెప్పారు, వారు ఒప్పుకున్నారు. You want one officer, he has said four officers. కలెక్టరు గారు, యస్పి., గారు వున్నారని అన్నారు and the Minister himself is monitoring. ఇది ఆపాలనుకుంటే ఎలా? దయచేసి మీరు కూర్చోండి, ఇంకా ప్రశ్నోత్తరములను అడగవచ్చు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : You can only protest but your are not supposed to make speech. If you want register your protest, Yes, you can do so.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మినిష్టరు గారి పైన మాకు నమ్మకం వుంది. మాది ప్రొటెస్ట్ కాదు, సజెషన్ మాత్రమే. మేము వాటి గురించి ఇంకా లోతుగా పోవడం లేదు. కాకపోతే మినిష్టరు గారు అపాయింట్ చేసిన ఆఫీసర్స్ అందరూ కూడా చాలా బిజీగా వుంటారు. యస్‌పి., గారు గాని, ముఖ్యంగా చిత్తూరు జిల్లా కలెక్టరు గారు గాని ప్రొటోకాల్ డ్యూటీలలో చాలా బిజీగా వుంటారు. మేము వారికి ఇచ్చే సలహా ఏమిటంటే ఒక సీనియర్ ఆఫీసర్‌ను టోటల్‌గా ఈ పర్పస్ కొరకు కొంత పీరియడ్ పెట్టమని చెప్పండి. ఆ విధంగా చేసినట్లయితే వారి ఫాలో అప్ యాక్షన్‌కు బాగుంటుంది. ఆ విధంగా ఒక సీనియర్ ఆఫీసర్‌ను ఈ పని కొరకు పెట్టమని, దానికి మినిష్టరు గారిని ఒప్పుకోమని అడుగుతున్నాము. మినిష్టరు గారు, మిగిలిన వారు అందరూ కూడా బిజీగా వుంటారు కాబట్టి మరలా ఇది పడిపోతుందని మా యొక్క ఆందోళన. As it is గా ఒక సీనియర్ ఆఫీసర్‌ను పూర్తిగా ఈ పని కొరకే పెట్టమని మా అందరి యొక్క సలహా.

శ్రీ యం. సత్యనారాయణ రావు : దేవేందర్ గౌడ్ గారి యొక్క సజెషన్‌ను మేము అంగీకరిస్తున్నాము. Already we have taken action. ఈ పని కొరకు కమీషనర్ ఆఫీసులో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేశాము. మీ సజెషన్ కరెక్ట్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సీనియర్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయాలి.

శ్రీ యం. సత్యనారాయణ రావు: సీనియర్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేస్తాము.

## శ్రీశైలం కుడి గట్టు కాలువ నిర్మాణం

ప్రశ్న నెం.227 (2724)

శ్రీ దేవినేని రాజశేఖర్ – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఎ.ఎస్.ఆర్.బి.సి. శ్రీశైలం కుడిగట్టు కాలువ నిర్మాణం కోసం ఇప్పటి వరకు చేసిన ఖర్చు ఎంత?

(ఆ) ఆత్మకూరు, నంద్యాల, పాణ్యం, కోయిలకుంట్ల ప్రాంతాలలోని లక్షలాది ఎకరాలకు నీరు అందడం లేదనే విషయం వాస్తవమేనా?

(ఇ) నాణ్యత తక్కువగల సదరు కాలువ యొక్క 110 కి.మీ – 116 కి.మీ. మధ్య గల భాగంలో గండ్లు పడడం వల్ల వందలాది ఎకరాలలో పంట నష్టపోతున్న విషయం వాస్తవమేనా?

(ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**శ్రీ పొన్నాల లక్ష్మయ్య ( భారీ సాగునీటి శాఖ మంత్రిగారు ):**

(అ) ఎస్.ఎస్.ఆర్.ఎస్.పి. శ్రీశైలం కుడిగట్టు కాలువ నిర్మాణం కోసం ఇప్పటి వరకు చేసిన వ్యయం రూ.1010.58 కోట్లు.

(ఆ) 2004 సంవత్సరంలో మొదటిసారి ప్రయోగాత్మకంగా ఎస్.ఆర్.బి.సి.కి నీటిని విడుదల చేయడమయింది. ఆ నీరు ఎస్.ఆర్.బి.సి.లోను, డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థ యొక్క మేజరు, మైనర్లు, సబ్-మైనర్లలోను ప్రవహించింది. ప్రస్తుతం, మైక్రో నెట్‌వర్క్ వ్యవస్థ పూర్తి కాలేదు. అయినప్పటికీ, అసలు ప్రతిపాదన ప్రకారం పాణ్యం, నంద్యాల, కోయిలకుంట్ల ప్రాంతాలకు నీరందించాలని ప్రతిపాదించినందున ప్రయోగాత్మకంగా ఈ వ్యవస్థలోకి వదిలే నీటిని ఈ ప్రాంతాలలోని రైతులు ఉపయోగించుకున్నారు.

(ఇ) ప్రమాణాలు, ప్రత్యేక వివరణల ప్రకారం పనులను పూర్తి చేయడమయింది. 8 నుండి 10 సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత మొదటిసారి కాలువలోకి నీటిని విడుదల చేసినందున ఆ వ్యవస్థలో నీటి ప్రవాహాల తర్వాత గట్ల భాగం గట్టిపడేవరకు కొన్ని ప్రదేశాలలో స్వల్పంగా గండ్లు పడడం సాధారణంగా జరిగేదే. అంతేకాక, పైన పేర్కొన్న కాలంలో ఆ కాలువ ఎటువంటి నిర్వహణ లేకుండా ఉండిపోయింది. 110 కి.మీ నుండి 116 కి.మీ.ల మధ్య స్వల్పంగా గండ్లు పడ్డాయి. వాటిని వెంటనే పూడ్చివేయడమయింది. పంటలకు ఎటువంటి నష్టం జరగలేదు.

(ఈ) గండ్లు పడినపుడు వాటిని వెంటనే పూడ్చివేయడానికి అవసరమైన చర్యను తీసుకోవడమవుతున్నది. నీటిని వదిలేటపుడు ఏవేని అట్టి అవాంఛిత సంఘటనలు జరగకుండా చూడడానికి కీలకమైన పాయింట్లలో తగిన పర్యవేక్షణను ఉంచడమయింది. షెడ్యూలు ప్రకారం నీరు విడుదలయ్యే వచ్చే ఖరీఫ్ సీజనులో అట్టి గండ్లను పూడ్చడానికి అయ్యే వ్యయాన్ని భరించడానికి వర్షాకాలం ముందు సమయంలో నిర్వహణ కోసం అంచనాలను రూపొందించడమవుతున్నది. అంతేకాక, అట్టి గండ్లు పడకుండా ఉండడానికి వీలయిన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమవుతుంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, ఇందాక మంత్రిగారు చెబుతూ మొట్టమొదటగా 2004వ సంవత్సరములో ట్రయల్ రన్ చేశామని అన్నారు. చిన్న, చిన్న గండ్లు పడినవని అన్నారు. దీని కొరకు దాదాపుగా 1200 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు. పంట కాలువలు లేకుండానే పంట కాలువలు త్రవ్వినట్లుగా రికార్డులకెక్కి, అక్కడ వున్న ఇంజనీర్స్, కాంట్రాక్టర్స్, స్థానికంగా వున్న ఫ్యాక్షన్ నాయకులు అందరూ కూడా కుమ్మక్కై, దరిదాపుగా కొన్ని కోట్ల రూపాయలను భోంచేశారు. ఈ విషయం ఈనాడు పేపర్లో ఫోటోలతో సహా వచ్చింది. ఈనాడు మంత్రిగారు మాత్రం చిన్న,చిన్న గండ్లు పడినవని చెబుతున్నారు. 19 టియంసి.,లు పారే చోట రెండు టియంసి.,ల నీళ్లు పారుతుంటే ఎక్కడికక్కడ గండ్లు పడుతున్నాయి. బంగారం లాంటి పంట భూమి మొత్తం గండ్లు పడి నాశనం అయింది. ఆ విధంగా అయినందుకు గతంలో కాంపెన్‌సేషన్ చెల్లించడం జరిగింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. 6,7,10,11,11-ఏ, 12 ప్యాకేజీలలో ముప్పయి శాతం పనులు అయితే వంద శాతం పనులు అయినట్లుగా రికార్డులలో రాసుకొని డబ్బులు డ్రా చేసుకున్న మాట వాస్తవమా అని అడుగుతున్నాను. అంతేగాకుండా 110 కిలో మీటర్ల నుండి 116 కిలో మీటర్ల వరకు ఏ మాత్రం కూడా సరైన లైనింగ్ లేకుండా కాలువలు త్రవ్విన మాట వాస్తవమేనా అని అడుగుతున్నాను. అక్కడ రైతాంగము అందరూ కూడా ఈ విషయాలను గురించి అడుగుతుంటే గతంలో పని చేసిన ఇంజనీర్స్ చేశారు గాని మాకు దీనితో సంబంధము లేదని చెబుతున్నారు. వారి మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అంతేగాకుండా రెండు లైనింగ్‌లు వేయవలసి వున్నటువంటి కాలువకు ఒక లైనింగ్‌తో పూర్తి చేశారు. దాని మీద విజిలెన్స్ వారి ఇన్‌వెస్టిగేషన్ రిపోర్టు ఏమైనా తెప్పించారా అని

మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. దీని పైన ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? చిన్న,చిన్న గండ్లు పడినవని వారు చెబుతున్నారు. ఈ విషయం ఈనాడు పేపర్లో కూడా వచ్చింది. దీనిలో ఎంతో పెద్ద గండి పడితే దానిని మొత్తం ఇసుక బస్తాలతో ఏ విధంగా పూడ్చారన్నది కూడా పేపర్లో వేశారు. ఆ గండ్లను పూడ్చడానికి కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారనే మాట వాస్తవమా, కాదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. వాళ్లందరి పైనా, అప్పుడు పని చేసిన అధికారుల పైన ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? ఇది అంతా కూడా గత ప్రభుత్వ హయాంలో జరిగింది. పన్నెండు వందల కోట్ల రూపాయలు ఇసుకలో పోసినట్లు అయినదని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**ఉ 10.00**

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు వార్తాపత్రికలలో వచ్చిన వార్తలను బేస్ చేసుకుని మాట్లాడుతూ ఆందోళన చెందుతున్నారు. వార్తాపత్రికలలో వచ్చిన అంశాల మీద ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇక్కడ తప్పుడు సమాచారం ఇవ్వవలసిన అవసరం అంతకన్నా లేదు. కాని ఈ హౌస్‌లో అలవాటు అయిపోయింది వార్తాపత్రికలలో వచ్చిన వార్తలను ఉటంకించడం . దయచేసి వాస్తవాలు చెబితే సమాధానం చెబుతాం .

మొట్టమొదటిసారిగా ఆగస్ట్,2004 లో నీటి విడుదల జరిగింది. గత పది సంవత్సరాల కాలంలో ఈ కాలువలు తవ్వితే మొట్టమొదటిసారిగా ఆగస్ట్ 12 వ తేదీన నీటిని విడుదల చేయడం జరిగింది. ఆగస్ట్ 18 న మాత్రం 111.35 కిలోమీటరు దగ్గర చిన్న చిన్న గండ్లు పడ్డాయి. వెంటనే వాటిని ఒకే రోజులో పూడ్చివేయడం జరిగింది. ఇవి 8-10 సంవత్సరాల కాలంలో తవ్విన కాలువలు, నీరు విడుదల కాకుండా వున్నటువంటి ఈ కాలువలకు మొదటిసారిగా ప్రయోగాత్మకంగా నీటిని విడుదల చేసినపుడు ఇటువంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయి. అయితే ఆ గండ్లను వెంటనే పూడ్చివేయడం జరిగింది. ప్రయోగాత్మకంగా నీటిని విడుదల చేయడమైనదనే విషయాన్ని దయచేసి గుర్తించుకోవాలి. అయినప్పటికీ కూడా దాదాపు 60, 70 వేల ఎకరాలలో పంటలు పండాయనే విషయాన్ని కూడా గుర్తించాలి. క్వాలిటి విషయంలో ప్రభుత్వం ఎటువంటి కాంప్రొమైజ్ కావడం లేదు. ఈ ప్యాకేజీలో మైక్రో నెట్‌వర్క్ పూర్తి కాలేదు. ఎక్స్‌పెండిచర్ కూడా పూర్తిగా బుక్ కాలేదనే విషయాన్ని గుర్తించవలసిన అవసరం వుంది. నాసిరకం పనులు జరిగాయని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. నాసిరకం పనులు కాదుగాని ఎస్టిమేట్స్ మాత్రం ఎక్కువగా వున్నాయన్నది వాస్తవం . ఉదాహరణకు 1999-2000 లో ఇదే కాలువలో లో యూనిట్‌కు రూ. 21 లు ఆరోజు ఇస్తే ఈరోజు మన ప్యాకేజీలో ఎస్ఆర్ఎస్పి-డివిఎం 71 లో రూ. 16.70 పైసలు ఇస్తున్నాం . ఆరోజు earthwork....... లో పర్ యూనిట్ రూ. 65 లు ఇస్తే ఈరోజు ఎస్ఆర్ఎస్పి లో రూ. 25 లు మాత్రమే ఇస్తున్నాం . ఇది కూడా ఐదు సంవత్సరాల తర్వాత . రూ. 108 లు పర్ యూనిట్ ఇస్తే ఇప్పుడు రూ. 49.70 మాత్రమే ఉంది. ఈరోజు ఎస్ఆర్ఎస్పి లో రూ. 99.40 మాత్రమే పర్ యూనిట్ ఇస్తున్నారు. దీంట్లో కాస్ట్ ఎస్కలేషన్ ఎక్కువగా వుంది గాని నాసిరకం పనులు జరుగలేదు. ప్రత్యేకంగా ఏమైనా స్పెసిఫిక్ ఆధారాలతో సమాచారం ఇస్తే తప్పనిసరిగా ఎంక్వైరీ చేయిస్తాం .

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, నాసిరకం పనులు జరగలేదని మంత్రిగారు చెబుతున్నారు. లైనింగ్‌కు రెండు లేయర్ల కాంక్రీట్ వేయవలసి వుంటే కేవలం ఒక లేయర్ మాత్రమే వేసి సరిపెట్టుకున్నారు, ఇది వాస్తవం కాదా? అని అడుగుతున్నాను. పంట కాలువలు త్రవ్వామని అంటున్నారు, కాని పంట కాలువలు

త్రవ్వకుండానే  బిల్లులు చేస్తున్న విషయం వాస్తవం, మంత్రిగారు దయచేసి వాస్తవాల్లోకి చూడండి.   వెరిఫై చేయండి, కొన్ని వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయింది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః  అధ్యక్షా, లైనింగ్‌కు సంబంధించి  రెండు లేయర్లకు బదులు ఒక లేయరే వేశారని గౌరవ సభ్యులు చెబుతున్నారు.   దానికి సంబంధించిన సమాచారం ఇప్పుడు నాదగ్గర లేదు.  పంట కాలువలు తవ్వకుండానే అంటే మైక్రో  ఇరిగేషన్ నెట్‌వర్క్ పూర్తి కాకముందే  బిల్లులు తీసుకున్నారని అంటున్నారు.   ఎక్స్‌పెండిచర్ ఇంకా బుక్ కావలసి వుందనే సమాచారం వుంది.   ఏదేమైనా  ఈ రెండు అంశాలకు సంబంధించి మా ప్రత్యేక అధికారిని పంపించి సమాచారం తెప్పించుకుంటాం .

## బదిలీలు, పదోన్నతులలో అవకతవకలు

ప్రశ్న నెం.228(2808)

SRI  K  ATCHANNAIDU  -  Will the Chief Minister be pleased to state :

a) Whether it has been brought to the notice of the Government that irregularities are taking place on large scale in matter of transfers and promotions in various Departments ; and

b) If so, the steps being taken in this regard ?

**MINISTER FOR REVENUE  ( On behalf of the Chief Minister)( SRI  D PRASADA  RAO)  :**

(answers to both a & b)  :  Instructions were issued from time to time on the transfer policy and also the procedure to be followed for promotions of the officials to next higher categories.  Any irregularities/deviations noticed in implementing the orders issued by the Government, the competent authorities shall take necessary action as per the Rules/orders in force.

శ్రీ కె. అచ్చెన్నాయుడు ః  అధ్యక్షా,  ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదైనా కార్యక్రమం చేసిందంటే అది ట్రాన్స్‌ఫర్లు/బదిలీలు తప్ప భారీ స్థాయిలో చేసిన కార్యక్రమం ఏమీ లేదు.   గతంలో ఈ ట్రాన్స్‌ఫర్స్  ఒక ట్రాన్స్‌పరెన్సీ విధానంలో అధికారి యొక్క పని తీరును దృష్టిలో పెట్టుకుని  జరిగాయి.  కాని ఈనాడు ఏమి జరుగుతోంది, ఉత్తరం వుంటేనో , డబ్బులుంటే , బంధువులైతే తప్ప  ట్రాన్స్‌ఫర్స్/ జరగడం లేదు.   మీరు గత ప్రభుత్వంలో చేసిన మాదిరిగా  అధికారుల యొక్క పని తీరును దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్‌ఫర్స్‌కు కౌన్సిలింగ్ పెట్టలేదు.   నేను మంత్రిగారిని అడుగుతున్నాను , మొదటిది – మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత  అన్ని శాఖలలో ఎన్ని బదిలీలు  చేపట్టారు?  రెండవది – వీళ్లు ఎంతకు తెగించారంటే గతంలో తప్పు చేసిన అధికారులను  సస్పెండ్ చేస్తే, వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సస్పెన్షన్స్‌ను ఎత్తేసి వారికి కూడా పోస్టింగ్స్ ఇచ్చారు.   ఆవిధంగా ఎంతమందికి మీరు పోస్టింగ్స్ ఇచ్చారు?   అధికారంలోకి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అసెంబ్లీ సమావేశాలు జరిగాయి, ఆ సమయంలో అసెంబ్లీ లాబీలు గాని, సెక్రటేరియట్‌ను గాని ఒక మార్కెట్‌లా తయారుచేశారు.   ఎక్కడ చూసినా సరే  పైరవీలు, ట్రాన్స్‌ఫర్స్  గురించే  భారీ స్థాయిలో కార్యక్రమాలు  జరిగాయి.     ఈ  విషయం  గురించి  పత్రికలు  కూడా  పుంఖానుపుంఖలుగా  వ్రాశాయి.

పత్రికలలో వచ్చిన విషయాల గురించి మేము చెబితే, మీరు పత్రికలు చదవకండని ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు అంటున్నారు. ఒక పత్రిక చదవండి, అది బాగా వ్రాస్తోంది, మిగతా పత్రికలను చదవనక్కర్లేదని చెబుతున్నారు. ఈరోజు అన్ని ప్రభుత్వ శాఖలలో, ఏ శాఖ చూసినా సరే, ఆర్ అండ్ బి గాని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గాని ఏది చూసినా ఈ బదిలీల విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది. దీనిపై పత్రికలు ఘోషించినా, ఎంత మంది చెప్పినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. గతంలో ఏవిధంగా జరిగిందో ఒకసారి పరిశీలన చేసుకోవాలి. ఎక్కడైనా సరే గవర్నమెంటు కార్యక్రమాలలో అవినీతి, అవకతవకలు జరిగినట్లు పత్రికలలో చిన్న వార్త వచ్చినా వెంటనే ఆరోజు ముఖ్యమంత్రిగారు దర్యాప్తు జరిపించి ఎవరైతే తప్పు చేశారో అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. కాని ఈనాడు పత్రికలు ఘోషిస్తున్నా ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిచోట డబ్బులు చేతులు మారుతున్నాయి. ఎంత దౌర్భాగ్యమంటే డబ్బులు లేకపోతే ప్రామిస్సరీ నోట్స్ వ్రాయించుకుని బదిలీలు చేసే పరిస్థితి ఏర్పడింది, పరిస్థితి ఈవిధంగా వుంటే మీరు ఎటువైపు ప్రయాణం చేస్తున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నేను స్పష్టంగా కోరుతున్నాను, మీరు ఒక ఎంక్వైరీ వేయండి, ఎంత డబ్బు చేతులు మారిందో, ఎన్ని అవకతవకలు జరిగాయో నిరూపించడానికి సిద్ధంగా వున్నాం . ట్రాన్స్‌ఫర్స్ లేని వారికి వీళ్ల దగ్గర నుంచి ఫోన్లు చేసి, మిమ్ములను ట్రాన్స్‌ఫర్ చేయమని మాకు ఒత్తిళ్లు వస్తున్నాయి, వచ్చి కలవండని ట్రాన్స్‌ఫర్స్ లేని వారిని ఫోన్లలో భయపెట్టిస్తున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, జనరల్‌గా మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో ఒక విషయంపై పూర్తి అవగాహన వున్న అధికారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే అక్కడ వున్న ప్రజాపనుల కార్యక్రమానికి ఇబ్బంది కలుగుతుందని, అదే విధంగా మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో అధికారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆ అధికారి కుటుంబానికి , పిల్లల చదువుకు ఇబ్బంది ఉంటుందని బ్యాన్ పెట్టడం జరుగుతుంది.

ఉ.10.10

దీని ప్రకారం 99.9 శాతం ట్రాన్స్‌ఫర్స్ అన్నవి రెగ్యులేట్ అయ్యాయి. ఏ ట్రాన్స్‌ఫర్ కూడా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి కానీ, ముఖ్యమంత్రి గారికి కానీ తెలియకుండా చేసే అవకాశం లేదు. ఎక్కడైనా ఎమర్జన్సీ కేసులలో ఏదైనా కలక్టర్స్ క్రింది స్థాయిలో చేసి ఉంటే, లేదా ఈ జి.ఓ స్పిరిట్‌ను అర్థం చేసుకోక అవగాహన చేసుకోలేక ఎక్కడైనా జరిగి ఉంటే అది మా దృష్టికి తెస్తే వాటి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది ఈనాడు జరుగుతున్నది కాదు. రెగ్యులర్‌గా వస్తున్న ప్రొసీజర్. ఈ ప్రశ్న ద్వారా ప్రభుత్వ పరిపాలన అధ్వాన్నం అయిందని చెప్పవచ్చు మీరు చూస్తే చెప్పడానికి వస్తే చాలా విషయాలు ఉన్నాయి. చెప్పవచ్చు. ఈనాడు అధికారుల ట్రాన్స్‌ఫర్స్‌లో కేవలం రెండు పద్ధతులలో జరిగేవి. మీ పద్ధతి అంతా ముఖ్యమంత్రి ఆఫీసు నుంచి నడిపే కార్యక్రమం జరిగేది. ఈనాడు లిబరల్‌గా ఆ యా మినిస్టర్లే చేసుకునే కార్యక్రమం జరిగింది. మీపద్ధతిని డెముక్రటిక్ సిస్టంలో వ్యతిరేకించిన వారు ఉన్నారు. డిక్టేటర్‌గా ఉండే పద్ధతిని ప్రజలు ఆమోదించలేదని తేలిపోయింది. ఆ డిక్టేటర్‌షిప్‌ను ప్రజలు ఆమోదించలేదు. మళ్లీ ఆ విషయాలు ఎందుకు? మీ మాదిరిగా ఆ పద్ధతిలో చేయమంటే మేము చేయడానికి సిద్ధంగా లేము. మాకు ఒక స్టైల్ ఉంటుంది. ఆ స్టైల్ ప్రకారం చేస్తాము. స్పెసిఫిక్‌గా ఏదైనా ఇన్సిడెంట్ ఉంటే చెప్పండి. ఫలానా అధికారిని డబ్బు ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పండి. మీరు ఇవ్వగలగండి ఏదైనా? ఊరికే మాటలు చెప్పినందువల్ల ప్రయోజనం లేదు. ఎన్నోసార్లు ఈ విషయం మాట్లాడారు. సెక్రటేరియట్‌కు ఎవరినీ రానివ్వకుండా చేసే పద్ధతి మంచిది కాదు. ఎక్కడా మేము ఆపము. మేము అందరినీ సెక్రటేరియట్‌కు ఎలౌ చేస్తాము. అందరికీ అందుబాటులోకి తెస్తాము. కేవలం

ధనవంతులకు  మాత్రమే అందుబాటలోకి తెచ్చే పద్ధతి  కాదు.  ప్రతి బీదవారికి అందుబాటులోకి రావడానికి అవకాశం ఉంటుంది. మాకో స్టైల్ ఉంటుంది.  సి.ఎమ్ గారు అన్ని బాధ్యతలు మీద పెట్టుకోరు.  డీసెంట్రలైజ్ చేసి అందరికీ అధికారం  ఇస్తున్నారు. మీ దగ్గర మాట్లాడలేని పరిస్థితి.   మీరు ఏమీ చెప్పలేని పరిస్థితి.  నిన్నటి వరకు గోల పెట్టారు. నిన్న కూడా చాలా విషయాలు చూశాను నేను.  నాకు చాలా ఆశ్చర్యంగా అనిపిస్తున్నది. ఈ మాటలు ఎప్పుడైనా మీరు మీ ముఖ్యమంత్రికి అప్పుడు చెప్పి ఉంటే చాలా పొరపాట్లు జరిగి ఉండేవి కావు. ఈనాడు మీరు చేస్తున్నారు.  మీరు చేసే పద్ధతులలో మేము చేయాలని లేదు. మా పద్ధతులు మేము అనుసరిస్తాము.  మా స్టైల్‌లో మాకు కాన్ఫిడెన్స్ ఉంది. మా స్టైలే ప్రజలు ఆమోదిస్తారన్న నమ్మకం మాకు ఉంది. మేము చేస్తాము.  ఇది రివర్స్‌లో తీసుకోవలసిన అవసరం లేదు.  స్పెసిఫిక్‌గా ఏదైనా ట్రాన్స్‌ఫర్స్ జిఓను వయొలేట్ చేసి జరిగి ఉంటే అవి రెక్టిఫై చేయడానికి అవకాశం ఉంటుంది.  లేకుంటే ఆ అధికారిపైన చర్య తీసుకుంటాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- మాజిల్లా  మంత్రి గారికి అలవాటైపోయింది సార్. ఏది అడిగినా సరే ఎక్కడ మాట్లాడినా సరే ఎప్పుడూ గత 10 సంవత్సరాల గురించి మాట్లాడతారు తప్ప ఆయన ఇప్పటి పరిస్థితి గురించిఎక్కడా మాట్లాడిన పరిస్థితి లేదు.  నేను స్పష్టంగా అడిగాను.  మీరు వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం అధీనంలో ఎన్ని శాఖలలో ఎంతమందిని ట్రాన్స్‌ఫర్ చేశారు?  మేము అధికారంలో ఉన్నప్పుడు బాగా పని చేయలేదు అని చాలామందిని సస్పెండ్ చేస్తే వీరు వచ్చిన వెంటనే చాలా మందికి సస్పెన్షన్ ఎత్తివేసి పోస్టింగ్ ఇచ్చారు.  అటువంటి వారు ఎంతమంది ఉన్నారు?  చెప్పమని కోరాము. ఎంత ఘోరం అంటే  ఈ రోజు తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులుగా నేను ఒక్కడినే  చెప్పడం కాదు. ఈ రోజు పత్రికలలో చూడండి.  డిఎస్‌పి పోస్టులు అమ్ముకుంటున్నారు అని పత్రికలు ఘోషిస్తున్నాయి.  అన్ని పత్రికలు ఘోషిస్తుంటే  మీరు పత్రికలు చదవకండీ, పత్రికలలో వచ్చినవి అన్నీ అవాస్తవాలు అని అంటారు.  నేను స్పష్టంగా అడుగుతున్నాను.  భారీ స్థాయిలో ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచీ ఒకే ఒక కార్యక్రమం ఏదైనా జరిగిందీ అంటే బదిలీలు ప్రమోషన్స్, అక్రమంగా డబ్బు తీసుకుని చేసిన కార్యక్రమం తప్ప ఏదీ జరగలేదు.  ఒక పోస్టింగ్ ఉంటే 10 మందికి ఉత్తరాలు ఇచ్చి 10 మందిో ఇచ్చే డబ్బులు తీసుకుని ఒక్కరికే  పోస్టును ఇచ్చారు..  ఆ విధంగా చాలామందికి చేశారు.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- ఇది ఏదో శాసన సభ్యులు చిన్నపిల్లల మాదిరిగా మాట్లాడితే వీలు పడదు. స్పెసిఫిక్‌గా నేను చెబుతున్నాను.    ఎవరి దగ్గర తీసుకున్నామో స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది.  ఏ అధికారికి చెల్లించారు అన్నది చెబితే యాక్షన్ తీసుకుంటాము. ట్రాన్స్‌ఫర్స్ ఎన్ని జరిగాయి అంటే మనకు ఏమి కావాలి? నేచురల్‌గానే అధికార పార్టీలో ఉండే రిప్రజెంటేటివ్స్ చుట్టు తిరుగుతారు.  రూల్స్‌కి అనుగుణంగా ఉన్నాయా, లేదా అని చూడాలి. ఇప్పుడు  మీ చుట్టూ మళ్లీ 10 సంవత్సరాలు తిరగమంటే అది  సాధ్యం కాదు కదా? ఇంకా మీరు ఈ ఆవేదనతో ఉంటే ఎలా?  ఒకవేళ అలాంటి ట్రాన్స్‌ఫర్స్‌కి డబ్బు ఇచ్చే పద్ధతి అలవాటు చేసి ఉంటే, గత పది సంవత్సరాలుగా    మీరు నేర్పిన సంప్రదాయాలే ఇవి. ఈ పద్ధతులు అన్ని ఎవరు నేర్పి ఉంటారు? ట్రాన్స్‌ఫర్స్ ఎన్ని జరిగాయి అంటే గవర్నమెంట్‌లో 6 లక్షల మంది ఉద్యోగాలలో ఉన్నారు.  వందలాది డిపార్టుమెంట్స్ ఉన్నాయి.  దానికి సమాచారం కావాలన్నా ఎక్సర్‌సైజ్ చేయాలి.  వందలాది టీచర్స్‌కు జరిగాయి. వందలాదిమందికి అన్ని క్యాటగిరీలలో ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి.  బ్యాన్ ఇచ్చిన తరువాత స్పెసిఫిక్‌గా ఏదైనా ట్రాన్స్‌ఫర్ చేసి ఉంటే చెప్పండి. ఆ అధికారి మీద చర్య తీసుకుందాము.  లేదూ అంటే ఒక అధికారి లంచం ఇచ్చి నేను చేయించుకున్నాను అని రుజువు చూపించినట్లయితే ఇచ్చిన అధికారికి, పుచ్చుకున్న అధికారికి శిక్ష

వేస్తాము. ఏదీ లేకుండా ఊరికే మాట్లాడితే ఏమి ప్రయోజనం? ఏదైనా చెడ్డ సంప్రదాయం ఉంటే మీరు తెచ్చారు తప్ప మేము కాదు. ఎవరు తెచ్చారు? చెడు సంప్రదాయం ఉందీ అంటే మీ ప్రభుత్వంలోనే తెచ్చారు. ఎందుకు 10 సంవత్సరాలలో మీరు స్ట్రీమ్‌లైన్ చేయలేకపోయారు? మీరు ఇచ్చిన జి.ఓ కి, మేము ఇచ్చిన జి.ఓ కి తేడా చూశారా? Even administrative grounds, evern compulsory transfers ను కూడా పైన త్రూ సి.ఎమ్ చేయాలని మేము కొన్ని నిబంధనలు పెట్టుకున్నాము. అందుచేత దీనిలో మీకంటే ట్రాన్స్పరెంట్‌గా ఉంది. జవాబుదారీ తనం ఉంది. అవకతవకలు ఉంటే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:-క్వశ్చన్ నెం. 2228 మినిస్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచీ అంతరాయం)

మీరు బాగా జనరలైజ్ చేసి అడిగారు. Let this not be a repetition. This is Question Hour. మీరు అడిగిందే అడుగుతున్నారు. ఎన్ని ట్రాన్స్‌ఫర్స్ అయ్యాయి అంటే వారు చెప్పారు. రిపిటీషన్ ఎందుకు? ఇది క్వశ్చన్ అవర్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: సర్

(అంతరాయం)

శ్రీ కె. అచ్చన్నాయుడు:-మంత్రి గారికి నేను మొదలే చెప్పాను. నేను అడిగిన దానికి ఒక్కదానికీ సమాధానం లేదు. 9 మాసాలలో ఎంతమందిని ట్రాన్స్‌ఫర్ చేశారు అని అడిగాను. మీ దగ్గర లెక్క ఉంటుంది. సస్పెండ్ అయిన వారికి ఎంతమందికి పోస్టింగ్ ఇచ్చారని అడిగాను. నేను చెప్పడం ఏమిటి సార్. మళ్లీ నేను అంటే బాధ పడతారు. టిడిపి సభ్యుడిగా నేను చెప్పుక్కర్లేదు. ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రి గారే ట్రాన్స్‌ఫర్స్ చేసుకుంటే తప్పు ఏమిటి? డబ్బులు తీసుకుంటే తప్పు ఏమిటి? అన్నారు. నేను కక్షగా ఏమీ చెప్పడం లేదు. వారి ప్రభుత్వంలో ఉన్న మంత్రి గారే 10 సంవత్సరాల తరువాత అధికారంలోకి వచ్చాము. బంధువులకు పంచుకుంటే తప్పు ఏముంది? మా పి.ఏ డబ్బు తీసుకుంటే తప్పు ఏముంది అని మంత్రిగారే ఒప్పుకున్నారు. ఇంతకంటే సాక్ష్యం ఇంకేమి కావాలి? ఈ మంత్రి గారు నాకు అడుగుతున్నారు. ఆధారాలు చూపించమని. ఇంతకంటే ఏమి ఆధారం కావాలి?

ఈ రోజున నేను ఒక్కటే అడుగుతున్నాను. పవిత్రమైన తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేశారు. అక్కడ ఉన్న జె.ఇ.ఒ పోస్టును కూడా తీసి వేసి వారికి కావలసిన వారికి ఇచ్చుకోవడానికి చేశారు. ఎప్పుడూ లేదు. తిరుపతి దేవస్థానం పుట్టిన తరువాత ఇంతవరకు స్పెషల్ ఆఫీసర్ పోస్టు లేదు. జె.ఇ.ఓ పోస్టు తీసి వేసి వారికి కావలసిన వారిని వేసుకోవడానికి ఆ పోస్టు క్రియేట్ చేశారు. నేను స్పష్టంగా మంత్రిగారిని అడుగుతున్నాను. ఆధారాలు చూపించమంటున్నారు. మీరు జుడిషియరీ ఎంక్వయిరీ వేయండి. అన్ని ఆధారాలతో సహా నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్ని ట్రాన్స్‌ఫర్స్ చేశారో మేము చూపిస్తాము. ఒక జుడిషియరీ ఎంక్వయిరీ వేయమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను చెప్పడం కాదు. సాక్ష్యం చూపించమంటున్నారు. మీ మంత్రే సాక్ష్యం. పత్రికలలో చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– దేని పైన మీరు జుడీషియల్ ఎంక్వయిరీ అడుగుతున్నారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు:– ఇర్రెగ్యులర్‌గా ట్రాన్స్‌ఫర్స్ చేసిన దాని గురించి. నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఏ ట్రాన్స్‌ఫర్స్ చేశారో మేము నిరూపిస్తాము. గతంలో మా ముఖ్యమంత్రి గారి గురించి మంత్రి గారు చెబుతున్నారు. మేము చేసిన బదిలీల విషయంలో మీరు చెప్పక్కర్లేదు. మీరు బయట అధికారులను అడిగితే చెబుతారు. ఎప్పుడూ కూడా ఒక శాసన సభ్యునికి కానీ మంత్రి గారికి కానీ, ముఖ్యమంత్రి గారికి కానీ సంబంధం లేకుండా ఒక ట్రాన్స్‌పరస్సీతో ఎవరు బాగా పని చేస్తారో, ఏ అధికారి బాగా పని చేస్తారో అని తెలుసుకోవడానికి ఒక కౌన్సిలింగ్ పెట్టి పద్ధతి ప్రకారం చేసిన ప్రభుత్వం గతంలో ఏదైనా ఉందీ అంటే మా ప్రభుత్వమే అని మేము గర్వంగా చెప్పుకుంటాము. ఈ రోజు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

వినండి సర్.

MR. SPEAKER: I can't allow debate like this.

శ్రీ కె. అచ్చన్నాయుడు:– ఉదయం ఒకరికి పోస్టింగ్ ఇస్తే మధ్యాహ్నానికి ఆ అధికారి ఉండడు. మళ్లీ రాత్రికి ఇంకొకరు వస్తారు. ఆ విధంగా రోజుకు మూడు, నాలుగు జి.ఓ లు ఇచ్చి ఇంత అన్యాయంగా ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు. మమ్మలను విమర్శిస్తున్నారు. మీకు సిగ్గు ఉండాలి.

(అంతరాయం)

సమాధానం చెప్పలేక మా నాయకుడిని గారిని అంటున్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:– అధ్యక్షా, నాకు ఆశ్చర్యం కలిగించింది ఏమంటే ధైర్యంగా అచ్చన్నాయుడు గారు మాట్లాడడం నాకు నచ్చింది. గత 5 సంవత్సరాలలో మీరు తీసుకున్న సమర్థులైన అధికారులను ఇవ్వాళ మీరు పరిశీలించుకోండి. వారు వేసిన అధికారుల గురించి పత్రికలలో చూడండి. వేలాది కోట్ల రూపాయలు దోచేస్తున్నారు అని ప్రతి రోజు గగ్గోలు పెట్టాయి. మీరు ఏమి చెబుతున్నారు? మీరు వేసిన అధికారులు గొప్ప నిజాయితీపరులు, ఇతరులు చేసింది కాదు అని చెబుతారా?

ఉ.10.20

మీ పద్ధతుల్లో మాకు విశ్వాసం లేదు. ప్రతి దానికి జ్యుడీషియల్ ఎంక్వయిరీ అంటున్నారు. ఏదో ఒక ఎంక్వయిరీ కావాలంటారు. ఈ శాసనసభ సమావేశాలు మొత్తం ఒకసారి చూస్తే, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించే మాట్లాడారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకోవడం మంచిది కాబట్టి జనంలో కాంగ్రెస్ పార్టీ పాప్యులర్ అయిపోతుందనే బెంగతో, ప్రాజెక్టులను తీసుకున్నది కేవలం ధన దోపిడికే అని ప్రాజెక్టు చేయాలని చూశారు. అయితే నిన్న ముఖ్యమంత్రిగారు తీసుకున్న స్టాండుతో అవాక్కు అయిపోయారు. ఏ కోరిక కోరితే మేము oblige చేయలేదు? ఆ విధంగా oblige చేస్తే, మీరు వేటికి ధీటుగా ముందుకు రాగలిగారు? ట్రాన్స్‌ఫర్స్ గురించి చెప్పారు. ఆరు లక్షల మంది ఉద్యోగస్థులున్నారు. బ్యాన్ లేనంతవరకు రకరకాల ట్రాన్స్‌ఫర్స్ జరుగుతాయి. ఏదైనా స్పెసిఫిక్‌గా చెప్పండి. పర్టిక్యులర్ ట్రాన్స్‌ఫర్ విషయంలో ఇర్రెగ్యులర్ జరిగింది అని చెప్పితే, దానిని రెక్టిఫై చేద్దాము. ఒక అధికారి ట్రాన్స్‌ఫర్ చేస్తే, ఆ అధికారిపై ఇంకొక అధికారి ఉంటాడు, మంత్రి

ఉంటాడు, ట్రిబ్యునల్ ఉంటుంది, హైకోర్టు ఉంటుంది, వాటన్నింటిని రెగ్యులేట్ చేయడానికి. ఏదైనా స్పెసిఫిక్ కేసు ఉంటే చెప్పండి, చూద్దాము. దాని మీద చర్య తీసుకుందాము. గతంలో ఎన్ని స్కామ్‌లు జరిగాయి? వారి హయాంలో ఎన్ని జరగలేదు? ఈనాడు మరి అలాంటి వార్తలు ఎందుకు రావడం లేదు? ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్నట్లుగా ఒక్క పేపర్ కూడా ఎందుకు రాయలేకపోతున్నది? ఊరికే మాటలు చెప్పితే సరిపోదు. మీరు అడిగిన ప్రతి దానికి ట్రాన్సపరెంట్‌గా చేస్తున్నాము. మీకు ఏమి చెప్పినా వినరు అని మాకు తెలుసు. కనీసం ప్రజల ముందు అయినా మా యొక్క తాలూకు నిజాయితీని నిరూపించుకోవడానికి మీరు అడిగిన ప్రతి దానికి ఆన్సర్ చేస్తున్నాము. మీకు దమ్ముంటే రండి రుజువు చేయండి. మీ టెక్నికల్ పీపుల్‌తో ముందుకు రండి. గత ఎనిమిది నెలలుగా మీరు చేస్తున్న వాదనలను ఋజువు చేయండి. కాకపోతే మేము చేస్తున్నటువంటి మీ మంచిని సమర్థిస్తూన్నమని లెంపలు వేసుకోమని మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

MR. SPEAKER: From this side you have deviated and from that side they have deviated.

(అంతరాయం )

You wanted judicial enquiry. That has not been agreed.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మేము అడిగిన దానికి మంత్రిగారు కన్‌ఫైన్ కాకుండా వేరే విషయాలు మాట్లాడారు. వారు ఎంక్వయిరీలు వేసినపుడల్లా, మేము ఏదో వెనుకంజ వేస్తున్నట్లుగా జవాబు చెపుతున్నారు. We are very firm on that. ఇరిగేషన్ టెండర్స్ ఇష్యూ మీద పదవ తేదీ మీటింగ్ పెట్టామంటున్నారు. మేము కరెక్టుగా పది గంటలు కల్లా అక్కడకు వస్తాము. We will definitely prove. ఎన్ని కోట్లు తిన్నారు, ఏమి చేశారు అన్న దానిని definitely we will prove it. అయితే మీరు మాత్రం వెనక్కిపోవద్దని మేము మరోసారి రిమైండ్ చేస్తున్నాము. ఏదో కుంటిసాకులతో ఈనాడు టెండర్స్ అన్నీ ఫైనలైజ్ అయిపోయాయి, టెండర్లు పిలిచేశాము, అగ్రిమెంట్లు అయిపోయాయి, అడ్వాన్సులు ఇచ్చేశాము, ఇక ఏవో రెండు కాగితాలు చూపించేసి, అసెంబ్లీ కాగానే మనం తప్పించుకుందామని చూస్తున్నారు. మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టము. We will definitely prove on tenders. అదే విధంగా ట్రాన్స్‌ఫర్స్ విషయంలో మేము గతంలో కౌన్సిలింగ్ విధానాన్ని పెట్టి, గైడ్‌లైన్స్ పెట్టి మేము అన్నీ ఫ్రేమ్ అప్ చేయడం జరిగింది. మీరేమో ఈ రోజు ఇష్టానుసారంగా చేస్తున్నారని పత్రికలలో వస్తున్నది. బయట ఎవరిని అడిగినా చెపుతున్నారు. కాబట్టి ట్రాన్స్‌పరెంట్ వే లో ఒక మెథడాలజీని మీరు ఫార్ములేట్ చేయండి. ఆ విధంగా చేసి దానికనుగుణంగా చేయండని సజెషన్ ఇస్తున్నాము. అంతే తప్ప మీరు దీనిని సాకుగా చూపించేసి, మీరు చేస్తున్న తప్పుడు పనులకు బయట జనం అంతా బజారులో మాట్లాడుకుంటూ ఉండి, ఇక్కడేమో ఏదో నిజాయితీగా మీరు ఉన్నట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటైన విషయం. Once again I am repeating. We will definitely prove on tenders. టెండర్స్ విషయంలో మేము అడిగిన ప్రతి దానికి మీరు ఖచ్చితంగా ఇన్‌ఫర్మేషన్ పెట్టవలసిందే. అదే విధంగా మా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్‌తో మేము ఖచ్చితంగా అక్కడకు వస్తున్నాము. నిరూపించి తీరుతాము. మీ ముఖ్యమంత్రి, మీ ఏజెంట్లు ఎంత తింటున్నారో ఖచ్చితంగా నిరూపిస్తాము...

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం )

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా .....ఒక్క చిన్న సబ్మిషన్ .....

MR. SPEAKER: The issue is closed. Please resume your seat.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మేము చేసినటువంటి సూచన పట్ల ప్రజలందరూ ఈ రోజు అభినందిస్తున్నారు. మీరు డిమాండ్ చేశారు. డిమాండ్ చేసే హక్కు మీకు ఉంది. తప్పు కూడా లేదు. కాని at the same time రూలింగ్ పార్టీ ఉదారంగా ముందుకు వచ్చి తమ యొక్క నిజాయితీని నిరూపించుకునేందుకు మీటింగ్ పెడతామని చెప్పిన దానిని అప్రిసియేట్ చేయలేకపోవడం కూడా ప్రజలందరూ మిమ్మల్ని అనుమానిస్తున్నారు. ఎందుకంటే మీరు కోరింది ఏమిటి అధ్యక్షా? ప్రతినిధులు అన్ని విషయాల్లో ఎక్స్‌పర్ట్స్ కారు. కాబట్టి మీరు ఎక్స్‌పర్ట్స్‌ను పెట్టుకుని రండి అని చెప్పాము. ఎక్స్‌పర్ట్స్‌ను పెట్టుకోవడం వల్ల డిటేల్డ్‌గా టెక్నికల్ అంశాలన్నింటిని పరిశీలించే అవకాశం ఉంటుందనే విషయము చెప్పాము. ఏమి తప్పు ఉంది ఇందులో. గడిచిన ఎనిమిది నెలలుగా ఒకే ఇష్యూని ఈ రాష్ట్రంలో ప్రధానాంశంగా పెట్టుకున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను కేవలం డబ్బు తినేయడానికి ఈ ప్రభుత్వం చేస్తున్నదనే విషయాన్ని పట్టుకుని వేలాడారు. వేలాడితే, నిన్న ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం, ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో, మీరు చేస్తున్న వాదనల్లో పస లేదని తేలిపోయింది. నిన్న మీరే ఒప్పుకున్నారు, మా దగ్గర ఏ అంశాలు లేవు, మీరే మెటీరియల్ ఇవ్వండని. అంతకు ముందు మీరే చెప్పారు స్పెసిఫిక్‌గా మా దగ్గర కొన్ని అంశాలు ఉన్నాయి, మా దగ్గర మెటీరియల్ ఉంది, మేము రుజువు చేస్తామని చెప్పారు. కాబట్టి మీ వాదనలతో మాకు సంబంధం లేదు, ప్రజలకు మాత్రం మేము జవాబుదారిగా ఉండవలసిన అవసరం ఉంది. తప్పకుండా మీరుకోరినటువంటి డిబేట్‌ను మీడియా ముందు, ఎక్స్‌పర్ట్స్ ముందు పెట్టేటటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. అది ప్రజలకు నివృత్తి చేస్తుంది.

రెండవది ట్రాన్స్‌ఫర్స్ విషయానికి వస్తే, 26-1-05వ తేదీన ఒక జి.ఓ.ను తీసుకొని రావడం జరిగింది. గతంలో ఉన్న బ్యాన్ ఆర్డర్స్ కంటే మరింత పకడ్బందీగా తీసుకుని రావడం జరిగింది. నా పరిశీలనలో ఈ బ్యాన్ ఇష్యూ చేసిన తరువాత 99.9 శాతం ఎక్కడా ఇర్రెగ్యులర్ ట్రాన్స్‌ఫర్ జరిగినట్లుగా లేదు. ఎక్కడైనా అటువంటి ఇన్సిడెంట్ జరిగినట్లుగా ఉంటే చెప్పండి. ఆరు లక్షల మంది ఎంప్లాయిస్, వందల డిపార్టుమెంట్లు ఉన్నాయి. వీటిలో మీకు కావలసింది ఏమిటో చెప్పండి. ఏ ఆన్సర్ కావాలి? పూర్తి సమాచారం కావాలంటే, ఒక నెల రోజుల పాటు exercise చేయాలి. బ్యాన్ చేసిన తరువాత ఈ సంవత్సర కాలంలో జరిగిన ఇర్రెగ్యులర్ ట్రాన్స్‌ఫర్స్ గురించి చెప్పండి. లేదా ఏ అధికారికి అయినా లంచం ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నట్లుగా ఉదంతాలు ఉంటే ఇప్పుడే చెప్పండి. చర్య తీసుకుంటాము. దీనికి సంబంధించిన అధికారి మీద ఎంక్వయిరీ వేద్దాము. అటువంటి సమాచారం ఏదీ లేకుండా, మాటలు చెప్పి వెళ్లిపోతాం అంటే సరైనది కాదు. దానిని ఫేస్ చేయడానికి సమర్థవంతమైన ప్రభుత్వ యంత్రాంగం ఉంది. దేనినైనా ఫేస్ చేయగల్గుతాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

## మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్.డి.ఎస్. ఆధునికీకరణ

ప్రశ్న నెం.229(2228)

sri G. Chinna Reddy,Smt. S. Swarna Sudhakar,Vamshi Krishna,C. Laxma Reddy - Will the Hon'ble Minister for Major Irrigation be pleased to state:

a) whether there is any proposal to take up modernization of RDS in Mahabubnagar district to draw allotted 15.8 TMC of Tungabhadra waters to supply water to the localised ayacut in Alampur and Gadwal Assembly Constituencies;

b) if so, the details thereof; and

c) the total extent of land irrigated under this project during this kharif and rabi season 2004-05.

**MINISTER FOR MAJOR IRRIGATION(SRI PONNALA LAKSHMAIAH):**

a) Yes Sir.

b) As per the recommendations of Expert Committee appointed in GO.Rt.No.645 dated 8.7.2004, the improvements to RDS canal from Km.0 to Km. 42.60 and RDS Anicut in Karnataka State and RDS canal from Km. 42.60 to Km. 142 and distributaries D12A to D/31 in A.P. State are contemplated under Modernisation of RDS. Proposals for administrative approval are being formulated at a cost of Rs. 75.00 crores. Cost of works contemplated in Karnataka Area - Rs.38.2Crores and Cost of works contemplated in AP Area Rs. 36.8 crores.

c) The total land irrigated under RDS Project during 2004-05 is as under:

Khariff -- 34,444 acres
Rabi -- 15,000 acres
Total -- 49,444 acres

ఉ.10.30

డా.ఎన్. జనార్దన రెడ్డి : ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ఏమయింది?

డా. జి. చిన్నారెడ్డి : సార్, జనార్దనరెడ్డిగారు ఆర్‌డిఎస్ పైన ఏదైనా అడగాలనుకుంటే అడగాలి కాని, ప్రతి దానికి అడ్డం పడితే ఎట్లా?

డా.ఎన్. జనార్దన రెడ్డి : ఎందుకు కోపం వస్తున్నది?

డా.జి. చిన్నారెడ్డి : మన అలవాటు అదే.

డా.ఎన్. జనార్దనరెడ్డి : ఆర్‌డిఎస్ పై లిఫ్టు పెట్టించవయ్యా !

డా.జి. చిన్నారెడ్డి : ఎంతసేపటికి డబ్బు తిన్నాం, డబ్బు తిన్నాం అంటున్నారు. ముందు మీ ఆస్థుల గురించి చెప్పండి. రాజకీయాల్లోకి రాకముందు, వచ్చిన తరువాత ఆస్థులు ఎన్ని సంపాదించారో చెప్పండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఓ..కే ..ఒప్పుకున్నాము. సార్, నాకు మైక్ ఇవ్వండి. నా మీద అలిగేషన్ పెట్టాడు. సార్,ఇప్పుడు చిన్నారెడ్డిగారు మొన్న మాట్లాడుతూ, ఆర్‌డిఎస్ మీద నిర్మిస్తున్న స్వర్ణ ఎనర్జీ ప్రాజెక్టు విషయం గురించి చెప్పినపుడు లిఫ్టు పెట్టియాలని చెప్పారు. దాని గురించే మంత్రిగారిని అడుగుదామని మాట్లాడుతున్నాను. కాని చిన్నారెడ్డిగారేమో ఆస్థుల గురించి మాట్లాడుతున్నారు. సార్, మా ఫాదర్ కాని, మా గ్రాండ్ ఫాదర్ హయాం నుండి మాకు ఉన్న ఆస్థుల గురించి అలాగే చిన్నారెడ్డి ఆస్థుల గురించి చర్చ పెట్టండి. నేను ఎన్నడూ అవినీతికి పాల్పడలేదు. వారి దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే రమ్మనమనండి, దమ్ముంటే నిరూపించమనండి.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఆస్థుల వివరాలపైన కూడా నేను స్టేట్‌మెంట్ ఇవ్వవలసి వస్తుందేమో !

డా. జి. చిన్నారెడ్డి :ఈయన నీతులు చెప్పితే ఎట్లా సార్? ఈయన మంత్రిగా ఉన్నప్పుడు నాగర్‌కర్నూల్‌లో హాస్పిటల్ కట్టడానికి ఎస్.ఎఫ్.సి. నుండి లోన్ తీసుకున్నాడు. అయితే దానికైన 35 లక్షల రూ.ల ఇంటరెస్టును మాఫీ చేయించుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి....

(అంతరాయం )

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్ చిన్నారెడ్డిగారు విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. అప్పట్లో వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఉండే. అందరిలాగే తీసుకున్నాను. అది తప్పా? ఆయన దగ్గర ఏదైనా స్టఫ్ ఉంటే చెప్పాలి. ఊరికే ఇటువంటి నిరాధారమైన అలిగేషన్స్ చేయడం ఆయన మానుకోవాలి

మిస్టర్ స్పీకర్ : ఎస్....సబ్జెక్టుకు రండి చిన్నారెడ్డిగారూ.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈ దేశంలోనే శక్తిపీఠాల్లో ఒకటి అయిన ఆలంపూర్ జోగులాంబ దేవాలయం దాదాపుగా 700 సంవత్సరాల క్రితం ధ్వంసం అయితే, అలాంటి శక్తి పీఠాన్ని ఈ మధ్యనే పున్నర్నిర్మాణం చేసుకుని, ఆలంపూర్ జోగులాంబ విగ్రహాన్ని పున:ప్రతిష్ట చేసుకోవడం జరిగింది. ఎప్పుడో 700 సంవత్సరాల క్రితం ధ్వంసం అయిన ఆలయాన్ని పున్నర్నిర్మాణ చేసుకోగలిగాము, కాని కేవలం 50 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు మొదలైనప్పటి నుండి కూడా బాలారిష్టాలతో కొనసాగుతున్నది. ముఖ్యంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా, 93 శాతం నీటి పరిమాణం కాని, లేకుంటే నీటి పారుదల సౌకర్యం ఉన్నటువంటి ప్రాంతం కాని ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నప్పుడు, కేవలం ఏడు శాతం మాత్రమే అంటే దాదాపు 5879 ఎకరాలు మాత్రమే కర్ణాటక ప్రాంతంలో ఉండేటటువంటి ఈ ప్రాజెక్టు మొదటి నుండి కూడా పూర్తి స్థాయిలో ఏదయితే 850 క్యూసెక్కుల నీరు రావాలో, 87 వేల ఎకరాలకు సాగులోకి రావలసినటువంటి పరిస్థితిలో రాకుండా ఉన్నప్పుడు, ఆ ప్రాంత రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రాజెక్టు యాజమాన్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పనిచేసే ఇంజనీర్లకు భాగస్వామ్యం లేకపోవడం విచారకరం. ఆర్‌డిఎస్ నిర్మించే సమయంలో కట్టిన కన్‌స్ట్రక్షన్ స్లూయసులను మూసివేయకపోవడం వల్ల దాదాపు 400 క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్న విషయాన్ని మనవి చేస్తున్నాను. అందుకనే నేను ప్రధానంగా తమరి ద్వారా గౌ.మంత్రివర్యులకు మనవి చేసేదేమిటంటే, మొట్టమొదటగా ఈ ప్రాజెక్టును ఉమ్మడి యాజమాన్యం కింద తీసుకుని రావాలి. తుంగభద్ర

బోర్డు కిందకు తీసుకుని రావాలి. ఏవయితే మూడు కన్‌స్ట్రక్షన్ స్లూయిస్‌లు తెరచి ఉన్నాయో, దాని వల్ల 400 క్యూసెక్కుల నీరు కిందకు వృధాగా పోతున్నాయో, ఆ స్లూయిసులను మూయించాలి. వీటిని మూయించడానికి గత ప్రభుత్వం జి.ఓ. జారీ చేసింది. కర్ణాటక ప్రభుత్వానికి ఆరు లక్షల రూ.లు కూడ కట్టడం జరిగింది. కాబట్టి ఈ స్లూయిసులను ఎప్పటిలోగా మూసివేయిస్తారు? కాలువలు పూడిపోవడంతో 850 కూసెక్కుల నీరు పారవలసిన కాలువల్లో నేడు కేవలం 580 క్యూసెక్కుల నీరు మాత్రమే తీసుకునే అవకాశం ఏర్పడింది. వీటిని ఆధునీకరించాలనే మాట దాదాపు 20 సంవత్సరాల కితమే 1984 లో ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబరేటరీస్ మరియు కర్ణాటక ప్రభుత్వ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ వారు జాయింట్‌గా ఈ కాలువలన్నీ పరిశీలన చేసి 0.00 కి.మీ నుండి 116 కి.మీ. వరకు కాలువను వెడల్పు చేయాలని రికమెండ్ చేయడం జరిగింది. శ్రీ జి. రాజారావు ఒక రిపోర్టు ఇవ్వగా, జూలై 27, 1985లో ఎక్స్‌పర్ట్స్ కమిటీని ఏర్పాటు చేస్తే, వారు కూడా కొన్ని సూచనలు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. అందులో ప్రధానంగా వారు చెప్పింది ఏమిటంటే, ఈవేళ ఆర్‌డిఎస్ ఆనకట్టపైన దాదాపుగా ఒకటిన్నర ఫీటుతో ఫాల్ ఇన్ క్రెస్ట్ గేట్లు పెడితేనే మనం నీళ్లను నిలుపుకోగల్గుతాము, అప్పుడే ఆర్‌డిఎస్ కాలువకు నీళ్లు వస్తాయనే మాట చెప్పడం జరిగింది. అదే విధంగా గౌ.మంత్రిగారు చెప్పినట్లుగా 8-7-2004న జి.ఓ. ఆర్.టి. నంబరు 645 ద్వారా ఏదయితే ఎక్స్‌పర్ట్స్ కమిటీని వీళ్లు నియమించడం జరిగిందో, వాళ్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా కర్ణాటక ప్రాంతంలో 43 కి.మీ.లను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి 43 వ కి.మీ. నుండి 143 కి.మీ. వరకు ఉన్న కాలువను బాగు చేయవలసిన అవసరం ఉంది. ఎక్కువ నీళ్లు తీసుకోవడానికి కాలువను వెడల్పు చేయవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది.
అందువల్ల ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఇచ్చిన రికమెండేషన్స్ ఏవి ఉన్నాయో ఒకసారి చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. ఆనకట్ట కూడా పూర్తిగా బలహీనమైపోయింది. ఆనకట్టను మనం స్థిరీకరించవలసిన అవసరం ఉందని, ఫాల్ ఇన్ క్రెస్ట్ గేట్లు పెట్టవలసిన అవసరం ఉందని, కాలువను వెడల్పు చేయవలసిన అవసరం ఉందని, స్లూయిస్ గేట్లను క్లోజ్ చేయాలని కూడా చెప్పడం జరిగింది. ఈ ఆర్‌డిఎస్ పరిస్థితి ఎలా ఉందంటే, మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లుగా ఉంది. 850 క్యూసెక్కుల నీరు పారవలసిన కాలువ ప్రక్కనే జాయింట్ యాజమాన్యం లేకపోవడం వల్ల కర్ణాటక ప్రభుత్వం ఏకపక్షంగా ఈరోజు 4500 క్యూసెక్కుల నీటిని తీసుకునే మినీ హైడల్ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం జరిగింది. దాని వల్ల ఆర్‌డిఎస్‌కు నీళ్లు రావు అనే ఆలోచనను ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగం చేస్తున్నదని చెప్పి మనవి చేస్తున్నాను. అందుకనే ఆర్‌డిఎస్‌కు ఏ మాత్రం నష్టం జరిగినా, ఆ ప్రాజెక్టును మూసివేయడానికి ఏ మాత్రం వెనకాడబోమని గౌ.ముఖ్యమంత్రిగారు గతంలోనే స్పందించడం జరిగింది. ఆ ప్రకారంగానే ఒక ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేశారు. ఆ కమిటీ తమ రిపోర్టును ఎప్పుడు సబ్మిట్ చేయబోతున్నది? ఆ ప్రకారంగా ఏమి చర్య తీసుకోబోతున్నారు? పూర్తి స్థాయిలో ఆర్‌డిసికు 850 క్యూసెక్కుల నీటిని ఇచ్చి 87,500 ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని చెప్పి మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం అధ్యక్షా, ఈ సంవత్సరం 2004-05 సం.లో ఖరీఫ్‌లో 34,444 ఎకరాలకు, రబీలో 15 వేల ఎకరాలకు నీరు ఇచ్చామనే మాట చెపుతున్నారు. ఆ ప్రకారంగా మొత్తం 49,444 ఎకరాలకు నీరు ఇచ్చిన మాట వాస్తవం అయితే 87,500 ఎకరాలకు ఇవ్వవలసిన దాంట్లో మిగిలిపోయిన గ్యాప్ ఆయకట్టు వచ్చి 38,056 ఎకరాలకు ఏ పద్ధతిలో మీరు నీరు ఇవ్వబోతున్నారు? గతంలో తెలుగుదేశం హయాంలో జూరాల రైట్ కెనాల్‌కు ఏదయితే లింగ్ కెనాల్ ఏర్పాటు చేశారో, దాని ద్వారా ఈ సంవత్సరం ఎన్ని ఎకరాలకు నీరు

ఇవ్వగలిగామో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఆర్‌డిఎస్ మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా పురాతనమైన ప్రాజెక్టు. కాబట్టి దీనిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌ.సభ్యులు చాలా విషయాలు ప్రస్థావించారు. ఈ సంవత్సరం 49,444 ఎకరాలకు నీరు అందించడమయింది. గత పది సంవత్సరాల కాలం చూసినట్లయితే, చాలా తక్కువుగా అంటే 37 వేల నుండి 11,935 ఎకరాలకు మాత్రమే నీరు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రం ద్వారా 15.9 టిఎంసిల నీరు ప్రవహించి, 87,500 ఎకరాలకు సాగునీరు అందించవలసి ఉండగా, 1990 నుండి 2001-02 వరకు యావరేజ్‌గా కేవలం 6.59 టిఎంసిల నీరు మాత్రమే రావడం జరిగింది.

ఉ 10 . 40

అదేవిధంగా గతంలో 1989లో 19 స్లూయిస్ ఉన్నపుడు, మూసివేయడం జరిగింది . ఇంకా ముడు తెరిచి ఉండడం, దానిద్వారా నీరు రాకపోవడం .......

DR.N. JANARDHAN REDDY : He is misleading the House. I want to correct it.

SRI PONNALA LAXMAIAH: I do not know as to why he is talking like that. He cannot intervene like that while I am replying.

MR.SPEAKER: Yes, Janardhan Reddy Garu, you cannot intervene like that. Let him complete his answer.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను సమాధానం చెప్పేటప్పుడు ......

డా ఎన్ జనార్ధన రెడ్డి : కరక్టుగా చెప్పాలి కదా ?

SRI PONNALA LAXMAIAH: I am expressing my opinion. 2003 మధ్యలో జివో 194 ద్వారా మూడు స్లూయిస్ క్లోజ్ చేయడానికి గర్నమెంట్ ఒక జివో ఇచ్చింది . దానికనుగుణంగా కర్ణాటక ప్రభుత్వం మార్చి 31, 2004 న మూడు స్లూయిస్ మూసివేయడానికి ఆ ప్రభుత్వాన్ని అభ్యర్థించాము . జూలైలో ఎక్స్‌పర్ట్ కమిటీని అపాయింట్ చేసినపుడు ఆ కమిటీ రిపోర్టు ఇచ్చింది . అందులో సుమారు 24 పాయింట్లు మెన్షన్ చేశారు . కావాలంటే గౌరవసభ్యులకు అందజేస్తాను . వెంటనే ఈ రాజోలిబండ విషయంలో శ్రద్ధ తీసుకుని, జూలైలో ఎక్స్‌పర్ట్ కమిటీని అపాయింట్ చేశాము, ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టును పరిగణనలోకి తీసుకుని ఎస్టిమేట్ చేసి, ఆధునికీకరించి, ఈ కాలువ ద్వారా 7 వేల 5 వందల ఎకరాలకు నీరు అందించడానికి రు 76 కోట్లతో వారు ఇచ్చిన రిపోర్టులో తెలియజేసిన ఆనకట్టను ఒక అడుగు పెంచే సూచన తప్ప మిగతా అన్ని విషయాలు కూడా తీసుకోవడం జరుగుతుంది . ఇది ప్రభుత్వం దగ్గర వుంది . వెంటనే చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను . అదేవిధంగా హైడ్రో పవర్ వాటర్ విషయంలో అపాయింట్ చేసిన కమిటీ రిపోర్టు ఎప్పటివరకు వస్తుంది అని నాగం జనార్ధన రెడ్డిగారు చాలా ఆందోళనతో వున్నారు . వారికి ఆందోళన అవసరం లేదు . ఈ చట్టసభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారు 87 , 500 ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం చేపడతామని చెప్పారు అందువలన ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు . ఈ కమిటీ రిపోర్టు ఇవ్వడానికి

ఆఖరుతేదీ మార్చి 31, ఈ రోజు వస్తుందని ఆశిస్తున్నాము . వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటాము . ఏ మాత్రం అనుమానాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది .

(INTERRUPTIONS)

DR.N. JANARDHAN REDDY : Speaker Sir, he is misleading the House.

MR.SPEAKER: No, I am sorry.

## సభా కార్యక్రమము

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, చిన్న సబ్మిషన్‌కు నాకు పర్మిషన్ ఇవ్వాలి . బాధ్య త కలిగిన వాళ్లు, బాధ్యత లేని ప్రజా ప్రతినిధులు ఈ సభలో రిపీటెడ్‌గా ఒక విషయం నామీద ప్రస్తావన చేస్తున్నారు . నేను ఒక విషయం మనవిచేస్తున్నాను . ఈ చవకబారు ప్రచారం చేసే పేపర్లలో వచ్చే రాతలు విని చాలా రిపీటెడ్‌గా చెబుతున్నారు . దానిని స్పోర్టివ్‌గా తీసుకున్నాను . విజయవాడలో చెప్పింది అది కూడా చాలా మంచి స్నేహితులు, అందరూ నా మీద మంచి అభిప్రాయం ఉన్నవాళ్లు ఇష్టాగోష్టిగా ఆఫ్ ద రికార్డు నేను చెప్పాను . రిపీటెడ్‌గా మీ ఆఫీసులో డబ్బులు తీసుకుంటున్నారు అని అంటే ఎవరన్నా ఒక పది రూపాయలు ఏదో చిన్న ఉద్యోగులు తీసుకుంటున్నారేమో, బలవంతంగా డబ్బులు తీసుకునేవాళ్లు ఎవరూ ఉండరు అని అన్నాను . ఆ సిడి తమరు కూడా చూడవచ్చు . ట్రాన్స్‌ఫర్ బంధువులకు చేశారు కదా అన్నపుడు ఉద్యోగం చేసేవాడికి ట్రాన్స్‌ఫర్ చేస్తే పొరబాటా అన్నాను . దానిని పట్టుకుని మాట్లాడుతున్నారు. నేను కూడా మీకు తెలుసు . మీ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్నాను . నీతిగా, నిజాయితీగా మంచివ్యక్తిగా రాజకీయాలలో జీవించే వ్యక్తులలో నేను కూడా ఒకడిని . మీరు ఏమైనా నా రాజకీయ జీవితం గురించి ఎంక్వయిరీ చేయాలంటే చేయవచ్చు, కావాలంటే జనార్ధన రెడ్డిగారు కూడా వచ్చి ఎంక్వయిరీ చేసుకోవచ్చు . మాపార్టీ వారే కాదు . అందువలన రిపీటెడ్‌గా మంచిచెడు లేకుండా ఆ విధంగా విమర్శించడం, వ్యక్తిగతమైన విషయాలు ఇందులో ఏముంది ? నేను ఉన్న యదార్థం చెప్పాను . ఏదో తీసుకున్నారు అన్నాను గానీ తీసుకుంటే ఏమిటి ? ఆ విధంగా కారక్టర్ మీద నా జీవితం, ఇక్కడ ఉన్న రాజేశ్వర రావు గారు లాంటి పెద్దలకు కూడా అనేకమందికి బాగా తెలుసు . ఉన్నతమైన నాయకుల రాజకీయ జీవితాల ద్వారా నేను రాజకీయాలలో ప్రవేశించాను . ఆనాటికి ఈనాటికి నేను హరిజన వాడలో నివసిస్తున్నాను తప్ప పెద్ద పెద్ద మేడలలో నివశించాలనే ఉద్దేశ్యం లేదు . నేను హోంశాఖ మంత్రిగా వున్నపుడు, డెప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కూడా విజయవాడ క్యాంపుకు వెళితే హరిజన వాడలోనే ఉన్నాను తప్ప ఈనాటికీ ఆకాశం దగ్గర చూసే మేడల దగ్గరకు పరుగెత్తాలని లేదు . క్రింద చూచే వారికంటే ఉన్నతంగా జీవిస్తున్నాని తృప్తిపడే మంచి ఉన్నతమెన విశ్వాసం కలిగిన మంచి రాజకీయ నాయకుడిని . బాధ్యత కలిగస వారు రిపీటెడ్‌గా చెప్పడం మంచిది కాదని తమద్వారా గౌరవసభ్యులను కోరుకుంటున్నాను .

(INTERRUPTIONS)

MR.SPEAKER: Specific allegations were made. He has given personal explanation. I have told you, Dayakar Rao Garu, you can raise it in 304.

ఉ.10. 50 .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

### జంటనగరాలలో డ్రైనేజ్ వ్యవస్థ ఆధునికీకరణ

ప్రశ్న నెం.230(2418)

శ్రీ టి పద్మారావు – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో మురుగుపారుదల వ్యవస్థను ఆధునీకరించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా ?

ఆ అయితే, ఎప్పటిలోగా ఆధునికీకరణ పనిని ప్రారంభించడమవుతుంది ? ఆ పని ఎప్పటికి పూర్తవుతుంది ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ అవునండీ, జంటనగరాలు, చుట్టుప్రక్కల మునిసిపాలిటీలలో మురుగుపారుదల వ్యవస్థను ఆధునికీకరించేందుకు ఒక బృహత్ప్రణాళికను రూపొందించడమయింది .

ఆ బృహత్ ప్రణాళిక ప్రతిపాదనలలో భాగంగా, మొదటి ప్రాధాన్యత పనులకు ప్రభుత్వం పరిపాలక మంజూరును ఇచ్చింది . 12 పనులను, 2004–05 సంవత్సరంలో రు .94 .00 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టడమయింది . 2005, డిసెంబరు నాటికి పూర్తవుతుందని భావించడమయింది . 2వ, 3వ ప్రాధాన్యత పనులను దశలవారీగా చేపట్టడమవుతుంది .

శ్రీ టి పద్మారావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చెబితే నాకు క్వశ్చన్‌కు ఆన్సర్ చేస్తున్నారని భయపడ్డాను . ఇది వాళ్ల గొడవేమో . త్రాగునీటి వ్యవస్థ మెరుగుపరచడానికి గత ప్రభుత్వం కిర్లోస్కర్ ఏజెన్సీని ఏర్పాటుచేసిన మాట వాస్తవమేనా ? అయితే ఆ ఏజెన్సీ కొన్ని సిఫారసులు చేసిందా ? జంటనగరాలలో 175 . 11 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్న నాలాలను ఆధునికీకరించాలని ఆ కంపెని స్పష్టం చేసింది . నగరంలో డ్రైన్ నాలా వ్యవస్థ ప్రక్షాళనం చేయాలంటే సుమారు రు . 300 కోట్లు ఖర్చు అవుతుందని కూడా ఆ కంపెనీ అంచనా వేసింది . ప్రస్తుతం ఉన్న నాలాలు వెడల్పు చేయడంతో పాటు మరింత లోతు, వెడల్పు చేయడంతోపాటు, వాటి మార్గాలను మళ్లించాలని నివేదికలో పొందుపరచింది . నగరంలో వరదనీరు ప్రవేశించకుండా శాశ్వాత ప్రాతిపదికన ఎత్తైన రిటెయినింగ్ వాల్స్ నిర్మించాలి . హుస్సేన్‌సాగర్ సర్ఫేస్ వద్ద ఎత్తైన బ్రిడ్జి నిర్మించడంతో పాటు బహదూర్‌పురా వెళ్లే నాలాను పునర్

నిర్మించాలని సూచించింది . ఆర్ట్‌గ్యాలరీ సమీపంలో రిటెయినింగ్ వాల్స్ రెండు వైపులాగేట్లు, నిర్మించడంతో పాటు, బల్కంపురా ఛానల్, హుస్సేన్‌సాగర్ మురికిజలాల నాలా దగ్గర రిటైయినింగ్ వాల్ నిర్మించాలని సూచనలు కూడా చేసింది . నగరంలో 27 మెయిన్ డ్రయిన్లు, 400 మైనర్ డ్రయిన్లు వెడల్పు చేయాలని కమిటీ సూచించింది . దీనికి 66 ఎకరాల స్థలం సేకరించాలని కూడా ప్రతిపాదించితే, అందులో 44 ఎకరాలు ప్రైవేటుస్థలం, 22 ఎకరాలు ప్రభుత్వ స్థలం సేకరించాలని కూడా తెలియజేసింది . ప్రస్తుతం నగరంలో 12 ఎం . ఎం సామర్థ్యం కల మురునీటి పైపులను మార్చి 40 ఎంఎం ఏర్పాటుచేయాలని కమిటీ ప్రభుత్వానికి సూచించిన విషయం వాస్తవమా కాదా ? వరదనీరు బయటకు తరలించే నాలా వ్యవస్థకు మాస్టర్‌ప్లాన్ రూపొందించి ఆ నివేదిక సబ్మిట్ చేయడం జరిగింది . నగరంలోని పెద్ద డ్రయిన్లన్నింటికీ రిటై యినింగ్ వాల్స్ ఏర్పాటుచేయాలని సూచించింది . మనకు సుమారు 175 .11 కిలోమీటర్ల నాలాలు ఉన్నాయి . వీటిని మూడు విభాగాలుగా విభజించి ప్రాథమిక విభాగంలో 90 .17 కిలోమీటర్లు, రెండవ ఫేజులో 28 .44 కిలోమీటర్లు, నగర సరిహద్దు ప్రాంతంలో 22 నాలాలు ఉన్నట్లు గుర్తించారు . నగరం నుండి వరదనీరు వెళ్లేందుకు కీలకమైన 8 డ్రయిన్లను గుర్తించారు . 1 హుస్సేన్‌సాగర్ మిగులునీటి నాలా, 2, బల్కంపురాఛానల్, 3 దుర్గంచెరువు నాలా, 4 అఫ్జల్‌సాగర్ నాలా,5 కృష్ణబాగ్ నాలా, 6వది ఓల్డ్‌సిటీ నాలా, 7వది మూసీ నాలా 8వది సరూర్‌నగర్ మిగులు నీటి నాలాను కీలకమైనవిగా గుర్తించారు . ఈ మధ్య పాతబస్తీలో ప్రబలిన పచ్చకామెర్ల వ్యాధికి మంచినీటిలో ఏర్పడిన కాలుష్యమే కారణమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ , నీటి పరిశోధనా విభాగం నిర్ధారించింది . పాతబస్తీలో ఫతేషా నగర్, ఈదిబజార్, రియాసత్ నగర్ వివిధ ప్రాంతాలలో మెట్రోవాటర్ అధికారులు పర్యటించి , ఫతేషానగర్‌లో ఐస్‌క్రీం ఫ్యాక్టరీలో ఉపయోగించే నీటిలో ఇందుకు సంబంధించిన బ్యాక్టీరియా ఉన్నట్లు తేలిందని అన్నారు . తక్షణమే ఈ ఐస్‌క్రీంల అమ్మకాన్ని నిలిపివేయాలని పర్యవేక్షక అధికారులను ఆదేశించామని చెప్పారు . దీనిపై మీరు తీసుకున్న చర్యలు ఏమిటి ? మంత్రిగారు ఆదేశాలు జారీచేశారా ? ఆ ఫ్యాక్టరీ యాజమాన్యంపై కేసులు పెట్టారా ? జంటనగరాల్లు శివారు మునిసిపాలిటీలలో మ్యాన్‌హోల్స్‌కు మూతలు లేక అనేకమంది వృద్ధులు, చిన్నపిల్లలు మృత్యువాత పడుతున్నారు . మీద్వారా మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను . మంత్రిగారు నాతో వస్తే ఎన్ని మ్యాన్‌హోల్స్‌కు మూతలు లేవో చూపిస్తాను . ఈ మూతలు కూడా దొంగతనంగా అమ్ముతున్నారు . ఇవి అమ్మేవారిపై, కొనేవారిపై ఏమన్నా చర్యలు తీసుకుంటున్నారా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను . ఈ మూతలు విరిగిపోకుండా ఏమైనా ఇనస్ట్రక్షన్స్ ఇస్తున్నారా లేదా అని చెప్పాల్సిన అవసరం ఉంది .

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు పద్మారావుగారు ప్రశ్న వేశారు, నేను చెప్పాల్సిన సమాధానం వారే చెప్పారు . అయితే, కొన్ని సూచనలు చేశారు , మ్యాన్‌హోల్స్ ఇబ్బంది ఉంది, కిర్లోస్కర్ కంపెనీకి ల్యాండ్ ఎక్వయర్ చేసి ఈ మురుగంతా పోయేదానికి ఆలోచన చేస్తున్నారా అని చేశారు, వాటిమీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము . వారే సమాధానం కూడా చెప్పారు . ఇందులో నేను చెప్పాల్సింది ఏమీ లేదు . 2, 3 దశలలో మురుగునీటి వ్యవస్థ ఆధునీకరణ చేసి వారు చెప్పినవిధంగా ఉన్న ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశ్యంతో దాదాపు రు 14, 15 వందల కోట్లతో ఈ జంటనగరాల చుట్టుప్రక్కల , ఆనుకుని ఉన్న మునిసిపాలిటీలలో గానీ, వ్యవస్థ ఆధునికరించడానికి నిర్ణయం చేశాము . ఆ పని చేపట్టాము . రు 80, 150 కోట్లతో ప్రారంభించి మొదటి ప్రాధాన్యత కలిగిన మొదటిదశ పనులు ప్రారంభించాము . పనులు జరుగుతున్నాయి . 2005 నాటికి దీనిని పూర్తిచేయాలని కూడా నిర్ణయించాము . ఇది మూడు దశలలో పనులు పూర్తి చేస్తామని అనుకున్నాము . వారు చెప్పిన సూచనలు

అన్నీ దృష్టిలో పెట్టుకుని , వారితో రావలసిన అవసరం లేదు . అధికారులకు ఆదేశాలు ఇచ్చి అలాంటిది ఏమైనా జరిగింటే వెంటనే చర్యలు తీసుకోమని ఆదేశిస్తానని తమద్వారా తెలియజేస్తున్నాను . అవసరమైతే ఇద్దరం కలిసివెళ్లి విజిట్ చేసి దానిని కనుగొనడానికి నాకు ఏ విధమైన అభ్యంతరం లేదని కూడా తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### బెంతు ఒరియా కులాన్ని అనుసూచిత జాతిగా గురించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . 1( 2739 –పై )

శ్రీ నరేష్‌కుమార్ అగర్వాల్ – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ ఇచ్ఛాపురం, సోంపేట నియోజకవర్గాలలో నివసించే బెంథో– ఒరియా కులానికి చెందిన ప్రజలను షెడ్యూల్డు తెగలకు చెందినవారిగా గుర్తించిన మాట వాస్తవమేనా ?

ఆ రెవిన్యూ అధికారులు అనేకమంది బెంథో– ఓరియా కులానికి చెందిన వారికి కుల ధృవపత్రాలను కూడా జారీచేసిన మాట వాస్తవమేనా ?

ఇ కొంతమంది ని ఎస్‌టిలుగా గుర్తిచడం, మరికొంతమందిని ఎస్‌టిలుగా గుర్తించకపోవడానికి గల కారణాలు ఏమిటి?

ఈ ప్రస్తుతం కుల ధృవపత్రాలను జారీ చేయకపోవడానికి గల కారణం ఏమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి ఎస్ రెడ్యానాయక్)ః**

అ అవునండీ .

ఆ అవునండీ .

ఇ ఈప్రశ్న ఉత్పన్నం కాదు .

ఈ ఈ ప్రశ్న కూడా ఉత్పన్నం కాదు .

శ్రీ నరేష్‌కుమార్ అగర్వాల్ ః అధ్యక్షా, 1931 లో మద్రాసు గవర్నమెంట్ ఉన్నపుడు జివో నెం . 1318, తేదీ 18 . 6 . 1931 ద్వారా బెంథో– ఓరియా ఎస్‌టి క్రిందకు రావడం అలాగే 1951 లో కవిటి మండలానికి సంబంధించి వోటర్స్ లిస్ట్‌లో ఉండడం, 29 . 4 . 81 న జిల్లా కలక్టరు శ్రీకాకుళం శ్రీ జె ఎం జిలాని, జి ఆర్‌టి నెం . 371 ఇందుకు సంబంధించి జారీచేయడం, అలాగే పంచాయతీరాజ్, ఎంపిటిసిలు కవిటి మండలానికి సంబంధించి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 1995 ఎన్నికలకు రిజర్వేషన్ చేయడం, 1995 లో శ్రీ రంగాచారి సదరన్ ఇండియా అనే పుస్తకంలో క్యాస్ట్ కు సంబంధించి బెంథో– ఓరియా ఎస్‌టి అని స్పష్టం చేయడం జరిగింది . తరువాత చేతటి జమీందారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం ఉన్నపుడు గజెట్‌లో బెంథో– ఓరియా ఎస్‌టిలుగా ఉన్న సంఘటన తమదృష్టికి తెస్తున్నాను . 1991 సెన్సెస్‌లో కూడా శ్రీకాకుళం జిల్లా కలక్టరు బెంథో– ఓరియాలను ఎస్‌టిల క్రింద ఇచ్చారు . పట్టాదారు పాసు పుస్తకాలలో కూడా ఎంఆర్‌వోలకు ఆర్‌డివోలు ఎస్‌టిలుగా ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు . అటువంటిది ఒక కుటుంబంలో ఒక అమ్మాయికి గానీ, అబ్బాయికి గానీ ఆ సర్టిఫికెట్ ఉన్నపుడు ఆ తల్లిదండ్రులు ఆ

కులానికి చెందినవారవుతారా లేక వేరే కులానికి చెందుతారా అనే అనుమానం ఉంది . దీని మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలనీ, బెంథో- ఒరియా ఎస్టిగా వుంటే, ఇంతకుముందు అయివుంటే ఇప్పుడు ఎందుకు ఇవ్వడంలేదో స్పష్టం చేయాలని కోరుతున్నాను .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, ఎస్సి, ఎస్టి సవరణ చట్టం 1976 ద్వారా ప్రకటించిన ఎస్టి జాబితాలో బెంథో- ఒరియా సీరియల్ నెం . 17 ప్రకారం కుటియా, మొదలైన తెగలతో చూపించడం జరిగింది . 1999 లో ప్రభుత్వ మెమో ప్రకారం నం 22427/సిడి 2/93, తేదీ 3 . 5 . 1999 అప్పటివరకు బెంథో- ఒరియా తెగలకు సంబంధించి ఉన్న ఉత్తర్వులను రద్దుచేస్తూ, కొత్తగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది . బెంథో- ఒరియా ను కుటియా తెగకు సంబంధించిన తెగగా గానీ , ఉపజాతిగా కానీ చూడకుండా, దానిని ఒక స్వతంత్రనిర్దిష్ట తెగగా గుర్తించుతూ, బెంథో- ఒరియా కుల ధృ వీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది . ఒకవేళ బెంథో- ఒరియా కులధృవీకరణ కోరుతున్న లబ్ధిదారులు నిజంగా ఆ కులానికి చెందినవారేనా అని అనుమానం వస్తే, అధికారులు వారికి సర్టిఫికెట్ ఇచ్చే సందర్భంలో క్లారిఫై చేసుకోడానికి 1951 లో ఎన్నికల వోటర్ల జాబితాలో ఎవరయితే బెంథో- ఒరియా కులస్థులుగా నమోదయి ఉంటారో వారికి గానీ వారి వారసులకు మాత్రమే ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగింది . గౌరవసభ్యులు అగర్వాల్గారు కోరినవిధంగా ఎక్కడయినా బెంథో- ఒరియా కులస్థులు సర్టిఫికెట్ అడిగితే ఎస్టి కులస్థులుగా ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదు . అక్కడ ఇస్తున్నాము . దీనిలో ఎటువంటి అనుమానం లేదు . పర్టిక్యులర్గా ఎక్కడయితే ఇవ్వని పరిస్థితి ఉందో, మీరు ఆ వివరాలు ఇస్తే జిల్లా కలక్టరును ఆదేశించి వెరిఫై చేయించి వారు బెంథో- ఒరియా కులానికి, వారుగానీ, వారి వారసులు గానీ ఉంటే తప్పకుండా కాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది . బెంథో- ఒరియా క్యాస్ట్ సర్టిఫికెట్ ఎస్టిగా ఇస్తున్నాము . ఇందులో ఎటువంటి సందేహం లేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను .

శ్రీ నరేష్కుమార్ అగర్వాల్ : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు ఇవ్వడంలేదు . అలాగే కవిటి, కందిలి మండలాల్లో ఉండే పంచాయతీలకు గానీ రిజర్వేషన్ అయిన ఎస్టి పంచాయతీలకు నేరుగా కేంద్రప్రభుత్వం నుండి, రాష్ట్రప్రభుత్వం నుండి ఎస్టి నిధులు వెళుతున్నది వాస్తవం కాదా ? అది వాస్తవం అయినప్పుడు 1951 కుసుమపురం వోటర్లిస్ట్ పెట్టుకుని దానిని బేస్ చేసుకుని, తద్వారా వచ్చిన సంతానం వృక్షంలాగా పెట్టుకుని తీసుకుని వచ్చి అధికారలకు ఇస్తే, దానికి, దీనికి సంబంధం ఏమిటని అధికారులు అనడం వాస్తవంగా జరుగుతున్న విషయం . దీనికి క్లారిఫై ఇవ్వాలన్నీ ఒకవేళ బెంథో- ఒరియా కాదని చెబితే ఎస్టి గ్రాంట్లు ఎందుకు ఇస్తున్నారో నాకు అర్థం కావడంలేదు . దీనిని కూడా మీరు స్పష్టం చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను

ఉ.11.00

శ్రీ డి.ఎస్.రెడ్య నాయక్ : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. బెంథో ఒరియా అనే తెగ ఎస్.టి. కులానికి చెందింది. వారికి ఎస్.టి. సర్టిఫికెట్ ఇస్తున్నాము. బెంథో ఒరియా తెగను గుర్తించడానికి కొన్ని నిర్దిష్టమైన పద్ధతులున్నాయి. వారు ఏ పని చేస్తారు అనేవన్నీ చూడాలి. వారికి వ్యవసాయం ముఖ్య జీవనాధారం. నాగేశ, శంకు వంటి గోత్రాలు వుంటాయి. భారోభయి, కులగర్జి వారి కుల పెద్దలు. బంజారాలకు, లంబాడీలకు పేరు చివరన నాయక్ అని వున్నట్లుగానే భారో భయి, కులగర్జి అని బెంథో ఒరియాలకు

వుంటుంది. ఠకూరా, వడ్డె దేవత, అసిరమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మ దేవతలను బెంథో ఓరియాలు పూజిస్తారు. వాటినన్నిటినీ దృష్టిలో పెట్టుకని, వాటిని వెరిఫై చేసి, బెంథో ఓరియాలుగా వారిని నిర్ధారించి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. వారు ఏమైనా స్పెసిఫిక్‌గా చెబితే శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ గారిని పరిశీలన చేయమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ కె.కళా వెంకట్రావు : అధ్యక్షా, బెంథో ఓరియాలకు సంబంధించి మా జిల్లాలో ఎం.ఆర్.ఒ. మారినా, ఆర్.డి.ఒ. మారినా, జిల్లా కలెక్టర్ మారినా సమస్య వస్తోంది. తోటి శాసన సభ్యులు వ్యక్త పరిచిన అభిప్రాయాలతో నేనూ ఏకీభవిస్తున్నాను. గత 10, 15 సంవత్సరాల నుంచి మేము ప్రభుత్వంలో వున్నా, మీరు ప్రభుత్వంలో వున్నా ఈ సమస్యలు వస్తూనే వున్నాయి. ఇప్పుడు మంత్రి గారు చెప్పింది, 1951 ఓటర్ల జాబితాలో వున్నవి కేవలం 6, 7 గ్రామాలే వున్నాయి, ఎక్కువేమీ లేవు. కుటుంబంలో పెద్దాయనకు సర్టిఫికెట్ ఇచ్చిన తరువాత, చిన్నవాడికి సర్టిఫికెట్ ఇవ్వకపోతే అతను మళ్లీ హైదరాబాదు రావాలి. అందువల్ల కలెక్టర్ గారికి స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారా ?

శ్రీ నరేష్ కుమార్ అగర్వాల్ : అధ్యక్షా, తమరి ద్వారా ఈ కాగితాలు మంత్రి గారికి పంపిస్తున్నాను. సర్టిఫికెట్లు చాలా ఇచ్చి వున్నారు. కనీసం ఆ కుటుంబాల వారికి వంశవృక్షంతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అగర్వాల్ గారు పంపించే కాగితాలను జిల్లా కలెక్టర్ గారికి పంపించి, వెరిఫై చేయించి, వాస్తవంగా వారు బెంథో ఓరియా అయి వుంటే వారికి సర్టిఫికెట్ ఇవ్వమని చెబుతాను. గౌరవ సభ్యులు వెంకట్రావు గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే దానికి కొన్ని పద్ధతులు వున్నాయి. 1999వ సంవత్సరంలో వారి ప్రభుత్వం వున్నపుడే కొన్ని ఆదేశాలను ఇచ్చింది. తద్వారా 1951వ సంవత్సరపు ఓటర్ లిస్ట్‌లో వారి పేరు కనుక వుండి వారు బెంథో ఓరియా అని కూడా వుండి వుంటే, వారు ఎవరైనా తప్పకుండా వారికి సర్టిఫికెటు ఇస్తాము, అందులో అనుమానం అక్కర లేదు.

ఇక రెండో విషయం ఏమిటంటే, వారి కులాచారం కాని, సాంప్రదాయం కాని, కల్చర్‌ను కాని దృష్టిలో పెట్టుకుని ట్రైబల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు నిర్ధారించడం జరుగుతుంది. వ్యవసాయం బెంథో ఓరియాల ప్రధాన జీవనాధారం. నగేశ, శంకు లాంటి గోత్రాలు వుంటాయని చెబుతున్నారు. భారోభయి, కుల గర్జి వారి కుల పెద్దలు. వారు పూజించే దేవతలనుగురించి ఇంతకు ముందే చెప్పాను, మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. అటువంటి సాంప్రదాయం కల్చర్ వున్న వారికి బెంథో ఓరియా అని క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వడానికి అవకాశం వుంది.

కొంత మంది వడ్డీ కులస్తులు ఒరిస్సా రాష్ట్రం నుంచి మైగ్రేట్ అయి వచ్చి, మాకు బెంథో ఓరియా సర్టిఫికెట్స్ ఎందుకు ఇవ్వరని అడుగుతున్నారు, కొన్ని సందర్భాలలో వారు హైకోర్టుకు కూడా వెళ్లడం జరిగింది. కేసును కోర్టు విచారించి, వారు వడ్డీ కులస్తులు, బెంథో ఓరియా కాదని సమగ్రంగా విచారించిన పిమ్మట చెప్పడం జరిగింది. ఒక కమిటీని వేసి, బెంగాల్, ఒరిస్సా వంటి రాష్ట్రాలలో ఆ కమిటీ పర్యటించిన తరువాత వారు బెంథో ఓరియా తెగ వీరికి వర్తించదని చెప్పడం జరిగింది. వారు స్పెసిఫిక్‌గా పంపిస్తున్నారు కాబట్టి దానిని ప్రత్యేకంగా పరిశీలింపజేస్తాను.

## పేద ప్రజలకు ప్రభుత్వ పట్టాలపై రుణాలు

ప్రశ్న నెం.11(2739-కె)

SRI DEVENENI RAJASEKHAR - Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that Revenue Department have issued Pattas for hill-porakboku lands to the poor people in Kankipadu and Vijayawada Constituencies by collecting Rs. 750/-; and

b) If so, whet her it is a fact that the Nationalised Banks and Co-operative Banks are refusing to sanction loans by taking those pattas into pledge?

**MINISTER FOR REVENUE(SRI D. PRASADA RAO):**

a) No, Sir. House site pattas were given in terms of GO Ms. No. 508, dt. 20.10.95 on payment of market value from Rs. 250/- to Rs. 2,000/- and as per GO Ms.No. 515 dt. 19.04.2003 the market value from Rs. 42/- to Rs. 375/-.

b) Yes, Sir. But, in some cases loans were sanctioned.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, విజయవాడ పట్టణంలోని 1 టౌన్, 2 టౌన్, కంకిపాడు నియోజక వర్గాలకు సంబంధించింది ఇది. సుమారు 50000 మందికి మనం పట్టాలు ఇచ్చాము. వారికి ప్రభుత్వం ఊరికే పట్టాలను ఇవ్వలేదు. గజానికి రు.150 నుంచి రు.750 వరకూ వారిచేత కట్టించుకోవడం జరిగింది. వారికిచ్చిన పట్టాలలో ఒక నిబంధన వుంది. ' పట్టా కలిగిన నిబంధన మేరకు వారసత్వం ద్వారా పట్టా కలిగిన వారు ఇతరులకు స్థలాన్ని అమ్మినా, ఇచ్చినా, ఆ స్థలాన్ని ప్రభుత్వం తిరిగి తీసుకునే అవకాశం వుంది. '

అటువంటి నిబంధన వుండబట్టే నేషనల్ బ్యాంకులు కాని, కోపరేటివ్ సొసైటీ బ్యాంకులు కాని, వారికి రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత గవర్నమెంట్ 2003లో కొన్ని జి.ఒ.లను ఇచ్చింది. జి.ఒ. నెం.842, రెవిన్యూ, 4-12-99, జి.ఒ. ఎంఎస్. నెం.815, రెవిన్యూ, 29-10-02, జి.ఒ. నెం.970, రెవిన్యూ, 18-9-03, In supersession of the orders issued in GO Ms. No.970, Revenue Dept., dt. 18.9.2003 the Government hereby claim Telugu version as condition (29)in the annexure 11 of D-Form Patta issued in GO Ms. No.970, Revenue Dept in the said annexure for the condition (29) Telugu version the following is there.

' అప్పగింత పొందిన స్థలాన్ని వంశపారంపర్యంగా అనుభవించవలెను, దానిని అన్యాక్రాంతం చేయకూడదు. కుటుంబానికి అప్పగించిన స్థలం, లేదా అందులో నిర్మించిన ఇంటిని కుటుంబ సభ్యులు మాత్రమే వారసత్వం, విభజన, వీలునామా ద్వారా తప్ప, ఇంకే విధంగానూ అప్పగింత పొందిన వ్యక్తి బదిలీ చేయకూడదు. మరియు అన్ని ఫైనాన్స్ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకులు గృహ నిర్మాణానికి కావలసిన రుణ మంజూరు నిమిత్తం ఇంటి నివేశన స్థలాన్ని కుదువ పెట్టవచ్చునని ' చెప్పారు.

వారసత్వం, విభజన, వీలునామా ద్వారా తప్ప, అనే క్లాజు వుండడం వల్ల ఏ బ్యాంకు కూడా వారికి రుణాలను ఇవ్వడం లేదు. వారందరూ హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. అటువంటి వారు ఇంత డబ్బు కట్టి గవర్నమెంట్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత మేము రుణాలను

ఇవ్వమంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఆ జి.ఒ.ను రిలాక్స్ చేయకపోతే అన్ని లక్షలూ పోసి కొన్న స్థలం పనికి రాకుండా పోతోంది. వారి కాళ్ల మీద వారు నిలబడడానికి లేకుండా, బ్యాంకులో కుదువ పెట్టుకోవడానికి పనికి రాకుండా పోతోంది. సుమారు 1.5 లక్షల మంది ఓటర్లు దాని మీద ఆధారపడి వున్నారు.

కాబట్టి మంత్రి గారిని నేను కోరేది, ' రుణాన్ని చెల్లించిన పట్టాదారు ఆస్థిని పబ్లిక్ ఆక్షన్ ద్వారా వేలాన్ని నిర్వహించి ఇచ్చిన రుణాన్ని రాబట్టుకునే విధంగానో, డిఫాల్టర్ గానో, లీగల్‌గా ప్రాసిక్యూట్ చేసే విధంగానో నిబంధన కలిగి వుండాలి. ' ఆ విధంగా వుంటేనే వారికి రుణం దొరికే అవకాశం వుంటుంది. రిజర్వు బ్యాంకు కూడా దీనిని అబ్జెక్ట్ చేసింది. కాబట్టి ఆ విధంగా సడలింపు చేసి పట్టాదారులకు హక్కు కలిగే విధంగా మంత్రి గారు సడలింపు ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, పట్టాలు పొందిన వారి ఆవేదనను సభ్యుల ద్వారా అర్థం చేసుకున్నాను. కొనుక్కున్న ఆస్థిని మళ్లీ కుదువ పెట్టుకోడానికి అవకాశం లేదంటే, అది నిజంగా చాలా బాధ కలిగించే అంశమే. అయినా ప్రభుత్వం ఇచ్చిన భూమిని రియల్ మార్కెట్ వాల్యూతో ఇవ్వము. వారికి కొంత రాయితీతో కలిసిన సౌకర్యాన్ని కల్పిస్తాము కనుక ఒక కండిషన్‌ను వారికిచ్చిన డీడ్‌లో పెట్టుకుంటాము. ఎప్పుడైనా బోగస్ అని రుజువైనా, అర్హత లేదని రుజువైనా, దానిని క్యాన్సిల్ చేసుకునే అధికారం ప్రభుత్వానికి వుంటుంది.

అందువల్ల బ్యాంకులు రిజెక్ట్ చేస్తున్నాయని సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. దానిని సానుభూతితో పరిశీలించవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. లోకల్ పీపుల్‌ను, రెవిన్యూ సీనియర్ ఆఫీసర్స్‌ను కూడా కూర్చోబెట్టి, మార్కెట్ వాల్యూకు కొనుక్కున్న ఆస్థిని బ్యాంకులలో కుదువ పెట్టుకునే విషయాన్ని పాజిటివ్‌గా ఆలోచిస్తాము, దానిని రెక్టిఫై చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తుంది. బ్యాంకులలో కుదువ పెట్టుకునే అవకాశాన్ని కల్పించేటట్లుగా, ఇతర ఆస్థుల మాదిరిగానే అన్ని రకాల అర్హతలు కలిగే విధంగా చేస్తామని మనవి చేస్తున్నాను.

ఉ.11.10

## షేక్ పేట్ మండలంలో భూముల సర్వే

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.111(2739)

శ్రీ పి.వి. కృష్ణారావు – గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. హైదరాబాదు, షేక్ పేట మండలంలో భూముల సర్వే కోసం, సర్వే నెంబర్ల సబ్ డివిజను ప్లాన్ల సరఫరా కోసం అనేక ధరఖాస్తులు సంవత్సరానికి మించి పెండింగులో వున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయిత, అందుకు కల కారణాలు, వాటిపై తీసుకున్న చర్య ఏమిటి?

**రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ పి.వి. కృష్ణారావు.

(సభ్యులు శ్రీ పి.వి. కృష్ణారావు గారు సభలో లేరు )

## వరంగల్ జిల్లాలో ఉపాధ్యాయులను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవడం

ప్రశ్న నెం. 4 (2737 –జడ్)

శ్రీ ఎం. సత్యనారాయణరెడ్డి – గౌరవనయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. వరంగల్లు జిల్లాలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు అవినీతి విధానాలకుపాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపైన, క్రిమినలు కేసులు వున్నాయనే ఆరోపణలపైన సర్వీసు నుండి సస్పెండు చేసిన విషయం వాస్తవమేనా ;

ఆ. అయితే, ఆ తరువాత కోర్టులు విముక్తి చేసిన అట్టి ఉపాధ్యాయులను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోకుండా ఇప్పటివరకు వారికి వేతనాలను చెల్లించకుండా వారిని క్షోభకు గురిచేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ. అయితే, అందుకుగల కారణాలు, అట్టి ఉపాధ్యాయుల వివరాలు ఏమిటి ;

ఈ. అట్టి ఉపాధ్యాయులను ఎప్పటిలోగా తిరిగి చేర్చుకోవడం జరుగుతుంది. వారికి జీతాల బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారు?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి):**

అ. అవునండి. వరంగల్ జిల్లాలో ముగ్గురు ఉపాధ్యాయులను అవినీతి విధానాలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపైన, క్రిమినలు కేసులు వున్నాయనే ఆరోపణపైన సస్పెన్షనులో ఉంచడమయింది.

ఆ. కోర్టులు విముక్తి చేసిన అట్టి ఉపాధ్యాయుల కేసులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. జీవన భృతికి సంబంధించి, మొత్తం ముగ్గురు ఉపాధ్యాయులకు జీవన భృతిని చెల్లించడం జరుగుతున్నది. 2004, నవంబరు వరకు జీవన భృతిని చెల్లించనట్టి ఒక ఉపాధ్యాయని విషయంలో సక్రమంగా జీవనభృతికి చెల్లించవలసిందిగా ప్రభుత్వం అవసరమైన ఆదేశాలను జారీచేసింది. అందుచేత వారిని క్షోభకు గురిచేయలేదు.

ఇ మరియు ఈ. సస్పెండు అయిన ఉపాధ్యాయులను తిరిగి నియమించే అంశాన్ని, ఆంధ్రప్రదేశ్ విజిలెన్సు కమీషనుతో సంప్రతించి, ప్రభుత్వం పరిశీలిస్తున్నది. నియమావళి ప్రకారం ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారి సమాధానం అర్థ సత్యంగా ఉన్నట్లు గోచరిస్తోంది. 1996వ సంవత్సరంలో మా వరంగల్ నగరంలో శ్రీమతి ఎస్.ఇందిరమ్మ, ఉపాధ్యాయురాలుగా

పనిచేస్తూ ఉండేది. ఆమె భర్త శ్రీ జనార్ధనరావు గారు, హైదరాబాద్‌లోని మూడవ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జీగా పనిచేస్తున్నారు. ఈయన ఒక పేరు మోసిన గ్యాంగు లీడర్‌కి హత్య కేసులో బెయిల్ ఇవ్వనందుకు, కొంతమంది ఆయన పై కక్ష కట్టి బెయిల్ ఇవ్వని కారణంగా ఒక సూట్ కేసుని ఆమె (శ్రీమతి ఇందిరమ్మ) ఇంటికి పంపించారు. ఆమె భర్తే పంపించారని చెప్పారు. ఆ సూట్ కేసుని ఆమె ఇంట్లో పెట్టుకొంది. ఆ సూట్‌కేసులో ఏమి ఉందో కూడా ఆమెకు తెలియదు. కానీ ఈమె అవినీతి విధానాలకు పాల్పడిందన్న ఆరోపణపై కేసుపెట్టి సస్పెండ్ చేయడం జరిగింది. ఆమె నిరపరాధి అని 2000సంవత్సరంలొ కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిపై గవర్నమెంట్ అప్పీల్‌కి వెళితే 2002లో ఎ.పి. హై కోర్టు నిర్ధోషిగా పేర్కొంది. ఆ తరువాత, గవర్నమెంట్ సుప్రీమ్ కోర్టు ఎస్.ఎల్.పి. ఫైల్ చేసింది. అది అడ్మిషన్ లెవల్లోనే డిస్మిస్ కాబడింది. 1996వ సంవత్సరంలో ఒక మహిళా ఉపాధ్యాయురాలు ఆధారంలేని ఆరోపణలపై సస్పెండ్ కాబడినా నేటి వరకు ఆమెకు జీతం ఇవ్వలేదు. ఉద్యోగంలోకి తీసుకోలేదు. ఈమె సస్పెన్షన్ కాలాన్ని రెగ్యులరైజ్ చేస్తారా? ఆరోపణలు చేసిన వారు ఋజువు చేయలేకపోయారు. కోర్టులన్నీ ఆమెను నిర్దోషిగా పేర్కొన్నాయి. ఏ విజిలెన్స్ కమీషన్ అయితే,ఆధారంలేని ఆరోపణలు చేశారో వారితోనే సంప్రదించి, ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రిగారు చెప్పారు. మీరు నిబంధనలను ఇట్లా నాన్చుకొంటూ వెళితే, ఆమె ఏ విధంగా బ్రతకాలి. మీరు ఒక మహిళగా, మీరు అరికట్టకపోతే ఎట్లా? ఆమెను ఎప్పటి లోపు తిరిగి ఉద్యోగంలో తీసుకొంటారు? ఎప్పటి లోపు ఆమెకు వేతనాలు ఇస్తారో, స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ ఎన్.రాజ్యలక్ష్మి :-అధ్యక్షా, శ్రీమతి ఎస్. ఇందిరమ్మ విషయంలో, తన భర్త ట్రాప్ కేస్‌లో ప్రమేయం ఉన్నందున ఎ.సి.బి. క్రిమినల్ కేసు పెట్టగా, 25.5.1998లో ఈమె సస్పెండ్ అయింది. 25.5.1998 నుండి జీవన భృతి ఇవ్వడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆమేరకు ఆమెకు నవంబరు 2004 వరకు జీవన భృతి సకాలంలో చెల్లించడం జరిగింది. నవంబరు 2004 తరువాత, ఆర్థిక శాఖ అభ్యంతరాల వల్ల జీవన భృతి చెల్లించడం కాస్త నిలిపారు. ప్రభుత్వం దృష్టికి, ఈ విషయం వచ్చిన తరువాత, తక్షణమే భృతి చెల్లించమని నిన్ననే ( 30.3.03న) ఆదేశాలు జరీ చేయడం జరిగింది. క్రిమినల్ కేసులో వీరిని 29.2.2000 న ట్రయల్ కోర్టు నిర్ధోషిగా నిర్ధారించడం జరిగింది. అయితే, ఎ.సి.బి. హైకోర్టులో అప్పీల్ చేయగా, 9.1.03న నిర్దో షిగా చెప్పడం జరిగింది. తిరిగి ఎ.సి.బి. వారు సుప్రీం కోర్టులో ఎస్.ఎల్.పి. వేసింది. దీనిపైన కూడా సుప్రీం కోర్టు 14.7.2003న ఈ కేసు కొట్టివేయడం జరిగింది. ఈ విషయం 18.8.04న ఎ.సి.బి. డైరెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈ సంబంధిత ఫైలు 5..10..2004న విజిలెన్స్ కమీషనర్ కి పంపించడం జరిగింది. ఈ ఫైల్ 28.3.2005న తిరిగి వచ్చింది. ఆమెపై తదుపరి చర్య అవసరం లేదని సలహా ఇవ్వడం జరిగింది. అందువల్ల ఈ రోజే వారిపై ఉన్న కేసు ఉపసంహరించి రీ ఇన్‌స్టేట్ చేస్తూ ఉత్తర్వులు పంపించారు.

శ్రీ ఎమ్. సత్యనారాయణరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక బడి పంతులమ్మ విషయమై, ప్రశ్న అడిగిన తరువాత, సభ దృష్టికి వస్తే తప్ప ప్రభుత్వ యంత్రాంగం కదలకపోతే, మనం ఎటువంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నామో ఆలోచించాలి.

## ప్రకటనలు

MR.SPEAKER: I am to announce to the House that as per the proviso to rule 41 and also sub-rule (7) of Rule 51 of Rules of Procedure and Conduct of Business in the

Andhra Pradesh Legislative Assembly, answers to 168 Starred Questions, 19 Unstarred Questions and 82 Short Notice Questions not included in the lists till 31.3.2005 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of Starred, Unstarred and Short Notice Questions and notices under rules 71 and 304 which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the members.

I am also to announce to the House that the members are required to declare their assets and liabilities to the Hon'ble Speaker by 31st March of every year as per rule 323 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. The Members who have not declared their assets and liabilities so far may do so before 31st July, 2005.

I am also to announce to the House that prize distribution for the participants in the 19th Legislators' Sports and Cultural Meet will be held at Committee Hall-1 today, i.e., 31st March, 2005 after the Tea-Break. All the members are requested to attend. At least the winners are requested to take the prizes.
ఉ.11.20

శ్రీ ఎన్. ముద్దు కృష్ణమ నాయుడు :- అధ్యక్షా, ఎమ్.ఎల్.ఏ.లు అసెట్స్ డిక్లరేషన్ ఇవ్వాలని అన్నారు. తొలుత ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నిక కాబడినప్పుడు ఇస్తాము. అది ఆనవాయితి. ప్రతి సంవత్సరం ఇవ్వాలంటే, మాకేమి ఆదాయం వస్తుంది? ప్రతిసారి అవన్నీ వ్రాసివ్వాలంటే, టైమ్ వేస్టు. దం డగ. ఇంత వరకు ఎన్నిక కాబడిన సభ్యులు ఎవరైనా ఇవ్వకపోతే అడిగి తీసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇక్కడ రామకృష్ణుడు గారు లేరు. ప్రతిభా భారతిగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు అన్ని పత్రికల్లో వచ్చింది. మన రికార్డ్స్‌లో కూడా ఉన్నాయి. దాదాపుగా 30 percent of the Members have not furnished their property details. అసెట్స్ పెరిగాయా, లేదా అన్నది చెబితే కదా తెలిసేది.

MR.SPEAKER : I will examine that.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ప్రభుత్వానికి, పెద్దలు రోశయ్య గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. ~~ఈ~~ రోజు అందరు కొత్త సభ్యులు మాట్లాడేందుకు అవకాశం లభించే విధంగా బి.ఎ.సి.లొ డెసిషన్ తీసుకొని ఫ్రీ డే గా ఉంచాలని అనుకొన్నాము. వారు రెండు బిల్స్‌ని పెడుతున్నారు. శాసనకర్తలుగా సభలో బిల్ పెట్టినప్పుడు మాట్లాడకుండా నోరుమూసుకొని ఎట్లా కూర్చొంటాము. ఫ్రీ డే గా నిర్ణయించుకొన్నాం కాబట్టి that is the discretion of the Chair.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, ఆంధ్రప్రదేశ్ భవనాలు (లీజు, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ (సవరణ) బిల్లు

**(ఆమోదించబడినది)**

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, నా అప్పీల్ ఏమంటే, ఈ బిల్స్‌ని ఈ రోజు కొత్తగా ఎజండాలో వేసినవి కావు. అనేక కారణాల వల్ల వీటిని టేకప్ చేయలేకపోయాము. చాలా సింపుల్ బిల్ ఇది. మీరు మాట్లాడాలంటే నేను కాదనను. స్పీకర్ గారి అనుమతితో, నా రిక్వెస్ట్ ఏమంటే, ఇది ఎక్కువగా మాట్లాడే బిల్ కాదు. 5 నిమిషాల్లో చర్చించుకొని పాస్ చేసుకోడానికి అవకాశం ఉన్న సింపుల్ బిల్ ఇది. దయచేసి పర్మిషన్ ఇవ్వండి అధ్యక్షా.

Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

**Non-official amendment to Main Motion**

MR. SPEAKER: There is one non-official amendment to main motion, given by Sri Chada Venkta Reddy and that is before the House.

SRI CHADA VENKAT REDDY: Sir I beg to move:

"That the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005 be circulated for the purpose of eliciting public opinion thereon."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005 be circulated for the purpose of eliciting public opinion thereon."

(Pause)

The motion was negatived and the non-official amendment was lost.

MR. SPEAKER: Now discussion on consideration of the Bill.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇది ఆనాటి ప్రభుత్వం G.O.Ms.No.636 G.A.29.12.1983లో జారీ చేసిన జి.ఓ. ఆదేశాలే ఇప్పటికీ అమల్లో ఉన్నాయి. దానిలో సుప్రీం కోర్టు అంతకు ముందు ఇచ్చిన తీర్పుని దృష్టిలో పెట్టుకొని, కొన్ని ఉద్దేశాలు ఇచ్చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక మోడల్ బిల్ రాష్ట్రాలకు పంపించి, ఈ తరహాలో, అమెండ్‌మెంట్ చేసుకోనిగానీ, కొత్త బిల్స్ చేసుకోండని చెప్పింది. ఇంతవరకు వెయ్యి రూపాయలు మునిసిపాలిటీలోగానీ, కార్పోరేషన్‌లో గానీ రెంట్ ఉంటే, వెయ్యి రూపాయల లోపు ఉంటే ఒక రకం, వెయ్యి యాపాయలకు పైన ఉంటే ఈ బిల్ అప్లై కాదని ఒక రూల్ ఉంది. ఈ రోజు కాలం మారింది. ఈ అమెండ్‌మెంట్ క్రొత్తగా తెచ్చిన బిల్‌లో చేసింది. A.P.Buildings 2000లో నెలకు రూ. 3500 ల కంటే రెంట్ ఎక్సెస్‌గా ఉన్న కార్పోరేషన్స్‌లో, మిగిలిన చోట్ల మునిసిపాలిటీల్లో నెలకు రెండు వేల రూపాయలు గా ఉంటే, దీనికి మాత్రమే అప్లై అవుతుంది. దీంట్లో ప్రధానమైన ఉద్దేశ్యం ఒకటే. "Right to recover immediate possession of premises to accrue to members of the armed forces" ఇది వరకు లేదు. ఆర్మ్‌డ్ ఫోర్స్‌లో పనిచేసి వస్తే, వారి సొంత బిల్డింగ్ కావాలని అంటే అతనికి పొసెషన్ వచ్చేట్లుగా "Right to recover

immediate possession of premises to accrue to employees of State or Central Govrnment." మరొక చోట ఎక్కడైన తన గ్రామనికి, పట్టణానికి వస్తే, తన సొంత ఇల్లు తనకే కావాలంటే, ఇది దానికి అప్లై కాకుండా మినహాయింపు ఉంటుంది. Right to recover immediate possession of premises to widows, handicapped persons and persons above the age of 65 years-- కావాలంటే అప్లై కాకుండా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే this is a progressive legislation made for reforming the existing rent control laws. దయచేసి ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- కొంత మంది 20,30 సంవత్సరాలురెంట్‌కి తీసుకొని వెకేట్ చేయడం లేదు. వారు రెంట్ పెంచరు. వెకేట్ చేయరు. అటువంటి వారి గురించి మీరు పెట్టండి. ఉద్యోగస్థులు, ఆర్మడ్ ఫోర్సెస్‌కి, విడోస్ గురించి చెప్పారు. చాలా చోట్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు వచ్చాయి. మా ఇల్లు వదిలిపెట్టమంటే వదిలి పెట్టడం లేదు. కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకొంటున్నారు. ఇళ్లు కట్టుకొని కూడా అనుభవించలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. రెంట్ పెంచడానికి ఒక క్లాజ్ పెట్టండి. కనీసం మూడు సంవత్సరాలు, ఓనర్ ఇష్టం ఉంటే ఉండవచ్చు, లేకపోతే ఖాళీ చేయవచ్చు అని పెట్టండి. 20,30 సంవత్సరాలు ఉంటే, వారికే మొత్తం రైట్స్ వస్తున్నాయి. ఇల్లు కట్టుకొన్నా వాడికి ఏమీ లేకుండా పోతోంది. దీనికి గాను ఒక అమెండ్‌మెంట్ చేయండి.

శ్రీ కె.రోశయ్య :- ఇది టెనెంట్‌కి రీజనబుల్ ప్రొటెక్షన్ ఇస్తూ, అలాగే బిల్డింగ్ ఓనర్‌కి తగిన న్యాయం జరిగేట్లు చేయడానికి ఉద్దేశించబడిన బిల్లు. దీంట్లో వారు చెప్పిన క్లాజ్‌లు గతంలోనే ఉన్నాయి.

శ్రీ దేవినేని రాజశేఖర్ :- అధ్యక్షా, ఈ విషయంలో పట్టణాల్లో లా అండ్ ఆర్డర్ సమస్యలు చాలా వస్తున్నాయి. ఆడ పిల్లలకు కట్నంగా అసెట్స్ ఇస్తే, ఆ బిల్డింగ్స్‌ని వెకేట్ చేయడం లేదు. టెనెంట్స్ ఎప్పటి నుండో ఉండి, హక్కుదారుడిగా భావిస్తున్నాడు. ఆడపిల్లలకు ఇద్దామని అనుకొన్నా ఇవ్వలేని పరిస్థితి పట్టణాల్లో ఉంటోంది. వారు ఇబ్బంది పడుతున్నారు. ముద్దు కృష్ణమ నాయుడు చెప్పినట్లు దీనిని అమెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ఇప్పుడు అమల్లో ఉన్న బిల్లు, 1983 నుండి అమల్లోనే ఉంది. ఇప్పుడు కొం త ప్రోగ్రెసీవ్ గా, సేఫ్ గార్డుగా తీసుకొంటున్నాము. వారు చెప్పిన సూచనలను మనస్సులో పెట్టుకొని భవిష్యత్తులో ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీఎమ్. ఏ. గఫూర్ :- అధ్యక్షా, రోశయ్య గారు చెప్పిన గొప్ప కార్యక్రమాలు ఏమీ ఈ బిల్‌లో లేవు. ఉద్ధేశాలు బాగా చెప్పుకుపోతున్నాము. బిల్డింగ్ ఇండ్రస్ట్రీస్‌కి బూస్ట్ చేస్తుందని చెప్పారు. ఆచరణలో పెట్టిన సవరణలు, ఆర్మడ్ ఫోర్సెస్ వరకు పెడితే బాగానే ఉండేది, కానీ ఎ.పి. పోలీస్ వారికి కూడా ఇచ్చారు. ఆర్మడ్ ఫోర్సెస్ లాగానే ఎ.పి. పోలీస్ వారికి వర్తిస్తుందని అన్నారు. ఆ తరువాత గవర్నమెంట్ ఎంప్లాయిస్ అని పెట్టారు. Limited Section of people తప్ప, సాధారణ మధ్య తరగతి వారికి రెండు ఇళ్లు ఉంటే, వారు బాడుగకు ఇచ్చి బ్రతకాలంటే వారికి రక్షణ లేదు. ముద్దు కృష్ణమనాయుడ, రాజశేఖర్ గారు చెప్పినట్లు పరిశీలన చేసి తరువాత పెట్టండి. అందరం చర్చించవచ్చు. ఉద్ధేశ్యాలు మంచిగానే ఉన్నాయి. బిల్డింగ్ ఇండస్ట్రీని ముందుకు

తీసుకు వెళ్లాలి. పట్టణాలు అభివృద్ధి చేయాలని చెప్పారు. ఇవన్నీ బాగానే ఉన్నాయి. పెట్టిని క్లాజ్‌లన్ని లిమిటెడ్ పర్పస్‌గా నే ఉన్నాయి. ఇది section of community కి తప్ప entire community కి ప్రొటెక్షన్ ఉండదు. లా అండ్ ఆర్డర్ సమస్యలు దీని వల్ల వస్తున్నాయి. అది కూడా దృష్టిలో పెట్టుకోని, మీరు సవరణలు చేస్తే, ప్రజలందరికి వర్తించే విధంగా చేస్తే హేతుబద్ధంగా, రీజనబుల్‌గా ఉంటుంది.

ఉ. 11.30

శ్రీ కె. రోశయ్య : సార్, మేము , ఒక అడుగు ముందుకు వేస్తున్నాం . గఫూర్ గారు రెండు అడుగులు ముందుకు పోదాం అంటున్నారు. ఆలోచన చేద్దాం . భవిష్యత్తులో ఆలోచన చేద్దాం . దీనిని , ~~ఈ~~ యాక్టు 25 సంవత్సరాల తర్వాత సవరణను మనం చేస్తున్నటు వంటి బిల్లు ఇది. దయచేసి, దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు జాగ్రత్తగా తీసుకురావాలి. ఏమిటంటే, ఎవరైనా లిటిగేషను ఉన్న ప్రాపర్టీస్ గురించి క్లాజులో పెట్టారు. వారు కొనుగోలు చేసి, వాళ్ల పేరు మీద మార్చుకున్న తర్వాత అప్పుడు మేము కొన్నాము, నేను విడవను అనో లిటిగేషను ఏదైనా వస్తుందేమో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ఆ రకంగా మిస్యూజ్ చేయడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నాను. నెహ్రూ గారు కూడా లా అండ్ ప్రాబ్లెమ్ వస్తుందేమో నన్నారు. దానిని కూడా అందులో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు : అధ్యక్షా, 25 సంవత్సరాల తర్వాత యాక్టుకు సవరణ తెస్తున్నామని మంత్రి గారు చెప్పారు. ఆలోచిస్తామంటున్నారు. అంటే దాని కోసం ఇంకా 25 సంవత్సరాలు వెయిట్ చేయవలసిందేనా? గఫూర్ గారు, ఇతరులు ఇది మిడిల్ క్లాసుకు సంబంధించిందని చెబుతున్నారు. ఎంప్లాయీస్ వరకే మీరు పెట్టుకున్నారు. మిగతా వారంతా ఏమవుతారు? గ్రామీణ ప్రాంతంలో నేనున్నాను. నా పేరుతో నాకు మిగిలిన ఒక పది రూపాయలతో ఒక ఇల్లు కొంటాననుకోండి. నేను వచ్చి ఆ ఇంట్లో చేరాలంటే వారు నాకు ఇవ్వడం లేదు. అప్పుడు మళ్లీ అక్కడ రచ్చలు, పోలీసులు, కొట్లాటలు ఇవన్నీ జరుగుతున్నాయి. మీకు ఈ విషయంలో సవరణలు తేవడానికి ఏం కష్టం? ఇక్కడ ఎవరూ అపోజ్ చేసే వారు లేరు.

శ్రీ కె. రోశయ్య : అపోజ్ చేయడం చేయకపోవడం కాదు. వీటిని కేంద్ర ప్రభుత్వం మోడరన్ బిల్ సర్క్యులేట్ చేసిన తర్వాత మనం కొన్ని మార్పులు చేయడానికి ఉద్దేశించినటువంటి బిల్లు . ఇంకా ఏమైనా క్లారిఫై చేయాల్సి వస్తే వారు చెప్పిన సేఫ్ గార్డు గాని, నాయుడు గారు చెప్పిన ఆలోచనలు గాని రూల్సు ఫ్రేం చేసేటప్పుడు ఏ మేరకు అవకాశం ఉందో పరిశీలన చేద్దాం. దయచేసి ఈ బిల్లును without further discussion పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : The question is :

" That the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005" be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was taken into consideration.

MR. SPEAKER : Now, I will put the clauses to vote.

" There are no amendments to Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House."

The question is :

" Clauses-2 and 3, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses - 2 and 3 Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.ROSAIAH: Speaker Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005" be passed."

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 2005" be Passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంత) లఘు వ్యాజ్య న్యాయస్థానముల (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

శ్రీ ఎం. సత్యనారాయణరావు : నావి రెండు బిల్సు ఉన్నాయి. చాలా చిన్న బిల్సు. కోర్టులకు సంబంధించిన స్మాల్ కేసులవి.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, చాలా బిల్సు పెట్టారు. ఈ రోజు తమరు సభ్యు లందరికీ ప్రిఫరెన్సు ఇస్తామని, పాలసీ తీసుకుంటే చాలా హేపీగా ఉన్నాము. ఈ రోజు మిడిల్, బ్యాక్ బెంచీలకు ప్రిఫరెన్స్ ఇచ్చి అవకాశం ఇస్తారని. ఇప్పుడు కూడా గవర్నమెంటు ప్రివేల్ అవుతున్నది హౌస్ మీద. గవర్నమెంటు బిల్సు ముందుకు

తెచ్చి, సభ్యులకు ఉన్న ఒక అవకాశాన్ని కూడా ఇవ్వడం జరిగింది. తమరు రెండు గంటల కంటే పైన పెట్టరు. నిన్న రోశయ్య గారు ఎజెండాలో వరస ప్రకారం వద్దామని, ముందుది ముందే తర్వాతది తర్వాతే అన్నారు. దయచేసి, తమరు జీరో అవర్ టేకప్ చేసి, తర్వాత గవర్నమెంటు బిల్సు పెట్టండి. స్పెషల్ మెన్షన్సు ఇవ్వండి.

MR.SPEAKER: Npw, we will take up the Bills. Now, I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ ఎం. సత్యనారాయణరావు : అధ్యక్షా, ఇందులో ఆబ్జెక్ట్సు చాలా క్లియర్‌గా ఉన్నాయి. ఇది చాలా సింపుల్ బిల్. స్మాల్ కోర్టులు ఏవైతే ఉన్నాయో, కోర్టులకు హాలిడే ఉంటే సమ్మర్ వెకేషన్స్, లేదా ఇతర వెకేషన్సు ఏం వచ్చినా కన్వీనియెన్సు కొరకు ఈ బిల్లు ఉంది. లిటిగేషను కన్వీనియెన్సు ఈ స్మాల్ వ్యవహారం ఆంధ్ర ఏరియాలో ఎక్కువ ఉంది. అక్కడ బిల్ పాస్ చేయడం జరిగింది. దీనిని 1972లో పాస్ చేశారు. తెలంగాణా ఏరియాకు కూడా దీనిని వర్తింపచేయాలన్న ఉద్దేశ్యం తప్ప వేరేం ఏం లేదు. ఇది చాలా సింపుల్ బిల్లు . నేను రిక్వెస్టు చేస్తున్నది ఏమిటంటే, డిస్కషను ఏమీ చేయకుండా దీనిని పాస్ చేయాలని.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, గొంగట్లో అన్నం వేసుకుని ఏరుకుని తింటే వెంట్రుకలు నోట్లోకి పోకుండా ఉంటాయా? బిల్లు పెట్టారు. స్మాల్ కాజెస్ కోర్టులు తెలంగాణంలో ఎన్ని ఇక్కడ రాకుండా ఉన్నాయి? ఎన్నో కోర్టులలో పోలీసులు ఎజిపిలు ఉన్నారు. ఇవన్నీ ఇబ్బంది అవ్వడం లేదా? మంత్రి గారు పెద్దాయన. ఆయనంటే చాలా గౌరవం నాకు. బిల్లు పెట్టారు. రోశయ్య గారు, సత్యనారాయణ గారు ఇప్పుడు ఎవరు వదిలిపెడతారు? ఫ్రీ ఇక్కడే పోయింది. దయచేసి, మీరు తెచ్చిన ఈ బిల్సు ఉద్దేశ్యం మంచిదే. ఎప్పుడైనా వెకేషన్ కోర్టుకు సంబంధించి వచ్చినపుడు ఒకసారి అవసరం అనుకుంటే జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు గాని, లేకపోతే హైకోర్టు కు ఇబ్బంది వస్తున్న మాట వాస్తవం. ప్రాక్టికల్‌గా ఇబ్బంది ఉంది. మీరు పెట్టిన ఈ బిల్లును మేము యాక్సెప్ట్ చేస్తున్నాము. ఆహ్వానిస్తున్నాము. ఒకటి, మీరు ఇంకా మిగిలిన విషయాలలో కోర్టులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన అక్కడ అన్ని కేసులూ డిస్‌పోజ్ అయిపోతూ వుంటే ఆ డ్వాక్రా కేసులను మూసివేసే పరిస్థితిలో ఉన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను పిలిచి అడగాలి. ఇక్కడ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లేరు. ఏజిపిలు లేరు. అధికార పార్టీ ఎమ్మెల్యే రికమెండ్ చేసినా ఏజిపిలు మొత్తం స్టాండింగ్ కల్చర్. ఇంతకు ముందూ అదే పరిస్థితి, హైకోర్టులో ఇప్పుడు పరిస్థితీ అదే ఉంది. దీనిలో నథింగ్ ఈజ్ న్యూ . కొత్త ఏమీ లేదు. జ్యుడీషియల్‌కు సంబంధించిన విషయాలు వినాలంటే పబ్లిక్ ఇంట్రస్ట్ కాపాడటం లేదు. అది నాశనం అవుతున్నది. అందువల్ల ఇది చాలా లెంగ్తీ సబ్జెక్ట్. ఇక ఆయన పెద్దాయన. ఏమనాలో నాకు అర్థం కావడంలేదు.

MR. SPEAKER : The question is :

" That the Andhra Pradesh (Telangana Area) Small Causes Courts (Amendment) Bill 2005" be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER: Now, I will put the clauses to vote.

There are no amendments to Clauses 2 and 1 Enacting Formula and Long Title and they are before the House.

The question is :

" That Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M SATYANARAYANA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh (Telangana Area) Small Causes Courts (Amendment) Bill, 2005 be passed.

MR. SPEAKER : Motion moved. The question is :

" That the Andhra Pradesh (Telangana Area) Small Causes Courts (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was assed.

### 3. 2005, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

SRI M SATYANARAYANA RAO : Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move ;

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2005, be taken into Consideration. "

MR. SPEAKER : Motion moved. Now, the Minister will explain the salient features of the bill.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు : అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్. ఇంతకు ముందు జ్యూడీషియల్ గా రూ. 3 లక్షల వరకే లిటిగేషన్ చేయడం మూలంగా చాలా కష్టాలు వస్తున్నాయి. ఇప్పుడు ప్రతి వారూ వచ్చి హైకోర్టుకు రావడం కష్టం అవుతోంది. కాబట్టి దీనిని రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకూ పెంచాలనే ఉద్దేశ్యం ఉంది. కాబట్టి డిస్కషన్ లేకుండా పాస్ చేయాలని కోరుతున్నాను.

**ఉ.11.40**

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు దయార్ద్ర హృదయులు, మీరు జిల్లా కోర్టుకు జ్యూరిస్‌డిక్షన్ పెంచుతున్నారు. ఎపీల్‌రు. 3 లక్షలు నుంచి 5 లక్షలకు పెంచుతున్నారు. మోటారు యాక్సిడెంట్సు

కేసెస్ ఎక్కడెక్కడో పెరుగుతున్నాయి. వాటికి సుదూర ప్రాంతాలకు వెళుతున్నారు. దానికి కూడా మెజిస్ట్రేట్ కోర్టుకి కాని సబ్ కోర్టు ముందు నుంచి అయితే అడ్వకేట్సు అందరికి కూడా రిప్రజంటు చేస్తున్న మాట ఏమిటి అంటే మెజిస్ట్రేట్ కోర్టులో మీరు 337వరకు ఇన్‌జ్యూరిస్ ప్రాక్చర్స్, ఉంటే ఇవ్వమని అంటున్నారు. దానికి కూడా ఇవ్వడానికి ఒక క్లాజ్ చేర్చండి ఆ రకమైన ఒక బిల్లు పెట్టండి దానితోబాటు మెజిస్ట్రేట్ కోర్టులో సబ్‌కోర్టులలో పనిలేదు. ఇబ్బందులు ఎదురౌతున్నాయి. అసలు అడ్వకేట్సు అయితే 11 తరువాత ఒక్కరు కూడా కోర్టులలో దొరకడం లేదు. ఎక్కడో ఉంటున్నారు. బార్ రూమ్‌లో అయినా వుండాలి, బయట అయినా ఉండాలి. అందుకని ఈ బిల్లు పెట్టమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు: అధ్యక్షా, వారు చెప్పిన విషయాలు కరక్టుగా చెప్పినారు. తప్పకుండా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ బిల్లును పాస్‌చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER ; Motion moved. The question is :

" That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

MR. SPEAKER : Now, I will put the Clauses to vote.

**CLAUSE-2**
**Non Official amendment**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

" That is Clause-2 for Rs. 3.00 lakhs substitute Rs.10.00 lakhs."

MR. SPEAKER :Motion moved. The question is:

" That is Clause-2 for Rs. 3.00 lakhs substitute Rs.10.00 lakhs."

(Pause)

The motion was negatived and the Non-official Amendment was lost.

MR. SPEAKER : The question is :

" That Clause-2 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause-2 was added to the Bill.

**CLAUSE - 3**
**Non Official amendment**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

" That is Clause-2 for Rs. 3.00 lakhs substitute Rs.10.00 lakhs."

MR. SPEAKER: For Clause-3 there is one Non-Official Amendment is there. The Non-Official Amendment given notice of by Sri G Kishan Reddy is before the House.

Motion moved. The question is :

" That is Clause-3, for Rs.3.00 lakhs substitute Rs.10.00 lakhs."

(Pause)

The motion was negatived and the Non-Official Amendment was lost.

MR. SPEAKER : The question is :

" That Clause-3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-3 was added to the Bill.

**Clause-1, Enacting Formula and Long Title**

MR. SPEAKER: There are no amendments to Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

" That Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M SATYANARAYANA RAO : Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move :

" That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2005 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

" That the Andhra Pradesh Civil Courts (Amendemnt) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2005, శ్రీ వెంకటేశ్వర పశుసంవర్థక వ్విద్యాలయ బిల్లు (ఆమోదించబడినది)

SRI GOLLAPALLI SURYA RAO : Sir, with your permission, I beg to move :

"That Sri Venkateswara Veterinary University Bill 2005 be taken into consideration."

MR. SPEAKER : Motion moved. Now, discussion on the Bill.

శ్రీ జి.సూర్యారావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో మానవాళి యొక్క విజ్ఞానాన్ని పెంపొందించే విషయంలో అనేక విద్యావ్యవస్థలు ఉన్నటువంటి విషయం మనందరికి తెలుసు. ముఖ్యంగా పశుసంపదయొక్క పెరుగుదలకు వాటి యొక్క భద్రతకు పశు సంపదలో ఉన్నటువంటి విజ్ఞాన్ని పెంపొందించుకొని తద్వారా వాటిలో ఉన్న అనేక రకాలైన అనారోగ్యపరమైన సందర్భంలో పశుజాతికి వస్తున్నటువంటి తెగుళ నివారణకి రిసెర్చ్ చేసే విషయంలో సాంకేతికపరమైన ఆలోచన పెంపొందించుకొని విషయంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 60 వేలగేదెలు, 93 లక్షల ఆవుజాతికి చెందిన పశువులు, 2.50 కోట్ల గొర్రెలు,62 లక్షల మేకలు, కోటి 23 లక్షల కోళ్లు, 5 లక్షల 70 వేల జనాభా ఉన్న పందులయొక్క ఆరోగ్య భద్రత విషయంలో కొన్నికొన్ని సందర్భాలలో వాటికి అనేక అనారోగ్య కారణాలవలన ఇవాళ సరైన పరిజ్ఞానం లేక వాటి మీద సరైన పరిజ్ఞానం లేక, వాటి మీద సరైన పరిశోధనలు చేసి వాటికి వస్తున్నటువంటి తెగుళ్లు నివారించడానికి కావలసినటువంటి విద్యా విజ్ఞాన్ని సంబంధించి విషయంలో చాలమంది వెనుకబడి ఉన్నాము. అట్లాంటి బాధ్యతగల్గిన ఈ సమాజానికి మేలు చేసేదానికి పశుసంపదయొక్క దానిని లేకపోతే వాటి ఆరోగ్య భద్రత విషయంలో ఒకమేలైన వాటికి సంబంధించి ఆరోగ్య విజ్ఞానాన్ని ఈ నాడు ఆంధ్రప్రదేశ్‌లో తీసుకురావలాని ఒక ప్రయత్నం అటువంటి లక్ష్యంగా ఈ ప్రభుత్వం ఎంచుకొని ఈ నాడు ఆంద్రప్రదేశ్‌లో వాటియొక్క విజ్ఞానం పెంపొందించుకొని కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా కొరతగా వున్నది. ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ మూడు కళాశాలలు ఉన్నాయి . అదే విధంగాపాలిటెక్నిక్ కాళాశాలలు అయితే లేవు. సుమారు 5 పాలిటెక్నిక్స్ కళాశాలలు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలను కుంటున్నాము. ఆంధ్రప్రదేశ్ ఉన్న పశుసంపద ఆరోగ్యం భద్రత విషయంలో కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇప్పటికప్పుడే మనం మొదలు పెడుతున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 4976 ప్రభుత్వ వైద్యశాలలు ఉన్నాయి. వాటికి కావలసిన డాక్టర్సు, ఉద్యోగ శాఖ పరంగా మనం చాలా వెనుబడి ఉన్నాము. వీళ్లకి కావలసిన విజ్ఞానపరమైన అవసరాలు తీర్చాలనే లక్ష్యంతో ఈనాడు వెటర్నరీ యూనవర్శిటీ అవసరం దీనియొక్క ప్రాధాన్యత ఉన్నాయి. దీనియొక్క ప్రాధాన్యత గ్రహించి మన ముఖ్యమంత్రిగారు విశ్వవిద్యాలయం స్థాపనకు అంగీకరించడం ఈ నాడు ఆంద్రప్రదేశ్‌లో అనేక యూనవర్శిటీలు ఉన్నాయి. అగ్రికల్చర్ యూనవర్శిటీ

సుమారు 50 సంవత్సరాల నుంచి పనిచేస్తుంది. ఆ యూనవర్శిటి పర్యవేక్షణ ఈ నాటి వరకు వెటర్నరీ, పౌల్ట్రీ అందులో ఉన్నటువంటి విషయాన్ని మీకు జ్ఞాపకం చేస్తున్నాను. ఈ ప్రాధాన్యత ఉన్న వ్యవస్థకి ప్రత్యామ్నాయం ఉన్న విజ్ఞానవంతమైన కళాశాలలు కావాలి విద్యయొక్క ఆలోచన అవసరాన్ని పెంచాలనే లక్ష్యంతో అనేక అవసరాలు పెంచుకొనే విషయంలో యూనవర్శిటిని ఆవశ్యకతను ఈ ప్రభుత్వం తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరా వెటర్నరీ యూనవర్శిటీ పెట్టాలనే సంకల్పం మాకు కల్గింది. ఈ బిల్లును సభ ముందు ఉంచడం జరిగింది. ఒకచిన్న ఎమెండుమెంటుకూడా వున్నది. 37 అంకంలో అక్కడ దేవాదాయ అన్న మాట మాత్రమే ఉన్నది అది దేవాదాయధర్మాదాయ శాఖాగా పరిగణలోకి తీసుకోవాలి. అకడమిక్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అగ్రికల్చర్ యూనవర్శిటీ వైస్‌చాన్సలర్ ఇందులో సభ్యులుగా వుంటారు. వారి పేరు మేము రాయలేకపోయాము. దానిని కూడా ఇందులో కొత్త ఎమెండుమెంటు తీసుకొని వస్తున్నాము. ఇందులో ఉంటారు, ఆ విషయాన్ని నేను చేరుస్తూ ఈ బిల్లును గౌరవ సభ్యులు అందరు ఆమోదించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి:అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయం ప్రధాన వృత్తి, వ్యవసాయం తరువాత పశుపోషణ రెండవ ప్రధాన వృత్తి, పశుపోషణ చేసే విషయాలను డాక్టర్సును ఉత్పత్తి చేసే అటువంటిది ఈ వెటర్నరీ యూనవర్శిటి అతి ప్రధానమైనటువంటిది ఈ వెటర్నరీశాఖను ప్రస్తుతం ఉండే విశ్వవిద్యాలయం నుంచి విభజించి ఒక ప్రత్యేక యూనవర్శిటిగా తిరుపతి హెడ్ క్వార్టర్‌గా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం అది సంతోషం . దానికి ముఖ్యమంత్రిగారికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.
ఉ.11.50

అధ్యక్షా, కొత్తగా ఏర్పడబోతున్న ఈ వెటర్నరీ విశ్వ విద్యాలయం యొక్క హెడ్‌క్వార్టర్స్‌ను తిరుపతిలోనే నిర్ణయించడం చాలా సంతోషించదగ్గ విషయం. అందువల్ల ఆ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క దీవెనల వల్ల ఇది దిన దినాభివృద్ధి చెందుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడాలని నేను కోరుకుంటున్నాను. అదేవిధంగా వెటర్నరీలో పౌల్ట్రీ కూడా చాలా ముఖ్యమైన విభాగం. ఇది నిజంగా కూడా మహిళల ఇండస్ట్రీ. ఈ పౌల్ట్రీవల్ల ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో కాని, చిత్తూరు జిల్లాలో కాని చాలా మంది మహిళలు దీనిపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ బిల్లులో పౌల్ట్రీ గురించి ఎక్కడా పొందు పరచలేదు అధ్యక్షా. ఈ పౌల్ట్రీ పరిశ్రమ విషయంలో దేశంలోనే మన రాష్ట్రం నెంబర్ వన్‌గా వుంది. బి వి. రావ్ అనే గొప్ప పారిశ్రామిక వేత్త ఆంధ్రలో, ముఖ్యంగా హైదరాబాదులో ఈ పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి బీజం వేసిన గొప్ప వ్యక్తి అలాంటి ఎంతో ప్రాధాన్యత గల ఈ పౌల్ట్రీ రంగాన్ని కూడా ఈ బిల్లులో ప్రవేశపెట్టకుంటే మనం చాలా పొరపాటు చేసినవారమవుతాము అధ్యక్షా. కాబట్టి నేను మంత్రి గారిని కోరేది ఏమంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళలకు ఎన్నో రాయితీలిస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలు చెపట్టడం జరిగింది. ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు ఎక్కువ సబ్సిడీలు ఇవ్వడం వల్ల బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలివ్వడం వంటివి చేశారు. అది దృష్టిలో పెట్టుకొని తప్పకుండా మహిళల కోసం పౌల్ట్రీని కూడా ఈ బిల్లులో పొందుపచాలని, ప్రత్యేకంగా రాష్ట్రంలో వుండే మహిళలందరి తరపున ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అలా చేసినట్లయితే ఆంధ్ర రాష్ట్రంలో వుండే మహిళలందరూ కూడా చాలా సంతోషపడతారు అధ్యక్షా. అదేవిధంగా రాష్ట్రంలో అనేక వెటర్నరీ డాక్టర్ పోస్టులు కాని, వెటర్నరీ అసిస్టెంటు పోస్టులు కాని చాలా ఖాళీలు వున్నాయి. దాదాపుగా 900 డాక్టర్ పోస్టులు, 900 అసిస్టెంటు పోస్టులు ఖాళీగా వున్నట్లు తెలుస్తున్నది. దాని వల్ల వెటర్నరీకి సంబంధించిన వైద్య సౌకర్యాలు రాష్ట్రంలో చాలా వరకు కుంటుపడ్డాయి. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 75శాతం మంది ప్రజలు ఈ పౌల్ట్రీ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు.

ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం తరువాత పశుపోషణ ముఖ్యమైనది. ముఖ్యంగా పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటివి మరింతగా అభివృద్ధి చెందడానికి ఈ యూనివర్సిటీ ఎంతగానో దోహదపడుతుంది. మా చిత్తూరుజిల్లాలో వరుస కరువుల వల్ల చుక్క నీరు లేకుండా పోయింది. ఇటువంటి పరిస్థితుల్లో జిల్లా జిల్లాలోని డైరీ వారి జీవనోపాధికి ఎంతగానో వుపయోగపడుతున్నది. అందువల్ల ఈ డైరీని డెవలప్ చేయవలసిన అవసరమున్నది. ఎందుకంటే జిల్లాలోని ప్రజల్లో దాదాపు 75 శాతం మంది డైరీ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. అయితే కొన్ని కారణాల వల్ల జిల్లా డైరీ మూతపడిపోయింది.ఈ విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయడం చాలా అవసరమున్నది. ఎందుకంటే తెలంగాణా ప్రాంతానికి సంబంధించి రాజేంద్రనగర్‌లో ఒక అగ్రికల్చర్ యూనివర్సిటీ వుంది. అదేవిధంగా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి గన్నవరంలో ఒక అగ్రికల్చర్ యూనివర్సిటీ వుంది. ఇప్పుడు ఈ విశ్వవిద్యాలయాన్ని రాయలసీమ ప్రాంతంలో, అదీ తిరుపతిలో ఏర్పాటు చేయడం చాలా మంచిది. అదే విధంగా పలమనేరులో ఒక అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ ఉన్నది. ఇప్పుడు ఒకొక్క రీజియన్‌కు రెండు చొప్పున మొత్తం ఆరు అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చెయ్యాలనుకోవడం చాలా సంతోషకరం. ఇప్పుడు డెయిరీ డెవలప్‌మెంట్ పైన ఆధారపడిన చిత్తూరు జిల్లాలో ఈ వెటర్నరీ యూనివర్శిటీని ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం తీసుకోవడం చిత్తూరు జిల్లాలోని డెయిరీ డెవలప్‌మెంట్ కు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేస్తూ ఈ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వరా వెటర్నరీ యూనివర్శిటీని ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం తీసుకున్నందుకు, మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎనిమల్ హస్బెండ్రీ మినిస్టరు గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంబంధించి కొంత బ్యాక్‌గ్రౌండ్ తెలియజెయ్యవలసిన అవసరం ఉంది. 1993-94లో శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి గారు ఎనిమల్ హస్బెండ్రిగా ఉన్నప్పుడు వెటర్నరీ యూనివర్శిటీని అగ్రికల్చరల్ యూనివర్శిటీ నుండి సెపరేట్ చేస్తే బాగుంటుందని, ఎందుకంటే వ్యవసాయం తరువాత మన రాష్ట్ర జి.డి.పికి అగ్రికల్చరల్ అలైడ్ రంగాలు అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్నందున దీనిని ఖచ్చితంగా సెపరేట్ చెయ్యాలని రికమండ్ చెయ్యడం జరిగింది. అయితే, దురదృష్టం ఏమిటంటే, గత 9 సంవత్సరాల నుండి ఇది ఆచరణలోకి రాలేకపోయింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చినతరువాత చిత్తూరు జిల్లా ప్రాంతంలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ యూనివర్శిటీని తిరుపతిలో తీసుకురావడానికి నిర్ణయించినందుకు మరో మారు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా, దగ్గర దగ్గర 25 లక్షల మంది డైరెక్ట్ గానో, ఇన్‌డైరెక్ట్ గానో ఈ పశుపోషణకు సంబంధించి మరియు అగ్రికల్చరల్ అలైడ్ ప్రోడక్ట్స్‌కి సంబంధించి పనిచేస్తున్న వారికోసం ఈ ప్రభుత్వం మరో మారు తన కమిట్‌మెంట్‌ను రీ ఎస్టాబ్లిష్ చేసే విధంగా ఏదైతే డెయిరీ కార్యకలాపాలున్నాయో, వాటి అభివృద్ధి కోసం ఈ యూనివర్శిటీని తీసుకువస్తున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే, ఈ సంధర్భంగా రెండు విషయాలు మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో యం.డి, ఎ.పి డైయిరీస్‌ను ఎక్స్ అఫీషియో మెంబర్‌గా పెడితే బాగుంటుందేమో ఒక సారి ఆలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఇక అగ్రికల్చరల్ యూనివర్శిటీలో వెటర్నరీ సైన్సెస్‌కు సంబంధించి ఏవైతే అడ్మిషన్స్ తీసుకొని చదువుతున్నారో ఆ స్టూడెంట్స్ తమ కోర్సు పూర్తి చేసుకొని వారు పాస్ అయిన తరువాత వారికి సర్టిఫికెట్స్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఇస్తుందా లేక వెటర్నరీ యూనివర్సిటీ ఇస్తుందా అనే విషయంలో క్లారిటీ ఇవ్వవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ వెటర్నరీ సైన్సెస్‌కు సంబంధించిన

సీట్లను కూడా ఇంకా పెంచవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో వున్న వెటర్నరీ హాస్పిటల్స్‌లోని ఖాళీలను కూడా భర్తీ చేసి అగ్రికల్చర్ మరియు అగ్రికల్చర్ అలైడ్ సెక్టార్లపైన ప్రభుత్వం యొక్క కమిట్‌మెంట్‌నుమరోమారు ఎస్టాబ్లిష్ చేసుకోవలసిన అవసరముందని మనవి చేస్తూ ఈ బిల్లును తీసుకొచ్చినందుకు మా చిత్తూరు జిల్లా ప్రజల తరఫున, స్టూడెండ్స్ తర ఫున కూడా మరోసారి కృతజ్ఞత, ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బిల్లును తీసుకొచ్చినందుకు మరోమారు గౌరవ ముఖ్యమంత్రి గారికిఅభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి : అధ్యక్షా, శ్రీ వెంకటేశ్వరా వెటర్నరీ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. ఎందుకంటే మా చిత్తూరు జిల్లా వరుస కరువులతో అల్లాడుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లో మా జిల్లా ప్రజలకు డైరీ పరిశ్రమ ప్రధాన వ్యాపకంగా మారి జిల్లా ప్రజలను ఎంతగానో ఆదుకుంటున్నది. జిల్లాలో ఎంతోమంది కార్డియాలజిస్టులు, ఆప్తాల్మాలజిస్టులు, డెంటిస్టులువంటి ఎంతోమంది నిపుణులైన డాక్టర్లు చాలా మంది వున్నారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటు వల్ల నైపుణ్యం గల ఎంతోమంది వెటర్నరీ డాక్టర్లు కూడా రావడానికి అవకాశమేర్పడుతుంది. ఇది చాలా సంతోషించదగిన విషయం . ఇకపోతే ఈ యూనివర్సిటీకి నిధులను టి టి డి నుండి సమకూర్చుతున్నట్లు తెలుస్తున్నది. కాని అది కరెక్ట్ కాదని నేను ఈ సదర్భంగా మనవి చేస్తున్నా ను. అదేవిధంగా ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన తరువాత రాయలసీమ జిల్లాలే కాక ప్రక్కనున్న నెల్లూరు, ప్రకాశం జిల్లా విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ బిల్లును మరో మారు స్వాగతిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఇది చాలా ప్రధాన మైన సమస్యకు సంబంధించిన బిల్లు. ఇంతటి ప్రధానమైన ఈ బిల్లును ఈ రోజు ఆమోదించకుండా ఆపాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజున వేలాది పశువులను యాంత్రిక పశువధ శాలకు తరలించి, వాటిని అక్కడ వధించడం జరుగుతున్నది. ఆ పశు మాంసాన్ని విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేయడం జరుగుతున్నది. అంతేకాని ప్రస్తుత పరిస్థితుల్లో మనం పశువులను రక్షించుకునే ప్రయత్నాలు చేయడం లేదు. మరొకవైపున గొర్రెలు చనిపోకుండా వుండడానికి గాను వాటికి వేయడానికి నట్టల మందు సప్లై చేయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి వుంది. మనకు రీసర్చ్ మెదలైన సౌకర్యాలు లేకనా? పశు సంపదకు సంబంధించి ఇలాంటి కనీస అవసరాల పైన దృష్టి పెట్టడానికి కూడా డబ్బులు లేని సరిస్థితుల్లో ఈ యూనివర్సిటీని తీసుకురావలసిన అవసరమున్నదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దీని కంటే ముందు గ్రామీణ ప్రాంతాలలో పశువులకు అవసరమైన మందులు కూడా లేవు. కొన్ని చోట్ల ఆసుపత్రులుంటే డాక్టర్లు లేరు. డాక్టర్లుంటే ఆసుపత్రి భవనాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో ముందు వాటికి సంబంధించిన మౌలిక వసతుల విషయంలో దృ ష్టి సారించాల్సిన అవసరముందని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

మ 12.00

అదే విధంగా డాక్టర్స్‌ను రిక్రూట్ చేయమంటే చేయడం లేదు. గ్రామీణ స్థాయిలో ఏదైనా ఒక పశువుకు రోగం వస్తే వైద్యం కోసం ఐదారు కిలోమీటర్లు దాన్ని తీసుకపోవలసి వుంటుంది. అటువంటి గ్రామీణ స్థాయిలో ట్రీట్‌మెంట్ ప్రొవైడ్ చేయాలి గాని ఏదో ఒక చోట కేంద్రీకృతం చేసి వందల కోట్లు ఖర్చు పెట్టడం సబబు కాదు. ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీ నుంచి రూ. 214కోట్లు దీనికి డైవర్ట్ చేస్తున్నారు. ఏ రకంగా డైవర్ట్ చేస్తున్నారు? టిఆర్ఎస్ మిత్రులను అడుగుతున్నాను. ఈరోజు రూ.

214కోట్లు డైవర్ట్ చేయడం న్యాయమా? అదే విధంగా టిటిడి నుంచి రూ. 33 కోట్లు డైవర్ట్ చేస్తున్నారు. ఈవిధంగా టిటిడి నిధులను డైవర్ట్ చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వెటర్నరీ యూనివర్శిటీ కోసం రూ. 33 కోట్ల టిటిడి నిధులను డైవర్ట్ చేసే అధికారం ఎవ్వరికీ లేదు. ఈరోజు నిధులు లేకుండా, గ్రామీణ ప్రాంతాలలో సరైన వ్యవస్థ లేకుండా, బిల్డింగ్స్ లేకుండా, డాక్టర్స్ లేకుండా వున్న పరిస్థితుల్లో ఈవిధంగా చేయడం న్యాయమా? గత సంవత్సరం అనేక సార్లు కోరాం, గొర్రెలకు నట్టల మందు వేయమని కోరాం, వేయకపోవడం వల్ల అనేక గొర్రెలు చనిపోయాయి. గ్రామీణ ప్రాంతాలలో సరైన వ్యవస్థ లేకుండా ఉన్నటువంటి పరిస్థితుల్లో డబ్బంతా డైవర్ట్ చేసి కేంద్రీకృతంగా ఒక యూనివర్శిటీ పెట్టుకున్నంత మాత్రాన గ్రామీణ ప్రాంతాలలో వున్న రైతులకు గాని, పశువులకు గాని ఏ రకమైన మేలు జరగదు . ఈరోజు బ్యూరోక్రసీ పెంచుకోవడం కోసం, అధికారాన్ని కేంద్రీకృతం చేయడం కోసమే ఇది ఉపయోగపడుతుందే తప్ప మరొకటి కాదు. కావున దయచేసి ఈ బిల్లును ఆపండి, వివరంగా చర్చించిన తర్వాతే ఈ బిల్లును ఆమోదించాలి, తొందరపాటు సరైనది కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మిత్రులు గొల్లపల్లి సూర్యారావుగారు శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ ఏర్పాటు కు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఇది ప్రభుత్వం తీసుకున్న వినూత్నమైన చర్య . పశు సంపద వ్యవసాయాభివృద్ధికి అవసరమనే విషయాన్ని ఇంతవరకు పట్టించుకోకపోతే ఈనాడు ఈ ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తించి విశ్వ విద్యాలయ ఏర్పాటుకు ప్రయత్నం చేయడం ముదావహం . అయితే గ్రామీణ ప్రాంతాలలో పశువైద్య శాలలు లేవు, డాక్టరు పోస్టులు, కాంపౌండర్ పోస్టులు వేకెంటుగా వున్నాయి. కనీసం ఇప్పటికైనా ఆవిషయంలో చర్యలు తీసుకుని, వెటర్నరీ యూనివర్శిటీని ఎస్టాబ్లిష్ చేసి దాన్ని ఆచరణలోకి తీసుకొచ్చి, దాని ద్వారా ప్రతి మండల హెడ్‌క్వార్టర్‌లో వెటర్నరీ సైన్స్‌లో పాలిటెక్నిక్ గాని, డిప్లొమా చేసిన వాళ్లను పెట్టి చిన్నచిన్న కేసులను అటెండ్ చేయడానికి కార్యక్రమాలు చేపట్టాలి, ఆ విషయంలో శ్రద్ధ చూపించవలసిన అవసరం వుంది. ఈ నాలుగైదు సంవత్సరాలలో ప్రతి మండలంలో ఒక మోబైల్ క్లినిక్ ఏర్పాటు చేయాలి, అవసరమైన ట్రెయినింగ్‌ను యూనివర్శిటీ ద్వారా కల్పించాలని కోరుతూ, ఈ బిల్లుకు మద్దతు పలుకుతూ, ఈ ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. వెంటనే ఈ బిల్లును పాస్ చేయాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, చిత్తూరు జిల్లాకు సంబంధించి కిరణ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. గతంలో ఆయన(చంద్రబాబు) కుప్పంను ప్రయోగశాలగా చేశారు. వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు సంబంధించి కుప్పంను ప్రయోగశాలగా చేశారు. అధ్యక్షా, ఈ బిల్లును మేము వ్యతిరేకించడం లేదు. అయితే ఈ బిల్లు ఉద్దేశ్యాలు మాత్రం చాలా exaggerate చేసి చెప్పారు. బాధాకరం ఏమంటే, మనుష్యులకు గుండె వైద్యం చేయడం లేదు గాని పెంపుడు జంతువుల యజమానులచే కార్డియాలజీ, ఆప్తమాలజీ, డెంటిస్ట్రీ, ఆర్థోపెడిక్స్ మొదలగునటువంటి రంగాలలో విశిష్ట నైపుణ్యతల కోసం చేసిన డిమాండు ప్రత్యేక విశ్వవిద్యాలయ స్థాపనతో తీరగలదని చెప్పారు. కూటిలోని రాయి ఏరి బయటకు పారేయలేదు గాని, ఏట్లో వున్న పెద్ద రాయిని బయటకు పడేస్తానన్నట్లుగా వుంది ఇది. గొర్రెలకు నట్టల మందు కోసం రూ. 6కోట్లు ఇస్తే కొనకుండా అక్కడ పెట్టారు, ఈరోజు కూడా కొనకపోతే ఆ నిధులు మురిగిపోతాయి. అనేక మండలాలలో అసిస్టెంటు పోస్టులు మూడు, నాలుగుంటే సగం ఖాళీగా వున్నాయి. అటెండర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఎప్పటిలోగా వీటిని భర్తీ చేస్తారు? శిక్షణ లేకపోవడం వల్ల ఇవి ఆగిపోయాయా? బివిఎస్‌సి, ఎంవిఎస్‌సి కోర్సులకు సంబంధించి ఇప్పుడు ఎన్ని సీట్లకు అడ్మిషన్స్ ఇస్తున్నారు, ప్రత్యేక యూనివర్శిటీ ని

మీరిప్పుడు ఏర్పాటు చేస్తున్నారు కదా మరి ఆ కోర్సులకు సంబంధించి ఎన్ని సీట్లు పెంచ బోతున్నారు? పశువులకు వస్తున్న రోగాలకు సంబంధించి సంచార వైద్య శాలల గురించి చెప్పలేదు, మండలానికి ఒక సంచార వైద్య శాలను పెట్టాలి, ఎందుకంటే జిల్లా హెడ్ క్వార్టర్‌లో వున్నది పని చేయడం లేదు, కాబట్టి ఆ దిశలో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, ఈ బిల్లు మీద ఇప్పుడే మా పార్టీ తరపున అమర్‌నాథ్‌రెడ్డిగారు మాట్లాడి మా స్టాండ్ క్లియర్ చేశారు. ఈ రకంగా వెటర్నరీ సైన్స్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును, ప్రతిపత్తిని ఇవ్వడం మంచిదే. ఎక్కడైతే నెగ్లెక్టెడ్ ఏరియాస్ వున్నాయో వాటి మీద స్పెషల్ ఫోకస్ వచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ బ్యాక్‌డ్రాప్‌లో ప్రభుత్వాన్ని ఒక విషయం అడుగుతున్నాను. కేవలం యూనివర్శిటీ కోసమే యూనివర్శిటీని ఏర్పాటు చేయకుండా ప్రాబ్లమ్స్ యొక్క డెప్త్‌కు పోయే రకంగా చూడాలి. మొత్తం బిల్లు చూస్తే ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్ కోసమే ఎక్కువ కేటాయించారు. ఏ రకంగా అధికారులను నియమించుకోవాలి, ఏ రకంగా అడ్మినిస్ట్రేషన్ నడుపుకోవాలనే చెప్పారు గాని ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ విషయం మాత్రం నామమాత్రంగా మెన్షన్ చేసి వదలిపెట్టారు. నేను బిల్లు యొక్క ఉద్దేశ్యాలను తప్పు బట్టడం లేదు. ప్రపంచంలో మిల్క్ ప్రొడక్షన్‌లో భారతదేశం మొదటి స్థానంలో వుంది. అయితే per animal yield విషయంలో చాలా వెనుకబడి వున్నాం . మిల్క్ యొక్క క్వాలిటీలో కూడా వెనుకబడి వుంది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు మీద ఎక్కువ ఫోకస్ చేయవలసిన అవసరం వుంది, ల్యాబ్ టు ల్యాండ్ పరిస్థితిని తీసుకొచ్చి, ఇంకా అవసరమైన మార్పులు కూడా తీసుకరావలసిన అవసరం వుంది. రాయలసీమ ప్రాంతంలో బర్రె, గొర్రెలుంటే తప్ప మనుష్యులు బతికే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితుల్లో రాయలసీమలో ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు కొంత మేలు జరుగుతుంది. ఈ బర్రెలు, గొర్రెలను రాయలసీమ ప్రాంతంలో విస్తృతంగా అభివృద్ధి చేస్తే బాంబుల సంస్కృతి కూడా పోతుంది. బిల్లు యొక్క లక్ష్యాలు చాలా ఘనంగా వున్నాయి, కాని ఫీల్డ్ లెవెల్‌లో యాక్టివిటీస్ చాలా తక్కువగా వున్నాయి. ఉన్నటువంటి బడ్జెటును యుటిలైజ్ చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనటువంటి నేపథ్యంలో ఇంత పెద్దగా, గొప్పగా బిల్లును పెడితే ప్రభుత్వ చిత్తశుద్ధిని కొంచెం శంకించవలసి వుంటుంది. ఈ యూనివర్శిటీని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ స్థాయికి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తే తప్ప ఈ బిల్లులోని ఉద్దేశ్యం సాధ్యం కాదు. ప్రధానంగా ఒక విషయం ప్రభుత్వం ఆలోచించడం లేదు. దేవుడి నిధులు వాడుకోవడం సరైనది కాదు. దేవుడు ఎప్పుడూ బాధ పడుతుంటాడు ప్రభుత్వం తన ఖజానాను కొల్లగొడుతోందని. ఎండోమెంట్స్ మినిస్టర్‌గారు లేని సమయం చూసి ఈ బిల్లును హౌస్‌లో పెట్టారు. ఏదేమైనా ఓవరాల్‌గా మేము ఈ బిల్లును వెల్‌కం చేస్తున్నాం . ఈ బిల్లు యొక్క పరిధి, ఉద్దేశ్యాలను దాటి మీరు కొంత ముందుకు పోయి ఏవిధమైన కార్యక్రమాలు టేకప్ చేయబోతున్నారో మెన్షన్ చేసివుంటే బాగుండేది. తర్వాత మీరు పెట్టే రూల్స్‌లోనైనా వాటిని ఇన్‌కార్పోరేట్ చేయండి. అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమంలో మేము ఈ గొర్రెలకు విస్తృత స్థాయిలో మందులు ఇచ్చే కార్యక్రమం చేపట్టాం . మీరు కూడా ఆవిధంగా చేయండి. బర్రెలు, గొర్రెల విషయంలో మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండేది. మనుష్యులకు రోగాలు వస్తే హాస్పిటల్‌కు వెళ్లి ట్రీట్‌మెంటు తీసుకుంటారు, గాని ఈ పశువులు పోలేవనే ఉద్దేశ్యంతో జన్మభూమి కార్యక్రమంలో గ్రామ గ్రామానికి తిరిగి మందులు వేశాం . ఈ ప్రభుత్వం కనీసం ఆ పని కూడా చేయడం లేదు. ఫీల్డ్ లెవెల్‌లో వున్న ప్రాబ్లమ్స్‌ను సాల్వ్ చేయడానికి తీసుకునే చర్యలను బిల్లులో ఇన్‌కార్పోరేట్ చేస్తే బాగుండేది. ప్రాబ్లం వున్న ఏరియాస్‌పై ఫోకస్ వుంటుందని బిల్లులో చెప్పింటే బాగుండేది. తర్వాతైనా రూల్స్‌లో పెట్టండని కోరుతూ ఈ బిల్లును వెల్‌కం చేస్తున్నాం .

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు ః అధ్యక్షా, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి పేరు మీద వెటర్నరీ యూనివర్శిటీని ఏర్పాటు చేయడమన్నది చాలా సంతోషదాయకం . అందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ రాష్ట్రంలో వుండే పశువులు, గొర్రెలు, మేకలు, పౌల్ట్రీ సంఖ్య రాష్ట్ర జనాభా కన్నా ఎక్కువే వుంది. వాటికి నోరు లేదు, చెప్పుకోలేవు, అటువంటి వాటికి ట్రీట్‌మెంట్ చేయాలన్నా, వైద్యం చేయాలన్నా ఈవిధమైన యూనివర్శిటి వుంటే మంచిది. ఇంతకు ముందే రీసెర్చ్ చేసే విషయం గురించి సభ్యులు కిషన్‌రెడ్డి, నర్సింహయ్యగారు చెప్పారు.

మ.12.10

వాటికి మంచి వైద్యం చేయాలన్నా మెడిసెన్సు, రీసెర్చ్ కావాలి. నిష్ణాతులైన ప్రొఫెసర్సు, సైంటిస్టులు కావాలి. అటువంటి వాటిని తయారు చేయడానికి యూనివర్సిటీ అవసరం . అన్ని రాష్ట్రాలలో ఉంది. ఈ యూనివర్సిటీ ఎప్పుడో వచ్చి ఉండవలసి ఉంది. ఈ యూనివర్సిటీని తిరుపతిలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. అయ్యా, ఇప్పటికే దేవస్థానం వారు ఎస్‌వి యూనివర్సిటీకి, మహిళా యూనివర్సిటీకి ఫండింగ్ ఇచ్చారు. నోరులేని పశువులకు డబ్బు ఇస్తే తప్పు లేదు. కాని ఇఒను బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో మెంబర్‌గా పెడితే బాగుంటుంది. మామూలుగా ఫండింగ్ ఇవ్వాలంటే ఇవ్వరు. ఎస్‌వి యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీలో కూడా ఇఒగారు మెంబర్. ఆ ఫండ్సు రు. 5 కోట్లు లేదా రు.10 కోట్లు ఇచ్చినా సక్రమంగా ఖర్చు పెడుతున్నారా లేదా అనేది దేవస్థానానికి తెలియాలి. కాబట్టి దీనిలో కూడా ఇఒ గారిని మెంబర్‌గా పెట్టాలి. యూనివర్సిటీ పెట్టినంత మాత్రాన గ్రామీణ ప్రాంతాలలో పశువులకు వైద్యం జరుగుతుందని అనుకోవడం పొరపాటు. వెటర్నరీ కాలేజీల సంఖ్య పెరగాలి. వెటర్నరీ గ్రాడ్యుయేట్ కాలేజీలు తక్కువగా ఉన్నాయి. వెటర్నరీ కోర్సు చదువుకున్న వారికి ఉద్యోగాలు వస్తాయి. వారికి నిరుద్యోగ సమస్య లేదు. ప్రభుత్వ పరంగా కొత్తగా కాలేజీలు పెట్టాలి. ఫైనాన్సు లేకపోతే మెడికల్ కాలేజీలు, డెంటల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు ప్రయివేటు పరంగా పెట్టినట్లుగా వెటర్నరీ, అగ్రికల్చర్ కాలేజీలను కూడా పెడితే బాగుంటుంది. ప్రయివేటు పరంగా ఎవరైనా పెట్టుబడి పెట్టగల వారు వెటర్నరీ పాలిటెక్నిక్, అగ్రికల్చర్ కాలేజీ పెట్టడానికి వీలు పడుతుంది. ఈ యాక్ట్‌లో ప్రయివేటు వారికి కాలేజీలు ఇచ్చేలా పొందుపరచాలని కోరుతున్నాను. మమూలుగా అయితే గ్రాడ్యుయేట్సు ఎక్కువ మంది రారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయలేరు. రిసెర్చ్ వింగ్ పెట్టినట్లయితే కొత్తగా వచ్చిన జబ్బులకు మందులు కనిపెడతారు. ఈ యూనివర్సిటీ చిత్తూరు జిల్లాలో తిరుపతిలో పెట్టినందుకు, వెంకటేశ్వర స్వామి పేరుతో పెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డిః గౌరవ ముఖ్యమంత్రిగారు వెంకటేశ్వర పశువుల విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయడానికి మేము తెలంగాణా రాష్ట్రం తరపున స్వాగతిస్తున్నాము. మాకు కొన్ని అనుమానాలున్నాయి. ఈ రోజుఎన్‌జి రంగా విశ్వవిద్యాలయంలోని ఒక వింగ్‌ను పశు వైద్య యూనిట్‌కు తరలిస్తారని అనుమానం ఉంది. దానిని ప్రభుత్వం నివృత్తి చేయాలి. తెలంగాణాలో కూడా చాలా పశువులు వివిధ రోగాలకు గురై చనిపోతున్నాయి. తెలంగాణా ప్రాంతానికి ప్రభుత్వ పరంగా ఇచ్చింది ఏమి లేదు. మా ప్రాంతానికి ఆల్‌కబీర్, అల్లా అనే పశు వధశాలలు ఇచ్చారు. పశువులను చంపే ఫ్యాక్టరీలను ఇక్కడ పెట్టి, రోగాలను నయం చేసే దానిని అక్కడ పెడుతున్నారు. మేము ఈ పశువుల వైద్యశాలలను వ్యతిరేకించడం లేదు. తెలంగాణాలో కూడా ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? తెలంగాణాలో

ఉన్న విశ్వవిద్యాలయాలను ఆంధ్రకు తరలించే ప్రమాదం ఉందా? మంత్రిగారు ప్రసంగంలో మాటిమాటికి ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం అని అన్నారు. ఈ తెలంగాణాకు సహాయం చేస్తారా?

శ్రీమతి ప్రభావతమ్మ: అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. ఈ వెటర్నరీ యూనివర్సిటీ స్టార్ట్ చేయడమనేది చాలా సంతోషం . జనాభా లెక్కల ప్రకారం మనుష్యుల కంటే పశువులు ఎక్కువగా ఉన్నారు. అవి నోరులేని పశువులు. వాటి కోసం యూనివర్సిటీ పెట్టి, రీసెర్చ్ పెట్టి మేలు చేయాలనే ఉద్దేశ్యం కలగడం, ఈ గవర్నమెంట్ఈ నిర్ణయం తీసుకున్నందుకు రాజశేఖర్ రెడ్డిగారిని అభినందిస్తున్నాను. ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. గతంలో ఈ సభలో నేను సభ్యురాలిని. అప్పుడు చనుమోలు వెంకట్రావుగారు అగ్రికల్చర్ మినిస్టర్గా ఉన్నారు. ఆ రోజులలో హోమ్‌సైన్సు కాలేజి విచ్ ఈజ్ అసోసియేటెడ్ విత్ యూనివర్సిటీ, మీకు కూడా తెలుసు. ఆ కాలేజీ హైదరాబాదులో ఉంది. మేమందరం కలిసి మూడు రీజియన్‌లలో మూడు పెట్టమని అడగడం జరిగింది. దానికి అగ్రీ అయ్యారు. తరువాత బాపట్లలో ఓపెన్ చేశారు. ది అదర్ రీజియన్ డిప్రైవ్డ్ ఆఫ్ ఇట్. ఆ తరువాత నేను సభలో మెంబర్‌గా లేను. మెంబర్ అయి ఉంటే ఎప్పుడో అడిగేదానిని. ఇప్పుడు మెంబర్ అయ్యాను కాబట్టి అడుగుతున్నాను. అప్పటి అస్యూరెన్స్ అయినా ఇప్పుడు ఫుల్‌ఫిల్ చేయాలి కాబట్టితిరుపతిలో ఈ సందర్భంగా హోమ్‌సైన్స్ కాలేజీని ఫ్యూర్లీ, హైదరాబాదులో, బాపట్లలో ఉన్న మాదిరిగా పెడతారా? దయచేసి పెట్టమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దిస్ డజ్ నాట్ కమ్ అండర్ యానిమల్ హజ్‌బెండరీ .

డా. జి.కుతూహలమ్మ: అధ్యక్షా, తిరుపతిలో ప్రారంభించనున్న వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి, ప్రజా ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని ఈ ఆలోచనను బలపరిచి దీనికి రూపకల్పన చేసి మంత్రిగారు అందించిన ప్రతిపాదనకు ముఖ్యమంత్రిగారు ఆమోదముద్ర వేసి బిల్లును ప్రవేశపెట్టినందుకు , మనస్ఫూర్తిగా, సంపూర్ణంగా బలపరుస్తున్నాను. నేను ఒకటి, రెండు సూచనలు చేస్తాను. పశుసంపదను వృద్ధి చేయడానికి కాని ఆవులు, గొర్రెలు, కోళ్లు మొదలైన వాటికి సంబంధించింది. వెటర్నరీ టెక్నికల్ డాక్టర్లను తయారు చేయడానికి రీజినల్గా పెట్టినందుకు, వేంకటేశ్వరస్వామి పేరుతో పెట్టినందుకు, స్వామి ఆశీస్సులు ఇప్పుడున్న యూనివర్సిటీలకు ఎలా అందిస్తున్నారో, ఈ యూనివర్సిటీకి ఆ విధమైన ఆశీస్సులు వస్తాయి. ఇప్పటి వరకు ఉన్న యూనివర్సిటీలలో బలహీన వర్గాలకు చెందిన విసిని నియమించలేదు. నోరులేని జీవాలకోసం పెట్టిన యూనివర్సిటీకి బలహీన వర్గాలకు చెందిన వి.సి.ని, ఒక సీనియర్ ప్రొఫెసర్‌ను నియమించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. అంతేకాక ప్రభావతమ్మగారు చెప్పినట్లుగా హోమ్ సైన్స్ కాలేజిని లేదా సెపరేట్ యూనివర్సిటీని తిరుపతిలో పెడితే, రాయలసీమ రీజియన్‌లో అది పెడితే బాగుంటుందని ఆ ప్రతిపాదనను బలపరుస్తున్నాను. ప్రభావతమ్మగారి ఆలోచనకు బలం చేకూర్చాలని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ఈ యూనివర్సిటీకి బలహీన వర్గాల విసిని నియమించాలని కోరుతున్నాను.

శ్రీ బి. వేదవ్యాస్: అధ్యక్షా, వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమ మీద ఆధారపడి గ్రామాలలో చాలామంది ప్రజలు బ్రతుకుతున్నారు. రెండు, మూడు సంవత్సరాలనుండి వ్యవసాయం లేకపోయినా, చాలామంది వలసలు వెళ్లకుండా ఉన్నారంటే, పాడి పరిశ్రమ మీద ఆధారపడి ఉండడం వల్లనే. సర్కారు జిల్లాలలో అత్యధికంగా పశువులున్నాయి. గతంలో గన్నవరంలో వెటర్నరీ యూనివర్సిటీ పెట్టాలని ఒకప్పుడు అనుకోవడం జరిగింది. మనది పెద్ద రాష్ట్రం . అనేక ప్రాంతాలలో పశు సంపద ఎక్కువగా ఉంది కాబట్టి సర్కారు

జిల్లాలలో వెటర్నరీ యూనివర్సిటీ గన్నవరం లాంటి ప్రదేశంలో పెడితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ 12.20

శ్రీ యల్. రాజారావు : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలోని వెటర్నరీ డాక్టర్ల పోస్టులు, కాంపౌండర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ కారణంగా గత ముప్ఫయి నాలుగు సంవత్సరముల నుండి గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో వున్న పశువులు, మేకలు రకరకాల వ్యాధులతో చనిపోవడం జరుగుతుంది. ఈ పశు వైద్యుల పోస్టులు భర్తీ చేయకపోవడం వలన పశు వైద్యం అందుబాటులోకి రావడం లేదు. అధికారుల ద్వారా మేము ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పుడు మొబైల్ యూనిట్స్ ద్వారా కొన్ని వైద్య సదుపాయాలు అందజేసినప్పటికీ కూడా సక్రమంగా, సరైన రీతిలో వైద్య సదుపాయాలు వుండడం లేదు. దీనికి సంబంధించి స్థానికంగా వున్న జాయింట్ డైరెక్టర్స్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు లైవ్ స్టాక్ యూనిట్స్‌తో గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తరువాత ట్రైబల్ ఏరియాలలో చూసినట్లయితే రోడ్లు సరిగా లేనందున సైకిల్ మీద కూడా ప్రయాణం చేసే పరిస్థితి లేదు. కాలి నడకన వెళ్లి వైద్యం చేయవలసిన పరిస్థితి వుంది. అందువలన ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఖాళీగా వున్న ఈ వైద్యుల పోస్టులను భర్తీ చేసే పరిస్థితి లేదు కాబట్టి స్థానికంగా వుండి, ఇంటర్మీడియట్ చదువుకొని వున్న యువకులకు ట్రయినింగ్ ఇచ్చి, వారికి ఏదైనా తాత్కాలిక ప్రాతిపదికపై కొంత గౌరవ వేతనమును చెల్లించి, ఖాళీగా వున్న పోస్టులలో తాత్కాలికంగా అపాయింట్ చేసినట్లయితే ఖాళీగా వున్న వెటర్నరీ డాక్టర్స్, కాంపౌండర్స్ పోస్టులు భర్తీ చేసే లోపున వీరి ద్వారా కొంత వైద్య సదుపాయాలు అందుబాటులో వుండడానికి అవకాశం వుంటుంది. ఈ విధంగా పశు వైద్య సంపదను కాపాడడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోమని మరియు పశు వైద్యం అందజేయడంలో న్యాయం చేయమని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, సుమారు పదమూడు మంది సభ్యులు ఈ బిల్లు పైన స్పందించి మాట్లాడిన విషయాన్ని తమ ద్వారా నేను జ్ఞాపకం చేస్తున్నాను. ఇంత స్పందన ఈ బిల్లు పైన వచ్చినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

శ్రీ పి. వెంకట రామయ్య (నాని) : అధ్యక్షా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు, కృష్ణా, గుంటూరు జిల్లాలకు సంబంధించి యూనివర్సిటీని గన్నవరంలో పెట్టమని మేము అడిగాము. రాష్ట్రం మొత్తానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు నిర్ణయాలు తీసుకుంటారు. వారి నిర్ణయానికి మేము వ్యతిరేకం కాదు. మా ప్రాంతానికి సంబంధించి మా బాధలు మాకు వున్నాయి. ప్రత్యేకించి కోస్తా తీరం వెంబడి వున్న గోదావరి, కృష్ణా జిల్లాలు, గుంటూరు, శ్రీకాకుళం అన్ని చోట్ల కూడా రొయ్యలు, చేపల కల్చర్ ఎక్కువగా వుంది. వీటికి సంబంధించి వ్యాధులు వచ్చినప్పుడు రైతులు ఆర్థికంగా పతనం అయిన పరిస్థితి వుంది. కాబట్టి దానికి సంబంధించి అధ్యయనం చేయడానకి ఒక పరిశోధనా కేంద్రము కోస్తా ప్రాంతములో ఎక్కడా లేదు. ఆర్థికంగా పతనమైపోయిన రైతుల గురించి పట్టించుకొనే దిక్కు లేదు. కాబట్టి రొయ్యలు, చేపలకు సంబంధించిన పరిశోధనా కేంద్రమును గన్నవరంలో ఏర్పాటు చేయమని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, వెటర్నరీ యూనివర్సిటీ స్థాపనకు సంబంధించి చాలా అపూర్వమైన స్పందన ఈ హౌస్‌లో కనబడుతుంది. చాలా మంది సభ్యులు చాలా విషయాలను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి

తీసుకువచ్చారు. లైవ్ స్టాక్స్‌కి సంబంధించి ఒక అధునాతనమైన పద్ధతిలో వైద్య సదుపాయాలు కల్పించాలన్న ఆలోచన, లక్ష్యము వున్నప్పటికీ కూడా అది నెరవేర్చబడేటటువంటి పరిస్థితులు ఈనాడు ఈ సభకు రావడం, ముఖ్యంగా నాకు రావడం ఒక అదృష్టముగా భావిస్తున్నాను. అటువంటి అదృష్టాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చిత్తూరు జిల్లాకు సంబంధించి శ్రీమతి గల్లా అరుణ గారు మాట్లాడుతూ పౌల్ట్రీ సబ్జెక్ట్‌ను దీనిలో చేర్చాలని, ఈ రంగమునకు సంబంధించిన వారిని ఈ యూనివర్సిటీ కమిటీలో సభ్యులుగా పెట్టమని చెప్పారు. ఇప్పటికే పౌల్ట్రీ యొక్క సబ్జెక్ట్ యూనివర్సిటీలోని సబ్జెక్ట్‌లలో ఒక సబ్జెక్ట్ వుంటున్నది. అది కాకుండా పౌల్ట్రీ పరిశ్రమ నుండి కూడా ఒక సభ్యుడిని ఇందులో నామినేట్ చేసుకునే వసతి కూడా ఇందులో కల్పించమని అడిగారు. ఇప్పటికే చాలా ఆసుపత్రులలో డాక్టర్స్ లేరని సభ్యులు అన్నారు. రాష్ట్రములోని ఆసుపత్రులలో నెలకొని వున్న ఇటువంటి పరిస్థితులన్నీ ప్రభుత్వం దృష్టికి వచ్చిన మూలంగా, వీటి నివారణకు పరిష్కారం గురించి ఆలోచించినప్పుడు ఏదైనా ఒక ఇన్‌స్టిట్యూషన్‌ను, అది కూడా అభ్యుదయ భావాలతో కూడుకున్న వ్యవస్థ, సంస్థ ఈ రోజున వుండాలనే ఆలోచనకు ఈ ప్రభుత్వం వచ్చిన మూలంగా ఇప్పటి నుండైనా విద్యార్థుల సంఖ్య తప్పకుండా పెరుగుతుంది. అనేక మంది రీసెర్చ్ చేసిన మేధావులు ఈ వ్యవస్థ నుండి రావడానికి అవకాశం వుంటుంది. అనేకానేక నూతనమైన ఆలోచనలు రావడానికి ఈ యూనివర్సిటీ దోహద పడుతుంది. మానవుల యొక్క మనుగడకు, వారి ఆరోగ్య భద్రతకు అనేక వసతులను ఈ భూమి మీద మనం కల్పించాము. మన ఆరోగ్య భద్రత కోసం, మన యొక్క పెరుగుదల కోసం శ్రమిస్తూ, మాట్లాడకుండా మనకు ప్రోత్సాహమిస్తున్నటువంటి ఈ మూగ జీవుల ఆరోగ్య విషయంలో లేదా వాటికి వస్తున్న అనేక రకాలైన రుగ్మతలను నివారించే విషయంలో ఒక మేలైన ఆలోచనతో కూడుకున్న వ్యవస్థగా ఈ ఆంధ్ర రాష్ట్రములో ఈ యూనివర్సిటీ ముందుకు సాగుతుందనే మాటను మనవి చేస్తున్నాను. నట్టల మందు గురించి చాలామంది సభ్యులు అడిగారు. నిజమే, నట్టల మందు కొద్దిగా ఆలస్యమైనది. ఇప్పటికే సుమారు ఐదు కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది. త్వరలో నట్టల మందును ఒక పది,పదిహేను రోజులలో ఈ రాష్ట్రములో వున్న గొర్రెలకు, మేకలకు, పశువులకు వేయించడం జరుగుతుందనే మాట ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. కొన్ని విషయాలలో టిఆర్‌యస్., సభ్యులు సందేహమును వ్యక్తం చేశారు. తెలంగాణా ప్రాంతము నుండి ఏ చిన్న వస్తువును కూడా ఆంధ్ర ప్రాంతమునకు తీసుకువెళ్లే పరిస్థితి లేదు. అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గతంలో ఈ ఇన్‌స్టిట్యూషన్స్ ఎక్కడైతే వున్నాయో, అవన్నీ కూడా అక్కడే వుంటాయి. ఈ వెటర్నరీ యూనివర్సిటీ మనం కొత్తగా ఎస్టాబ్లిష్ చేసుకునేది. దానికి అనుబంధముగా ఎక్కడ వున్న సాధనాలు అక్కడే వుంటాయి. అక్కడ వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ అక్కడే వుంటుంది. ఎక్కడ వున్న కార్పోరేషన్స్ అక్కడే వుంటాయి. అందుచేత ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతానికి తీసుకువెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. రాబోయే ఒక్క సంవత్సరములోనే చాలా ఆశాజనకమైన పరిస్థితులు ఈ రాష్ట్రములోని పశు సంవర్థక శాఖలో వస్తాయి కాబట్టి తప్పకుండా అందరూ వేచి చూడాలని కోరుతున్నాను. ఈ శాఖలో చాలా వేకెన్సీలు వున్నాయి. ఈనాడు 150 మంది విద్యార్థుల చదువు కొరకు మాత్రమే ఈ రాష్ట్రములో వసతులు వున్నాయి. ఆ సంఖ్యను 180కి పెంచాలనే ఆలోచన కూడా ప్రభుత్వం దగ్గర వున్నది. ఈ రాష్ట్రములో వున్న ఒకే ఒక్క వెటర్నరీ కళాశాల చిత్తూరు జిల్లాలో వున్నందున ఈ సంవత్సరము అదనంగా మరొక ఐదు పాలిటెక్నిక్ కళాశాలలను శాంక్షన్ చేస్తున్నాము. రాష్ట్రములోని అన్ని ప్రాంతాలలో వీటిని మంజూరు చేస్తున్నాము. దీని వలన విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. అంతేగాకుండా ఈ సంవత్సరము సుమారు ఆరు వందల మంది విద్యార్థులకు వెటర్నరీ అసిస్టెంట్ ట్రయినింగ్ కోర్సుకు సెలెక్ట్ చేసుకొని, వచ్చే నెల ఏప్రిల్ 15వ తారీఖు నుండి సుమారు ఒక సంవత్సరము పాటు వారికి ట్రయినింగ్ ఇవ్వడం జరుగుతుంది. బహుశా వచ్చే బడ్జెట్ సమావేశముల లోపు ఈ రాష్ట్రములోని పశు సంవర్థక శాఖలోని ఖాళీలను

భర్తీ చేయడం కొరకు ప్రయత్నిస్తున్నాము. ఇందాక గౌరవ సభ్యులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిని ఇందులో సభ్యులుగా చేర్చుకుంటే బాగుంటుందని అన్నారు. తప్పకుండా, వారిని తీసుకోవలసిన ఆవశ్యకత కూడా వున్నది. దేవుడి డబ్బును మనమందరమూ అనేక రకాలుగా వినియోగించుకుంటున్నాము. ఈ రాష్ట్రములో ఆరాధ్యనీయుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దయతో అనేక ఆర్థిక పరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాబట్టి టిటిడి.,లో వున్న ఈవో., గారిని కూడా ఈ కమిటీలో సభ్యులుగా పెట్టడం మన ధర్మం. ఆ విధంగా మనం స్వామి వారిని గౌరవించుకున్నట్లు, పూజించుకున్నట్లు, వారి పట్ల మనకు వున్న పూజ్యభావం కూడా వ్యక్తమౌతుందనే మాటను ఈ సందర్భముగా జ్ఞాపకం చేస్తున్నాను. ఈవో., గారిని ఈ కమిటీలో సభ్యులుగా పెట్టడానికి ప్రభుత్వానికి ఏ మాత్రం అభ్యంతరము లేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టరు గారిని ఈ కమిటీలో సభ్యులుగా పెట్టాలని గౌరవ సభ్యులు ఇందాక అన్నారు. కాని వారిని సభ్యులుగా పెట్టవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఆ డైరీకి అధ్యక్షుడుగా ఈ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వుంటారు. అందుచేత ప్రిన్సిపల్ సెక్రటరీ యాజమాన్యంలో వున్న వ్యవస్థకు ఆయన ఛైర్మన్ గనుక ఆయన ఆటోమాటిక్‌గా ఈ యొక్క యూనివర్సిటీ కౌన్సిల్ మెంబరుగా వుంటారు. కనుక ప్రిన్సిపల్ సెక్రటరీ సరిపోతాడు గాని, మేనేజింగ్ డైరెక్టర్ ఇందులో వుండవలసిన అవసరం లేదని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ. 12.30

సభ్యులకు మనవిచేస్తూ ఇలాంటి క్లిష్టమైన పరిస్థితులలో ఈ వ్యవస్థను మెరుగుపరచాలి, ఈ వ్యవస్థ ద్వారా మానవాళికి సేవ చెయ్యాలనే లక్ష్యం సభ్యులందరికీ ఉంది. అలా వ్యక్తం చేసిన సందర్భంలో ఇంత మహత్తరమైనటువంటి వ్యవస్థగా ఉండే యూనివర్శిటీని ఇంట్రొడ్యూస్ చేయడం గాని, సభలో చర్చించే అవకాశం నాకు కలిగినందుకు సంతోషపడుతూ, గౌరవసభ్యులందరినీ ఏకగ్రీవంగా వెటర్నరీ యూనివర్శిటీ బిల్లును ఆమోదించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The question is:

"That Sri Venkateswara Veterinary University Bill 2005 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES 2 TO 20

MR. SPEAKER : I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 20 and they are before the House.

MR. SPEAKER: The question is:

"That Clauses 2 to 20 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 20 were added to the Bill.

**CLAUSE 21**
Official amendment

SRI GOLLAPALLY SURYA RO: Sir, I beg to move:

"That add at the end of Sub-Clause -1 "**Executive Officer, TTD.**"

MR.SPEAKER: Motion moved. The question is:

" That add at the end of Sub-Clause-1, "**Executive Officer, TTD.** "

(Pause)

The motion was adopted and Clause 21 was amended.

MR. SPEAKER: The question is:

"That Clause 21, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 21, as amended, was added to the Bill.

Clauses 22 to 48, Clause 1, Enacting Formula and Long Title

MR. SPEAKER : There are no amendments to Clauses 22 to 48, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

"That Clauses 22 to 48, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and the Clauses 22 to 48, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

SRI G.SURYA RAO: Sir, with your permission, I beg to move:

"That Sri Venkateswara Veterinary University Bill 2005 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That Sri Venkateswara Veterinary University Bill 2005 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ఇది అన్యాయం సార్.

MR. SPEAKER: I am going on to the Zero Hour. మీరు ఇక్కడ లేవనెత్తిన ప్రతి అంశాన్ని కూడా నోట్ చేసుకొని కన్సర్న్డ్ మినిస్టర్‌కి పంపించడం జరుగుతోంది and they will take necessary action. ఎవరెవరైతే ఈ ఇష్యూని లేవనెత్తుతారో సంబంధిత మంత్రివర్యుల నుండి వారికి నోటీసెస్, యాక్షన్ టేకెన్ పంపించబడుతుంది. We are going into this and I will try to accommodate as many Hon'ble Members as possible. Members from the back benches would be preferred.

(INTERRUPTIONS FROM SRI G. KISHAN REDDY)

# జీరో అవర్

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి: అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే సమస్య వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించిన సమస్య. శ్రీకాకుళం జిల్లాలో తీర ప్రాంత గ్రామాలలో ఉన్నటువంటి మత్స్యకారులు గత 5 సంవత్సరాలుగా ముఖ్యంగా యువకులకు కిడ్నీ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. ఆ తీర ప్రాంతంలో కిడ్నీ వ్యాధి వల్ల ఎక్కువ మంది చనిపోతున్నారు. పరిస్థితి ఎంత తీవ్రంగా వుందంటే, ఆ కిడ్నీ వ్యాధులున్న కొన్ని గ్రామాలలో పిల్లలను ఇవ్వడానికి, పిల్లలను చేసుకోడానికి వెనుకాడే పరిస్థితి ఉంది. కిడ్నీ తాలుకా మందులు ఖరీదైనవి కాబట్టి కలెక్టర్ గారు ఎన్నికలకు ముందు సప్లై చెయ్యడం జరిగింది. ఇప్పుడు కూడా నేను ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. కనీసం తెల్ల కార్డులున్న మత్స్యకారులకు, కిడ్నీ వ్యాధి ఉన్న వారికి మందులను ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే కార్యక్రమం గతంలో ఉంది కాబట్టి ఇప్పుడు కూడా చేపట్టాలని కోరుతున్నాను. మందులు వారికి సరఫరా కల్పించబడాలన్నది నా విజ్ఞాపన. దయచేసి గవర్నమెంటు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కెప్టెన్ లక్ష్మీకాంత రావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

MR. SPEAKER: This is a direction to all the Ministers that at any point of time I want at least four Ministers to be here and make note of as to what the Hon'ble Members are telling. ఏ సమయంలోనైనా నలుగురు గౌరవ మంత్రులు ఇక్కడ ప్రెజెంట్ అయి ఉండాలి so that proceedings will be sent.

(INTERRUPTIONS)

ప్రొసీడింగ్స్ పంపిస్తామండీ! proceedings will be sent. What is this? You have to understand the Rules and Regulations.

(INTERRUPTIONS)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది మూసీనదికి సంబంధించినది. దీని గురించి కనీసం స్పెషల్ మెన్షన్‌తో మాట్లాడే అవకాశం కల్పించారు. మీకు ధన్యవాదాలు. ఈ మూసీనది మీద అన్ ఆథరైజ్డ్‌గా

అడ్డుకట్టలు వేస్తున్నారు. నిపుణుల కమిటీ వేయమని చెప్పి అన్నాము. నిపుణుల కమిటీ వేసి వాటర్ అవైలబిలిటీ పరిశీలించమని చెప్పాము. ఈ ప్రాంతాలకు వచ్చే యుద్ధాలకు అడ్డుకట్ట వెయ్యాలని మా కోరిక. దీనికి ప్రత్యేకంగా నా నియోజక వర్గానికి సంబంధించి శాలీగౌరారం, మాదారం, ఈదులూరు, అట్లూరు, మునుగుంట్ల, తురమర్తి, బరడ ఈవిధంగా సుమారుగా ఇరవై గ్రామాలున్నాయి. రామన్న పేట లోకూడా ఒక పది, పదిహేను గ్రామాలు. మూసీ నీరుకు మొదటి నుండి వస్తున్న పరిస్థితి ఉంది. గత వంద సంవత్సరాల నుండి ఉంది. దాని పైన అడ్డుకట్టలు వేసిన తరువాత పూర్తిగా రాకుండా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పూర్తిగా చెరువులు ఎండి పోయాయి. నేను చంద్రశేఖర్ గారిని కోరేదేమిటంటే, నేను దేనికి వ్యతిరేకం కాదు. క్రింద ఉన్నటువంటి ఇరవై చెరువులు నిండకుండా ఎండిపోతున్నాయి. నేను ఒకటికి పది సార్లు మంత్రి గారికి రిప్రజెంట్ చేసాను. మీరు నీళ్లు ఇవ్వండి పైన. కాని కింద
ఉన్నటువంటి లోయర్ రైపేరియన్ రైట్స్‌ను కాపాడండి. నాలుగు సంవత్సరాల నుండి చెరువులు పూర్తిగా నిండడంలేదు. పై భాగం మాత్రం ఏప్రిల్, మే, జూన్ వరకు నిండిపోతున్నాయి. వీటిని స్థిరీకరించమని చెబుతున్నాను. నేను కోరేదేమిటంటే, వంద సంవత్సరాల నుండి నిండినటువంటి చెరువులు ఇప్పుడు ఎందుకు నిండడం లేదు. నీరు ఎక్కడికి పోయింది? మీ వాళ్లు మిస్‌లీడ్ చేసి, వాటర్ అవైలబిలిటీ ఉందంటున్నారు. ప్రాంతాలకు, ప్రాంతాలకు మధ్య యుద్ధం ఏర్పాటు చేసారు, అది ఒక యుద్ధ వాతావరణంగా ఉంది. ఒకరి మీద ఒకరికి అపనమ్మకం వస్తుంది. నీళ్ల అవైలబిలిటీ ఉందా,లేదా? నీళ్లు అవైలబిలిటీ ఉంటే వంద సంవత్సరాల నుండి ఎండిపోని చెరువులు ఎందుకు ఎండిపోతున్నాయి? మన విధానాల వల్ల, ప్రాంతీయంగా రెచ్చగొట్టే విధానం కాని ప్రాంతీయంగా యుద్ధాలు జరిగే విధానం ఉండొద్దు. ఆర్.డి.ఎస్ గురించి మొన్న జరిగింది. కర్నూలు, మహబూబ్‌నగర్‌లో అన్ని రకాల యుద్ధాలు జరిగాయి.
మ 12.40

దయచేసి నేను మిమ్ములను కోరేది ఈ వాటర్ వయబిలిటీని బట్టి ఈ క్రింది వైపు నింపిన తరువాత మాత్రమే పైన నింపాలి. వయబిలిటీకి సంబంధించి ఎక్స్‌పర్ట్ కమిటీని వేయాలి. కమిటీ వేస్తారా, లేదా చెప్పండి. అనవసరంగా మీ అధికారులు కావాలని ఎడారిగా తయారు చేస్తున్నారు. కొంత మందితో కుమ్మక్కయ్యి తప్పుడు రిపోర్టులు రాశారు. మేము పై వారికి వ్యతిరేకంగా గానో లేక క్రింది వారికి అనుకూలంగానో అని చెప్పడం లేదు. ప్రభుత్వం రైపేరియన్ రైట్స్ పోగొడుతోంది. స్థిరీకరించిన భాగాన్ని పోగొడుతోంది. ఇది దయచేసి అర్థం చేసుకోండి. నా నియోజక వర్గంలోనే 20 గ్రామాలు ఉన్నాయి. అల్లాడుతున్నారు. చుక్క నీరు రాలేదు పై నుంచి. మీరు ఏమి చేస్తారు? ఎక్స్‌పర్ట్ కమిటీ వేస్తారా? అప్పటి వరకు ఇది నిండడం కోసం తగు చర్యలు తీసుకుంటారా, లేదా? పైన ఉన్న అక్రమ నిర్మాణాన్ని ఆపు చేయకపోతే అన్ని రకాలుగా మావాళ్లంతా వచ్చి నాతోసహా మంత్రి గారి ఇంటిముందు కూర్చునే పరిస్థితి ఏర్పడుతుంది. దయచేసి ఆ పరిస్థితి రానివ్వకండి. వాస్తవంగా చట్టబద్ధంగా ఎంత వీలున్నదో అది చేయండి. నాకు అన్ని రకాలుగా వచ్చే ప్రమాదం ఉంది. ఆ ప్రమాదం మీ మీదకు రిఫ్లెక్ట్ అవుతుంది. దయచేసి అర్థం చేసుకోండి అని కోరుతున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను ఇదివరకు చాలా సార్లు వారు నాతో చర్చించడం జరిగింది. ఆ వర్క్ స్టార్ట్ చేయకముందు మళ్లీ ఒకసారి నర్సింహయ్య గారిని పిలిపించి వారితో మాట్లాడిన తరువాతనే ఆ వర్క్ స్టార్ట్ చేస్తాము.

**(శ్రీ ఎ. గోవింద్ నాయక్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

శ్రీ కె. జోగులు:- అధ్యక్షా, ఈ చివరి రోజున అయినా లాస్ట్ బెంచీలకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా నియోజకవర్గమైన పాలకొండలో 100 పడకల ఏరియా హాస్పిటల్ ఉంది. పాలకొండ డివిజన్ హెడ్‌క్వార్టర్. ఈ హాస్పిటల్‌లో 63 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ లేరు. ఈ హాస్పిటల్ చాలా ముఖ్యమైనది. అలాగే లేడీ గైనకాలజిస్టు చాలా అవసరం. ఆర్థో డాక్టరు ఉండేవారు. వారు కూడా వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయారు. 10 నెలల నుంచీ ఈ హాస్పిటల్‌లో ఆర్థో డాక్టర్ లేరు. ఇది ఏజెన్సీకి దగ్గర ఉంది. ఏజెన్సీ మండలం అయిన సీతంపేట నుంచి చాలా ఎక్కువమంది పేషెంట్స్ వస్తారు. సీతంపేట హాస్పిటల్ నుంచీ చాలా కేసులు పాలకొండ హాస్పిటల్‌కు రిఫర్ చేస్తున్నారు. ఈ హాస్పిటల్‌లో పేషెంట్స్ రోజుకు వందలాదిమంది వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకుంటారు. గత ప్రభుత్వంలో యూజర్ ఛార్జెస్ ఉండడం వల్ల మెయిన్‌టెనెన్స్ చాలా బాగుండేది. ఇప్పుడు ఏమాత్రం హాస్పిటల్ మెయిన్‌టెనెన్స్ బాగాలేదు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

నో రిప్లయ్

చైర్మన్:- కిషన్ రెడ్డి గారూ ఎందుకు అలాగే నిలబడి ఉన్నారు. చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, నేను మీకు ముందే మనవి చేశాను. ఈ యూనివర్సిటీ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. యూనివర్శిటీ బిల్లు విషయంలో యూనివర్శిటీ పెట్టే విషయంలో మేము వ్యతిరేకం కాదు. యూనివర్శిటీ పెట్టాలి. అప్రాప్రియేషన్ బిల్ నిన్న పాస్ చేసుకున్నాము. బడ్జెట్‌లో ఏరకమైన నిధులు దీనికి కేటాయించ లేదు. బడ్జెట్ అయిపోయిన తెల్లారి దొడ్డి తోవన అక్కడి నుంచీ ఇక్కడ నుంచీ నిధులు మళ్లించి ఈ రోజు ప్రభుత్వం యూనివర్శిటీ పెట్టి ప్రజలను మోసం చేస్తున్నది కాబట్టి మేము ప్రొటెస్ట్ చేస్తామని చెప్పాను. టిటిడి నిధులు ఒక్క వెటర్నరీకే కాదు. ఎక్కడా కూడా ఈ టిటిడి నిధులను డైవర్ట్ చేయకూడదు అని చెప్పాము. దాని కోసం నేను నిరసన తెలియజేస్తాను అని మీ అనుమతి తీసుకున్న తరువాత కూడా నాకు అనుమతి ఇవ్వకుండా ఈ బిల్ పాస్ చేసుకున్నందుకు నా నిరశన వ్యక్తం చేస్తున్నాను. బడ్జెట్‌లో ప్రభుత్వం దీనికి నిధులు కేటాయించలేదు. ఈ రోజు ఆల్‌కబీర్‌కు లెదర్ ఫ్యాక్టరీకు ప్రతిరోజు వందలాది పశువులను తరలిస్తున్నారు. అక్కడ ఈ పశువులను చంపి ఇతర దేశాలకు పంపిస్తున్నారు. ఆ విషయం ఆలోచన చేయమంటే మీరు యూనివర్శిటీ పెడతామని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. ఈప్రభుత్వ వైఖరికి నిరశనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

**(బిజెపి శాసన సభ్యులు వాకౌట్ చేశారు)**

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:- అధ్యక్షా, మంత్రులు ఎవరు నోట్ చేసుకుంటారో తెలియదు. దయచేసి మంత్రులు అందరూ ఉంటే బాగుండేది. చివరి రోజు కనుక కాన్‌స్టిట్యుయన్సీ ఇస్యూస్ చెప్పవలసి ఉంటుంది.

ఇది నా నియోజక వర్గానికి సంబంధించిన ఇస్యూ. కర్నూలులో పెద్ద పేపర్ మిల్ ఉంది. రాయలసీమ లోని అన్ని జిల్లాల్లోకి పెద్దది రాయలసీమ పేపర్ మిల్. ఆ పేపర్ మిల్ క్లోజ్ అయింది. 1985 లో క్లోజ్ అయితే చాలా పెద్ద ఉద్యమాలు వచ్చాయి. చాలా ప్రయత్నాలు జరిగిన తరువాత దానిని తెరిచారు. 1995 లో మళ్లీ

దానిని మూసి వేశారు. అప్పుడు ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ప్రత్యేకంగా రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారిపై చాలా ఆశలు ఉన్నాయి. మిల్లు తెరిపిస్తానని రాజశేఖర రెడ్డి గారు కూడా ప్రకటించారు. గౌరవ పరిశ్రమల శాఖా మంత్రి గారు చెప్పారు. ఆత్మహత్యలు జరిగాయి. ఆకలి చావులు జరిగాయి. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. గవర్నమెంటు నుంచి ఏమైనా నష్టపరిహారం వస్తుందా అంటే లేదు. మేనేజ్‌మెంట్ పైన చర్య తీసుకుని డబ్బులు ఇస్తుందా అంటే ఇవ్వలేదు. వేలాది కార్మికుల జీవితాలకు సంబంధించినది. ప్రభుత్వం స్పందించి కొన్ని రాయితీలు ఇచ్చి ఈ మిల్లు తెరిపించాలని కోరుతున్నాను. రాయలసీమ పెద్ద మిల్లు. దాని పైన వేలాది మంది కార్మికులు ఆధారపడి ఉన్నారు. దయచేసి ప్రభుత్వాన్ని ఆదేశించి త్వరగా రాయలసీమ పేపర్ మిల్ తెరిపించాలని మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర రావు:- నోట్ చేసుకున్నాను. పరిశ్రమల శాఖ మంత్రి గారికి ఈ విషయం పంపుతాము.

శ్రీ కె. పార్థసారధి:- అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా నియోజక వర్గంలో ఇళ్ల స్థలాలు లేక చాలామంది పేద కుటుంబాల వారు ఇబ్బంది పడుతున్నారు. వీరంతా రైతు కూలీలు, రోజువారీ కూలీలు. మా జిల్లా జాయింట్ కలక్టర్ గారు దేవాదాయ భూములు కొనడానికి సుముఖత వ్యక్త పరచినా దేవాదాయ శాఖ అధికారులు మార్కెట్ రేటు లక్ష రూపాయలు ఉంటే రేటు ఎక్కువ కోట్ చేసి 4, 5 లక్షల రూపాయలని చెప్పి అది కొనడానికి వీలులేకుండా చేస్తున్నారు. దేవుడు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో దిగితే పేదవారు చాలా బాధలు పడే పరిస్థితి ఉంది. కాబట్టి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం ఎంత ఉన్నదో దాని మీద ఎంతో కొంత పర్సెంటేజ్ వేసి ఇళ్ల స్థలాల కోసం దేవాలయ భూములను ఇవ్వాలని కోరుతున్నాను. బిజినెస్ స్కూల్ గురించి, స్టేడియమ్ గురించి కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం భూములు కొనే పరిస్థితి ఉంది. పేద వారి కోసం కొంచెం ఎక్కువ రేటు అయినా తప్పకుండా ప్రభుత్వం దయచేసి దేవాదాయ భూములను కొని ఇళ్ల స్థలాలకు ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు పట్టణాలలో రాజీవ్ గృహకల్ప పథకం పెట్టి పేదవారికి నెలకు రు.500 లు కట్టించుకుని ఇళ్లు కట్టిస్తున్నారు. ఉయ్యూరు లో కూడా రాజీవ్ గృహకల్ప పథకం చేపట్టి పేద వారికి మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇళ్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి ఈ విషయం తెలియజేస్తాను.

శ్రీమతి జి. జయలక్ష్మమ్మ:- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వర్షాలు లేక తీవ్ర కరవు పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో చాలా గ్రామాలలో తాగునీటికి తీవ్ర కొరత ఉంది. కావున తాగు నీటి సరఫరా వెంటనే చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సరైన వర్షాలు లేక బావులు ఎండిపోయి పంట పండించలేని రైతులు పాడి పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారు. కాని పశువులకు మేత లేక పాడి పశువులను కూడా కసాయి శాలలకు అమ్ముచున్నారు. కావున వెంటనే పశుగ్రాసం సరఫరా చేయవలెనని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ధర్మవరం పట్టు పరిశ్రమకు ఎంతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచినది. కావున చేనేత పని వారికి ప్రత్యే ప్యాకేజీ ప్రకటించి సబ్సిడీ ధరలకు ముడిసరకు, మగ్గాలు అందించి చేనేత వారిని ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ధర్మవరం పట్టణం లోని శివానగరులో గల దేవాలయ భూమి గత 12 సంవత్సరాలుగా ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నవారికి సదరు భూమిలో ఇళ్ల పట్టాలు ఇప్పించవలెనని కోరుతున్నాను. ముఖ్యంగా ధర్మవరం కాలువకు వెంటనే పి.ఎ.బి.ఆర్ నుండి నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

మ.12.50

శ్రీ కె. వీరభద్రస్వామి: అధ్యక్షా, ఏప్రిల్ 5వ తేదీన విశాఖపట్నంలో భారతదేశానికి, పాకిస్తాన్‌కి వన్‌డే క్రికెట్ మ్యాచ్ జరగబోతుంది. అక్కడ స్టేడియం కెపాసిటీ 24 వేల సీట్లు ఉండగా, 19 వేల టికెట్లను విశాఖపట్నంలో, హైదరాబాదులో అమ్మారు. మ్యాచ్ జరుగుతున్న స్టేడియంకి నలభై కి.మి దూరంలో ఉన్న విజయనగరంలో టికెట్స్ విక్రయించలేదు. కేవలం రెండు గంటలలో ఇ-సేవ కౌంటర్ల ద్వారా టికెట్లు అమ్మి, కౌంటర్స్ క్లోస్ చేసి టికెట్స్ అయిపోయాయని చెబుతున్నారు. ఈ టికెట్ల విషయంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయి. బ్లాక్ మార్కెట్‌లో టికెట్స్ అమ్మిన పరిస్థితి విశాఖపట్నంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ అంతటికీ కలిపి ఒకే ప్రాంతంలో మ్యాచ్ జరుగుతున్నప్పుడు కేవలం విశాఖపట్నం, గాజువాక, అనకాపల్లి, భీమిలిలలో మాత్రమే టికెట్స్ అమ్మారు. విజయనగరం జిల్లా పక్కనే ఉన్నా కూడా అక్కడ టికెట్స్ విక్రయించలేదు. ఈ టికెట్స్ విక్రయంలో జరిగిన అవకతవకలను బయటకి తీసి విజయనగరం జిల్లా ప్రజలకు కూడా క్రికెట్ మ్యాచ్ చూసే అవకాశాన్ని కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

**SYED AHMED PASHA QUADRI**

جناب سیّد احمد پاشاہ قادری - یہ مسئلہ وزیر تعلیم سے تعلق رکھتا ہے - سارے آندھرا پردیش میں اردو ٹیچرس کی 672 خالی جائیدادیں ہیں اور اسی طریقہ سے اردو پنڈت گریڈ - I اور گریڈ - II کی کئی جائیدادیں خالی ہیں - اس کے علاوہ ایڈیڈ اسکولس میں بھی کئی اردو ٹیچرس کی جائیدادیں خالی پڑی ہوئی ہیں - شہر حیدرآباد کے اردو میڈیم سرکاری مدارس میں 100 اردو ٹیچرس کی جائیدادیں خالی ہیں اور اسی طریقہ سے ضلع رنگا ریڈی میں 101 اردو ٹیچرس کی جائیدادیں خالی ہیں - اساتذہ کے تقررات نہیں ہونے کی وجہہ سے بچوں کی تعلیم پر برا اثر پڑ رہا ہے - اردو میڈیم مدارس میں انفراسٹکچر اور بنیادی سہولتیں نہیں ہیں - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اردو ٹیچرس اور اردو پنڈت کی جو جائیدادیں خالی ہیں انکو فوری پُر کیا جائے اور بیاک لاگ جائیدادیں جو ایس -سی - ' ایس - ٹی- اور بی-سی زمرہ سے تعلق رکھتی ہیں اُن جائیدادوں کو عام زمرہ میں تبدیل کرتے ہوئے اس پر فوری تقررات عمل میں لائیں -

---

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరలో చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. లింగయ్య: అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి నేరెళ్ల నియోజక వర్గానికి సంబంధించి .....

సార్, మంత్రులెవ్వరూ నోట్‌చేసుకోవడం లేదు, వినడం లేదు. ఇంక ఎవరికి చెప్పాలో?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలోని నేరెళ్ల నియోజక వర్గంలో గడచిన పది సంవత్సరాల నుండి గత ప్రభుత్వం వల్ల, దొమ్మాట నియోజకవర్గం ఎం.ఎల్.ఏ చెరుకు ముత్యం రెడ్డి మూలంగా మా రిజర్వాయర్‌కి రావలసిన నీళ్లను, చెక్ డ్యామ్‌ల వల్ల ఆపేయడం మూలంగా ... అసలు పది సంవత్సరాల నుండి కరువు విలయతాండవం చేస్తుంది. దానిని దృష్టిలో పెట్టుకొని లాస్ట్ మంత్ డిసెంబరులో నేను ఈ సమావేశాలకు అక్కడ నుండి 185 కి.మి పాదయాత్ర చేసి రావడం వల్ల, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఆ రిజర్వాయర్‌ను నింపాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఉత్తర్వులు మాత్రం ఇప్పటి వరకు రాలేదు. ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడం విచారకరంగా భావిస్తున్నాము. దయచేసి, ఈ బడ్జెట్‌లో ఆ రిజర్వాయర్‌ను నింపడానికి బడ్జెట్ కేటాయించవలసిందిగా సవినయంగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. చంద్రశేఖర్ : అధ్యక్షా, కాశీపేట లింగయ్య గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి ఇన్‌ఫర్మేషన్ పంపిస్తాను.

శ్రీ డి. మల్లిఖార్జున రావు: అధ్యక్షా, రేపల్లె నియోజక వర్గంలో మూడు మండలాలుంటే, ఒక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారు. మిగిలిన రెండు మండలాల వాళ్లు మంచి నీళ్లు లేక, ఉప్పు నీళ్ల వల్ల ఇబ్బంది పడుతున్నారు. మేము అందరం కూడా బోర్ల మీద ఆధారపడి ఉన్నాము. అక్కడ ఆరు వేల ఎకరాలుంటే ఆ ఆరు వేల ఎకరాలు బోర్ల మీద ఆధారపడి ఉన్నాయి. అక్కడంతా ఉప్పు నీరు అయిపోతుంది. సముద్రం నుండి పోటు వచ్చి పై గ్రామలైనటువంటి పెదలంక, పెసర్లంక, చింతనోడు, జువ్వలపాలెం, బోదార్లంక, తిప్పలగడ్డ అనే గ్రామాలు ఉప్పు నీళ్ల ప్రభావం వల్ల అక్కడి బోర్లన్నీ పాడైపోతున్నాయి. అక్కడ పులి గడ్డ, పెనుగోడు అనే వారది కట్టారు. ఆ వారదికి షట్టర్లు పెడితే ఉప్పునీరు పైకి రాకుండా ఉంటుంది. అప్పుడు పై గ్రామాలన్నింటికీ మంచినీళ్లు వస్తాయి. వ్యవసాయానికి బోర్లకు ఇబ్బంది రాకుండా ఉంటుంది. మొన్న సునామి వచ్చినప్పుడు , సుమారు 20 కి.మి లకు పోటు వెళ్లిపోయి ఆ గ్రామాలన్నీ ఉప్పునీళ్లు అయిపోయి తాగడానికి పనికరాకుండా వ్యవసాయానికి ఉపయోగపడకుండా పోతున్నాయి. ఈ బోర్లు కింద పండే ఆరు వేల ఎకరాలు కూడా చాలా ఖరీదైన భూములు. అక్కడ పసుపు, మిర్చి, పొగాకు పండిస్తున్నారు. అటువంటి భూములన్ని పాడైపోతున్నాయి. షట్టర్లు కనుక వెంటనే కట్టకపోతే పైకి వచ్చిన ఉప్పు నీళ్లతో గ్రామాలకు మంచి నీళ్లు రాకుండా పోతాయి. అక్కడ గ్రామాలన్నింటినీ కూడా కాపాడాలంటే షట్టర్లను వెంటనే బిగించాలని మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో కూడా హామి ఇచ్చారు. ఆ విధంగా చేస్తే అందరూ రక్షించబడతారు.

శ్రీ ఎస్. విజయరామ రాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా యాక్షన్ తీసుకొని వాళ్లకు తెలియపరుస్తాము.

కుమారి పి. సుజాత: థాంక్యూ సార్. రోజూ జీరో అవర్‌లో ఏదైనా చెబితే కనీసం నోట్ చేసుకున్నామని చెప్పే మంత్రులుండేవారు. ఈరోజు మాత్రం ఎవ్వరూ లేరు. మా ఆచంట నియోజక చాలా వెనుకబడిన నియోజక వర్గం. ఇది శాంతిభద్రతలకు సంబంధించిన విషయం. మా కాన్స్‌టిట్యుయెన్సీలో సర్కిల్ లేదు. మా ఆచంటలో చాలా లంక గ్రామాలున్నాయి. చాలా కి.మి దూరం వెళ్లివలసి వస్తుంది కాబట్టి తప్పకుండా పక్క కాన్స్‌టిట్యుయెనీలో విలీనం చెయ్యకుండా మా ఆచంట మెయిన్ హెడ్ క్వార్టర్‌లో సర్కిల్ ఏర్పాటు చెయ్యాలని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా మాకు అగ్ని మాపక కేంద్రం కూడా లేదు. ఫైర్ స్టేషన్ కూడా పక్క కాన్స్‌టిట్యుయెన్సీలో పెట్టాలనే ఆలోచనతో ఉన్నారు. గంట, రెండు గంటలు ప్రయాణం చేసి ఫైర్ స్టేషన్ వాళ్లు రావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి ఈ ఫైర్ స్టేషన్‌ను కూడా మా కాన్స్‌టిట్యుయెన్సీలో ఏర్పాటు చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. హోం మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ కె. ధర్మశ్రీ : అధ్యక్షా, రాకరాక అవకాశం వచ్చింది. నేను మాట్లాడే ఇశ్యూ యావత్ రైతాంగానికి చాలా ఉపయోగపడేది. నాటికి, నేటికి రైతుల తాలుక తారతమ్యం చూస్తే ... మార్చి 31 వరకు చూస్తే, కోపరేటీవ్ సొసైటీలలో రైతులందరికీ కూడా గడువు తేదీ ప్రకటించారు. ఆ సంబంధిత శాఖామాత్యులు లక్ష్మీనారాయణ గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి తప్పనిసరిగా దీనికి సమాధానం చెప్పాలి. రైతులకి ఆరు శాతం రాయితీ ఎంత వరకు ఇస్తున్నారో, కాని ఇది మూడు నెలలు పొడిగిస్తే బాగుంటుంది. గత ప్రభుత్వం వాళ్లు ఏ విధంగా అయితే పొడిగించారో, అలా జూన్ 30 వరకు టైం ఇచ్చినట్లుయితే బాగుంటుంది. ముఖ్యంగా కోపరేటీవ్ సొసైటీలో విశాఖ జిల్లాకు సంబంధించి నాలుగు ఫ్యాక్టరీలున్నాయి. ఆ షుగర్ ఫ్యాక్టరీల తాలుకు పేమెంట్స్ కూడా ఉగాది తరువాత ఇస్తారు, అంటే మే 30 తేదీ వరకు ఇస్తారు కాబట్టి అది జూన్ 30 వరకు ఇచ్చినట్లయితే తప్పని సరిగా వాళ్ల తాలుకు చెల్లించడానికి అవకాశం ఉంటుంది. ఒ.డి తీసుకున్న రైతులకు కూడా ఆరు శాతం రాయితీ ఇచ్చేటట్లు, ఆ వడ్డీ ఇచ్చేటట్లు ప్రభుత్వం కృషి చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

మ.1.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సార్, గౌ.సభ్యులు ధర్మశ్రీ చెప్పినట్లుగా ఈరోజుతో ఇంటరెస్టు రిబేట్ గడువు అయిపోతున్నది. దానిని ఒక మాసం వరకు పొడిగించడానికి అవకాశం ఉంది.

శ్రీ కుడిపూడి చిట్టబ్బాయి : అధ్యక్షా, అమలాపురం ఏరియాలో 100 పడకల ఆసుపత్రి ఉంది. అందులో పది డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా గైనకాలిజిస్టు, అనస్తీయా, ఆప్తమాలజీ, డెంటల్ సర్జన్ వంటి ముఖ్యమైన డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని తక్షణమే భర్తీ చేయాలని కోరుతున్నాను. అట్లాగే నర్సింగ్ స్టాఫ్ కూడా తక్కువుగా ఉన్నారు. జూనియర్ శానిటరీ వర్కర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటిని వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఇంత పెద్ద హాస్పిటల్‌లో బ్లండ్ బ్యాంక్ లేదు. దానిని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మా నియోజకవర్గంలో బండారులంక, అయినవిల్లి పిహెచ్సి ల్లో కూడా డాక్టర్స్ లేరు. కంట్రాక్టు పద్ధతిలో వస్తున్నారు. వారికి అనుకూలంగా ఉంటే, వస్తున్నారు లేకపోతే లేదు. కాబట్టి పర్మినెంట్ పద్ధతిలో డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, ఈ రోజు జీరో అవర్లో ఒక ముఖ్యమైన ప్రకటన చేయాలని నేను ఈ అవకాశం తీసుకున్నాను. ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల భూమి సాగు అయి, అట్లాగే నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కూడా కలిపితే అంటే రెండు లక్షల ఎకరాలు మొత్తం ఆరు లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకుని వచ్చే దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి గతంలో ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. ఖమ్మం జిల్లాకు పల్లెబాట సందర్భంగా వచ్చినపుడు మార్చి లోపలే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఆ వాగ్దానం నెరవేరలేదు. మళ్లీ సత్తుపల్లికి వచ్చినపుడు మరొక మూడు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ఆ వాగ్దానం కనుక నెరవేర్చకపోతే, వచ్చే అసెంబ్లీ సమావేశాలకు నేను కారులో రాను, బస్సులో రాను, రైలులో కూడా రాను. ముఖ్యమంత్రిగారికి ఇష్టమైన పాదయాత్ర అంటే దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి అసెంబ్లీ వరకు నేను పాదయాత్ర చేస్తానని నిండు సభలో నేను ప్రకటిస్తున్నాను. ఎందువల్లంటే, దుమ్ముగూడెం ప్రాజెక్టు చాలా ముఖ్యమైనటువంటి ప్రాజెక్టు. గోదావరి నది నీటిని తీసుకుని వెళ్లి కృష్ణా నదిలో కలుపుతామన్నారు. కలపవలసిన అవసరం లేదు. కృష్ణా నదిలో ఉన్న 132 టిఎంసిల నీటిని లెఫ్ట్ మేయిన్ కెనాల్ ద్వారా ఖమ్మం, నల్గొండ జిల్లాలకు ఇస్తున్నారు. అలా ఇవ్వవలసిన అవసరం లేకుండా, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖమ్మం, నల్గొండ జిల్లాలకు అంటే సీతారామపట్నం నుండి బేతంపూడి, అక్కడి నుండి ఉసిరికాయలపల్లి చెరువుకు, అక్కడ నుండి పాలేరు చెరువుకు, పాలేరు నుండి నల్గొండ జిల్లాలో ఉన్న దేవరపల్లి రిజర్వాయర్కు కూడా లింక్ కలిపేఅవకశాం దుమ్ముగూడెం ప్రాజెక్టుకు ఉంది. తద్వారా, ఇప్పుడు కృష్ణాలోని 132 టిఎంసిల నీటిని ఏదయితే నాగార్జున సాగర్ లెఫ్ట్ మేయిన్ కెనాల్ కింద ఆయకట్టుకు ఉపయోగిస్తున్నారో, ఆ అవసరం లేకుండానే గోదావరి నీటితోనే మొత్తం ఈ ఆయకట్టు సాగవుతుంది కాబట్టి, తద్వారా 132 టిఎంసిల నీటిని మనం మిగుల్చుకోవచ్చు. గోదావరి నీటిని తీసుకుని వెళ్లి కృష్ణాలో కలిపితే కర్ణాటకకు వాటా ఇవ్వవలసి వస్తుంది. నేను చెప్పినట్లుగా చేసినట్లయితే 132 టిఎంసిల నీటిని మిగుల్చుకోవచ్చు. నేను ఈ ప్లాను గురించి ఇంజనీర్లకు చెప్పాను, ఇరిగేషన్ మినిస్టర్గారికి చెప్పాను, ముఖ్యమంత్రిగారికి ఎక్స్ప్లేయిన్ చేశాను. అందరూ మీ ప్లాన్ బాగుందన్నారు. ఖమ్మం జిల్లా ఎం.ఎల్.ఏ.లందరితో ఒక మీటింగ్ పెడతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ విషయంలో ఖమ్మం జిల్లా ఎం.ఎల్.ఏ.లు అందరూ ఒకే తాటిపైన ఉన్నాము. అందరం సంతకాలు పెట్టాము. ఇప్పటికే మూడుసార్లు మెమోరాండం కూడా ఇచ్చాము. కాబట్టి ముఖ్యమంత్రిగారి మాట ప్రకారం మరో రెండు నెలల్లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా నేను పాదయాత్ర చేయకుండా చూడమని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేనట్లయితే సుదీర్ఘమైన పాదయాత్ర ద్వారానే వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తాను అని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నిండు సభలో స్పష్టమైన హామి ఇవ్వడం ద్వారా నా పాదయాత్ర ప్రస్థాపనను ఆపవలసిందిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. దయచేసి మంత్రిగారు నోట్ చేసుకున్నాను, చూస్తాను, పరిశీలిస్తాను అని కాకుండా స్పష్టంగా ఇప్పటికే హామి ఇచ్చిన విధంగా తప్పనిసరిగా నిర్దిష్టంగా స్పందించాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా.ఎ.చంద్రశేఖర్ : అధ్యక్షా, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్గారికి సంబంధించినది. నోట్ చేసుకున్నాను. వారికి పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ డి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలోని తాళ్లరేవు నియోజకవర్గం అంతా తీరప్రాంతం. అదే విధంగా ఎక్కువుగా మత్స్యకారులు నివశిస్తుంటారు. అక్కడ విపరీతమైన నీటి ఎద్దడి ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయల ఖర్చుతో తాత్కాలికంగా మంచినీటి సరఫరా కొరకు ఖర్చు పెడుతున్నారు కాని, శాశ్వత ప్రాతిపదికపైన ప్రాజెక్టులు నిర్మించలేదు. కాబట్టి ప్రభుత్వం, శాశ్వత రక్షిత మంచి నీటి పథకాలను ఆ ప్రాంతంలో అమలు చేయడానికి భారీగా నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

తీరప్రాంతం కాబట్టి, తరచుగా తుఫాన్లు వస్తుంటాయి. తుఫాన్ల వల్ల వచ్చే వరద నీరు గ్రామాలకు రావడం జరుగుతున్నది. గాడిమొగ మొదలైన 20 గ్రామాలు ఉన్నాయి. ఈ 20 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. కనీసం ఏటి గట్టు సౌకర్యం కూడా లేదు. అక్కడ నివసించే మత్స్యకారులందరూ బాగా పేద వాళ్లు. పర్మినెంట్ ఇళ్లు లేక వారు అనేక ఇబ్బందుకు గురవుతున్నారు. ఆ తీర ప్రాంతంలో సర్వే చేయబడని సుమారు 2500 ఎకరాల భూమి ఉంది. అందులో ఒక్క సెంటు భూమి కూడా స్థానికులకు ఎవరికీ ఇవ్వలేదు. స్థానికేతరులకు, టెక్నోక్రాట్స్‌కు 1994 సం.లో లీజుకు ఇవ్వడం జరిగింది. ఆ లీజులన్నింటిని రద్దు చేసి స్థానిక మత్స్యకారులకు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

అదే విధంగా ఆ ఏరియాలో మత్స్యకారులకు కె.టి. డ్రెయిన్, తుల్లి డ్రెయిన్ ఉన్నాయి. అయితే వీటిలోకి కడియం పేపర్ మిల్లు, షుగర్ ఫ్యాక్టరీ, సూర్యచంద్ర పేపర్ మిల్లు తదితర మిల్లుల నుండి వచ్చే వ్యర్థ పదార్దాల వల్ల మొత్తం పొల్యూట్ అయిపోయి, మత్స్యకారులకు వేటకు అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి ఈ పొల్యూషన్ నివారించేందుకు గన్నవరం దగ్గర డైవర్షన్ ఛానల్ ఉంది. దాని ద్వారా వ్యర్థ పదార్థాలు బయటకు పంపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, మా నియోజకవర్గంలో ఒక సామెత ఉంది. ముంపుకు ముందు ఉంటాము, నీటికి కొస ఉంటామని. ధవళేశ్వరం నుండి సుమారు 80 కి.మీ. నీటి ప్రయాణం చేస్తే గాని మాకు నీరు అందదు. మా ప్రాంతం అంతా టేయిల్‌ఎండ్ ఏరియా. దాని వల్ల సాగుకు నీరు అందక, రైతులందరూ బాధపడుతున్నారు. నా రిక్వెస్టు ఏమిటంటే, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాకు సాగునీటి వసతి కల్పించాలని కోరుతున్నాము. మేము ఇప్పటికే, వేమవరం, కొత్తూరు, సీతారాంపురం, కోరంగి మొదలైన గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల గురించి ప్రతిపాదనలు పంపి ఉన్నాము. వాటిని మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా మా ఏరియాలో కోర్టు లేదు. కోర్టుకు వెళ్లాలంటే, అటు కాకినాడ కాని, ఇటు రామచంద్రపురం కాని దాదాపు 60,70 కి.మీ.లు దూరం వెళ్లవలసి ఉంటుంది. కాబట్టి మా ప్రాంతంలో ఒక కోర్టును ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇంకొక ముఖ్య విషయం అధ్యక్షా. మాది చాలా వెనుకబడిన ప్రాంతం. కేవలం గుడిసెలు మాత్రమే ఉంటాయి. వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువుగా ఉంటుంది. ఫైర్ స్టేషన్ లేనందు వల్ల సుమారు 40,50 కి.మీ. దూరం నుండి ఫైర్ ఇంజన్ రావలసి ఉంటుంది. కాబట్టి మా ప్రాంతంలో ఒక ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

అదే విధంగా, సహకార సంస్థలు, సొసైటీల ద్వారా రైతులకు ఋణాలు ఇస్తున్నాము. అయితే ఆ రుణాలకు సంబంధించి వడ్డీ రేట్ల రిబేట్ గడువు ఈ రోజుతో ముగుస్తుంది. దానిని ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.
మ.1.10 srn/ltr

( శ్రీ ఎ. గోవిందనాయక్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఛైర్మన్ : అందరికీ అవకాశం ఇస్తాను రెండేసి నిముషాలు మాట్లాడవచ్చు. కొత్త మెంబర్సుకు అవకాశం ఇస్తాను. All the papers are deemed to have been laid and placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A coy of the Annual Statement of Accounts of the Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2000-2001, as required under sub-para II(4) of Part-I of the Schedule under the Andhra Pradesh Electricity Regulatory Commission Act, 1998,

2. A copy of the 26th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 1999-2000, in compliance with Section 619-A of the Companies Act, 1956,

3. A copy in each of the Report of the Comptroller and Auditor General of India (Civil) and the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2004, and

4. A copy in each of the Annual Reports of Andhra Pradesh Pollution Control Board for the years 2000-2001 and 2001-2002, as required under Section 39(2) of Water (Prevention and Control of Pollution) Act, 1974.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the Report on the Commission of Farmers Welfare along with the recommendations of the group of Ministers.

## సభా కార్యక్రమము

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఖమ్మం జిల్లా పాల్వంచలో ఎలక్ట్రిసిటీకి సంబంధించి 6వ స్టేజి నిర్మాణం చేయాల్సిందిగా కోరుతున్నాను. నేను కూడా విజిట్ చేశాను. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఉంది. స్థలం ఉంది. నీళ్లున్నాయి. పాల్వంచలో అనేక సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వము, ముఖ్యమంత్రి గారు ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. ఈ 6వ స్టేజి నిర్మాణం జరిగితే వేలాది మంది

నిరుద్యోగులకు ఉద్యోగం దొరకుతుంది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలోకి వస్తుంది. అందువల్ల ప్రభుత్వాన్ని కోరేది, వెంటనే పాల్వంచలో 6వ స్టేజి నిర్మాణం చేయాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, అది గిరిజన ప్రాం తం. పారిశ్రామిక ప్రాంతం. అక్కడ ఒక ఆసుపత్రి ఉంది. దానికి పారిశ్రామిక ప్రాంతం నుంచి, గిరిజనులు వస్తున్నారు. అక్కడున్న 12 బెడ్ హాస్పిటల్ సరిపోవడం లేదు. కనీసం దానిని 50 బెడ్ హాస్పిటల్‌గా చేయవలసిందిగా కోరుతున్నాను.

కొత్తగూడెం సమీపంలో బైపాస్ రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉంది. సింగరేణి కాలనీ సహాయంతో ప్రభుత్వం, ఆర్ అండ్ బి వారు బైపాస్ రోడ్డును నిర్మాణం చేయాల్సిందిగా కోరుతున్నాను.

పాల్వంచ సమీపంలో ఒక వాగు ఉంది. దాని మీద లిఫ్ట్ ఇరిగేషను కొరకు మంత్రి గారికి ప్రతిపాదనలు పంపించాము. దానిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలో లిఫ్ట్ ఇరిగేషను ఉంది. దానిని గురించి అనేక సంవత్సరాలుగా రైతులు కోరుతున్నారు. కాబట్టి ఆ లిఫ్ట్ ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి ఎల్. లలిత కుమారి : అధ్యక్షా, తమరికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయాన్ని నోట్ చేసుకోవడానికి సంబంధిత మంత్రి గారు లేరు. మా మహిళా శాసనసభ్యుల బాధ వినడానికి, నోట్ చేసుకోడానికి కనీసం మహిళా మంత్రులు ఉన్నారు, చాలా సంతోషం, కృతజ్ఞతలు. దీనికి కరెక్టు సమాధానం అందజేయమని ప్రార్థిస్తున్నాను. పలమనేరు పట్టణంలో హెడ్‌క్వార్టర్సులో విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను, ప్రజలను కలవర పెట్టిన సంఘటన గురించి ప్రస్తావిస్తున్నాను. గంగాదేవి అనే అమ్మాయి డిగ్రీ 3వ సంవత్సరం చదువుతోంది. ఆ అమ్మాయి కాలేజీకి వెళ్లి రోజూ సైకిల్ మీద వస్తుంది. ఆమె ఒకరోజు తిరిగి వస్తూ వుంటే నలుగురు వ్యక్తులు, అందులో ఒకరు మహిళ. సైకిల్ మీద వస్తున్న ఆమెను ఆ నలుగురూ కిడ్నాప్ చేసి, తీసుకువెళ్లి గ్యాంగ్ రేప్ చేశారు. సభ్య సమాజం తలవంచుకునే విధంగా చేశారు. అన్ని వార్తా పత్రికలలో వచ్చింది. ఇలాంటివి రొటీన్‌గా జరుగుతున్నాయి. ఇలాంటి నిందితులపై ఏం చర్య తీసుకుంటున్నారు? వాళ్లను రొటీన్‌గా అరెస్టు చేసి, వదలిపెట్టడం, బెయిల్ మీద బయటకు రావడం జరుగుతోంది. ఇలాంటి నిందితులపై కఠిన చర్య తీసుకోవాలి. కాలేజీలో ఆ అమ్మాయికి మంచి గుర్తింపు ఉంది. పలమనేరు పట్టణం నేషనల్ హైవే మీద వారి ఇల్లు ఉంది. ఇప్పుడు ఆ అమ్మాయి చదువు మానివేసి, భయభ్రాంతురాలై ఊరు విడిచి వెళ్లింది. రక్షణ లేక, తమిళనాడుకు తల్లిదండ్రులు పంపించివేశారు. ఇలాంటి పరిస్థితులలో ఆ అమ్మాయికి మనం ఏం చేస్తున్నాం? ఇది గత డిసెంబరు నెలలో జరిగినప్పటికీ, దీనికి సంబంధించిన మెడికల్ రిపోర్ట్సు ఉంటేనే అడగటానికి అవకాశం ఉంటుందని అప్పుడు అడగలేకపోయాను. ఇప్పుడు కాగితాలు వచ్చాయి కాబట్టి అడుగుతున్నాను. ఈ నలుగురి మీద ఖచ్చితమైన, కఠినమైన శిక్ష

విధించాలి. ముందుగా ఆ అమ్మాయికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, ఆమెకు, ఆమె తల్లిదండ్రులకు రక్షణ కల్పించి, ఆమెకు ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. వారిది పేద కుటుంబం.

అలాగే డివిజన్ హెడ్‌క్వార్టర్సులో ఒక మహిళా పోలీసు స్టేషను ఏర్పాటు చేయాలి. రక్షణ లేని పరిస్థితి అక్కడ ఉంది. ఈ విద్యార్థిని చదువు పూర్తి చేసి వుంటే ఉపాధి దొరికేది. కాని మధ్యలో డిస్‌కంటిన్యూ చేసి, పై రాష్ట్రానికి తరలివెళ్లిపోయింది. నిందితులకు కఠిన శిక్ష విధించాలని, అక్కడ మహిళా పోలీసు స్టేషనును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. హోం మినిస్టరు గారి దృష్టికి తీసుకువెళ్లి, తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. దొరబాబు : అధ్యక్షా, ప్రభుత్వం విద్యుత్ బకాయిలు 1300 రద్దు చేశామని కరపత్రాలు పంచుతున్నారు. కాని తూర్పు గోదావరి జిల్లాలో 30 వేల కనెక్షన్సుకి 5 వేల కనెక్షన్సుని కట్ చేయడం జరిగింది. ఇది ఎంతవరకూ సమంజసం? నోబిల్లింగ్ సర్వీసులను రెగ్యులర్ సర్వీసులుగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. అలాగే రైతులకు మార్చి 31 వరకూ రుణాల వసూలుకు టైము ఇచ్చారు. కాని ప్రతి సంవత్సరం అది జూన్ వరకూ ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా జూన్ వరకూ టైము ఇప్పించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డిఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఇంతకు ముందు స్పీకరు గారు ఏం చెప్పారంటే, సభ్యులు మాట్లాడినవి అన్నింటినీ సంబంధిత మంత్రులకు పంపించడం జరుగుతుందని అన్నారు. అందుచేత గౌరవ సభ్యులు అడిగిన దానికి వెంటనే లేచి జవాబు చెప్పడం జరగలేదు.

SMT. CHRISTINE LAZARUS: Sir, I am very grateful to you for giving me this opportunity to serve this great House. The Anglo-Indian community in the country has served in nation building. That community now need education, employment, housing and various other facilities. Sir, there are lot of problems of disabled lot in the State. The entire House need to give special attention to the services to be given to the disabled. We also have the problems of women . There is need for family courts and family counselling centres.

I hope the Hon'ble Chief Minister and the Hon'ble Ministers concerned would consider providing the said services to them. Sir, domestic violence is the greatest problem right now in our State. Family counselling centres at district headquarters level are very very important. Now through you I request the Hon'ble Chief Minister and the Hon'ble Ministers concerned to please look into these problems and see that each of them get better share of the Budget.

Thank you.

మ . 1 . 20

శ్రీ సురేష్ షెట్కార్ : అధ్యక్షా, శాసనసభ్యునిగా నారాయణఖేడ్ నియోజకవర్గం వెనుకబాటు తనం, అభివృద్ధి ప్రతిపాదనలు మీద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను . నా నియోజకవర్గం

ఆంధ్రప్రదేశ్‌లోనే వెనుకబడిన మెదక్ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం . ఇది కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉంది . తెలుగు, కన్నడ, మరాఠీ, ఉర్దూ మాట్లాడే ప్రజలు ఇక్కడి నివసిస్తున్నారు . ఇక్కడ ఆర్థికంగా, సామాజికంగా, విద్యారంగంలో చాలా వెనుకబడిన ప్రాంతం . మంజీరానది కర్ణాటక రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రంలో నా నియోజకవర్గం నుండే ప్రవేశిస్తుంది . అందువలన మంజీరా నదిపై ప్రథమ హక్కు మేమే కలిగివున్నాము . అయితే నా నియోజకవర్గంలో 70 శాతం గ్రామాలు త్రాగునీటికి, సాగునీటికి నోచుకోని పరిస్థితి ఉంది . సింగూరు ప్రాజెక్టు నిర్మాణం వలన నా నియోజకవర్గంలోని సారవంతమైన భూములు కల గ్రామాలు ముంపుకు గురై నష్టపోయిన రైతులకు సుమారు రు 70 కోట్ల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంది . వారికి నష్ట పరిహారం త్వరగా ఇప్పించాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను . ఈ సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కూడా నా నియోజకవర్గంలో ఉంది . తద్వారా లిఫ్ట్ జరిగేషన్ ద్వారా సాగు చేసుకోడానికి అవకాశం ఉన్నందున కనీసం 10 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మంజూరుచేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను . ఇది కాక మొత్తం 185గ్రామాలకు, 40 గిరిజన తండాలకు రక్షిత మంచినీటి పథకం ప్రతిపాదన మంజూరు కోసం ప్రభుత్వానికి పంపడం జరిగింది . దానిని వెంటనే మంజూరు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను .

( అంతరాయం )

ఛైర్మన్ : ప్లీజ్, అందరికీ అవకాశం ఇస్తాను . దయచేసి కూర్చోండి .

శ్రీ సురేష షెట్కార్ : అధ్యక్షా, ఆనాడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా వున్న కీర్తిశేషులు బాగారెడ్డిగారు గానీ, మాజీ శాసనసభ్యులు శివరాజ్ షెట్కార్‌గారు గానీ, కిష్టారెడ్డిగారు గానీ 20 సంవత్సరాల క్రితం మా నియోజకవర్గంలో నెదర్లాండ్స్ అసిస్టెంట్ ప్రోగ్రాం క్రింద 90 గ్రామాలకు నీటి సౌకర్యం అందించడం జరిగింది . కానీ గత 9 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో పైపులు మరమ్మతు చేయకపోవడం వలన ఆ సిస్టం పాడైపోయింది . కొత్త పైపులు వేయడానికి రు 4 . 5 కోట్లకు ప్రతిపాదన పంపాము . ఈ ప్రతిపాదన ఆమోదించాలని మీద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను .

( అంతరాయం )

ఛైర్మన్ : నేను అందరినీ పిలుస్తాను . అందరికీ అవకాశం ఇస్తాను . దయచేసి కూర్చోండి .

శ్రీ సురేష్ షెట్కార్ : మా నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో నల్లవాగుపై ఆనకట్ట ఉంది . అది గత 25 సంవత్సరాల క్రితం ఏడున్నర వేల ఎకరాల కోసం కట్టబడింది . ప్రస్తుతం ఆయకట్టు కెనాల్స్ బాగాలేకపోవడం వలన టైల్ ఎండ్ ప్రాంతాలైన ఇంద్రానగర్ మొదలైన ప్రాంతాలకు నీరు అందడంలేదు . రైతు బాంధవుడైన మన గౌరవ ముఖ్యమంత్రిగారు నల్లవాగు మోడరనైజేషన్ కోసం రు 7 . 5 కోట్లు తో ఈ ప్రతిపాదనను అంగీకరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది . అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మీద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . దీనివలన రెండువేల ఎకరాల భూమి అదనంగా సాగులోకి వస్తుంది . చివరగా నా నియోజకవర్గం విద్యారంగంలో చాలా వెనుకబడి ఉంది . మెదక్ జిల్లాలో అక్షరాస్యత శాతం 54 ఉంటే, నా నియోజకవర్గంలో 40 శాతం ఉంది . కాబట్టి ఉపాధ్యాయుల బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని కోరుతున్నాను, లేకపోతే పాఠశాలలు మూతపడే

పరిస్థితి ఉంది . కాబట్టి నా నియోజకవర్గంలోని ఉపాధ్యాయుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాను .

( అంతరాయం )

ఛైర్మన్ : సభలో చాలామంది సభ్యులు యాంగ్జయిటీగా వున్నారు . దయచేసి రెండు నిముషాలలో ముగించండి . అందరికీ అవకాశం రావాలి కదా ?

శ్రీ ఎస్ . ఉదయభాను : చివరిరోజు కావడంతో మాట్లాడే సభ్యులు చాలామంది ఉన్నారు . దయచేసి లిస్ట్‌లో ఉన్న వారి పేర్ల ప్రకారంగా పిలిస్తే వారికి ఇబ్బంది ఉండదు .

ఛైర్మన్ : రెండు నిముషాలలో ప్రతి ఒక్కరూ ముగిస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదు .

శ్రీమతి ఎ ఉమా మాధవ రెడ్డి: అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి సంబంధించింది . ఇంతకుముందు నోముల నర్సింహయ్యగారు , మూసీనది ఎగువ నుండి అక్రమంగా త్రవ్వుకుంటున్నారని చెప్పడం జరిగింది . అది నిజం కాదు . ఎందుకంటే భువనగిరి నియోజకవర్గానికి ఏ ప్రాంతం నుండి సాగునీటి వసతి లేదు . ఉన్నది ఒక్క మూసీనది కాబట్టి దానికి హైడ్రాలిక్ క్లియరెన్స్ తేవడం జరిగింది . ఏ విధంగా వచ్చిందో నోముల నర్సింహయ్యగారికి కూడా తెలుసు . కానీ క్రింది భాగంలో వారికి ఇబ్బంది అవుతుందని అంటున్నారు గానీ, అక్కడకు పోవలసిన నీటిని వాడడం లేదు . దీనికి హైదరాబాద్‌లో ఉన్న 20 చెరువులు డిఫంక్ట్ కావడం వలన వాటర్ ఎవైలబిలటి లేదు కాబట్టి ఆ నీటిని మాత్రమే భువనగిరి నియోజకవర్గానికి తీసుకుని పోవడానికి అక్కడ ఉన్న పిలాపల్లి కాలువ త్రవ్వబడింది . అన్నీ పూర్తయి హైడ్రాలిక్ క్లియరెన్స్ ఉంది కాబట్టి ప్రభుత్వం రు 46 కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేస్తున్నారు అంటున్నారు . ఇది రు . 20 కోట్లతో పూర్తయే ప్రాజెక్టు కాబట్టి మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు వారి అభ్యంతరాన్ని పట్టించుకోవలసిన అవసరం లేదు . ఎస్ ఆర్ ఎస్‌పి సెకండ్ ఫేజ్ కూడా మూసీనదిలోకి పోతుంది కాబట్టి ఆయనకు ఏ మాత్రం ఇబ్బంది కలుగదు . అన్ని క్లియరెన్స్‌లు పూర్తి అయ్యాయి కాబట్టి వెంటనే శాంక్షన్ ఇచ్చి భువనగిరి నియోజకవర్గ ప్రజల సాగునీటి సమస్యలు తీర్చాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎ . చంద్రశేఖర్ : గౌరవసభ్యులు చెప్పినట్లుగా దీనికి అన్ని క్లియరెన్స్‌లు ఉన్నాయి . దీనికి రు . 5 . 5 కోట్లతో స్కీమ్ శాంక్షన్ చేశాము . అతి త్వరలో దీనిని చేపడుతాము .
మ.1.30

శ్రీ ఆర్.సూర్య ప్రకాశరావు : అధ్యక్షా, ఇది కమర్షియల్ టాక్సెస్ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. 1957లో ఏర్పడిన కమర్షియల్ టాక్సెస్ చట్టాన్ని 1967లో మార్పు చేసారు. తరువాత రాజా చెల్లయ్య కమిటీ సిఫార్సుల మేరకు 'వ్యాట్' ను ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ముఖ్యమైన ఆదాయ వనరులలో అధిక భాగం కమర్షియల్ టాక్సెస్ ద్వారా సమకూరుతుంది. 'వ్యాట్' ను ప్రవేశపెడితే దానిని వర్తకులంతా స్వాగతిస్తున్నారు. కాని సంబంధిత అధికారులకు ఈ చట్టం మీద సరియైన అవగాహన లేకపోవడం వల్ల వర్తకులను తప్పుదోవ పట్టించే పరిస్థితులు వున్నాయి.

అందుచేత వర్తకులకు, అధికారులకూ సమన్వయం కలిగించే విధంగా, వర్తకులలో 'వ్యాట్' పట్ల వున్న అపోహలను తొలగించే విధంగా ఒక కమిటీని వేసినట్లయితే, ఆ కమిటీ ద్వారా వర్తకులలో వున్న అపోహలు తొలగిపోయి, 'వ్యాట్' అమలై ప్రభుత్వానికి ప్రధానమైన ఆదాయ మార్గమైన కమర్షియల్ టాక్సెస్ ద్వారా నిధులు సమకూరే అవకాశం వుంటుందని, శాసన సభ చరిత్రలోనే ఒక గొప్ప చట్టంగా మిగిలిపోతుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తోట నరసింహం : అధ్యక్షా, నేను ప్రస్థావించబోయే అంశం పుష్కర ఎత్తిపోతల పనుల నష్ట పరిహారానికి సంబంధించిన విషయం. మా జగ్గంపేట నియోజక వర్గంలో పుష్కర ఎత్తిపోతల పనులు జరుగుతున్నాయి. తద్వారా పామ్ ఆయిల్ తోటలు, పండ్లతోటలు మొదలైన పంటలు వేసుకున్న రైతాంగం కొన్ని వేల ఎకరాల భూమిని నష్టపోతున్నారు. అక్కడ భూమి విలువ ఎకరం సుమారు రు.5 నుంచి రు.7 లక్షల వరకూ వుంది. అక్కడ వున్న మార్కెట్ విలువను, రిజిస్ట్రేషన్ విలువను పరిగణనలోకి తీసుకుని, భూములను కోల్పోయిన రైతాంగానికి అధిక మొత్తంలో నష్టపరిహారాన్ని ఇప్పించాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

1992లో నష్ట పరిహారానికి సంబంధించి ఒక జి.ఒ.ను ఇస్యూ చేసారు. దానిని రివైజ్ చేసి, అధిక మొత్తంలో రైతులకు నష్ట పరిహారాన్ని ఇప్పించాలని కోరుతున్నాను. పుష్కర ఎత్తిపోతల పనుల వల్ల రైతులు చాలా మంది బోర్లను కూడా కోల్పోతున్నారు. వారికి కూడా నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నాను. కొన్ని రోజుల క్రితం మా జిల్లా కలెక్టర్ గారిని బోర్లను కోల్పోయిన రైతుకు నష్ట పరిహారం ఇప్పించాల్సిందిగా కోరగా అటువంటి వారికి నష్ట పరిహారం ఇవ్వడం కుదరదని చెప్పారు. గతంలో నేషనల్ హైవేస్ పనుల విషయంలో కాని, పుష్కర పైప్‌లైన్స్ పనుల విషయంలో కాని, నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ప్రస్తుతం బోర్లను కోల్పోయిన రైతులకు, పుష్కర ఎత్తిపోతల పనులలో భూములను కోల్పోయిన రైతులకు అధిక మొత్తంలో నష్ట పరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.రవీందర్ రెడ్డి : అధ్యక్షా, ఈ సమస్య నిజామాబాదు జిల్లాలోని మా ఎల్లారెడ్డి నియోజక వర్గానికి సంబంధించింది. మా నియోజక వర్గంలో 4 మండలాలలో చాలా తీవ్రమైన నీటి సమస్య వుంది. గాంధారి, లింగంపేట, తాడ్వాయి, ఘోషనూరు మండలాలలో చాలా దుర్భిక్ష పరిస్థితులు వున్నాయి. గాంధారి నియోజక వర్గంలో 40 తాండాలున్నాయి. అక్కడి ప్రజలు 2, 3 కిలో మీటర్ల దూరం నడచి వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి వుంది. మా నియోజక వర్గం నుంచి, కామారెడ్డి నియోజక వర్గం నుంచి రు.110 కోట్ల మేరకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి.

అయితే ఆ స్కీమ్ మంజూరై వచ్చే లోపు నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా మంచినీటి ఏర్పాటుకు సరియైన నిధులను ఇచ్చి, మా నియోజక వర్గంలో మంచి నీటి సమస్యను తీర్చాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా ప్రాంతం ఎట్లా వుందంటే, ఒక్క చుక్క నీరు బయట నియోజక వర్గాల నుండి రాదు. మా నియోజక వర్గం 620 అడుగుల ఎత్తులో వుంది కాబట్టి అంత పైకి నీరు అందడం కూడ కష్టం. మైనర్ ఇరిగేషన్ మంత్రి గారిని నేను కోరేది, రు.18 కోట్లతో చిన్న చిన్న పర్కొలేషన్ ట్యాంకులకు ప్రతిపాదనలను చేసి చెరువులకు

రిపేర్లను చేయడానికి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. మా నియోజక వర్గం వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఈ ప్రతిపాదనలను పరిశీలించి, మంజూరు చేసి మా నియోజక వర్గానికి సాగునీరు, త్రాగునీరు అందించేందుకు తోడ్పడాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

డా. ఎ.చంద్రశేఖర్ : గౌరవ సభ్యులు ఇప్పుడు ప్రస్థావించిన ప్రపోజల్స్ అన్ని శాంక్షన్ చేస్తాము, ఆ విషయం గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా ప్రామిస్ చేస్తున్నాను.

శ్రీ పి.సర్రాజు : అధ్యక్షా, మా పశ్చిమ గోదావరి జిల్లాలోనూ, తూర్పు గోదావరి జిల్లాలోనూ వున్న రైతాంగం తమ రెండవ పంటకు నీటి ఇబ్బంది వస్తుందేమోనని ఆందోళనగా వున్నారు. పోలవరం డ్యామ్ నిర్మాణం చేసే ముందు తప్పనిసరిగా రెండో పంటకు నీరు ఇస్తామని జి.ఒ.లో పొందు పరిస్తేనే ఆ ఆందోళన తగ్గుతుంది. ఎందుకంటే ఆల్మట్టి డ్యామ్ కట్టిన తరువాత కృష్ణా జిల్లాలో ఏ రకమైన ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయో అట్లాగే మా ప్రాంతం కూడా పోలవరం డ్యామ్ నిర్మాణం తరువాత ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతాంగమంతా ఆందోళన చెందుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఇప్పుడు నేను చెప్పినట్లుగా రెండో పంటకు నీరు ఇస్తామని జి.ఒ.లో పొందు పరిచి హామీ ఇస్తేనే వారి ఆందోళన తగ్గుతుంది.

అట్లాగే మా ఉండి నియోజక వర్గంలో పాడి పరిశ్రమకు సంబంధించిన ఒక యూనిట్ గత 5, 6 సంవత్సరాల నుంచీ సిక్ అయిపోయింది. కాబట్టి దానిని మళ్లీ రివైవ్ చేసి మా రైతాంగానికి న్యాయం చేయాలని తమరి ద్వారా పాడిపరిశ్రమాభివృద్ధి మంత్రి గారిని కోరుతున్నాను. అట్లాగే మా ఉండి నియోజక వర్గంలో 220 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణం సగం పూర్తయి పెండింగ్‌లో పడింది. దానికి సంబంధించి ముందు అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్‌కు సంబంధించిన టెండర్లను క్యాన్సిల్ చేసారు. కాబట్టి ఆ టెండర్లను పిలిచి పనులను పూర్తి చేయించినట్లయితే 5, 6 నియోజక వర్గాలకు లో ఓల్టేజ్ లేకుండా ఉపయోగపడుతుందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీమతి ఎ.శ్రీదేవి : అధ్యక్షా, ముందుగా నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆదిలాబాదు జిల్లాలోని అసిఫాబాదు నియోజక వర్గంలోని బెల్లంపల్లి పట్టణాన్ని సింగరేణి కాలరీస్ అధికారులు ఓపెన్‌కాస్ట్ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే జరిగితే 150 సంవత్సరాల పురాతన పట్టణం పూర్తిగా తొలగించబడే ప్రమాదం వుంది. పట్టణ ప్రాంత ప్రజలందరూ వలసలు పోయే అవకాశం వుంది. కాబట్టి ఓపెన్‌కాస్ట్ ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వానికి వచ్చాయా, వచ్చినట్లయితే వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

సింగరేణి అధికారులు అటువంటి ఆలోచనలను మానుకుని, పట్టణాన్ని స్మశానంగా మార్చకుండా బొగ్గు నిల్వలు ఎక్కువగా కలిగిన ఇతర ప్రాంతాలలో గనులను ప్రారంభించినట్లయితే ఆ యా ప్రాంతాలలో వున్న స్థానిక ఉద్యోగులకు ఉపాధి కలుగుతుంది కనుక ఆ విధమైన చర్యలను చేపట్టవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.1.40

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పే కమీషన్ ఉంటుంది. పే రివిజన్ జరుగుతూ ఉంటుంది.డి.ఏ. ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి., డిఏ., అమలు జరుగుతుంది. గతంలో నష్టాల సామర్ధ్యాన్ని పూడ్చుకొన్న ఆ సంస్థ ఉద్యోగులకు ఏడవ వేజ్ బోర్డ్ ఏర్పాటు చేసి పే రివిజన్ చేయవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వానికి దీనికి సంబంధించి సిఫారసు చేస్తూ తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాలలో మున్సిపాలిటి పరిధిలో తీవ్రమైన నీటి సమస్య ఉంది. వేసవి కాలం తీవ్రత కాకుండా, బెల్లంపల్లి, బెబ్బన, ఆసిఫాబాద్, వాంకిడి, భీమని, తిర్యాణి మండలాల్లో త్రాగునీటికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. బెల్లంపల్లి రూరల్ అండ్ మున్సిపల్ పరిధిలోకి ఇప్పటికీ మంచి నీటి కొరత ఏర్పడింది. దీనికి సంబంధించి ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు ప్రతిపాదనను తయారుచేసి పంపడంలో చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 10 నెలలు అయినా కూడా మంచినీటి సమస్యను తీర్చడానికి మా నియోజకవర్గంలో ఒక్క బోర్ వెల్ కూడా మంజూరు కాకపోవడం చాలా విచారకరం. వెంటనే స్పందించకపోతే ప్రజలు మంచినీటికి చాలా ఇబ్బంది పడవలసిన అవసరం ఉంది. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రస్తుతం ఉన్న మంచినీటి సామర్థ్యం పెరగాలని లేదా, అదనపు ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఇరిగేషన్‌కి సంబంధించి సాగునీటి విషయానికివస్తే, ఆసిఫాబాద్‌లో వట్టివాగుకి రు.21 కోట్లు, తిర్యాణి మండలంలో చెలమలవాగు లైనింగ్‌కి రు.5 కోట్లు మంజూరు చేసి నియోజకవర్గ మేజర్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచి మా ప్రాంత రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొందరు కొన్ని సందర్భాల్లో అడిషనల్ ప్రొటోకాల్ పాటించడం లేదు. తప్పకుండా ప్రభుత్వం ఈ విషయమై పరిశీలించాలని కోరుతున్నాను. తాండూర్ మండలంలో కాండ్లమడుగు వంతెన పిల్లర్స్ పూర్తి అయి సంవత్సరాలు గడిచినా, స్లాబ్ వేయడంలో అధికారులు సఫలం కాలేకపోతున్నారు. ఇది పూర్తయితే, దీని వల్ల మూడు మండలాల్లో రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ఆర్ అండ్ బికి సంబంధించి భీమిని మండలంలో లింగాలవాగుపై వంతెన నిర్మాణం పూర్తయితే, జన్కాపూర్ గ్రామం వద్ద రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. తిర్యాణి గ్రామాల గిరిజన ప్రజలంతా మెయిన్ రోడ్డుకు రావాలంటే 15 కి.మీ. గతుకుల రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే, రెండు గంటల సమయం వృథా అవుతుంది. వెంటనే, మాదారం, తిర్యాణి వరకు రోడ్డు రిపేరు చేసి కొత్తగా మెటల్ రోడ్డు నిర్మించి గ్రామాల్లో, మండలాల్లో రవాణా సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయంలో మంత్రిగారికి లేఖ కూడా ఇవ్వడం జరిగింది. వీటన్నింటి మీద త్వరలో చర్య తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటనర్సయ్య: ఈనాడు రాష్ట్రంలో వ్యవసాయదారుల గురించి చాలా మాట్లాడుకున్నాము. ఈనాడు ఉన్న పరిస్థితుల్లో మిర్చికి సంబంధించిన విషయం. ఖమ్మం, వరంగల్, గుంటూరు మార్కెట్‌లో ఏ రేటు పెట్టారు? ఏ విధంగా రైతాంగాన్ని ఆదుకునే అవకాశం ఉందనేది పరిశీలించాలి. వారంతా లక్షలు పెడుతున్నారు. కానీ పంట మార్కెట్‌లో పెట్టడానికి అవకాశం లేదు. కనీసం రు.3,000లకు అయినా ధర పెట్టకపోతే సాధ్యంకాదనే విషయం గతం నుండి మాట్లాడుతూనే ఉన్నాము. ప్రైవేట్‌వారు ధరలు పడగొట్టి నాశనం చేసే పరిస్థితి ఉంది. వెంటనే ప్రభుత్వం తగిన ధర ఇచ్చి మార్కెట్ దరకు కొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సుబ్బారావుః నా నియోజకవర్గంలో గతంలో ఏలేశ్వరాన్ని ఏలేరు రిజర్వాయరు అనేవారు. నాటి ముఖ్యమంత్రిగారు డా. యం. చెన్నారెడ్డిగారు శంఖుస్థాపన చేయడం, తరువాత జనార్ధనరెడ్డిగారి చేతుల మీద ప్రారంభం చేయడం జరిగింది. ఈ రిజర్వాయరువల్ల విశాఖ స్టీల్ ప్లాంట్‌కి మా ప్రాంతంలోని 90 ఎకరాలకు సరిపోయే నీరు, విశాఖ సిటీకి మంచినీటి సప్లయి జరుగుతుంది. గాజువాక పవర్ ప్లాంట్‌కి మా రిజర్వాయరు నుండి నీరు సప్లయి జరుగుతుంది. గతంలో మా ప్రాంతంలో 11 గ్రామాల్లో రిజర్వాయరు పేరుతో సదరు గ్రామాలను ఖాళీ చేయించడం జరిగింది. వీరందరికి ఇంతవరకూ అనుకున్న విధంగా నష్టపరిహారంకానీ, కనీసం ఇళ్ల స్థలాలుకానీ ఇవ్వలేదు. ఆరు గ్రామాల్లో రు.6,500 ఎకరం దాకా నష్టపోయిన పరిస్థితి జరిగింది. చాలా మంది రైతులు కోర్ట్‌ని ఆశ్రయించారు. ఏది ఏమయినా, ఇంతవరకూ వారికి ఎవరికి కనీస న్యాయం జరగలేదు.

కాబట్టి రెవెన్యూ, ఇరిగేషన్ మంత్రులకు తమ ద్వారా మనవిచేసేదేమంటే, రు.6,500 లకు సంబంధించిన రైతులే కాకుండా, రు.2,700 ఎకరం వరకూ ఉన్న రైతుల ఆర్థిక పరిస్థితి బాగా లేదు కాబట్టి వారు కోర్ట్‌కి వెళ్ల లేదు. వారిని కూడా దృష్టిలో పెట్టుకొని సంబంధించిన రైతులందరికి న్యాయపరమైన రేటు ఇప్పించి అందరికి న్యాయం చేయాలని కోరుతున్నాను. గతంలో కోర్ట్‌కి చాలా మంది వెళ్లారు. కోర్ట్‌లో కూడా మనకున్న సంబంధిత అధికారులకు కూడా చెప్పడం జరిగింది. కోర్ట్ డిక్రీ అయిన సందర్భంలో ఆర్‌డివో ఆఫీస్, ఇ.ఇ. ఆఫీస్‌లను జప్తు చేయడం 10 మంది డిక్రీ పొందితే ఒక్కరికి రు.50,000, లక్ష బాకీ ఉంటే, రు.56,000 వారికి చెల్లించి మిగతా డిక్రీ రద్దయిన పరిస్థితి ఉంది. వారందరూ భవిష్యత్తులో ఒక ఆలోచన చేసి తప్పకుండా ఒక సబ్ కమిటి వేసి రాష్ట్రప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో రైతు బాంధవ ప్రభుత్వంగా కొనసాగుతుంది కాబట్టి న్యాయం చేయాలని కోరుతున్నాను. 16 సంవత్సరాల నుండి ఇంచుమించు ఈ సమస్య ఉంది. సబ్ కమిటిని వేసి ఈసమస్యను పరిష్కరించి ఇళ్ల స్థలాలు ఇచ్చి రైతులందరికి నష్టపరిహారం చెల్లించాలని తమద్వారా కోరుతున్నాను.

మ.1.50

శ్రీమతి కోట్ల సుజాతమ్మ :- అధ్యక్ష, మా నియోజకవర్గం పూర్తిగా మెట్ట ప్రాంతము. వర్షంపైనే ఆధారపడి రైతు పంటలు పండిస్తారు. ఈ ఏడాది ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన, చెరువులు ఎండి పోగా, వంకలు వాగుల్లో నీటి చుక్కలనేవి కనుమరుగై పోయాయి. ఫలితంగా భూగర్భ జలాలు పుర్తిగా ఇంకిపోయి, నియోజకవర్గ కేంద్రమైన, డోన్ పట్టణంతోపాటు క్రిష్ణగిరి, ప్యాపిలి, డోన్, దేవనకొండ మండలాల పరిధిలోని అనేక గ్రామాల ప్రజలు, దాహార్తితో అలమటించి పోతున్నారు. దీనిపై ప్రభుత్వము స్పందించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం, పెండింగులో వున్న నంద్యాల వాటర్ ప్రాజెక్టు పనులను వేగవంతము చేయడం, గాజులదిన్నె ప్రాజెక్టు నుండి డోన్ ప్రాంతానికితరలించే సి.పి.డబ్ల్యు. స్కీము పనులను ప్రారంబించి, శాశ్వత పరిష్కారం చూపెట్టడం మన ముందున్న కర్తవ్యం. అంతకంటే ముందుగా, తాత్కాలికంగానైనా, ప్రజలను దాహార్తి నుండి గట్టెక్కేందుకు, చెడిపోయిన బోర్లను, రక్షిత మంచినీటి పథకాలను ఇవ్వడం, మరమత్తులు చేయడంతోబాటు భూగర్భ జలాలు ఉన్న చోటును గుర్తించి, అక్కడ కొత్తగా బోర్లను వేసి పైపు లైన్లద్వారా ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పించాల్సి ఉంది. ఈ దిశలో ప్రభుత్వం మా నియోజకవర్గానికి నీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

మా ప్రాంతంలో ప్రస్తుతం చేస్తున్నటువంటి కరువు పనుల్లో భూమి నాణ్యతను బట్టి చాలా ఇబ్బందులు వస్తున్నాయి. భూమి గట్టిగా ఉండడంవల్ల పనులు చేయడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. తాము

చేసిన పనికి ధర తక్కువగా వుందని చెప్పి, కరువు పనులలో కూలీ గిట్టుబాటు కావడంలేదన్న ఉద్ధేశ్యంతో, ఈ పనులు చేసేందుకు కూలీలు ఆసక్తి కనపరచుట లేదని అధికారులు చెపుతున్నారు. దీని వల్ల కరువు పనుల్లో వేగవం తం లోపించింది. కావున ప్రస్తుతం ఇచ్చే కూలీ కంటే అదనంగా మరో పది రూపాయల కూలీని పెంచినట్లైతే, కష్టమైన పని అయినప్పటికీ, ఎక్కువ మంది కూలీలు కరువు పనులను చేపట్టేందుకు అవకాశం ఉంది. కావున దీనిపై ప్రభుత్వం పునరాలోచించి కొత్త మార్గదర్శకాలతో కరువు పనులను చేపట్టేందుకు జి.ఓ. జారీ చేయాలని కోరుతున్నాను.

డా. కె. నగేష్ :- అధ్యక్షా, బునాదిగాని కాలువ ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంతకు ముందు నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఈ కాలువను అడ్డు కొంటామని, ధర్నాలు చేస్తామని చెప్పారు. ఇది మాకు వచ్చిన ఏకైక ప్రాజెక్టు. దీని ద్వారా మా ఆలేరు, భువనగిరి, రామన్నపేట లోని కొన్ని గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా నా నియోజకవర్గంలో 75శాతం ఈ కాలువ వస్తుంది. దీన్ని మంజూరు చేసినందుకు మంత్రి ఎ.చంద్రశేఖర్ గార్కి, వై.ఎస్. రాజశేఖరరెడ్డి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒకవేళ ఎవరైనా దీన్ని అడ్డు కోడానికి ప్రయత్నం చేస్తే అంత కంటే ఎక్కువగా ధర్నాలు, ర్యాలీలు చేయడానికి కూడా మేము వెనుకాడము. ఎటువంటి రకమైన పద్ధతికైనా మేము కూడా సిద్ధంగా ఉంటామని తెలియజేస్తున్నాను. ఎస్.ఎల్.బి.సి. సొరంగ మార్గం ద్వారా వచ్చే నీరు, దీంట్లో నల్గొండ జిల్లాకి రావాల్సిన నీరు తక్కువ పరిణామంలో వచ్చే పరిస్థితి ఉంది. SRBC లో 45 ఫ్లడ్‌ఫ్లోగా గుర్తించి, Left bank canal కి 90 ఫ్లడ్‌ఫ్లోగా గుర్తించారు. అక్కడ ఒక లక్ష82వేల ఎకరాలకు ఆయకట్టు ఇవ్వాలి. SLBC లో మూడు లక్షల ఎకరాలకు ఆయకట్టు ఇవ్వాలి. ఈ రకమైన పరిస్థితుల్లో, రైట్ బ్యాంక్ కెనాల్‌కి 5వేల క్యూసెక్కుల నీరు ఇస్తున్నారు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కి నాలుకు వేల క్యూసెక్కుల నీరు ఇస్తున్నారు. మూడు లక్షల ఎకరాలకు నాలుగువేల క్యూసెక్కుల నీరు ఏ విధంగా సరిపోతుంది. దీనిని నాలుగువేల నుండి 8వేల క్యూసెక్కులకు పెంచాలి. లోయర్ డిండి నుండి అప్పర్ డిండికి లిఫ్ట్ చేసి అక్కడ నుండి ఆలేరు, మునుగోడు, రామన్న పేట నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి గారు జలయజ్ఞం లో భాగంగా కృషి చేయాలని కోరుతున్నాను.

హైదరాబాదు నుండి ఆలేరు వరకు ఉన్న 70 కి.మీ.ల జాతీయ రహదారిపై 'ఇండస్ట్రియల్ కారిడార్' ని డిక్లేర్ చేయాలి. అలా డిక్లేర్ చేయడానికి మంత్రి గారు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ మార్గ మధ్యంలో 9, 10 రైల్వే స్టేషన్స్ ఉన్నాయి. హై వే ఉంది. నీరు ఉంది. అన్ని రకాలైన వసతులు కల్పించడానికి అవకాశం ఉంది. ఈ ప్రాంత యువత నక్సలిజం వైపు పరిగెత్తే పరిస్థితి ఉంది, కాబట్టి, ఈ ఏరియాల్లో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ పార్కులను ఎర్పా టుచేసి, ఇండస్ట్రియల్‌గా డెవలప్ చేయాలని కోరుతున్నాను. బీడీ కార్మికులు, హ్యాండ్‌లూమ్ మరియు టెక్స్‌టైల్స్ వంటివి ఇక్కడ ఉన్నాయి. వీరిని సక్రమమైన పద్ధతిలో పెట్టడానికి ఈ జాతీయ రహదారిని ఇండస్ట్రియల్ కారిడార్‌గా చేయాలని కోరుతున్నాను.

డా. ఎ.చంద్రశేఖర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ నగేష్ గారు బునాదిగాని కాలువ గురించి ప్రస్తావించారు. అది అనేక గ్రామాలకు ఉపయోగపడె స్కీమ్‌గా ఉంది. దీనికి రూ. 6 కోట్లు ఆల్‌రెడీ సాంక్షన్ ఇచ్చాము. అతి త్వరలో చేపడతాము.

శ్రీ కె.లక్ష్మణమూర్తి :- అధ్యక్షా, నా నాగూరు నియోజకవర్గంలోని గుమ్మలక్ష్మాపురం మండలంలో ఒక జూనియర్ కాలేజీ, కురుపాం మండలంలో ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, జి.ఎమ్. వలస మండలంలోని చినమెరింగిలో ఒక జూనియర్ కాలేజీ, మొత్తం మూడు గిరిజన జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఈ జూనియర్ కాలేజీల నుండి, దాదాపుగా 8 వందల నుండి వెయ్యి మంది సెకండియర్ ఇంటర్మీడియట్ చదివి పాసై డిగ్రీకి వెళ్లే అవకాశం ఉంది. కానీ మా దగ్గర డిగ్రీ కాలేజీ లేకపోవడం వల్ల 50 కి.మీ దూరంలో ఉన్న శ్రీకాకుళం వెళ్లి చదువుకొనే పరిస్థితి ఉంది. 80 శాతం మంది గిరిజన విద్యార్థులు పై చదువులు చదవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడి, మధ్యలోనే చదువు మానే పరిస్థితి ఉంది. కాబట్టి గుమ్మలక్ష్మాపురంలో డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తే, గిరిజన విద్యార్థులు చదువుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఉన్నత విద్యాశాఖ మంత్రి చొరవ చూపించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇంతకు ముందు గౌరవ సభ్యులు నగేష్ మాట్లాడుతూ, కమ్యునిస్ట్ పార్టీ వారు ఏదో అడ్డుకొంటున్నట్లు రికార్డ్స్‌లోకి వెళ్లారు. అది కరెక్టు కాదు. కమ్యూనిస్టులు పురోగమనం కోసం ఉన్నారే తప్ప, తిరోగమనం వైపు కాదు. ఇక్కడ వీరి పార్టీవారు 25 మంది ఉంటే 5 మంత్రి పదవులు, అక్కడ 5 గురు ఉంటే రెండు మంత్రి పదవులు తీసుకొన్నారు. మంత్రి పదవుల కోసం మీరు ఉన్నారు. పని కోసం మేము ఉన్నాము. బునాదిగాని కాలువకి ఇవ్వమని నేను మంత్రిగార్కి చెప్పాను. స్థిరీకరించిన ప్రాంతం 20,30 చెరువులు రామన్నపేట నియోజకవర్గం, నకిరేకల్ నాశనమౌతోందని అని చెప్పాము. వారు అర్థం లేకుండా మాట్లాడితే ఎట్లా? ఉమా మాధవరెడ్డి గారు మంత్రి గా ఉండి దాన్ని సాధించుకొన్నారు. నేను చెప్పదలచుకొంది ఒకటే. నేను ప్రాంతానికి వ్యతిరేకం కాదు. మేము విశాలాంధ్ర కోసం ఉన్నాము. కుచ్చిత బుద్ధి ఉన్నవారం కాదు. స్థిరీకరించి వంద సంవత్సరాలుగా అక్కడ ఉన్న వారికి నీరు తగ్గుతుందని, ఈ విషయం ఆలోచించమని చెప్పాను. నా స్వార్థం కోసం మాట్లాడ లేదు. ప్రాంతాల వారిగా తన్నుకు చస్తుంటే, ప్రభుత్వానికి సలహా ఇస్తే, ఆలోచించకుండా కమ్యూనిస్ట్ వారు అడ్డుకొంటున్నారని అంటున్నారు. అడ్డుకోవడం కాదు. కమ్యునిస్టులకు చరిత్ర ఉంది. తెలంగాణా విమోచన తెచ్చే సమయంలో నాలుగువేల మంది బలైపోయారు. తెలంగాణా విమోచన తెచ్చింది కమ్యూనిస్టులు. అది మర్చేపోయి సోదరుడు నగేష్ వినిపించుకోకుండా మాట్లాడుతున్నారు. నేను బునాదిగాని కాలువకి ఇవ్వాలనే చెపుతున్నాను. ఉమా మాధవరెడ్డి గారు మంత్రిగా ఉండి చేసుకొన్నారు. చేసుకోమంటున్నాము. కాకపోతే, ముందు స్థిరీకరించిన ఆ ప్రాంతానికిఅన్యాయం చేయవద్ధని చెపుతున్నాను. నేను నిపుణుల కమిటి వేయాలంటే అర్థం చేసుకొంటే, ఏది పడితే అది మాట్లాడడం కరెక్టు కాదు. ఏదో మాపై బురద చల్లితే, మరు ఆకాశంపై ఉమ్ము వేస్తే, ఏమి జరుగుతుందో అదే జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మ. 2.00

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి : అధ్యక్షా, నేను నోముల నర్సింహయ్య గారిని ఏమీ అనలేదు. క్లియరెన్సు ఉన్నవాటికి ఇవ్వాలని చెప్పాను తప్ప మరొకటి చెప్పలేదు. నేను ఎవరినీ కించపరచే విధంగా మాట్లాడలేదు. ఏమీ అనలేదు. క్లియరెన్సు వచ్చిన వాటికి ఇవ్వమని చెప్పాను. ఆ క్లియరెన్సు ఏ విధంగా వచ్చింది అన్నది మంత్రి గారికి వివరించాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, I request the members, this is not a debate. దయచేసి సభ్యులను కోరేది సభ్యులకు అవకాశం ఇచ్చింది, వారి వారి నియోజక వర్గాలకు సంబంధించిన

సమస్యలను గురించి చెప్పమని అవకాశం ఇవ్వడం జరిగింది. ఇది డిబేట్ చేసే సమయం కాదు. దయచేసి సభ్యులు కాంట్రవర్షియల్ సబ్జెక్టులు మాట్లాడవద్దు . ఇంత మంది కొత్త సభ్యులు ఉన్నారు దయచేసి వాళ్లకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

శ్రీ డి. శ్రీనివాస రావు : అధ్యక్షా, నేను కమ్యూనిస్టులను వ్యతిరేకించ లేదు. నేను బై బర్త్ కమ్యూనిస్టు ఎర్రజెండా పట్టుకుని పుట్టాను. నేను కమ్యూనిస్టులకు వ్యతిరేకం కాదు. నా జీవితం అంతా కమ్యూనిస్టు కంటే ఎక్కువగా అందులోనే ఉన్నాను. నాకు కమ్యూనిస్టుల అభిప్రాయాలతో ఎటువంటి అభ్యంతరం లేదు. నేను మాట్లాడేది ఒకటే మేము ఆకాశం మీద ఉమ్మేయడం , భూమి మీద ఉమ్మేయడం వంటివి, ఇంకేమీ అనలేదు. మాకు కావలసిన వాటికోసం మేము అడిగాము. అందుకోసం ధర్మాలు చేస్తాం అని వారన్నప్పుడు అంతకంటే ఎక్కువ ప్రతిఘటిస్తాం మేము అని చెప్పాను తప్ప నేను కమ్యూనిస్టుకు వ్యతిరేకమని అనలేదు. మేము తెలంగాణా అడిగాం . తెలంగాణా మా రైట్ . దానితో మా పార్టీ పుట్టింది. తెలంగాణా కోసమే మేము, మా పార్టీ ఉంది. మీరు తెలంగాణాను వ్యతిరేకించినా మీ పార్టీ ఉన్నది తెలంగాణాలోనే. మీరు తెలంగాణాను వ్యతరేకించ వచ్చు, పార్టీపరంగా. కానీ మేమూ మా పార్టీ మనోభావాలను దోచవద్దని మరొకసారి మనవి చేస్తున్నాను. మేము అడిగినది పునాదిరాళ్ల కాలువ కావాలని. మేము ముఖ్యమంత్రి ద్వారా, మా మంత్రి గారి ద్వారా తీసుకున్నాం తప్ప ఇంకోటి కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రమేష్: అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. మా మదనపల్లి నియోజక వర్గం గురించి చెబుతున్నాను. స్వాతంత్ర్య స్ఫూర్తి దాతలలో ఒకరైన అనీబిసెంట్ గారు మా నియోజక వర్గాన్ని చూసి ఆకర్షితులై అక్కడ ఒక పి.జి. కళాశాలను స్థాపించారు. అదే కళాశాలలో మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి గారు చదువుకొన్నారు. కేంద్ర మంత్రి పెండేకంటి వెంకట సుబ్బయ్య గారు కూడా అదే కళాశాలలో చదివేరు. ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగేరు. అటువంటి మా నియోజక వర్గానికి ఆంధ్రా ఊటీ అనే పేరు ఉంది. అటువంటి మా నియోజకవర్గంలో విపరీతమైన వర్షాభావ పరిస్థితులు ఉండటంతో త్రాగునీటికి ఎంతో ఇబ్బంది పడవలసి వస్తోంది. గత ముఖ్యమంత్రి గారు మా నియోజకవర్గం వచ్చినపుడు మా నియోజకవర్గం దుస్థితి చూసి, త్రాగునీటి కోసం వంద కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెప్పడం జరిగింది. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు మా మదనపల్లి నియోజకవర్గం దుస్థితి చూసి, ఒక సమ్మర్ ట్యాంకు ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

అలాగే మా మదనపల్లిలో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది. బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అలాగే మా నియోజకవర్గం ప్రపంచంలోనే టమాటా పంటకు ప్రసిద్ధి గాంచింది. అటువంటి నియోజకవర్గంలో టమాటా రైతులు గిట్టుబాటు ధరలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి మా నియోజకవర్గం సందర్శించి, టమాటా ప్రాసెసింగ్ యూనిట్సును ఏర్పాటు చేస్తామని చెప్పారు. వారు దానిని త్వరితంగా ఏర్పాటు చేస్తే, రైతులకు గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంటుందని, త్వరగా దానిని ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి బి. సత్యవతి : అధ్యక్షా, ఆముదాలవలస నియోజకవర్గం రెండు నదులు వంశధార, నాగావళి నదుల మధ్య ఉంది. పుష్కలంగా ప్రకృతి వనరులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం నాయకత్వంలో దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల ఏటి ఒడ్డున ఉన్న ప్రాంతాలలో పల్లెటూళ్లకి నీటి ముంపు ఇబ్బంది కలుగుతోంది. ఈ విషయం

భారీ నీటి పారుదల శాఖ మంత్రి గారికి రిప్రజెంటేషను ఇవ్వడం జరిగింది. రెండు నదుల ఏటి ఒడ్డున ఉన్న వారికి తగిన గ్రాంట్సు, ప్రొటెక్షను ఇవ్వడానికి నిధులు రిలీజు చేయాలని, వాళ్లను రక్షించవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ప్రభుత్వ స్థలాలు రెవెన్యూ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ ఆక్రమణలు చెరువుకు, చెరువు గట్లకు కూడా వ్యాపించాయి . మా అముదాలవలసకు సంబంధించి పెద్ద చెరువు అనే పెద్ద ఇరిగేషను ట్యాంకు ఉంది. అది రోజు రోజుకు ఆక్రమణలకు గురి అవుతున్నది. ఈ రోజు అది ఎంతో దయనీయమైన స్థితిలో ఉంది. గత ప్రభుత్వం ఈ ప్రభుత్వాలకు కూడా ఈ విషయాలను సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది. గత ప్రభుత్వ హయాములో అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న క్యాబినెట్ మంత్రి తమ్మినేని సీతారాం గారు ఈ చెరువును పర్యాటక కేంద్రంగా మార్పిస్తామని చెప్పి, పర్యాటక మంత్రి గారిని తీసుకువచ్చి శంకుస్థాపన చేశారు. కాని విచిత్రంగా ఆ శిలాఫలకం వేసిన స్థానంలో ఒక కమర్షియల్ కాంప్లెక్సు లేచి, ఆయన పేరు మీద ఒక కళ్యాణ మంటపం వెలిసింది. ఈ విధంగా రోజు రోజుకు పెద్ద వారు ఇలాంటి అక్రమాలు చేస్తూ వుంటే, మామూలు వారి పరిస్థితి ఏమవుతుంది? ఇకమీద అయినా సరే ఈ ఆక్రమణలను తొలగించి, దానిని మినీ రిజర్వాయరుగా తయారు చేసి, డెవలప్‌మెంటు చేయాలని సంబంధిత మంత్రి గారిని నేను కోరుతున్నాను. జనరల్ ఇష్యూలో ఇంతకు ముందు సిఎంజిఎస్‌పై ఫండ్సు 500 నుంచి 1000 జనాభా గలిగిన ప్రాంతానికి రోడ్డు గ్రాంట్సు ఇచ్చేవారు. కాని కొత్తగా ఫేజ్ 4లో 2500 మంది జనాభా ఉన్నవారికే ఇస్తున్నట్లు తెలిసింది. ఈ విధంగా ఉన్నట్లయితే, ఎన్నో మారు మూల గ్రామాలు డెవలప్‌మెంటుకు నోచుకోని పరిస్థితి ఉంటుంది. ఈ విషయాలు ప్రభుత్వం పరిశీలించి, మొదటి నుంచి లాగానే 500 నుంచి వెయ్యి మంది జనాభా ఉన్న ప్రాంతాలకు రోడ్డు గ్రాంట్సు ఫండ్సు ఇచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. రాజేశ్వరి దేవి : అధ్యక్షా, ఈ రోజుతో సమావేశాలు ముగుస్తున్నాయి. కనీసం ఆఖరి రోజునైనా కొత్త సభ్యులు అనేకమంది ఉన్నారు. అది గమనించి కనీసం అందరికీ ఐదు నిముషాల చొప్పున అవకాశం ఇవ్వండి. మేము నియోజకవర్గాలు పోయినపుడు అసెంబ్లీలో మీరు ఏమి మాట్లాడేరని ప్రజలు మమ్మల్ని నిందిస్తున్నారు. దానిని గమనించి మీరు కొత్త సభ్యులందరికీ అవకాశం ఇవ్వండి. రోజూ మాట్లాడే సభ్యులకే అవకాశం ఇస్తే, కొత్త సభ్యులకు సమయం ఎక్కడ వస్తుంది? కనీసం ఈ రోజు అయినా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2002-04 సంవత్సరం ముందు పి.జి. మరియు వృత్తి విద్యా కోర్సులలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఫీజు మొత్తం ప్రభుత్వమే భరించాలని ఉండటంతో చాలా మంది ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు పి.జి. కోర్సులో చేరేరు. కొన్ని నెలలు గడిచిన తర్వాత ప్రభుత్వం సగం ఫీజు మాత్రమే భరిస్తుందని, మిగిలిన సగం విద్యార్థులే భరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను అనుసరించి, ఫీజులు చెల్లించకపోతే చాలా మంది విద్యార్థులను పరీక్షలకు పంపించమని, కాలేజీ ప్రిన్సిపల్సు చెప్పారు. పరీక్షలు రాసిన అనంతరం ఫీజు చెల్లించిన తర్వాతనే సర్టిఫికెట్సు తీసుకుంటామని వారి చేత కాగితం రాయించుకున్న తర్వాతనే పరీక్షలకు అనుమతించారు. తర్వాత కొంతమంది పరీక్షలు రాశారు. బిఎడ్‌లో సీట్లు వచ్చినవాళ్లు కౌన్సిలింగ్‌కు వెళ్లేటప్పుడు టి.సి.లు ఇతర సర్టిఫికెట్సు అడుగుతున్నారు. అయితే పరీక్షలు రాసే ముందు ఆ విద్యార్డులచేత ఫీజు చెల్లిస్తేనే గానీ సర్టిఫికెట్సు ఇవ్వమని ప్రిన్సిపాల్ కాగితం రాయించుకోవడం చేత వారికి టిసి వంటి సర్టిఫికేట్సు వారు ప్రిన్సిపాల్‌కి డబ్బు చెల్లించి తీసుకోవలసి ఉండటంతో, ఆ విధంగా చేయలేని కారణంతో విద్యార్థులు తమకు వచ్చిన అవకాశాన్ని కోల్పోవలసి వస్తున్నది. కాబట్టి విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే

భరించి, ప్రిన్సిపల్స్ కి చెప్పి ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులందరికీ సర్టిఫికేట్సును ఇప్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. గౌరవ సభ్యురాలికి తెలియదేమో గానీ, మేము విద్యార్థులందరికీ ఫీజులను ఇస్తున్నాము. స్పెసిఫిక్‌గా ఏవైనా ఉంటే వారు మాకు చెప్పినట్లయితే అక్కడ కూడా వారికి సర్టిఫికేట్సు ఇప్పిస్తామని తెలియజేస్తున్నాను.
మ.2.10

శ్రీ కె.మోహన్‌రావు:అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం నియోజకవర్గంలో పాతపట్నం,హీరమండలం, మిడియాకుర్తి మండలాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేదు. పాతపట్నం నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం శాంక్షన్ చేయాలని మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య : అధక్షా, నేను ఇప్పటికి 5 సార్లు అసెంబ్లీకి ఎన్నికై రావడం జరిగింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నాకు తీరని అన్యాయం జరిగింది. ఇరుపక్షాలు రోజు వారి కార్యక్రమంగా సభను డిస్టర్బు చేయడంవల్ల మా లాంటి వాళ్లకి సమయం దొరకడం కష్టం అయినది. ముఖ్యంగా నేను ఒక 5 అంశాలు మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఏజెన్సీలో గిరిజనులను ఆదుకోవడం కోసం కోట్లా రూపాయలు కేటాయిస్తున్నారు. కోట్ల రూపాయలలో వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. ఆ స్థానంలో ఉన్న హైయ్యర్ ఆఫీసర్సు వాటిని మెక్కుతున్నారు. ట్రైబుల్స్‌ను ఆదుకోవడం కోసం కేటాయించిన నిధులను ఆఫీసర్సు అక్రమంగా అవినీతికి పాల్పడుతుండడంవల్లనే గిరిజనులలో అభివృద్ధి కుంటుపడుతుంది అనే విషయాన్ని గమనించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇటువంటి అక్రమ పద్ధతుల్లో అవినీతికి పాల్పడుతున్నటువంటి ఆఫీసర్సుని శిక్షించవలసిందిబోయి ప్రమోషన్సు ఇస్తున్న పరిస్థితి మన ప్రభుత్వంలో వున్నది. ఇది చాలా దారుణం, దుర్మార్గమైనటువంటిది అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. 40 సంవత్సరాల నుంచి గిరిజనులు చెట్లు నరుక్కొని, పోడు భూములను సాగు చేసుకుంటున్నారు. వాళ్లకి ఇంకా గత్యంతరం లేదు. దాంట్లో జీవనం గడుపుతున్నారు. 1983 నుంచి ఇప్పటి దాకా పోడు భూములకు పట్టాలు ఇవ్వమని చెప్పి డిమాండ్‌చేస్తూ వస్తున్నాను. ఇవాళ ప్రభుత్వం ప్రజలకు భూములను పంచుతున్నామని అంటున్నారు. అది ఏమి లేకుండా వాళ్ల దగ్గర ఉన్న భూములకు పట్టాలు ఇస్తున్నారు .పోడు భూములకు పట్టా ఇవ్వమని కోరుతున్నాను.

దుమ్ముగూడెం ప్రాజెక్టుతో సహా పిల్లగుళ్ల ప్రాజెక్టు ఇల్లందు మండలం, ముల్కనూరు ప్రాజెక్టు, గార్ల మండలం, అపారమైన నీటి వనరులు ఉన్నాయి. వీటిని పూర్తి చేసినట్లయితే నా నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుంది. ఈ విషయాన్ని ఇప్పటికి 5 సార్లు గెల్చి,అప్పటి నుంచి చెబుతూ వస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు, నా సమస్య పరిష్కారం అయ్యేటట్లు లేదు.

ఇల్లందులో డిగ్రీ, జూనియర్ కాలేజి వున్నది. వాటికి అడిషన్ సెక్షన్ సైన్సు కావాలని నేను 1983 నుంచి అడుగుతూనే వస్తున్నాను. అందరు చదువుకోవాలనే చెబుతున్న ప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కారం చేయలేదు. మీరు నా సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

ఇల్లందు మండల ప్రెసిడెంటు బొర్రం వీరాస్వామిని డిసెంబరు 23 తారీఖున హత్య చేశారు. దాని మీద మేము పోలీసు కంప్లైంటు ఇచ్చాము. ఇంతవరకు కేసుకు సంబంధించిన విషయాలలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అది కాకుండా మా కార్యకర్తలను నిర్బంధించి, చిత్ర హింసలకు గురిచేశారు. ఇంతవరకు కూడా కేసు విషయం పరిష్కారం చేయలేదు. దాని మీద హోమ్ మంత్రిగారు తగు ఆదేశాలు జారీ చేసి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఫిబ్రవరి 12వ తారీఖున గార్ల మండలం నుంచి కొత్తగూడెం పోవడానికి కోసం తునికాకు కార్మికులు బయలుదేరు తున్న సమయంలో లారీ పల్టీ కొట్టడంవల్ల నల్గురు చనిపోయారు. వాళ్లకి ఇంతవరకు ఎక్స్‌గ్రేషియో ప్రకటించేందుకు ఈ ప్రభుత్వం స్పందన లేదు. మార్చి 3 తారీఖున విషం కలిపిన కల్లు త్రాగి 9 మంది గిరిజనులు చనిపోయారు. గిరిజనులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు. ఈ విషయాలను పరిష్కారం చేయాలని చెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(అధ్యక్ష స్థానంలో శ్రీ బి.వేదవ్యాస్ ఉన్నారు)

శ్రీమతి జి. చరిత: అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి రైతుల శ్రేయస్సు కోరి విద్యుత్ బకాయిలను రద్దు చేయడం జరిగింది. ఎన్నడు లేని విధంగా రుణాలు మంజూరు చేయడం జరిగింది. రుణాలపై మారిటోరియం విధించడం జరిగింది. 4 సంవత్సరాల నుంచి సరైన వర్షపాతం లేక పంటలు పండక కరువు విలయతాండవం చేస్తుంది. ఈ కరువు పరిస్థితులను శాశ్వతంగా నివారించడం కోసం మన ముఖ్యమంత్రిగారు ప్రతి నీటిబొట్టును వినియోగించుకోవాలని సంకల్పంతో 46 వేల కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులు నిర్మాణానికి ఒక బృహత్తర కార్యక్రమం ఏర్పాటు చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కరువు చాలా తీవ్రంగా వున్నది. కర్నూలు జిల్లాలో 54 మండలాలకు గాను 46 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. పంటలు పండక తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు ఎటువంటి పనులు లేక వలసపోతున్నారు.

గ్రామాల్లో త్రాగు నీటి సమస్య విపరీతంగా వున్నది. 4,5 సంవత్సరాలు వర్షాభావం వల్ల కరువు ఉండడంవల్ల భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. గ్రామాల్లో నివశించే ప్రజలకు త్రాగే నీరు లేక పశుగ్రాసం లేక తీవ్రంగా ఇబ్బందులకు గురౌతున్నారు. మా నందికొట్కూరు నియోజకవర్గంలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. మా నందికొట్కూరు నియోజకవర్గంలో కోటి 50 లక్షల రూపాయలతో కరువు పనులు చేపట్టడం జరిగింది. ఈ నిధులు ఏమాత్రం సరిపోవడం లేదు. దీనివల్ల రైతులు వలసపోతున్నారు. ఇంకా అత్యధికంగా పనులు కల్పించి వలసలు నివారించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే త్రాగే నీటి సమస్య పరిష్కారం కోసం ఎక్కువ నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. కరువు కూపన్లు మార్చి 31 వరకు అంటే ఈ రోజుతో ముగుస్తున్నాయి. ఈకూపన్లు ఇంకొక మూడు నెలలు ఎక్కువ చేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే రైతులకు ఇస్తున్న పంట రుణాలపై వడ్డీ

మాఫీ చేయవలసిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గం మొత్తం వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్నారు. దీనిపైన లిఫ్టు ఇరిగేషన్ ఎక్కువగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. కె.సి. కెనాల్ ద్వారా న్యాయమైన కోటా మాకు అందడం లేదు. దీనికి కారణం సుంకేశుల బ్యారేజి ఆధునీకీకరణ పనులలలో మెంట్ ఏర్పాటు చేశారు. ఈ మెంట్‌వల్ల దాదాపు 700 క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్నాయి. కావున తక్షణమే మెంట్‌ను మూసివేసి మాకు రావలసిన న్యాయమైన నీరును విడుదల చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ను.2.20

శ్రీమతి యం. సునీత: అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఇది విద్యుత్ శాఖకు సంబంధించిన విషయం. మా గోపాలపురం నియోజక వర్గం అంతా పూర్తిగా మెట్ట ప్రాంతం. పైగా ఇక్కడ ఎప్పుడూ లోవోల్టేజి సమస్య వుంటుంది. అందువల్ల ఇక్కడ కరెంటు సమస్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నా నియోజక వర్గంలో దేవరపల్లి మండలం ఉంది. అక్కడ కూడా నిత్యం రైతులు లో ఓల్టేజి సమస్యలతో బాధపడుతుంటారు. ఈ లో ఓల్టేజి సమస్య వల్ల రైతులకు సంబంధించిన వ్యవసాయ మోట్లార్లు, బోర్లు తరచుగా కాలిపోయి వాటిని రిపేర్ చేయించుకోవలసి వస్తుంది. అవి తరచుగా కాలిపోయివాటిని రిపేర్లు చేయించుకునే దశలో ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా తీవ్ర జాప్యం జరిగి వారి పంటలు ఎండిపోతున్నాయి. అందువల్ల ఆ మండలంలో లో ఓల్టేజి సమస్య పరిష్కారం కోసం ఒక 33/11 కె.వి సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అలాగే, ఆ మండలంలో ముప్పై నుండి నలభై వరకు ట్రాన్స్‌ఫార్మర్స్ కొత్తగా ఇచ్చినట్లయితే వాటి ఇంప్లిమెంటేషన్ వల్ల రైతులు తాము పండించిన పంటలను రక్షించుకునే అవకాశం కలుగుతుంది.కాబట్టి ఆ మండలంలో ఒక సబ్ స్టేషన్ నెలకొల్పడంతో పాటు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను ఇవ్వడం ద్వారా రైతులు తమ పంటలను రక్షించుకునే భాగ్యం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా, ఇది ప్రివిలేజ్‌కి సంబంధించిన ఇష్యూ. మా తెలుగుదేశం శాసనసభ్యుల నియోజక వర్గాలలో వారికి తెలియకుండానే ఫౌండేషన్స్ కాని డిస్ట్రిబ్యూషన్స్ కాని బిల్డింగ్ ఇనాగురేషన్స్ కాని చేసే పరిస్థితులు ఉన్నాయి. ఈ మధ్య నా నియోజక వర్గంలో ఒక కార్యక్రమం శంకుస్థాపన కోసం చెరువు అడ్డం వస్తున్నదని ఆ చెరువును రాత్రికి రాత్రే పూడ్చివేసిన పరిస్థితి ఉంది. కనీసం ఆ నియోజక వర్గం శాసనసభ్యురాలైన నాకు కూడా ఆ విషయం తెలియదు. అదే విధంగా నా నియోజక వర్గంలో కిరోసిన్ ఇంజన్‌ల పంపిణీ జరిగితే నాకు ఆ విషయం తెలియకుండా అధికారులు ఆ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, సోదరి సుజాతకు చెందిన ఆచంట నియోజక వర్గంలో యం.పి గారి కొడుకు శంఖుస్థాపన జరిగింది. ఒక వేళ యం.పి గారు శంఖుస్థాపన చేసినట్లయితే మంచిదే. కాని, ఎం పి గారి అబ్బాయి చేత, పైగా తన మీద ఓడిపోయిన వ్యక్తి చేత శంఖుస్థాపన చేయించడం ఎంతవరకు సమంజసమని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా సోదరి శ్రీదేవి నియోజక వర్గం అయినటువంటి ఆసిఫాబాద్ నియోజక వర్గంలో కూడా స్కూల్ బిల్డింగ్‌ని ఆమెకు తెలియకుండా శంఖుస్థాపన చేయించడం జరిగింది. .....

ఛైర్మన్: మీ గురించి చెప్పండమ్మా!

శ్రీమతి పడాల అరుణ: అధ్యక్షా, మీ ద్వారా ఒకటే నేను అడుగుతున్నాను. మా తెలుగుదేశం శాసనసభ్యుల నియోజక వర్గాలలో కనీసం మాకు తెలియకుండా శంఖుస్థాపనలు కాని చెక్కుల పంపిణీ కాని

స్కూల్ బిల్డింగ్స్ శంకుస్థాపన చేయడం కాని, ప్రారంభించడం కాని ఎంతవరకు సమంజసం అని నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ విషయంలో నేను జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రివిలేజ్ నోటీసు ఇవ్వడం కూడా జరిగింది. అదే విధంగా నా నియోజక వర్గంలో స్కూల్ బిల్డింగ్ నిర్మాణం ప్రారంభించి నాలుగు నెలలు అయ్యింది. దాని నిర్మాణం దాదాపుగా పూర్తి అయిపోయి లింటల్ లెవల్‌కు వచ్చింది. దానిని ప్రారంభోత్సవం చేయమని ఇన్‌ఛార్జ్ మంత్రి గారికి చెప్పినా ఇంతవరకూ స్టార్ట్ చెయ్యలేదు. కాబట్టి దానిని స్టార్ట్ చెయ్యడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణసుధాకర్ : అధ్యక్షా, చాలా రోజుల తరువాత నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను మాట్లాడే విషయం నా ఒక్క నియోజక వర్గానికి సంబంధించినది మాత్రమే కాదు. ఇది దాదాపు అన్ని నియోజక వర్గాలలోను ఒక బర్నింగ్ ఇష్యూ. ఏమిటంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత ఐఏవై నుండి, ఆర్‌పిహెచ్ నుండి ఎన్నో పక్కా గృహాలను మన గౌరవ ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేశారు. అయితే, ఈ ఇల్లు కట్టుకోడానికి ఇసుక కావాలి. ఈ ఇసుక త్రవ్వకం కోసం కాని, రవాణా విషయంలో కాని ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఎందుకంటే, ఇసుక త్రవ్వకం , రవాణా గురించి ఒక త్రీమెన్ కమిటీ జిల్లా స్థాయిలో ఉంటుంది. ఈ కమిటీలో ఒక పొలిటికల్ లీడరు ఇద్దరూ అఫీషియల్స్ ఉంటారు. ఈ పొలిటికల్ లీడరు ఆఫీషియల్స్‌ని డామినేట్ చేసి తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుంటాడు. చట్టబద్ధంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటే అది లేదనో, ఇది లేదనో సాకులతో వాటి పై కేసులు పెట్టించి నెలా, రెండు నెలల పాటు ఆ ట్రాక్టర్లను వాళ్ల దగ్గర అట్టిపెట్టుకొని వాటిని రిలీజ్ చేయకుండా ఎక్కువ ఫైన్ వేయిస్తున్నారు. ఇది ముఖ్యంగా వారికి ఎవరిపై గ్రడ్జ్ ఉందో వాళ్ల విషయంలో ఈ విధంగా చేస్తున్నారు. అదే లారీల ద్వారా అక్రమ రవాణా చేస్తున్న వారి విషయంలో డబ్బు తీసుకొని వదిలేస్తున్నారు. దాని ద్వారా వాళ్లు నెలకు లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. అందువల్ల నేను కోరేదేమిటంటే, జిల్లా స్థాయిలోని ఈ త్రీమెన్ కమిటీలో పొలిటికల్ లీడర్స్‌ని మాత్రం వెయ్యవద్దని కోరుతున్నాను. పొలిటికల్ లీడర్సును తీసివేసి కలెక్టర్లనో, జాయింట్ కలెక్టర్లనో వేస్తే అందరికీ న్యాయం జరుగుతుంది. దయచేసి ముఖ్యమంత్రి గారు నా విన్నపాన్ని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ టి. బాలరాజు: అధ్యక్షా, మొదటిసారిగా నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మా పోలవరం ఏజెన్సీ ప్రాంతంలోని జీలిగిమిల్లి, బుట్టాయిగూడెం, పోలవరం గిరిజన గ్రామాలలోని ప్రజలు విషజ్వరాల బారిన పడి మరణిస్తున్నారు. ముఖ్యంగా మా నియోజక వర్గంలోని ఈ ప్రాంతంలో దాదాపు 10 రోజులలో 9 మంది చనిపోవడం జరిగింది. అయినప్పటికీ అక్కడి వైద్య అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించారు. చివరికి పత్రికలలో కూడా ఈ విషయం ఘోషిస్తే కాని వైద్యాధికారులు అక్కడికి చేరుకోలేని పరిస్థితి ఉంది. వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల అక్కడి గిరిజన ప్రజలకు సరైన వైద్యసౌకర్యం అందడం లేదు. ఈ ప్రాంతంలో ఒక పి.హెచ్.సి ఉంది. కాని, డాక్టర్ లేదు. పైగా, ఆ గిరిజనులంతా తరతరతరాలుగా నాటు వైద్యం మీద ఆధారపడి ఉన్నారు. నేటి మానవుడు ఆధునిక సాంకేతిక యుగంలో ఉన్నా ఈ గిరిజనులు ఇంకా నాటువైద్యం మీదనే ఆధారపడి ఉండడం చాలా శోచనీయం.
మ 2.30

ఈ ఏజన్సీ ప్రాంతంలో ఉన్న ఖమ్మం, భద్రాచలం మొదలైన ప్రాంతాలలో ఏరియా హాస్పిటల్స్ వున్నాయి. ఒక పోలవరం నియోజక వర్గంలో మాత్రమే ఏరియా హాస్పిటల్ లేదు. ప్రస్తుతం విష జ్వరాల బారిన పడి మరణిస్తున్న ప్రజానీకాన్ని కాపాడి వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. మా ఏజన్సీ ఏరియాలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి మాగుంట పార్వతమ్మ : అధ్యక్షా నమస్కారం . ఇది మహిళల రాజకీయ హక్కులకు సంబంధించిన అంశం . అన్ని రాజకీయ పక్షాల వాళ్లు మహిళలకు రాజకీయ సాధికారత కావాలని కేవలం మాటల్లోనే చెబుతున్నారు. ఆచరణాత్మక మహిళా రాజకీయ సాధికార నిజం చేయవలసిన ఆవశ్యత వుంది. సమాజంలో యాభై శాతం కంటె ఎక్కువ జనాభా కలిగిన మహిళలు సమాజాన్ని తీర్చిదిద్దడంలో, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలోనూ, కీలక పాత్ర వహిస్తున్నారు. ఇప్పటికీ వాళ్లు సామాజిక, ఆర్థిక రంగాలలో వెనుకబడే వుంటున్నారు. మహిళా సాధికారతకు అసలు నిర్వచనం రాజకీయ అధికారం లభించడమే. కేంద్రంలో గత ఏడెనిమిది సంవత్సరాలుగా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లుపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. కార్యరూపం దాల్చడం లేదు. ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీగారు మహిళల పట్ల ఆదరణతో ఈ చట్టాన్ని తీసుకరావాలని కృత నిశ్చయంతో వున్నారు. మహిళలకు ఆర్థిక , సామాజిక రంగాలతోబాటు రాజకీయ ప్రాధాన్యత కూడా కల్పించి మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఆమోదించాలని ఈ శాసనసభ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళా సాధికారత ఆశించే అన్ని రాజకీయ పక్షాలు దీనికి తమ నైతిక మద్దతు ఇవ్వాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి: థ్యాంక్యూ సార్. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగా డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే ఈ రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ రాష్ట్రంలో వున్న పేద, ధనిక అన్ని వర్గాల రైతులకు ఉచిత కరెంటును ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా నా నియోజకవర్గం డెల్టాకు సంబంధించిన నియోజకవర్గం . ఇంకా కొంతమంది పేద రైతులకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఉచిత విద్యుత్ విధానంలో కొన్ని స్వల్ప మార్పులు చేయడం జరిగింది. నా నియోజకవర్గంలో డెల్టా ప్రాంతంలో రెండున్నర ఎకరాలున్న రైతులకు మాత్రమే ఉచిత కరెంటును ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. మా డెల్టా ప్రాంతంలో సన్న, చిన్నకారు రైతులకే గాకుండా, రెండున్నర ఎకరాలున్న రైతులకేగాకుండా కనీసం ఐదు ఎకరాలున్న రైతులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈరోజు ఉచిత విద్యుత్‌కు సంబంధించి కొన్ని స్వల్ప మార్పులు తీసుకొచ్చారు. కార్పోరేట్ వ్యవసాయం చేసే వాళ్లు, ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టే వాళ్లు, మూడు మీటర్ల కన్నా ఎక్కువ వున్న వాళ్లు కరెంటు బిల్లులు కట్టవలసిన అవసరం వుంది. అయితే డెల్టా ప్రాంతంలో రెండున్నర ఎకరాలున్న రైతులకే గాకుండా కనీసం ఐదు ఎకరాలున్న రైతులకు కూడా ఈ ఉచిత విద్యుత్‌ను వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మా కోవూరు నియోజకవర్గంలో కోవూరు పంచాయతీ, పడుగుపాడు పంచాయతీ, పోతిరెడ్డి పల్లి పంచాయతీ ఇవన్నీ కూడా కార్పోరేషన్‌కు దగ్గరలో వుంటాయి. మున్సిపల్ శాఖా మంత్రిగారు సభలో వున్నారు కాబట్టి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను, వెంటనే చర్యలు తీసుకుని ఈ పంచాయతీలను కార్పోరేషన్‌లో కలపాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో వీవర్స్ చాలా మంది నివసిస్తున్నారు. కావున వారికోసం

స్టేట్‌గవర్నమెంటు కోటా నుంచి ప్రత్యేకంగా ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇళ్ల పట్టాల విషయం కూడా ఇబ్బందికరంగా వుంది. ఈవిషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నియోజకవర్గంలో ఐదు పిహెచ్‌సి లను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, కావున ఈ ఐదు సెంటర్లను సత్వరమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మా జిల్లాలో సోమశిల రిజర్వాయర్ కట్టిన తర్వాత డెల్టా ప్రాంతమైన నా నియోజకవర్గంలో వాటర్ తగ్గిపోయి, రెండుకార్లు పండించుకునే రైతులు ఈనాడు ఒకకారు కూడా పండించుకోలేని దుస్థితిలో వున్నారు. సముద్రంలో వృధాగా పోతున్న నీటిని ఆపడానికి పెన్నానదిలో ఒక చెక్‌డ్యాము నిర్మించినట్లయితే, నియోజకవర్గంలో వాటర్ లెవెల్ పెరగడానికి అవకాశం వుంటుందని, ఆ దిశలో చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మా ప్రాంతంలో చాలా దారుణమైన కరువు వుంది. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గంలో అన్నమయ్య ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌కు రూ. 24కోట్లు శాంక్షన్ చేశారు. దాని తర్వాత రూ. 8కోట్లు శాంక్షన్ అయింది. దానికి సంబంధించి ఎస్టిమేట్స్ తయారుచేసి త్వరగా పనులు టేకప్ చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా లక్కిరెడిపల్లి, రాయచోటీలలో రెస్కో వుండేది. దాన్ని ముఖ్యమంత్రిగారు బోర్డులో విలీనం చేశారు. కండక్టర్స్, పోల్స్ కూడా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా ఆ కండక్టర్స్, పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, వైర్స్ ఉపయోగం లోకి రాలేదు. కావున దీనికి సంబంధించి వెంటనే పనులు జరిగేలా చూడాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గొట్టిపాటి రవి : అధ్యక్షా, ప్రకాశం జిల్లా మాటూరు నియోజకవర్గంలో సాగర్ ఆయకట్టు క్రింద ఉన్న అద్దంకి బ్రాంచ్ కెనాల్ రైతుల బాధలను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. నా నియోజకవర్గంలో దాదాపు మూడు మండలాలు సాగర్ జలాల క్రింద జోన్-1లో వున్నాయి . జోన్-1 క్రింద 60వేల ఎకరాలు పారుదల జరుగుతోంది. మిగిలిన నియోజకవర్గ ప్రాంతంలో జోన్-2 క్రింద దాదాప 42 వేల ఎకరాలు వుంది. ఈ ప్రాంతాలు ప్రక్క ప్రక్కన వుండడం వల్ల ప్రతిరోజూ రైతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. కావున జోన్- 2 క్రింద ఉన్న భూములను కూడా జోన్-1లో కలిపి ఈ సమస్యను పరిష్కారం చేసి రైతుల మధ్యన గొడవలు లేకుండా చూడాలని సంబంధిత మంత్రిని మీద్వారా కోరుతున్నాను. మీద్వారా ఆ రైతులు పంపించిన వినతి పత్రాన్ని మంత్రిగారికి అందజేస్తున్నాను.

(వినతి పత్రాన్ని సభాధ్యక్షులకు సమర్పించారు.)

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో పెనుగొండ అనే నియోజకవర్గం వుంది, అది ఇప్పటికీ అనాథరైజ్డ్ నియోజకవర్గమే . కారణమేమంటే , ఈనాటికి టౌనులో మండల్ రెవెన్యూ ఆఫీసు లేదు, పోలీసు స్టేషన్ బిల్డింగు లేదు, ఫైర్ స్టేషన్ లేదు, హాస్పిటల్ లేదు. వన్ బెడ్డెడ్ హాస్పిటల్ మాత్రం వుంది. దాని అధ్వాన్న పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకరావడానికి ఈ చట్ట సభను ఉపయోగించుకోవలసిన అవసరం ఏర్పడింది. అక్కడ మండలం ఏర్పడి 20 సంవత్సరాలు అయింది. ఈనాటికి కూడా అక్కడ మండల రెవెన్యూ ఆఫీసు లేదు. పోలీసు స్టేషన్ బిల్డింగు లేదు, 30 పడకల హాస్పిటల్ అని పెట్టి కేవలం వన్ బెడ్డెడ్ హాస్పిటల్‌గానే పని చేస్తోంది, ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు . ఒక బిల్డింగు మాత్రం కట్టారు. కావున

పోలీసు స్టేషన్ బిల్డింగు కట్టాలని, ఎంఆర్‌ఓ ఆఫీసు కట్టాలని, ఫైర్ స్టేషన్ కట్టాలని సంబంధిత మంత్రులను కోరుతున్నాను. అలాగే పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా వుంది. కావున డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచి పారిశుద్ధ్యం ఏర్పాటు చేయాలని, అలాగే రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను. దీనికి ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు సహకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.2.40

శ్రీ పి.శశిధర్ రెడ్డిః ఫస్టుటైమ్ గెలిచిన స్పీకర్‌ని. నూతన శాసనసభ్యులకు అవకాశం ఇచ్చినందుకు కృ తజ్ఞతలు. చాలా రోజుల తరువాత ఒక రైతు ప్రభుత్వం ఏర్పడింది. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక ప్రాజెక్టులు కేటాయిస్తున్న రైతు బాంధవుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారికి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. రైతు లేనిదే రాజ్యం లేదు. రైతు కన్నెర్ర చేస్తే రాజ్యాలకు రాజ్యాలే పడిపోతాయని మొన్న 2004లో ఎన్నికలు తెలిపాయి. నా మెదక్ నియోజక వర్గం నుండి మంజీరా నది ప్రవహిస్తుంది. 1905లో ఆ నది మీద ఘనాపూర్ ప్రాంతం వద్ద ఒక ఆనకట్ట కట్టారు. దాని క్రింద 40వేల ఎకరాల పంట పండుతుంది. ఇప్పటి వరకు సింగూరు ప్రాజెక్టు నుండి 4.06 టిఎమ్‌సి వాటర్ రిలీజ్ చేయాలని స్పష్టమైన ఉత్తర్వులున్నప్పటికీ ఇప్పటి వరకు ఘనాపూర్ ఆనకట్టకు నీళ్లు వదల లేదు. ఘనాపూర్ ఆనకట్టకు మహబూబ్‌నగర్ కెనాల్, ఫతేనగర్ కెనాల్ అని రెండు కాలువలున్నాయి. వాటి మోడ్రనైజేషన్ కొరకు రు.5 కోట్లు ప్రతిపాదన పంపించాము. ముఖ్యమంత్రిగారు దయతో వాటిని మంజూరు చేశారు. ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభం కాలేదు. దానికి సంబంధించి సభలో ఉన్న ఇరిగేషన్ మంత్రిగారు స్పష్టమైన జవాబు చెప్పాలి. దాదాపు 27 సంవత్సరాల నుండి మా ప్రాంత పొలాలను ఎండకట్టుకొని హైదరాబాదుకు మంచినీళ్లు ఇస్తున్నాము. మంజీరా నది సాగునీరు కొరకు, త్రాగునీరు కొరకు మా నీళ్లు మాకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్‌సివి. నాయుడుః కాళహస్తి నియోజక వర్గంలో లోఓల్టేజి ప్రాబ్లమ్ ఉంది. 120 కెవి సబ్‌స్టేషన్‌ను 220 కెవి సబ్‌స్టేషన్‌గా మార్చాలని కోరుతున్నాము. ఏర్పేడు దగ్గర కొత్తగా 120 కెవి సబ్‌స్టేషన్‌ను పెట్టాలని కోరుతున్నాము. బోనపల్లి, ముసలివేడు, కాసరం, కన్నల దగ్గర 33 కెవి సబ్‌స్టేషన్సు నాలుగు పెట్టాలని కోరుతున్నాము. మా కాన్‌స్టిట్యుయెన్సీలో 13 వేల విద్యుత్ కనెక్షన్సు ఉన్నాయి. హయ్యెస్టుగా పాడీ, షుగర్‌కేన్ పండించే రైతులున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులలో సదాశివకోన ప్రాజెక్టుకు 350 ఎమ్‌సిఎఫ్‌టి ఉహోల్డింగ్ కెపాసిటీ క్యాచ్‌మెంట్ ఏరియా ఉన్నప్పటికీ 100 ఎమ్‌సిఎఫ్‌టి కెపాసిటీతో కట్టి ఉన్నారు. దానిని కూడా రు.3 కోట్లతో 350 ఎమ్‌సిఎఫ్‌టికి ప్రతిపాదనలు వచ్చాయి. మల్లెమడుగు రిజర్వాయర్ తిరుపతి నియోజక వర్గంలో 1600 ఎకరాలు, కాళహస్తిలో 2300 ఎకరాలు పారడం జరుగుతుంది. ఇది 500 ఎమ్‌సిఎఫ్‌టి కెపాసిటీ కావాలి. దీనికి ప్రతిపాదనలు వచ్చాయి. ఇది 180 ఎమ్‌సిఎఫ్‌టికి కట్టారు. అదే విధంగా కాళంగి రిజర్వాయర్ ఫుల్ కెపాసిటీతో నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చాయి. మాకు కొత్త చెరువులు వచ్చాయి. వాటిని కూడా కొత్తగా ప్రతిపాదనలు అన్ని శాంక్షన్సు ఇవ్వాలని కోరుతున్నాను. నిరుపేదలు ముస్లిం మైనారిటీలు, పీవర్సు అందరూ ఇళ్ల పట్టాల కోసం ధరఖాస్తులు ఉన్నాయి. ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ తీసుకొని ఎస్‌సి మైనారిటీలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ ఎమ్.గోవిందరెడ్డిః అధ్యక్షా, రాయదుర్గం నియోజకవర్గంలో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే నియోజక వర్గము. నీటి ఆధారం తుంగభద్ర ఎస్ఎల్సి వలన రెండు మండలాలలో కొంత భాగం నీటి సాగు చేయడం జరుగుతుంది. అందులో రెండు సంవత్సరాలుగా ఎస్ఎల్సి మెయిన్ కెనాల్ గట్టులో చాలా బలహీనంగా ఉండడం వల్ల రైతులకు చాలా నష్టం జరుగుతుంది. కష్టాలు పడే రైతులకు నష్టం జరుగుతుంది. అడ్వాన్సుగా మరమ్మత్తులు చేపట్టి రైతుల మనోభీష్టం నెరవేర్చాలని కోరుతున్నాము. ప్రతిసారి నీళ్లు వచ్చే ముందు రిపెయిర్ చేస్తున్నారు. కాబట్టి అడ్వాన్సుగా చేయాలని కోరుతున్నాను. మా నియోజక వర్గంలో మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. దాని నుండి 12 వేల ఎకరాల రాయదుర్గం టౌను నీటిసరఫరా జరుగుతుంది. దానిలో వర్షాలు లేక టైమ్‌లో నీళ్లు లేక పూర్తిగా ఎండిపోతుంది. 12 ఎకరాల పంట ఎండి పోతుంది. రాయదుర్గం టౌన్‌లో నీటి ఎద్దడి చాలా ఎక్కువగా ఉంది. నీటిపారుదల కోసం ఈ ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చు పెడుతుంది. దీనిలో బిటి ప్రాజెక్టుకు నీళ్లు వచ్చేలా చేయాలని కోరుతున్నాను. హాస్పిటల్సులో డాక్టర్సు లేరు. కాలేజీలలో లెక్చరర్సు లేక చాల ప్రాబ్లమ్ ఉంది. వీటన్నిటిని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను.

శ్రీ వై.సాయి ప్రసాద్ రెడ్డిః ఆధోని నియోజక వర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా మూడు మిల్లులు మూతపడడం జరిగింది. దాదాపు రెండు స్పిన్నింగ్ మిల్సు, ఒక ఆయిల్ మిల్లు మూతపడడం జరిగింది. దానిలో రెండు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు. అందులో అరవై మంది ఆకలి చావులు చనిపోవడం జరిగింది. వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను. మిల్లులు రన్నింగులో ఉన్నప్పుడు గత ప్రభుత్వం వారికి పింక్ కార్డులు ఇచ్చారు. ఇప్పుడు మిల్సు మూతపడ్డాయి కాబట్టి వారికి తెల్లకార్డులు ఇవ్వాలని, ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గత యాజమాన్యం కార్మికులను పట్టించుకోకుండా వారికి ఇవ్వవలసిన బెనిఫిట్సు ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం యాజమాన్యం మీద చట్టపరంగా చర్యలు తీసుకొని, కార్మికుల బెనిఫిట్సును ఇవ్వాలని కోరుతున్నాను. ఆ మిల్లులు తెరిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణః అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం చాలా ప్రధానమైన పట్టణం . జిల్లాకు కేంద్ర స్థానంలో ఉండి , అభివృద్ధి విషయంలో అన్ని రకాలుగా వెనుకబడిపోయి ఉంది. తాడేపల్లిగూడెం నుండి పరిపాలనా పరంగా సౌకర్యంగా ఉంటుంది . ఏలూరులో రెవిన్యూ డివిజినల్ ఆఫీసు , కొవ్వూరులో పోలీస్ డివిజినల్ ఆఫీసు, ఆర్ అండ్‌బి కి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఆఫీసులు మొదలైనవి ఏవీ కూడా తాడేపల్లిగూడెంలో లేదు. అవన్నీ తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయాలని, ఆ విధంగా చేస్తే సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నాను. తాడేపల్లిగూడెంలో ప్రధానమైన సమస్య డ్రెయినేజిసమస్య ఉంది. మురుగునీరు అస్తవ్యస్తంగా ఉంది. సిస్టమ్ సరిగా పనిచేయడం లేదు. దానిని దృష్టిలో పెట్టుకొని బాగా చేయాలంటే ఈ రోజు స్టామ్ వాటర్‌కు , డ్రెయినేజ్‌లు కాని సిఎఐపిలోని, ఎపిఇఎస్‌పిలోనే పెట్టడం జరిగింది. మురుగునీటి వ్యవస్థ బాగుచేయాలంటే అండర్‌గ్రౌండ్ డ్రెయినేజి సిస్టమ్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖామాత్యులను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. రంగ నాథ రాజు : మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. 1978-83 మధ్యకాలంలో అత్తిలి నియోజక వర్గంలో పెద్దయెత్తున ఎస్‌సిలకు హౌస్ సైట్సు అలాట్ చేయడం జరిగింది. 25 సంవత్సరాల

నుండి హౌస్‌సైట్సు ఫిల్లింగ్‌కు నిధులు మంజూరు చేయక వేస్ట్‌గా పడిఉన్నాయి.

మ 2.50

అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఏమిటంటే ముఖ్యంగా బిల్డింగ్‌కి నిధులు సమకూర్చి, అక్కడి యస్‌సి.,లు అందరికీ కూడా ఐఏఓ., హౌసెస్‌ను కట్టడానికి సాయం చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే మా డెల్టా ఏరియాలో ఇళ్లు నిర్మించాలంటే ఎక్కువగా ఖర్చవుతుంది. కాబట్టి ఈ ఐఏఓ., హౌసెస్‌కు ఇరవై అయిదు వేల రూపాయల సబ్సిడీతోబాటు అదనంగా బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఎక్కువ వడ్డీకి తెచ్చి అవి కట్టుకోలేని పరిస్థితులలో యస్‌సి.,లు ఎక్కడా కూడా ఇళ్లు కట్టుకోలేక పోతున్నారు. వారికి వెంటనే ఇళ్లు కట్టుకొనేందుకు సాయం జేయమని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చిన్నం బాబూ రమేష్ : అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తూర్పు గోదావరి జిల్లా, ఎల్ల వరం నియోజక వర్గములోని నలభై మూడు శాతం ప్రాంతం వెనుకబడి వున్నది. ఈ ప్రాంతము బాగా వెనుకబడి వుండడం వలన ఈ ప్రాంతములో వ్యవసాయానికి సంబంధించి అనుకూలంగా వుండేలాగ వైరివరం మండలములోని దుమ్మకొండ అనే జలపాతం వుంది. అలాగే గంగవరం మండలములో పన్నీరు వాగు అనే కాలువ వుంది. ఈ కాలువలకు వేరు,వేరుగా మినీ రిజర్వాయర్‌లను నిర్మిస్తే సుమారుగా రెండు మండలములలో కలిసి రెండు వేల ఎకరముల భూమి సాగులోకి వచ్చి, గిరిజన రైతులు వ్యవసాయ పరంగా అభివృద్ధిలోకి వెళ్లడానికి అవకాశం వుంటుంది. అలాగే ఈ ప్రాంతములో గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు మొత్తం తొమ్మిది వున్నాయి. అయితే ఈనాడు ఏ ప్రొఫెషనల్ కోర్సు చదవాలన్నా తప్పనిసరిగా ఇంగ్లీషు మీడియంలోనే వుంటుంది. ఇంగ్లీషు అందుబాటులోకి రావలసిన అవసరం వుంది. కాబట్టి ఆ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలలోని ఒక కాలేజీలో ఏజెన్సీ ప్రాంతములో గిరిజనులకు అందుబాటులో వుండేలాగ ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను. గంగవరం మండలములో ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీని మంజూరు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే లోతట్టు ప్రాంతాలైన వైరివరం మండలము, కురిచేడు మండలములోని మంగంపాడులో గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సి.,) వున్నప్పటికీ కూడా అక్కడ డాక్టర్స్ లేనందున ఆ ప్రాంతములో వుండే గిరిజనులకు వైద్యసదుపాయాలు అందడం లేదు. కాబట్టి ఈ లోతట్టు ప్రాంతాలలోని పిహెచ్‌సి.,లలో తప్పనిసరిగా డాక్టర్స్‌ను, స్టాఫ్‌ను అందుబాటులో వుండేలాగ తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే గిరిజన ప్రాంతాలలోని గిరిజనేతరులు, యస్‌సి., బిసి., మైనారిటీలకు సంబంధించిన నిరుపేద గిరిజనేతరులు ఎప్పడి నుండో ఇక్కడ నివాసం వుంటున్నారు. వారికి బయటి ప్రాంతాలలో అయితే కాలనీలు, హౌసింగ్ స్కీములు ఇచ్చారు. మిగతా కొన్ని జిల్లాలలో కూడా ఇవ్వడం జరిగింది. అయితే తూర్పు గోదావరి జిల్లా ప్రాంతములోని వారికి కనీసం వుండడానికి హౌసింగ్ స్కీములు అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించిన స్కీములు మధ్యలోనే ఆగిపోయాయి. గత ఆరు, ఏడు నెలల నుండి నిధులు లేక ఈ స్కీములు ఆగిపోయాయని చెబుతున్నారు. ఈ స్కీములు ఎందువలన ఆగిపోయినవో తెలియదు కాని, ఆ రక్షిత మంచినీటి స్కీములకు రావలసిన నిధులను ఇప్పించి, వాటిని పూర్తిచేసి, ఆ

ప్రాంతములో వున్న వారికి మంచినీటి సదుపాయాలు అందేలాగ చూడాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మా నియోజక వర్గములో, అలాగే మా ప్రాంతములోని వేవులపల్లి, మిర్యాలగూడెం మండలాలలోని బత్తాయి తోటలు, నిమ్మ తోటలు బాగా వునాయి. ఈ తోటలకు గ్రౌండ్ వాటర్ లేనందున చాలా ఇబ్బంది అవుతుంది. డ్రిప్ ఇరిగేషన్ స్కీంను తీసుకోవాలని చెప్పి అడిగాము. ఇంతకు ముందు చాలాసార్లు వ్యవసాయ శాఖామాత్యులకు, ముఖ్యమంత్రి గారికి అనేక సార్లు లెటర్స్ వ్రాయడం జరిగింది. మా జిల్లా కలెక్టరు గారు కూడా లెటర్ వ్రాయడం జరిగింది. ఈ రెండు మండలాలలో బత్తాయి, నిమ్మ తోటలు ఎక్కువగా వున్నందున ఇక్కడ డ్రిప్ ఇరిగేషన్ స్కీము ద్వారా సబ్సిడీ వచ్చే విధంగా ప్రయత్నించాలి. ఈ విషయం గురించి నేను చాలామార్లు వ్యవసాయ శాఖామాత్యులతో కూడా మాట్లాడాను. అంతేగాకుండా ఆ ప్రాంతములోని రైతులు కూడా మమ్ములను పదే,పదే ఈ విషయం గురించి అడుగుతున్నారు. నీటి సమస్య వలన తోటలు ఎండిపోతున్నాయి కాబట్టి సబ్సిడీ ఇచ్చినట్లయితే వాటిని కాపాడడానికి అవకాశం వుంది. అదనంగా బోర్లు వేసి నీళ్లు తీసుకొనే దానికి అవకాశం వుంది. కాబట్టి ఈ రెండు మండలాలలోని డ్రిప్ ఇరిగేషన్ స్కీములను గుర్తించి, వాటికి సబ్సిడీలు ఇచ్చే విధంగా తగు చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

శ్రీ జె. రామయ్య : అధ్యక్షా, కదిరి నియోజక వర్గములోని ప్రజలు త్రాగునీటి సమస్యతో చాలా సంవత్సరముల నుండి బాధపడుతున్నారు. అలాగే ఫ్లోరైడ్ సమస్య కూడా కదిరి ప్రాంత ప్రజలను పట్టి పీడిస్తున్నది. కాబట్టి కదిరి పట్టణ ప్రాంత ప్రజలను పట్టి పీడిస్తున్న ఈ త్రాగునీటి సమస్య, ఫ్లోరైడ్ సమస్యలను తీర్చవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కదిరి నియోజక వర్గములో వున్న మండలాలలో అతి పెద్దదైన ముదిగుప్ప మండలములో ప్రభుత్వ ఆసుపత్రిని ముప్ఫయి పడకల ఆసుపత్రిగా చేయాలని కోరుతున్నాను. అదే విధంగా గాండ్లపెంట మండలములోని రైతులు లోవోల్టేజీతో బాధపడుతున్నారు. అక్కడ ఇంతవరకూ సబ్‌స్టేషన్ లేదు. కాబట్టి ఈ మండలములో సబ్‌స్టేషన్ ఒకటి ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మైనారిటీలు ఎక్కువగా వున్న కదిరి ప్రాంతములో వేలాది మంది బీడీ వర్కర్స్ వున్నారు. ఈ వృత్తిలో వారి ఆరోగ్యాలు బాగా క్షీణిస్తున్నాయి. అనేకసార్లు ఈయస్ఐ., ఆసుపత్రి కొరకు గత ప్రభుత్వాలను కూడా కోరడం జరిగింది. కాబట్టి ఈ బీడీ వర్కర్స్ కొరకు కదిరిలో ఒక ఈయస్ ఆసుపత్రిని ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అతి పెద్దదైన కదిరి తాలూకాలో అంటే కదిరి, నల్లమల రెండు నియోజక వర్గాలకు కలిపి దాదాపు పది మండలాలు కలిసి వున్నాయి. ఈ రెండు నియోజక వర్గములలో యస్‌సి., యస్‌టి.,లు కూడా చాలా మంది వున్నారు. ఇటువంటి కదిరి పట్టణములో మహిళా డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. కాబట్టి కదిరిలో మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.జి. వెంకటేశ్వర ప్రసాద్ : Thank you very much Sir. ఈ ఇస్యూ అగ్రికల్చర్ మినిష్టరు గారికి సంబంధించినది. మా కోడూరు శాసనసభ నియోజక వర్గ పరిధిలో కోడూరు సమీపమున గల అనంతరాజుపేట అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ 1935 నుండి శ్రీ యన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ అనుబంధముతో పలు రకములైన పంటలు, వివిధ ఉత్పత్తులు మరియు పండ్లలో వివిధ రకములైన కొత్త ఉత్పత్తులు అభివృద్ధి చేసి

ప్రపంచములో పండ్ల ఉత్పత్తి అభివృద్ధి చేయుచున్న అనంతరాజుపేట అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషనుకు మంచి గుర్తింపు వుంది. అధ్యక్షా, అనంతరాజుపేట అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో 1956 నుండి ఆప్సో అను జ్యూస్ ఫ్యాక్టరీ మరియు ఆప్సో పండ్ల రసములు అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ద్వారా చేపట్టబడి 1973 నుండి ఆగ్రో ఇండస్ట్రీస్‌కు మార్చడమైనది. ఈ సంస్థ ద్వారా ఎక్కువగా మామిడి పల్ప్ మరియు ఇతర రకములైనటువంటి పండ్ల పల్ప్‌లను తయారుచేసి ఆంధ్ర ప్రదేశ్, ఇతర రాష్ట్రములకు మరియు విదేశములకు ఎగుమతి చేయుచున్నారు. ఈ ఆప్సో నుండి అతి మధురమైన ఆరంజి, ద్రాక్ష, మామిడి, పైనాపిల్, అరటి, నిమ్మ ఉత్పత్తులు ఉత్పత్తి చేయుచున్నారు. కోడూరు మరియు తిరుపతి ప్రాంతములలో ప్రతి నిత్యము కనబడే ఎటువంటి రసాయనిక పదార్థములు లేని ఆప్సో పళ్లరసము ప్రస్తుతం కనపడడం లేదు. 1997వ సంవత్సరములో ఈ ఫ్యాక్టరీ మూసివేయ బడింది. వందల ఎకరముల విస్తీర్ణము కలిగిన తోటలలో ప్రతి నిత్యం వందలాది మంది రైతు కూలీలు మరియు ఉద్యోగులకు ఉపాధి కల్పించే ఈ సంస్థ మూసివేయడము చాలా దురదృష్టకరమైన విషయం. దాదాపు 30 లక్షల రూపాయల విలువ చేసే యంత్రాలు నిరుపయోగముగా వున్నాయి. ఈ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ మరియు ఆప్సో జ్యూస్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించినట్లయితే ఈ ప్రాంతములో పలు రకాలైనటువంటి పండ్ల ఉత్పత్తులను ఇచ్చే రైతులకు అధిక లాభాలు చేకూర్చబడునని మరియు ఈ ప్రాంతములో పని చేయుచున్న కూలీలకు వసతి కల్పించబడునని తెలియజేయడంలో ఎటువంటి సందేహం లేదు. కావున పై రీసెర్చ్ స్టేషన్ మరియు ఆప్సో జ్యూస్ ఫ్యాక్టరీలు వెంటనే పునరుద్ధరించుటకు తగిన ఆదేశములు ఇవ్వవలసిందిగా మీద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను.
మ. 3.00

అధ్యక్షా, మా కాన్స్‌టిట్యుయెన్సీలో నాలుగు మండల పి.హెచ్.సిలు ఉన్నాయి. అందులో ఒక కోడూరు పి.హెచ్.సిలో తప్ప మిగతా మూడు పి.హెచ్.సిలలో రెగ్యులర్ డాక్టర్స్ లేరు.

శ్రీ యం. నరసింహ: అధ్యక్షా, ఇబ్రహీం పట్నం నియోజక వర్గం హైదరాబాదు రాష్ట్ర రాజధానికి దగ్గరగా ఉన్న నియోజక వర్గం. ఈ నియోజక వర్గంలో జాతీయ పనికి ఆహార పథకం 5 మండలాలలో సుమారు 18 గ్రామాలలో ఈ పనులు జరుగుతున్నాయి. అయితే, ఈ పనులు కంటితుడుపు చర్యగా జరుగుతుంది. నేను తమరి ద్వారా కోరుతున్నదేమిటంటే, ఈ జాతీయ పనికి ఆహార పథకాన్ని ప్రజాప్రతినిధుల, అధికారుల సమన్వయంతో, గ్రామాలలో గ్రామసభలు పెట్టి, కూలీల చేత ఈ పనులు చేయించడంలో అధికారులు విఫలమవుతున్నారు. కాబట్టి ఈ పనులు చేయించాలని కోరుతున్నాను. అదే రకంగా గ్రామాలలో వలసలు వెళ్తున్నటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి ఖచ్చితంగా మాస్ అవేర్‌నెస్ కార్యక్రమం తెచ్చి ప్రజలను చైతన్యవంతులను చేసి ఈ పనులు చేయించవలసిన అవసరం ఉంది. అదే రకంగా గ్రామ సభలకు వచ్చినప్పుడు మెజారిటీగా ప్రజలు ఏ రకమైన పనిని కోరుకుంటున్నారో ఆ రకంగా ప్రజలు కోరుకునే పనిని ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా, సి.సి. వేయుంచాలనిరోడ్లు ఈ రకంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చెయ్యాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, విజయనగరం జిల్లా, భోగాపురం నియోజక వర్గంలో, పీరేడు మండలంలో బలహీన వర్గాల వారు యాభై సంవత్సరాల నుండి సాగు చేసిన భూమిని, అక్కడ ఉన్నటువంటి ఉన్నత కుటుంబం తాలుకా ఇద్దరు ఆసాములు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కొంత గవర్నమెంట్ భూమి, కొంత ఆ రైతు తాలుకా భూమి మొత్తం సుమారు 20 ఎకరాల భూమి అది. ఆ భూమిని రిజిస్ట్రేషన్

చేసిన మూడవ రోజుకి పట్టా పాస్ బుక్స్ ఇవ్వడం జరిగింది. సంబంధిత రెవెన్యూ అధికారులు మూడు రోజులకే పాస్ బుక్స్ ఇచ్చారు. రెవెన్యూ మంత్రి గారు మా బార్డర్ ఆయనే కాబట్టి ఆయనకు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆయన సభలో లేరు. వారి తాలుకు సబ్జెక్ట్ ఇది. ఈ సభ ద్వారా అక్కడ ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాలు ఎవరైతే ఆ భూమిని సాగు చేసుకున్నారో, తిరిగి వారికే ఆ భూమిని అప్పజెప్పవలసిందిగా కోరుతూ రిప్రజెంటేషన్ తమకు పంపిస్తున్నాను.

శ్రీ బి. సుబ్బారెడి: అధ్యక్షా, కొత్త వారికి అవకాశం కలుగజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు సాగుతుంది. ప్రకాశం జిల్లాలో ఒక లక్షా 26 వేల మంది ఎస్.టి జనాభా ఉన్నా కూడా ఒక్క గర్ల్ హైస్కూల్ కూడా లేదు. కాబట్టి దర్శి నియోజక వర్గంలో ఒక గర్ల్ హైస్కూల్ ప్రతిపాదించవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. కుదిలి మండలం, మరిపూడి మండలంలో రెయిన్ షాడో ఏరియా, మెట్ట ప్రాంతం కాబట్టి మా ప్రాంతానికి ఎటువంటి నీటి వసతి లేదు. జోన్ 2 క్రింద సాగర ఆయకట్టు క్రింద సర్వే చేయబడి దానికి నీళ్లు లేక వెలి వేయబడింది. వెలిగొండ ప్రాజెక్టుకు సర్వే చేయకుండా దానిని నిషేధించారు. గత ప్రభుత్వం తప్పు వల్ల. మేము చాలా ఇబ్బంది పడుతున్నాము కాబట్టి రాజీవ్ పల్లె బాటలో ఛీఫ్ మినిస్టర్ గారు అనౌన్స్ చేసారు, ఎర్రవాగన్నపల్లి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలని అన్నాము. వారు శాంక్షన్ చేయిస్తామని వాగ్దానం చేసారు కాబట్టి వెంటనే శాంక్షన్ చేసి మాకు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట్రామి రెడ్డి: అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్టు వచ్చిన తరువాత చాలా గ్రామాలు కర్నూలు డిస్ట్రిక్ట్‌లో గాని, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్‌లో గాని మునిగిపోయాయి. గవర్నమెంట్ 1986 లో జి.ఒ.నెం. 98 ఒకటి ఇచ్చింది. దాని ప్రకారం ఆ గ్రామంలో ఉన్న కుటుంబాలలో నో ఎర్నింగ్ మెంబర్‌కి గవర్నమెంట్ ఉద్యోగం కలిపిస్తామని జి.ఒ ఇష్యూ చేసారు. మహబూబ్ నగర్ జిల్లాలో 67 గ్రామాలు మునిగిపోయాయి. 105 మంది ఎలిజిబుల్ క్యాండిడేట్స్ ఉంటే 5 మందికి ఉద్యోగాలిచ్చారు. అదే కర్నూలు జిల్లాలో దాదాపు 80 మందికి ఇచ్చారు. ఈ జి.ఒ ఇష్యూ చేసి దాదాపు ఇరవై ఏళ్లు అవుతుంది. చాలా మందికి ఏజ్ బార్ అవుతుంది. ఏ ప్రభుత్వం వచ్చినా కాని వీళ్లకు అన్యాయమే జరుగుతుంది కాని న్యాయం జరగడం లేదు. నేను మీ ద్వారా కోరేదేమిటంటే, తొందరలో వీళ్లకు ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చెయ్యమని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. వెంకట సుజయ్ కృష్ణ రంగారావు: మా బొబ్బిలి నియోజక వర్గంలో బొబ్బిలి కోపరేటివ్ అర్బన్ బ్యాంకు చాలా కుంటుపడి పోయింది. ఇది మా కాన్స్‌టిట్యుయెన్సీలో చాలా ప్రధానమైన సమస్యగా తేలింది. కోపరేటివ్ అర్బన్ బ్యాంకు చాలా ఇయర్స్‌గా మంచి సేవలు అందించి, ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకొని, ప్రజల నమ్మకాన్ని పొందిన బ్యాంకు సార్. అయితే, కొంత మంది కరప్టెట్ ఆఫీసర్స్ వల్ల ఈ బ్యాంకు ఫండ్స్‌ని మిస్ మ్యానేజ్ చేయడం జరిగింది. 2004లో రిజర్వ్ బ్యాంకు మారిటోరియం విధించింది. మారిటోరియం విధించాకా, మెట్యూర్ అయిన డిపాజిట్స్‌కి, కేవలం వెయ్యి రూపాయలే విత్‌డ్రా చేసుకోడానికి పర్మిషన్ ఇచ్చింది. దీని వల్ల ఎంతో మంది మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ వాళ్లు డబ్బు విత్‌డ్రా చెయ్యలేక, పెళ్లిళ్లకి, మెడికల్ ఫెసిలిటీస్‌కి డబ్బు వాడుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ ఎస్.ఎల్.ఆర్ అమౌంట్ అలాగే క్యాష్ రిజర్వ్ రేషియో ఇవన్నీ మీట్ అయ్యి దగ్గర దగ్గర వన్ క్రోర్ ఉంది కాబట్టి ఆనరబుల్ కోపరేటివ్ మినిస్టర్ గారిని పర్సనల్‌గా ఇంటర్వీన్ అయి రిజర్వ్‌బ్యాంకుతో నెగోషియేట్ చేసి, ఈ మారిటోరియం ఎత్తే పరిస్థితి తేగలిగితే దీని

వల్ల చాలా మంది 12 వేల మంది డిపాజిటర్స్‌కి బెనిఫిట్ కలుగుతుంది. కాబట్టి మంచి ఆలోచనను ప్రభుత్వం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. మోహన్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలలో అనంతపురం ఒకటైతే, అందులో నల్లమడ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయింది, నిర్లక్ష్యానికి గురి అయ్యింది. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి, త్రాగునీటికి సంబంధించి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ముఖ్యమంత్రి గారు మొన్న అనంతపురం వచ్చినప్పుడు మాకు హంద్రీనీవా ఇస్తామని చెప్పడం చాలా సంతోషకరం. మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అదే విధంగా గ్రామైక్య సంఘాలకు మన ప్రభుత్వాలు 25 పైసల వడ్డీతో రుణాలు ఇస్తున్నాయి. వాళ్లు ఉత్పత్తి చేస్తున్న పాలకు మార్కెట్ లేకపోవడం చాలా కష్టంగా ఉంది. మండల హెడ్‌క్వార్టర్స్‌లో బల్క్ కూలర్స్ ఏర్పాటు చేసి, వారికి విరివిగా మార్కెటింగ్ ఏర్పాటు చెయ్యాలని ఒకటి. అదే విధంగా నల్లమాడ నియోజక వర్గంలో బి.సి వర్గాల వారు ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి అందులోనూ ఆడపిల్లలకు ఏ విధమైన రెసిడెన్షియల్ స్కూల్స్ గాని హాస్టల్స్ గాని లేవు కాబట్టి అవి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఓడిసి మండలంలో తంగేడుకుంటలో కొన్ని భూములున్నాయి. దాదాపు ఏడెనిమిది వేల ఎకరాల ఆ భూములలో సాగుచేసుకుంటున్న కౌలుదారులకు చాలా వరకు అన్యాయం జరుగుతుంది. వాళ్లకి బ్యాంక్ లోన్స్ గాని ఇన్సూరెన్స్‌లు కాని ఏ విధంగానూ రావడం లేదు.
మ 3.10

శ్రీ డి. మల్లికార్జున రావు:– అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా వినుకొండ నియోజక వర్గంలో వినుకొండ నుంచి కొబ్బరిపాడు పోవు ఆర్ అండ్ బి రోడ్డు ఏనుగుపాలెం గ్రామం వద్ద సంవత్సరం క్రితం రెండు కోట్ల రూపాయలతో బ్రిడ్జి శాంక్షన్ అయింది. మూడు సార్లు టెండర్స్ పిలిచారు. ఇప్పటికి కూడా ఆ టెండర్స్ ఫైనల్ కాలేదు. దానికి కారణం అడిగితే ఎస్.ఇ గారు అక్కడ టెక్నికల్ మిస్టేక్ ఉందని అన్నారు. ఇప్పటికైనా టెండర్స్ ఫైనల్ చేసి ఆ బ్రిడ్జి నిర్మించినట్లయితే ఇటు ప్రకాశం గుంటూరు రెండు జిల్లాలకు తక్కువ దూరంలో రహదారి ఏర్పడుతుంది. రెండు జిల్లాలకు హైవేలో రింగ్ రోడ్ ఏర్పడుతుంది.

అదే విధంగా నా వినుకొండ నియోజక వర్గంలో ప్రధానంగా 30 పడకల హాస్పిటల్ ఉంది. దానిలో సిబ్బంది లేక, సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ రెండు సమస్యలు తీర్చడానికి తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఎస్.మనోహర్:– అధ్యక్షా, ధన్యవాదాలు. ముఖ్యంగా ఈనాడు చిత్తూరు మండలంలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. 1000 అడుగుల లోతులో బోర్స్ వేసినా నీళ్లు రాని పరిస్థితి. సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఇంతకు ముందు బడ్జెట్ మీటింగ్‌లో ఇదే సమస్య గురించి నేను ఎస్ఎన్‌క్యు వేసినప్పుడు మునిసిపల్ మంత్రి గారు ఆ రోజు అస్యూరెన్స్ ఇచ్చారు. నెక్స్ట్ బడ్జెట్‌లో పెడతాము అని తెలుగు గంగ నుంచీ పైపుల ద్వారా నీళ్లు తేవడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ బడ్జెట్‌లో కూడా దానికి కేటాయించలేదు. చింతిస్తున్నాను. ఇప్పుడైనా సరే తగిన చర్య తీసుకోవాలి. ఈ ప్రాజెక్టు కోసం ఎమ్.పి ఆదికేశువుల నాయుడు గారు తన స్వంత నిధులతో ఎస్టిమేట్స్ తయారు చేశారు. వారు కూడా చాలాసార్లు ముఖ్యమంత్రి గారితో మాట్లాడారు. ప్రతి ఒక్క మీటింగ్‌లో దానిని గురించి మాట్లాడుతున్నాము. కనీసం తాగడానికి నీళ్లు ఇచ్చి చిత్తూరు జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మా రెడ్డి:- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో మాచెర్ల నియోజక వర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాల్లో గత 10 సంవత్సరాలుగా కరవు కాటకాలతో అల్లాడుతున్నారు. నాగార్జునసాగర్ కుడికాలువ ఈ నియోజక వర్గం నుంచీ వెళుతుంది. నియోజక వర్గంలో సేద్యపు భూమి 20 శాతం కంటే ఎక్కువ లేదు. అందుకని శాశ్వత పరిష్కారం కొరకు నా నియోజక వర్గంలోని వెల్దుర్తి మండలం , గొలగమూడి మండలంలో వెల్దుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసినట్లయితే, వెల్దుర్తి, దుర్గి మండలాలు వినుకొండ నియోజక వర్గంలో కొన్ని మండలాలు అదే విధంగా మార్కాపురంలో కొన్ని మండలాల్లో పంటలు సశ్యశ్యామలంగా పండుతాయి. అదే విధంగా మాచర్ల మండలంలో చింతలవాగు దగ్గర అనుగు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసినట్లయితే అక్కడ 10 వేల ఎకరాలలో సేద్యం చేయడానికి వీలవుతుంది. అదే విధంగా 15 గ్రామాలకు, మాచర్ల పట్టణానికి తాగునీటి సమస్య తీరుతుంది. అదే విధంగా దుర్గి మండలంలో బుగ్గవాగు డ్యామ్ పై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసినట్లయితే దుర్గి, కారంపూడి మండలాలకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. నా నియోజక వర్గంలో 50 సంవత్సరాల క్రితం నాగార్జున సాగర్ డ్యామ్ జరుగుతున్నప్పుడు అక్కడ 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేశారు.

మిస్టర్ స్పీకర్:- లక్ష్మా రెడ్డి గారు ఇప్పటికే 3, 4 ఎత్తిపోతల పథకం గురించి అడిగారు. అంతటితో వదిలేయండి. మిగతా సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి కదా.

శ్రీ జి. మురళీ రామకృష్ణ:- అధ్యక్షా, కొత్త సభ్యులకు అవకాశం ఇచ్చినందుకు సంతోషం. మాది చింతలపూడి కాన్స్టిట్యుయన్సీ. మా కాన్స్టిట్యుయన్సీ నుంచి రోజుకు పదిమంది అయినా ఫోన్ చేసి అసెంబ్లీలో మీరు ఏమి చేస్తున్నారు, కాన్స్టిట్యుయన్సీ ప్రాబ్లమ్స్ ఎందుకు తీసుకురావడం లేదు అని అడుగుతున్నారు. దరిదాపు 19 గంటల అసెంబ్లీ సమయం వృధా అయింది. రాబోయే సమావేశాలలో అయినా రోజూ 20, 30 నిముషాలు జిల్లావారీగా కొత్త సభ్యులకు అవకాశం ఇచ్చినట్లయితే ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం వస్తుంది. ప్రజా సమస్యలు మీ దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లడానికి, మంత్రుల నుంచి జవాబులు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. మెట్ట ప్రాంతమైన చింతలపూడి కాన్స్టిట్యుయన్సీలో, ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ తరఫున రైతాంగానికి క్రాప్ లోన్స్ ఇచ్చి ఆ ఇన్స్యూరెన్స్ ప్రీమియం కటింగ్ చేయడం జరుగుతోంది. మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల ఒక్క గ్రామంలోపంట పండినా పంట దిగుబడి బాగా వచ్చిందని చెప్పి ఇన్స్యూరెన్స్ ఇవ్వడం లేదు. కనుక గ్రామాల వారీగా ఇన్స్యూరెన్స్ తీసుకోవాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Minister for Agriculture, do you want to add something?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- సభ్యులు అందరూ అయిపోయిన తరువాత లాస్ట్‌లో చెబుతాను.

MR.SPEAKER: What is that?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- సర్. మిమ్ములను నిజంగా అభినందించాలి. ఎందుకంటే అసెంబ్లీ సమావేశాలు చాలా సక్సెస్‌ఫుల్‌గా నడిపారు inspite of several odds.

MR. SPEAKER: Thank you.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- నిన్నటి రోజు సిహెచ్. రాజేశ్వర రావు గారు మీ అందాన్ని గురించి, స్మార్ట్‌నెస్ గురించి వారు చెప్పారు. నాకు అర్థం కాలేదు. ఏమిటీ, ఎందుకు అందం గురించి మాట్లాడుతున్నారు అని. తరువాత ఈ రోజు అంతా బయట మాట్లాడుతుంటే ఇక్కడ జరిగే డిబేట్స్ కన్నా వ్యూయర్స్ మిమ్మలనే ఎక్కువగా చూస్తున్నారంట. అందులోనూ లేడీ వ్యూయర్స్ ఎక్కువ అవుతున్నారంట.

(సభలో నవ్వులు)

## పన్నెండవ శాసనసభ మూడవ సమావేశపు గణాంక వివరములు

MR.SPEAKER: Statistics for the Third Session from 14.2.2005 to 31.3.2005.

| | |
|---|---|
| 1. No. of days for which the Assembly sat | 31 |
| 2. No. of hours for which the Assembly worked | 184 hours 25 minutes |
| 3. No. of starred questions answered orally | 215 |
| 4. No. of answers to unstarred questions included in the lists and circulated to Members (printed list) | 130 |
| 5. No. of Short Notice Questions answered | 39 |
| 6. No. of supplementaries answered | 758 |
| 7. No. of notices under rule 304 admitted and statements made by the Ministers | 5 |
| 8. No. of answers to unstarred questions placed on the Table of the House on 31.3.2005 | 19 |
| 9. No.of answers to starred questions placed on the Table of the House on 31.3.2005 | 168 |
| 10. No.of answers to SNQs placed on the Table of the House on 31.3.2005 | 82 |
| 11. No. of speeches made by the Members | 176 |
| 12. No. of statements made by the Ministers | 24 |
| 13. No. of Bills introduced | 13 |
| 14. No. of Bills passed | 14 |
| 15. No. of Short Discussions discussed | 4 |
| 16. No. of Reports presented by the Committee | 6 |
| 17. No. of Adjournment Motions received and | |

disallowed 123

**Party position in the Assembly as on 31.3.2005**

| | |
|---|---|
| 1. Indian National Congress | 185 |
| 2. Telugu Desam Party | 45 |
| 3. Telangana Rastra Samithi | 26 |
| 4. Communist Party of India (Marxists) | 9 |
| 5. Communist Party of India | 6 |
| 6. All India Majlis Ittehad-Ul-Muslimeen | 5 |
| 7. Bharatiya Janata Party | 2 |
| 8. Janata Party | 2 |
| 9. Bahujan Samaj Party | 1 |
| 10. Samajwadi Party | 1 |
| 11. Independents | 11 |
| 12. Nominated | 1 |
| 13. Vacant | 1 |
| Total:- | 295 |

With the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned sine die, at 3.20 p.m.)